# నన్నిచోడకవి చరిత్ర

రచయిత

దేవరపల్లి వెంకటకృష్ణా రెడ్డి

1951

All Rights Reserved

పరిశోధన

FIRST EDITION 1951
COPIES—1000

ధర : 2-8-0

ప్రతులకు :
డి. వి. కృష్ణారెడ్డి
ఉలవపాడు, P. O.
(Via) కావలి.

THE B. N. K. PRESS, MADRAS—1

OF HYDERABAD
LIBRARY
HYDERABAD

# తొలిమాట

నన్నెచోడకవినిబోలి వివాదములకు గుఱియైన యాంధ్ర కవి మఱియొకడు లేఁడు. ఏ సుముహూర్తమున శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు అతని కుమారసంభవమును ప్రకటించిరో కాని యదిమొద లేతత్క్షణపర్యంతము ఆంధ్ర వాఙ్మయ విమర్శనరంగమున మధ్యస్థాన మలంకరించియే యున్నది. నన్నెచోడుని కాలనిర్ణయమునకు దొరకొనని వాఙ్మయచరిత్రకారుఁడు లేడు; భాషాస్వభావమును పరిశీలింపని భాషాభిషక్కు లేడు; కావ్యమర్యాదలను, కవిత్వ రీతులను విమర్శింపని విమర్శకుఁడును లేడు. తమతమ ప్రతిభా చాతుర్యముకొలది యతని విషయమై ఊహాలపై నూహాల బఱపిరి; కాని సర్వమును నేటివఱకును సంశయగ్రస్తము గనె యున్నది. నిజ మింకను తేలలేదు. దీనికి రెండు కారణములు గలవు. గ్రంథకర్తయొక్క కాలమును నిర్ణయము సేయుటకు దగినయాధార మెద్దియు గానరాకపోవుట ఇందు ప్రధానమైనది. నన్నెచోడుఁడు తాను కుమారసంభవమును ఎప్పుడు విరచించినదియు బాహాటముగఁ జెప్పలేదు. ఇది యొక విశేషముగాదు. తమగ్రంథముల రచనాకాలమును దెలియఁబరచిన యాంధ్రకవు లెందరో లేరు: కాని వారు తమ్ముగూర్చియు దమగ్రంథముల నంకితముగొన్న కృతిపతు లనుగూర్చియు జెప్పు చరిత్రాంశములనుబట్టియు వారి కాలమును సూక్ష్మముగ గాకపోయిన స్థూలముగనైనను, నిర్ణయింప నవకాశము గొంత కలదు. నన్నెచోడకవియొక్క

గ్రంథమున నట్టి యవకాశ మెందును గానరాదు. మఱియు
శాసనాధారములనుబట్టి యతని కాలమును గనుగొందమన్న
నదియు సాధ్యముగాదు. చోడబల్లి పుత్రుఁడగు నన్నెచోడుని
పేర్కొను శాసనములు కొన్ని కలవు; కాని శాసనము
బాడచూపు చోడబల్లి పుత్రుఁడగు నన్నెచోడుడే కుమార
సంభవ కర్తయగు నన్నెచోడుడని దిట్టముగ బల్కుటకు
వీలులేకయున్నది. ఇక కవిత్వసంప్రదాయమును భాషా
స్వరూపమును ఛందోవ్యాకరణములను నాధారపఱచుకొని
కాలనిర్ణయము సేయవలసియున్నది. కాని ఇది సుకరమైన
కార్యముగాదు. ఏలన నన్నెచోడుని కవిత్వము మిక్కిలియు
గడుసైనది. సులభగ్రాహ్యము గాదు. సంస్కృతాంధ్రకర్ణాట
ద్రావిడభాషలను నాయా వాఙ్మయములను జక్కఁగ నెఱి
గినవారికిగాని యది బోధయగునదికాదు. అందును ముఖ్య
ముగ ప్రాచీన కన్నడవాఙ్మయపరిచయములేక చోడుని కవి
త్వముయొక్క లోఁతుపాఁతులను గనుగొనబూనుట వ్యర్థ
మైనకార్యము. ఇట్టి బహుభాషావాఙ్మయవిజ్ఞానముగల
విమర్శకు లాంధ్రదేశమునం దరుదు. కావున పైజెప్పిన
భాషాస్వరూప కవిత్వసంప్రదాయముల నూతగొని కవి కాల
మును నిర్ణయించుటయందు విమర్శకుల యభిప్రాయము
లైక్యము కుదురక బహువిధములఁ బరఁగినవి. దీనితోపాటు
నన్నయభట్టునకు పూర్వమున ఆంధ్రమున గ్రంథములు
లేవను నమ్మకము మన వాఙ్మయ విమర్శకులలో బెక్కండ్ర
చిత్తములందు గాఢముగ నాటుకొనియున్నది. ఈ కారణ
మున నిష్పక్షపాతమైన యభిప్రాయ మేర్పడకపోయినది.

విషయమును వ్యక్త్యభిమానమును విసర్జించి పరిశీలించుటకు వీలులేకపోయినది.

చిరకాలమునుండియు నన్నెచోడుని కుమారసంభవమును పరిశోధించి తన్మూలమున నతనికాలమును నిర్ణయించుటకు బాటుపడుచుండు వాఙ్మయవిమర్శకులలో మిత్రులు శ్రీ దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు అగ్రగణ్యులు. వీరివలె తమ వ్యవధినంతయు తదేకదీక్షగ నీకార్యమున వినియోగించినవారు మఱియొకరులేరు. వీరి భాషావాఙ్మయజ్ఞానమపారమైనది. ప్రాచీనవాఙ్మయమునుబోలి యాధునికరచనలును వీరికి గరతలామలకములు. ఒడుకు దోడుకులేని చిత్తవృత్తి. తొనఁకని మనస్సు. ఇట్లు రెడ్డిగారికి విమర్శకునికివలయు గుణములన్నియు సహజముగ నలవడినవి. కావున వీరు ఆంధ్రవాఙ్మయ విమర్శకుల బుద్ధిచాతుర్యములకు నికషమనఁదగు కుమారసంభవ విమర్శకు గడఁగుటయందు వింతలేదు.


ఒకవిశేషము. వేంకటకృష్ణారెడ్డిగారు స్వతంత్రులు. ఒకరు త్రొక్కినదారిని త్రొక్కుట కాయన సాధారణముగ నిచ్చగింపఁడు. అందఱివలె నాయనకును సత్యమే గమ్యస్థానము; కాని యా గమ్యస్థానమును జేరుటకు సూటియైన మార్గము నాతనిబుద్ధి యన్వేషించుచుండును. ఆయన విమర్శన కిందువలననే విశిష్టత యేర్పడినది. నన్నెచోడని కాలమును నిర్ణయించుటకు కుమారసంభవము సహకారి గాదని వాఙ్మయవిమర్శకులందఱును నిస్పృహజెంది విసర్జింప

లకు భూదానము జేసిన ట్లిందే కలదు." ఈ శాసనమును ఎవ్వారికనుకూలమైన విధమున వా రర్థము జేసికొనియున్నారు. వేంకటకృష్ణారెడ్డిగారి విమర్శ గమనింపఁదగినది.

ఈగ్రంథము చిన్నదైనను విశేషాంశములు గ్రహింపదగిన వింధు పెక్కుగలవు. ఒక కాలనిర్ణయ సందర్భముననే కాక కేవల సాహిత్యసంబంధ విషయము లనేకము లిందు చర్చింపఁబడియున్నవి. వాఙ్మయచరిత్రకారులకును విద్యార్థులకును నిది మిక్కిలియు నుపయుక్త మనుటకు సంశయము లేదు.

9–3–1951
౧౦-రామన్ వీధి
హేమకూటము,
త్యాగరాయనగరు.
మదరాసు-౧౭.

నేలటూరు వెంకటరమణయ్య
*Retired Reader, Indian History and Archaeology, Madras University*



వేపరపల్లి వెంకటకృష్ణా రెడ్డి

# పీఠిక

పత్రికలలో ప్రకటించిన నా వ్యాసము లందు లేని నూతన విషయము లిందు చేర్చ బడినవి. 'గూఢ వస్తుమయ కావ్యము'లో ఒక విషయము ఎన్ని విధముల చిత్రముగా చెప్పవచ్చునో, అన్ని రీతులు ప్రదర్శింప బడినవి. ఒక దృష్టితో చూచిన ఇవి పునరుక్తులుగా దోచును; మరియొక దృష్టితో పరికించిన అన్యోన్యతారకము లగును.

పరిశోధకులకు కోతిపట్టు పనికి రాదు. సత్యాన్వేషణమే ప్రధానము.

'—సతతా
న్వేషితసన్మార్గు లఖిల - విద్యానిపుణుల్.'

ఇది నన్నిచోడకవి యుద్దేశము. నా కృషి కీవ్యంగ్య సూచన నిక్షేపము. పది సంవత్సరముల కాలవ్యవధిలో సహేతుక మైన ప్రమాణములు కనబడి నప్పుడు పూర్వాభిప్రాయములను సంస్కరించుట విధి. ఇది వాదలోపము కాదు.

చరిత్రరచనకు శిలాశాసనములను, కావ్యపీఠికాదులను చారిత్రకులు ప్రమాణముగా గైకొనుచున్నారే కాని, వ్యంగ్యచరిత్రను విరివిగా వాడుకొనుట లేదు.

'రాజరుచి వాయఁ గువలయ - రమణ దళంకెఁ
గలయఁ దమ్ముల మొగములు - నెలమి మిగిలె
శీతకరుఁ డైన రాజు వా - సిన ధరిత్రి
వందు గాకుందు దాయలు - వగతు రెట్లు!'
(8-188

ఇది చంద్రాస్తమయవర్ణన మైనను, ఇందు చంద్రవంశజుల వ్యంగ్యచరిత్ర కూడ స్ఫురించు చున్నది. వేంగి

చాళుక్యులు చంద్రవంశపురాజులు. విమలాదిత్యుని మరణానంతరము అన్నదమ్ము లగు రాజరాజనరేంద్రునికిని, విజయాదిత్యునికిని మధ్య కొన్ని యుద్ధములు జరిగినవి. 'తమ్ములు' అను బహువచన మిం కేతమ్ముడినో? సూచించు చున్నది. దాయాదులగు కళ్యాణి చాళుక్యరాజులు విజయాదిత్యుని ప్రోత్సహించి, వేంగి యుద్ధములు జరిపించినారు. జైనమతావలంబియైన విమలాదిత్యుడు - చంద్రవంశపురాజు మృతి జెంది నప్పుడు సాధులోకము చింతించినది. కాని, దాయాదుల మచ్చరమునకు చింత లేదు. దాయాదుల సామంతు డయినను, కవి నిష్పక్షపాతముగా ఇందు విరోధరాజ్యప్రశంసను వ్యంజకము చేసినా డనుట చరిత్ర కాక పోదు. ఇది క్రీ.శ. 11 శతాబ్ది మధ్యకాలము నాటి చరిత్రఘట్టము. విమలాదిత్యుని రాజ్యము యుద్ధకల్లోలములు లేని చల్లనిరాజ్యము.

నన్నిచోడకవికాలము నాటి మునిపల్లెలు నేటి విశ్వవిద్యాలయములతో తులతూగు చుండెడివి.

'భారతి నడపాడు - పదగతు లన మెల్పు
దలకొని క్రోలు ప - దక్రమములు
వాణిచేఁ బడి మ్రోయు - వీణారవంబు నాఁ
గమనీయ మగు సామ - గానములును
భాషాకలాత్మవి - భ్రమము నా మెఱు గారు
సదమలశబ్దార్థ - శాస్త్రములును
వాగ్దేవిమంజులఁ - వాక్యంబు లనఁగ నిం
పొదవిన సాహిత్య - పదవి పొలుపు
రాజితంబుగా స - రస్వతీపీఠిక
సదన మనఁగ దనరు - సకలకళలు

సంతతంబు మూ_ర్తి - మంతంబులై విహా
రించు చుండు దివ్య - ఋషుల పల్లి.'
(6-56).

ఇట్టి మున్యాశ్రమునసే చోడకవి విద్యాభ్యాస మొనర్చినాడని, ఆతని 'సకలకళలు' వేనోళ్ల చాటు చున్నవి.

సభాపర్వ మందలి పూర్వదిగ్విజయయాత్రలో 'భీమ సేనుండును...కర్ణాట దక్షిణమల్లులను మర్దించి వారిచేత నపరిమితధనంబులుగొని (1-244)' నట్లు నన్నయభట్టు వ్రాయు నప్పుడు సంస్కృత భారతములో లేని 'కర్ణాట' అను దేశమును వ్యంగ్యముగా చేర్చి యున్నాడు. ఇది చారిత్రకముగా 'మల్ల' బిరుదాంకితు లగు కర్ణాట చాళుక్యులకును, తెనుగు చాళుక్యులకును మధ్య జరిగిన యుద్ధ చరిత్రను వ్యంజకము చేయు చున్నది. చారిత్రకు లీ రాజరాజ - త్రైలోక్యమల్ల సోమేశ్వరుల యుద్ధకాలమును నిర్ణయించవలసి యున్నది. ఇట్టి వెన్నియో? కథాఘట్టములందు నిక్షిప్తము లై యున్నవి.

ఇంతవరకు నన్నిచోడకవి చరిత్రను శిలాశాసనచరిత్రతోను, ప్రబంధభాషాపరిణామచరిత్రతోను, గ్రంథవ్యంగ్య గణితాదిచరిత్రతోను కవికాలసమన్వయము కుదిర్చి వ్రాసిన విమర్శగ్రంథ మెయ్యదియు లేదు. ఇం దాసమన్వయము చర్చింపబడి యున్నది.

ఈ నాతొలిగ్రంథములో అనేకదోషము లుండుట సహజమే. విజ్ఞు లీదోషములను సరిదిద్దుకొని, గుణలేశమును

గ్రహింతురు గాక యని వేడు చున్నాను. అభిప్రాయభేదము లను విమర్శించి నందుకు విమర్శకు లందరు నన్ను మన్నింతు రని విశ్వసించు చున్నాను.

గ్రంథములు చిక్కనప్పుడు నాకు కుమారసంభవము నెరు విచ్చిన రిటైర్డు జిల్లా హెల్తు ఆఫీసరు శ్రీ ఏనుగు సుందర రామిరెడ్డిగారు, చారిత్రకసంశయములను తీర్చిన సుప్రసిద్ధ చారిత్రకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, చిత్తు నుండి సాపువరకు వ్రాతపనికి పూనుకొని నాతో పాటు శ్రమ పడిన హిందీ పండితులు శ్రీ గొరావఝ్ఝల వెంకటసుబ్బ రామయ్యగారు, వ్రాతప్రతిని కొంత పరిశీలించి సంస్కార మును సూచించిన ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ ఆంద్ర శేషగిరిరావుగారు, వ్రాతప్రతిని సంపూర్ణముగా పరికించి స్ఖాలిత్యములను తెలిపిన సాహిత్యశిరోమణి శ్రీ పిన్నం రాజు వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు, కోరుటయే తడవుగా దయతో 'తొలిమాట' వ్రాసియిచ్చిన మద్రాసు యూని వర్సిటీ రిటైర్డు హిస్టరి రీడరు, డాక్టరు శ్రీ నేలటూరు వెంకటరమణయ్య, ఎమ్. ఏ., పి హెచ్. డి., గారు మొదలగు మిత్రులకు కృతజ్ఞతతో నాధన్యవాదము లర్పించు చున్నాను.

శివరాత్రి
6-3-1951
ఉలవప్ాడు, P. O.
పుష్పక సౌధమ్

సత్యాన్వేషి,
దే. వెం. కృష్ణారెడ్డి.

# సూచిక


| | | పేజీలు. |
|---|---|---|
| | I చారిత్రకము | 1 — 2 |
| 1. | ముద్రణములు | 3 — 5 |
| 2. | పూర్వవాదములు | 5 — 7 |
| 3. | శిలాశాసనములు | 7 — 32 |
| 4. | కృతిపతులు | 33 — 47 |
| 5. | దేశకాలములు | 47 — 82 |
| 6. | దారిద్ర్యవిద్రావణులు | 82 — 92 |
| 7. | నవనాథులు | 92 — 103 |
| | II భాషీయము | 104 — * |
| 1. | దేశికవులు | 105 — 122 |
| 2. | క్రౌంచగతులు | 122 — 128 |
| 3. | ఎత్తుగీతి | 129 — 137 |
| 4. | రగడలు | 137 — 141 |
| 5. | బంధములు | 141 — 142 |
| 6. | ఉదాహరణలు | 143 — 147 |
| 7. | అక్కరలు | 148 — 153 |
| 8. | అనుకరణములు | 153 — 165 |
| 9. | క్రియలు | 165 — 174 |
| 10. | విభక్తులు | 174 — 179 |
| 11. | పద్యకాలములు | 180 — 184 |

| | | |
|---|---|---|
| | III నాటకీయము | 185 — 186 |
| 1. | ఉద్దేశము | 187 — 190 |
| 2. | పద్యనాటికలు | 190 — 235 |
| | IV అన్యములు | * — * |
| 1. | అనుబంధము | 236 — 245 |
| 2. | ఉదాహృతగ్రంథములు | 245 — 247 |
| 3. | నా వ్యాసములు | 248 — 249 |
| 4. | అభిప్రాయములు | 250 — 252 |

# మొదటి భాగము

# చారిత్రకము

# నన్నిచోడకవి చరిత్ర

## ముద్రణములు

‘పదబంధంబులనగ్గలించి బుధశ
ద్భ్రాజియై సద్గుణా
స్పదమై దుష్కవిహృత్సరోజవనముల్
భంజింపుచుఁ భూరిస
మ్మదలీలఁ విలసిల్లి సత్కృతి జగ
న్మాన్యప్రభావంబునన్
మదనాగంబునుబోలెఁ గ్రాలవలదా
మాటెందులేకున్నతిఁ.’[1]

జాను తెనుగుకుమారసంభవమను ప్రబంధమునందు తప్ప, మరే తెనుగుకావ్యమునందును దీనికి మాఱు వర్ణన కానరాదు. ఇట్టి తెలుగుప్రబంధమును మొట్ట మొదట రచించిన వివేకకవిబ్రహ్మ నన్నిచోడరాజు. తంజావూరి సరస్వతిమహాల్ తాళపత్ర గ్రంథములలో ఈ తెనుగు ప్రబంధ ప్రతికలదు. ఆ తాటియాకుల ప్రతి మూలమును బట్టి మూఁడు ముద్రణములు ప్రకటింపబడినవి.

(1) క్రీ. శ. 1909–14 సంవత్సరములలో శ్రీ మానవల్లిరామకృష్ణకవిగారు రెండుభాగములుగా ప్రథమముద్రణమును ప్రకటించిరి.

---

[1] కు. సం., ఆ. 1, ప. 40.

(2) క్రీ. శ. 1948 లో శ్రీ కోరాడ రామకృష్ణయ్య గారు మద్రాసువిశ్వవిద్యాలయప్రకటనగా ద్వితీయ ముద్రణ మును ప్రకటించిరి.

(3) క్రీ. శ. 1949 లో శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరులు గారు వావిళ్ళముద్రణాలయప్రకటనగా తృతీయ ముద్రణ మును విడుదలచేసిరి.

ఎన్ని వివాదాంశములున్నను మొదటి తెనుగు ప్రబంధమో! ఆదికావ్యమో! కాబోలన్న ప్రాచీనకవితను గుర్తించి శిథిలముకాకుండ పునరుద్ధరించిన ప్రథమసంపాద కులు శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి కాంధ్ర పాఠకు లెంతయో ఋణపడియున్నారు. గ్రంథములుచిక్కక చాల కాల మల్లాడుచున్న పాఠకులకొరతను దీర్చిన ప్రకటనాలయ ములు తెనుగుజాతి కృతజ్ఞతకు పాత్రమైయున్నవి. మూల పాఠాదులను ప్రకటించిన ద్వితీయ-తృతీయ సంపాదకులు పాఠకుల కృతజ్ఞతకు పాత్రులైయున్నారు.

క్రీ. శ. 1937 లో శ్రీ శ్రీపాదలక్ష్మీపతి శాస్త్రిగారు మద్రాసు విశ్వవిద్యాలయముద్రణముగా కుమారసంభవ విమర్శమును ప్రకటించుటయేకాక, ఆ తెనుగుచోడకవి కావ్యప్రకటన కత్యంతకృషిసల్పి, ప్రకటనకు పూర్వమే అకాలమృత్యువు వాతబడిరి. ద్వితీయ సంపాదకులలో నొక రగు శ్రీ శాస్త్రిగారు ధన్యజీవులు.

తంజావూరులో ఆంధ్ర నాయకరాజులు రాజ్యము చేయుచున్నప్పుడు, ఈ నన్నిచోడదేవకవిరాజశిఖామణి ప్రణీత

మైన కుమారసంభవము సేకరింపబడి; పిమ్మట శహాజీ అను మహారాష్ట్రపాలకుని కాలములో పునర్లిఖితము చేయించబడి, నేడు ముద్రించబడి సజీవమై వర్ధిల్లుచున్నది.

---

## పూర్వవాదములు

'ఈకృతి నన్నయభట్టుకంటె నూఱేండ్లు పూర్వముది.'[1] అని క్రీ. శ. 1909 లో శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు ప్రకటించగా; 'నన్నయభట్టునకుఁ బూర్వము తెలుఁగు కవులుండిరా?'[2] అని క్రీ.శ.1910 లో శ్రీ జయంతి రామయ్య పంతులుగారు చర్చించి, 'నన్నిచోడుఁడు నన్నయభట్టునకుఁ దరువాతివాఁడు' అని తీర్మానించినారు. పిమ్మట 'ఇది యేకాలమునాటిదో నిర్ణయించుట కుపచరించు నాధారములు గ్రంథమునందు గానరావు.'[3] అని క్రీ. శ. 1911 లో శ్రీ బుర్రా శేషగిరిరావుగారును; 'మన నన్నిచోడుఁ డెకాలమునందుండెనో నిర్ణయింప దగిన యాధారములు సంపూర్ణముగా లభింపవయ్యె. లోకములోని మహాకవుల గతులన్నియు నిట్టే సందిగ్ధ మతభేదముల పాలయ్యె. లోక మితని కవితాప్రభావమిట్టిదని యెఱుంగఁ

---

1 కు. సం., భా. 1, పీఠిక., పు. 3.

2 ఆం. సా. ప. ప., సం. 13, సం. 3-4., పు. 140.

3 ఆం. ప. సం. సంచిక. (1911), పు. 175.

గాఁబోలుఁ గాలము తనపట్టీయక మనల వంచించుచున్నది.'[1] అని క్రీ. శ. 1914 లో మరల శ్రీ రామకృష్ణకవిగారును; 'కవికాలమును నిశ్చయించుటకై ప్రధానసాధనము కవి గ్రంథము నారంభించిన సంవత్సరమునో, పూర్తిచేసిన సంవత్సరమునో పుస్తకమున వ్రాసికొనుట. ఈ (చోడ) కవి యదియుఁ జేసియుండలేదు.'[2] అని క్రీ. శ. 1917 లో శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారును; 'ఎవరెట్లు వ్రాసినను వారిసిద్ధాంతముల యందొక్కటియు నిర్బాధక మైన యొక్క యాధారముతోనైన, గూడినదిగా నుండ లేదు.'[3] అని క్రీ. శ. 1925 లో శ్రీ నడకుదుటి వీరరాజు గారును; 'అదియో (శాసనలిఖితమో) అట్టిదియో (గ్రంథాధారమో) లభించినపుడుగాని మనకవి యీనాఁటి వాఁడని నిర్ణయింప నవకాశములేదు.'[4] అని క్రీ. శ. 1937 లో శ్రీ శ్రీపాదలక్ష్మీపతి శాస్త్రిగారును; 'ఈతడు రాజైనను, తనగ్రంథమున చారిత్రకాంశములను తెలుపక పోవుటచేత నీతనికాలము వివాదములకు మూలమైనది.'[5] అని క్రీ. శ. 1949 లో శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరులుగారును కలసి ఏకగ్రీవముగా కవి గ్రంథాంతరంగిక సాక్ష్యము లేద న్నారు. కాని, ఇది పునరాలోచనీయాంశమై యున్నది.

---

1 కు. సం., భా. 2, పీఠిక., పు. 1.

2 ఆం. క. చ., భా. 1, పు. 190.

3 ఆం. సా. ప. ప., సం. 14, సం. 2, పు. 107.

4 కు. సం., వి., పు. 207.

5 కు. సం., పీఠిక., పు. 2.

క్రీ. శ. 1939 లో నే నీకవిరాజశిఖామణికాలనిర్ణయ చర్చలో పాల్గొని, నూతనముగా నాకు స్ఫురించిన కవి గ్రంథాధారసాక్ష్యముతో 'కుమారసంభవమ్మను గూఢ వస్తుమయకావ్య '[1] రచనాకాలమును శిలాశాసనకవికాల సమన్వయముగా అనేక పత్రికలలో * ప్రకటించియుంటిని. ఆ గ్రంథాధారకాలమును విశ్వసింపని విమర్శలు కొన్ని బయలు దేరినవి. అంతట క్రీ. శ. 1949 లో 'నన్నిచోడకవి - గీతికాలము' అను చిన్నపుస్తకమును ప్రకటించితిని. ఇది కొందరు ప్రసిద్ధపండితుల సదభిప్రాయములకు నోచుకొన్నది.

---

## శిలాశాసనములు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా 'పెద్ద చెఱుకూరులోని మల్లిదేవుని శాసనములోఁ జోడబల్లి కుమారుఁడు నన్నిచోడుఁడు, అతని పుత్రుఁడు సూరరాజు, వాని పుత్రుఁడు రాజరాజు, వాని మనుమఁడు మల్లిదేవుఁడు, వాని పుత్రుఁడు నన్నిచోడుఁడనియు నున్నది. ఇది గణపతిదేవుని కాలములో లిఖింపఁబడిన శాసనము. వీరలుగాక పెక్కండ్రు నన్నె చోడులు గలరు...వీరెల్లరును క్రీ. శ. 850 మొదలు 1210 లోఁగా నుండినవారు. వీరిలో నెవఁడు కుమారసంభవకావ్య కర్తయో నిర్ధారణము చేయుట సులభసాధ్యముకాదు.'[2]

---

[1] కు. సం., ఆ. 1, ప. 21.

[2] కు. సం., భా. 2, పీఠిక., పు. 2.

* అనుబంధములోని వ్యాసములపట్టిక, చూడండి.

అని క్రీ. శ. 1914 లో శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారును ; '(ఇతర శాసనములను) వీనిని బట్టిచూడ పెద్ద చెఱుకూరు శాసనము ౧౧౪౦-వ శకాబ్ద ప్రాంతముదని యూహించుట యాక్షేపార్హముగా నుండదు. రెండవ మల్లిదేవునకును, మొదటి నన్నిచోడునకును నడుమ నాలుగు తరములుగలవు. చరిత్రకారులు తరమున కిరువది యైదు సంవత్సరముల లెక్కను గణింతురు. రెండవ మల్లిదేవుఁడు శ. 1140-వ సంవత్సర ప్రాంతము వాఁడయినచోఁ బ్రథమ నన్నిచోడుఁడు శ. 1040-వ సంవత్సర ప్రాంతము వాఁడగును. అనఁగా నన్నయభట్టారకున కించుమించుగా నూతేండ్లిటీవలివాఁడగును. ఇతర శాసనముల నాధారము చేసికొని వ్రాసినవారి సిద్ధాంతముకూడ నించుమించుగా నిదియే. ఘట్టకుటికా ప్రభాత న్యాయముగా నెట్లు చూచి నను నన్నిచోడుఁడు నన్నయభట్టునకును, తిక్కన సోమయాజులకును నడిమివాఁడని తేలుచున్నది. ఇదియే సిద్ధాంతము.'[1] అని క్రీ. శ. 1925 లో శ్రీ జయంతి రామయ్య పంతులుగారును; 'రామయ్యపంతులుగారు చూపిన వంశవృక్షమున రాజరాజు లేఁడు. శ్లోకములఁ జూడఁగా నేను జూపిన వంశ వృక్షమే సరియైనదని యేర్పడఁగలదు. దీనిఁబట్టి వంశ వృక్షమున నొక తరమెక్కువ యగుచున్నది.

శక. 1221-వ సంవత్సరమున శాసనము నెలకొల్పిన యీ మల్లిదేవుఁడు గణపతిదేవుని జీవితకాలమున నెలకొల్పిన

---

[1] ఆం. సా. ప. ప., సం. 18, సం. 3-4, పు. 145.

శాసనాంతరము (మన ప్రస్తుత శాసనము) శక. 1170-1180 సంవత్సరముల సమీపకాలపు దగుననుట యసంగతము కానేరదుగదా! దీనిచే రామయ్యపంతులుగారు చెప్పిన కాలముకంటె మనప్రస్తుత శాసనము మఱి ముప్పది యేండ్ల తర్వాతిదగుచున్నది. ఇట్లు ముప్పదియేండ్లు తర్వాతికి వచ్చినను, వారు వంశమున నొక పురుషుని విడుచుటచేత నాముప్పది యేండ్లు నాతనితరము కాలము క్రిందఁగొట్టి వేయఁగా రామయ్యపంతులు గారన్నట్లే ఘట్టకుటికా ప్రభాతన్యాయమున మొదటి నన్నిచోడని కాలము శక. 1040 ప్రాంతపుదే యగుచున్నది.'[1] అని క్రీ. శ. 1925 లో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారును, 'నిపుణముగాఁ బరిశీలించుచో రామయ్యపంతులుగారు ప్రకటించిన పై శ్లోకములయందుఁగల 'తస్యానుజో ఘటంకారః' అనుదానిలోని 'అనుజ' శబ్దము లేఖనప్రమాద సంయుక్తముగను, శాసనస్థపురుషక్రమవిరుద్ధముగను గనుపట్టక మానదు. ఏలయున, ఒక్క ఘటంకారుఁడు * దక్క శాసనములోని రాజులెల్లరును ఒక్కొక్కఁ డొక్కొకనికిఁ బుత్రుఁడుగాఁ జెప్పఁబడియున్నారు. మఱియు శాసనమునుబట్టి చూడఁగాఁ

[1] ఆం. సా. ప., ప., సం. 14., సం. 1, పు. 16-18.

* 'ఘటంకారుఁడో, అఘటంకారుఁడో నిశ్చయింపవలను పడక కాఁబోలు, కుమారసంభవ పీఠికయందా పేరేయెత్తఁ బడలేదు. 'రాజరాజు మనుమఁడు' అని మాత్రము వ్రాయఁబడినది. రామయ్యపంతులుగారిచ్చిన నామము నే నేనును ఉపయోగించినాఁడను.'

—శ్రీ న. వీరరాజుగారు.

దచ్చాసనకర్త, యీచోడరాజవంశములోని ప్రధాన పురుషులను మాత్రమే పేర్కొనియుండినట్లు స్పష్టపడుచున్నది.

రామయ్య పంతులుగారు చెప్పినట్లు పెదచెఱకూరి శాసనమును వ్రాయించిన రెండవమల్లిదేవుఁడు శా. శ. 1140 సం. ప్రాంతమువాఁడైనచో నాతనికి నాఱుతరముల ముందున్న ప్రథమ నన్నిచోడఁడు శా. శ. ($6 \times 40 = 240$; $1140-240 =$ )900 సం. ప్రాంతమువాఁడగును. మఱియు నీనన్నిచోడని కాలమిదియే యని నిశ్చయించుటకు వేఱొక శాసనము సైతము దోడుపడుచున్నది. అది యేదియన, 'కృష్ణాతీరమున బీచుపల్లి గ్రామశాసనములోఁ జోడబల్లి దేవుఁడు విజయయాత్రలోఁ గృష్ణాతటమున నుత్తరాయణ పుణ్యకాలమున విశ్వనాథదేవునకు క్రీ. శ. 902లో భూదాన మిచ్చినట్లున్నది. (చూ. కుమారసం. ద్వితీయపీఠిక, 3, 2, 9 పుటలు) కావున,'అరిదినృపాలమాళిదళితాంఘ్రియుగుండయి' విజయయాత్ర సలిపిన యీచోడబల్లి దేవుఁడే మననన్నిచోడ దేవునకుఁ దండ్రియై, యేతత్కాల నిర్ణయముసత్యమే యనియు తన పుత్రుఁడు నన్నిచోడకవిరాజు నన్నియ భట్టారకునకంటె నూఱేండ్లు ముందున్నవాఁడనియు ధ్రువపఱచుచున్నాఁడు.

కుమారసంభవ ప్రకటన కర్తలగు రామకృష్ణ కవిగారి సిద్ధాంతమును నిదియే.'[1] * అని క్రీ. శ.

---

1 ఆం. సా. ప. ప., సం. 14, సం. 2, పు. 87-92.

* పైనిర్ణయము ప్రకారము నన్నిచోడరాజు శా. శ. 900 సం. ప్రాంతమున రాజ్యముచేయుచుండినచో నాతఁ డించుమించుగ శా. శ.

1925 లో శ్రీ నడకుదుటి వీరరాజుగారును; 'మూలపాఠ మెట్లున్నదో యందఱకుఁ దెలియుటకై శాసనములోని వంశావతారవర్ణన భాగమునకుఁ బ్రతిబింబ మీవ్యాస మున కనుబంధముగాఁ బ్రకటించుచున్నాను. కాబట్టి 'అనుజ'కు బదులుగా 'ఆత్మజ' అని యుండవలయునని వీరరాజుగారు చేయువాదము చెల్లఁదగినదిగాదు. నన్నిచోడు నకును మల్లిదేవునకును నడుమ నైదేతరములు. నేను దొలుత వ్రాసినదానికంటె నొక్కతరము పెరిగినది. అయినను ప్రభాకరశాస్త్రులుగారు చూపిన హేతువుచేత నన్నిచోడుని కాలనిర్ణయము నేనుచేసినదే నిలిచినది. పెద్దచెఱకూరి శాసనము శ. స. 1140 ప్రాంతమందుఁ బుట్టియుండవచ్చు నని నేను దొలుతవ్రాసినాను. మల్లిదేవుని శాసనము వేఱొకటి ప్రకటించి దానివలన నారాజు శ. స. 1221 వఱకు సజీవుఁడై యుండిన ట్లాశాసనము చెప్పుచున్నది గావు నను కాకతీయగణపతిదేవుఁడు శ. స. 1182 వఱకు రాజ్యము చేసియుండెను గావునను, పెద్దచెఱకూరి శాసనము నేను జెప్పినదానికంటె రమారమి 30 సంవత్సరము లిటీవలఁ బుట్టియుండవచ్చుననియు, నిది యొకతరము కాలముకంటెఁ

---

850 సం. ప్రాంతమునఁ బుట్టియుండును. అది యించుమించు క్రీ. శ. 928 సం. ప్రాంతమగును. క్రీ. శ. 902 సం. బీచుపల్లి శాసనము వ్రాయించిన చోడబల్లిదేవున కీనన్నిచోడదేవుఁడు పుత్రుఁడగుట యసంభవముగా నేరదు.'

—శ్రీ. న. వీరరాజుగారు.

తరముల లెక్కకిది చక్కగా సరిపోవుటలేదు. పట్టికను చూడండి.

దక్కవకాదు గనుక నేనుచేసిన కాలనిర్ణయము నిలిచిన దనియు ప్రభాకరశాస్త్రులుగారు వ్రాసినది సహేతుకమని వేఱే చెప్పనక్కఱలేదు.' [1]అని క్రీ. శ. 1925 లో మరల శ్రీజయంతి రామయ్య పంతులుగారును; 'మన కావ్యకర్త యేశాఖలోనివాఁడో తెలిసికొనుట కిప్పటివఱకు నాధారము దొరకనేలేదు. ౧౯౦౦ సం. న శాసన పరిశోధకులు పెద్ద చెఱుకూరిశాసనము నెఱిఁగియుండియును, గమ్మనాఁటి శాఖలోఁగాని, యితరశాఖలోఁగాని యిముడకపోవుటచేతఁ గాఁబోలు వానితో దీనికి సంబంధమును జూపలేదు. ముందు ముందు ప్రకటింపఁబోవు శాసనములలో నేదయిన లభించినచో మనకవివంశశాఖయుఁ దద్వృత్తమును దేలవచ్చునేమో ? ఏశాఖవాఁడో తెలియనపుడు పెద్దచెఱుకూరి శాసనములో నున్నవారే యీచోడబల్లి నన్నిచోడు లనుట యెట్లు? రెండుశాఖలకును సంబంధములేదేమో! ఒకవేళ నున్నదని చెప్పుటకు నిదర్శనములు దొరికినను 'బల్లిచోడుని కొడుకు నన్నిచోడుఁడు' అనునంతమాత్రమున నా నన్నిచోడుఁడే మన కావ్యకర్తయని ధ్రువపడదు.' [2]అని క్రీ. శ. 1937 లో శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారును; 'నన్నిచోడుఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁడో లేక సమకాలీనుఁడో యని బలవత్ప్రమాణములచే నిర్ణీతమయినప్పుడు శ్రీ వీరరాజుగారి యభిప్రాయము నామోదించుట కెట్టి యభ్యంతరమును లేదు. అది పొసఁగనప్పుడు నన్నిచోడ సోమనాథు

---

1 ఆం. సా. ప. ప., సం. 14, సం. 2, పు. 98

2 కు. సం. వి., పు. 206–207.

లిరువురిలో నెవరు ప్రాచీను లనునది సందిగ్ధవిషయమే యగును. పూర్వోదాహృతమయిన రెండవమల్లిచోడుని పెదచెఱుకూరు శాసనమునఁ బ్రసక్తుఁడైన మొదటినన్నె చోడుఁడే మనగ్రంథకర్త యైనచో నాతనికాలము క్రీ. శ. 1170 ప్రాంతమగును. అప్పుడు నన్నెచోడ సోమనాథు లించుమించుగ సమకాలీనులగుదురు......కావున నిదమిత్థ మని నన్నెచోడునికాలము నిర్ణయమగువఱకు సోమనాథుఁడే తిక్కనకువలె నీతనికిఁగూడ నలువది యేబది సంవత్సరములు ముందుండెనేమోయని నేను దలంచెదను.' [1]అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారు తమ్మయ్యగారును; 'ఆక్షేపము లనేకవిధములుగా నుండవచ్చును. ఈ చోడబల్లి పాకనాటి యం దిరువదియొక్క వేయిటి కధీశుఁడేనా యను సందేహ మున కాతనితరువాతి తరమువాఁడు శాసనకర్తయగు మల్లిదేవచోడున కా బిరుదమున్నప్పు డీతనికి నుండియుండు నని మనమూహింపవచ్చును. దీనినిబట్టి యీ చోడబల్లి నన్నిచోడులిద్దరు పాకనాటిలోనివారె యనుటయైనను స్పష్ట మగును. ఇక సామాన్యపు శంకల నటుంచి, యీ శాసనము వలన చోడబల్లి కొడుకు నన్నెచోడుఁడు, ఈతని కరికాల చోడాన్వయజనితత్వము, పాకనాటిలో నునికి, ఏకవింశతి సహస్రగ్రామావనివల్లభునితోడి సంబంధము, చోడబల్లిచే నారాధింపఁబడిన యొక కాలాముఖవ్రతుఁడగు మల్లికార్జున యోగి, దారిద్ర్యవిద్రావణ బిరుదముగల (కాకతీయ)

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 55

ప్రభువు, రామేశ కవి అను నిన్నివిషయములు గిట్టినవి కావున నీకవి క్రీ. శ. 1100 ప్రాంతమువాఁడని, నన్నయ కవ్యవహితపరమందుండి యుండునని తలంపవచ్చును.' [1]అని క్రీ. శ. 1948 లో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారును భిన్న-భిన్నాభిప్రాయముల నిచ్చియున్నారు.

భాషాతత్వవేత్త లిద్దరు తప్ప, తక్కిన చారిత్రకు లందరు పెదచెరుకూరు శిలాశాసనకవివంశముతో కవి కాలమును నిర్ణయించుట కంగీకరించి యున్నారు.

ఆంధ్రభాషాపరిణామనిదర్శనసమకాలముతో నన్ని చోడకవి కాలము క్రీ. శ. 940 ప్రాంతమని కుమారసంభవ పీఠికలో శ్రీరామకృష్ణకవిగారును, క్రీ. శ. 1300—25 ప్రాంతమని కుమారసంభవవిమర్శములో శ్రీ లక్ష్మీపతి శాస్త్రి గారును భిన్నా భిప్రాయములు ప్రకటించి యున్నారు. పెదచెరుకూరు శిలాశాసనములో కావ్యకర్తనన్నిచోడుని తల్లి శ్రీసతిపేరుగాని, కవిరాజశిఖామణిబిరుదుగాని, గురువు శ్రీగిరిజంగమమల్లికార్జునయోగిపేరుగాని లేదని భాషాతత్వ నిదర్శనకాలవేత్త లాక్షేపించుట చిత్రము.

చారిత్రకులు నన్నిచోడకవితండ్రి చోడబల్లి పేరు, కరికాలచోడవంశము పేరు, పాకనాటిప్రభుత్వము పేరు కావ్యములో వలెనే, శిలాశాసనమునందును సమాన ముగా కలవని, కవికాలమును నిర్ణయించుట కీపెదచెరుకూరు శాసనమే ముఖ్యసాధనమని నిశ్చయించుటయేగాక, ఆంధ్ర

1 కు. సం., పీఠిక., పు. 13.

భాషాతత్వచరిత్రలోని భాషాపరిణామసమకాలములు అనేక గ్రంథనిదర్శనములతో సిద్ధాంతమైనవి కావనికూడ అభిప్రాయపడినారు.

ఇప్పటికి లభించిన శిలాశాసనములన్నిటిలో దానకాలములేని పెద్దచెరుకూరుశాసనమే చోడకవికాల నిర్ణయమునకు ముఖ్యాధారముగా నున్నది.

దానకాలము లేకపోయినను, దీనిలో పెదచెరుకూరు భీమేశ్వరునికి 'మారాయన' దానము చేసిన 'పరిదపూండి' 'పూర్వదత్తము'ను మరలాస్వామికి కాకతీయగణపతి 'పున' [1] ర్దత్తము కావించి నట్లును, పిమ్మట రెండవ నన్నిచోడుని కొడుకును, 'పాకనాటి కందుకూరు పురవరేశ్వరుడు'ను అగు రెండవమల్లిచోడుడు తనకాకతీయ ప్రభువునకు 'ధర్మార్థం'గా శాసనము చెక్కించినట్లును కలదు. దీని దానకాలమును గుర్తించుటకీకాకతీయగణపతి, మల్లిదేవుల బొల్లవరంపాడు సమకాలికశిలాశాసనములతోడ్పడుచున్నవి. మొదట క్రీ. శ. 1218-19 తేది "కాకతియ్యగణపతిదేవమహారాజులు అనాది శాసనము సూచి కమ్మనాంటిలోని దయ్యాలరేవూరు......విప్రాగ్రహారంబు అనాదిగా నెఱింగిచ్చితిమి.' [2] అని చెక్కింపగా, పిమ్మట క్రీ. శ. 1227-28 తేది 'కరికాల కులరత్నప్రదీప...... మల్లిదేవమహారాజులు కమ్మనాంటిలోని తక్కెళ్లపాడు

---

1 ఆం. సా. ప. ప., సం. 13, సం. 3-4, పు. 151, 152

2 నె. జి. శా., సం. 2, పు. 925., నెం. 17

అనాది దయ్యాలరేవ్రారి ప్రతిష్టముగా నెటెంగి ఇచ్చితిమి.'[1] అని మరల చెక్కించి యున్నాడు. కాన, క్రీ. శ. 1299 తేది పెదచెరుకూరు తామ్రశాసనదాత మల్లిదేవ చోడుడు కవివంశములోనివాడు కాడనుటస్పష్టము.

కాకతీయగణపతి దానకాలమునకును, మల్లిదేవ చోడుడు బొల్లవరప్పాడులో దానశాసనములు చెక్కించిన కాలమునకును మధ్యతొమ్మిది సంవత్సరముల వ్యత్యాస మున్నది. ఇదే కాలవ్యత్యాసము పెదచెరుకూరు శిలాశాసన ములో కూడ యుండితీరవలెను. ఇట్లే నన్నూరుపాడు శాసన కాలము తప్పుగా చదివినందువల్ల, దానిలో కూడ తొమ్మిది సంవత్సరముల కాలభేద మున్నది. కవి గ్రంథాధారకాలగణిత ములో కూడ తొమ్మిది సంవత్సరముల కాలభేదమున్నది. ఇవన్ని కాకతాళీయసంఘటనలే యైనను, దైవికసాదృశ్యముల నిచ్చుచున్నవి. ఇది కవిప్రతిజ్ఞలోని నవగ్రహబలము కానోపు.

శ్రీ జయంతిరామయ్య పంతులుగారీ క్రీ. శ. 1218 తేది బొల్లవరంపాడు శిలాశాసనకాలముతో దానకాలము లేని పెదచెరుకూరు శాసనదానకాలమును మొదట సప్రమాణముగా నిర్ణయించినారు. కాని, పిమ్మటీ కాలమును శ్రీప్రభాకరశాస్త్రిగారు సూచించినట్లు క్రీ. శ. 1248 తేది గామార్చుటకు వీరంగీకరించుట చిత్రము. కాలాముఖులగు మల్లికార్జును లెందరో కలరు. కావున, కవి కాలనిర్ణయమున కీ క్రీ. శ. 1114 తేది కొప్పరపు శాసనకాలము తోడ్పడదు.

---

[1] సౌ. జి. శా., సం. 2, పు. 926., సెం 17

1

## పెదచెరుకూరు శిల.

- చోడబల్లి
  - వన్నిచోడుండు (శ. 1040)
    - సూరరాజు
    - ఘటంకారుండు
      - మల్లిదేవుండు
        - వన్నిచోడుండు
          - మల్లిదేవుండు (శా. శ. 1140)

- చోడబల్లి
  - వన్నిచోడండు (శ. 1040)
    - సూరభూపతి
      - రాజరాజు
      - ఘటంకార నృపతి (చోడమహాదేవి)
        - మల్లిదేవుండు (మహాదేవి)
          - వన్నిచోడండు (గంగాదేవి)
            - మల్లిదేవుండు (శా. శ. 1170)

- చోడబల్లి
  - వన్నిచోడండు (శ. 900)
    - సూరరాజు
      - రాజరాజు
        - ఘటంకారుండు
          - మల్లిదేవుండు
            - వన్నిచోడండు
              - మల్లిదేవుండు (శ. 1140)

---

1 శ్రీ జయంతివారి అన్వయము.
2 శ్రీ వేటూరివారి అన్వయము.
3 శ్రీ నడకుదుటివారి అన్వయము.

'ఇట్లన్వయించినచో శాస్త్రులుగారు వ్రాసినట్లు నన్నిచోడునకు మల్లిదేవునకు నడుమ నైదుతరము లేర్పడు చున్నవి.' [1] అని శ్రీ రామయ్య పంతులుగా రీసవరణ నంగీకరించియున్నారు.

ఇంతటితో తృప్తిపడక, శ్రీ వీరరాజుగా రీశాసనములో 'తస్యానుజో' అను పదమును శిల్పి చెక్కుట తప్పనియు, అది 'తస్యాత్మజో' అని చెక్కియుండి తీరవలె ననియు, అందువల్ల, ఆ వంశమందలి 5 తరములను 6 తరములుగా లెక్కించవలయుననియు వాదించియున్నారు. కాని, అన్నదమ్ములు ఇద్దరు రాజ్యముచేసిరన్నచో పాఠాంతర మక్కర లేకయే 6 తరములు లభించును.

తరమునకు 40 సంవత్సరములవంతున లెక్కింపవలెనా? లేక తరమునకు 25 సంవత్సరముల వంతున లెక్కింపవలెనా? అను జిజ్ఞాస కలిగినప్పుడు, మధ్యస్థముగా కవిపురుషాంతరకాలమును 30 సంవత్సరముల లెక్కను లెక్కించుట తప్పుకాదు. చారిత్రకులు కొందరు శతాబ్దమును మూడు పురుషాంతరకాలములుగా కాని, లేక 30 సంవత్సరముల పురుషాంతరకాలములుగాకాని లెక్కించిన నిదర్శనములుగూడ కలవు.

'సామాన్యముగ చరిత్రకారులు బురుషాంతరమునకు ముప్పది సంవత్సరముల వంతున బరిగణింతురు.'

---

[1] ఆం. సా. ప. ప, సం. 14., సం. 2., పు. 96.

[1]అని 1935 లో శ్రీ మారేమండ రామారావుగారు నిర్వచించియున్నారు. పైగా, 'ముప్పదియేండ్ల'* వంతున లెక్కించినను, ఇందలి నన్నిచోడకవి నన్నయకంటె పూర్వుడు కాజాలడని, శ్రీ రామయ్యపంతులుగారు శ్రీ వీరరాజుగారి వాదము నాక్షేపించినారు. కాన, ఇతరాధారములున్నపుడు తరమునకు 30 సంవత్సరములవంతున లెక్కించుటతప్పు కాదు.

కవికావ్యమందుగాని, పెదచెరుకూరు శిలాశాసనమునందుగాని, లేని మూలపురుషు లిద్దరు మోదేపల్లి-నన్నూరుపాడు శిలాశాసనమందలి పాకనాటిచోడవంశములో మాత్రమే కనబడుచున్నారు. కాని, శిల్పి రాతిమీద చోడవంశమును చెక్కునపు డీమూలపురుషు లిరువురిమధ్య తప్పుపేరు చెక్కినాడనుట చేతప్పు. లేదా, జ్ఞాపకశక్తి లోపము.

'నన్నిచోడ జనవిభుండ.

'అరి నరపాలమౌళివళి
తాంఘ్రియుగుండగువాఁడు పాకనాఁ
డిరువదియొక్క వేయిటి క
ధీశుఁడు నాఁజను చోడబల్లికిన్

---

[1] కా. సం., పు. 109.

* 'ముప్పదియేండ్లయినను శ్రీ వీరరాజుపంతులుగారికి లాభింపదుగదా.'

—శ్రీ జయంతి రామయ్యపంతులుగారు.

చిరతరకీర్తి కగ్రమహి
షితిలకంబన హైహయాన్వయాం
బరశశిరేఖయైన గుణ
భాసిని శ్రీసతికిం దనూజుఁడన్.'[1]
—కావ్యము.

'బల్లెరాజు వీరికొడుకు నన్నిచోడ'[2]
—నన్నూరుపాడు శాసనము.

'చోడబల్లి నృపస్తస్మా న్నన్నిచోడః'
—పెదచెరుకూరు శాసనము.

కవితండ్రిపేరు 'చోడబల్లి' గాయుండవలెనని కావ్యాదులు చెప్పుచున్నవి. కాబట్టి, నన్నూరుపాడు శిలాశాసనములో చోడకవితండ్రి బల్లెరాజుపేరును తాతపేరుగాను, తాత కంట్యవంక్యరాజుపేరును తండ్రిపేరుగాను శిల్పి పొరపాటుగా మార్చి చెక్కియున్నాడన్నచో, కవికావ్య చోడవంశమునకును, క్రీ. శ. 1097 తేది నన్నూరుపాడు శాసన చోడవంశమునకును, క్రీ. శ. 1228-29 తేది కాకతీయ గణపతి కాలమునాటి పెదచెరుకూరు శాసన చోడవంశమునకును మధ్య సూర్యవంశభేదముకాని, లేక కరికాల చోడవంశభేదముకాని, లేదా, పొత్తపి చోడవంశభేదముకాని లేదు. ఇవన్నియు భిన్నవంశములు గావు; కావేరీతీరమందలి ఒరయూరిచోడవంశశాఖలు.

---

1 కు. సం., ఆ. 1, ప. 53.

2 సౌ. ఇ. శా., సం. 3, పు. 1072, నెం. 92.

3 ఆం. సా. ప. ప., సం. 18., సం. 3-4, పు. 150. నెం. 248 of 1897.

క్రీ. శ. 1097 తేది నన్నూరుపాడు శాసనమందలి చోడవంశ మూలముకాబోలన్న,

“ చాగివంక్కనకొడుకు......
కంట్రువంక్యరాజు.........”

అనుమూలపురుషు లిద్దరిని తాత్కాలికముగా విడిచి పెట్టినచో, కవి వంశము క్రిందివిధముగానుండును.

**కావ్యము**
- చోడబల్లి (శ్రీసతి, అగ్రమహిషి)
  - నన్నెచోడకవి
    - *

**నన్నూరుపాడు**
- బల్లెరాజు
  - నన్నిచోడ
    - సూరపరాజు
      - రాజమహేంద్ర పాతపిచోడు
        - *

**పెద్ద చెరుకూరు**
- చోడబల్లి
  - నన్నిచోడ
    - సూరభూపతి
      - రాజరాజ మహీపతి
        - *
      - ఘటంకార నృపతి

ఇందలి చోడవంశమును కవివంశమనుట కాక్షేపమే లేదు. కనుక, ‘చాగి వంక్కన కొడుకు బల్లెరాజు వీరి పుత్రుండు కంట్రువంక్యరాజు వీరికొడ్కు నన్నిచోడ’ [1]అని నన్నూరుపాడు శిలాశాసనములో శిల్పిచెక్కుట లిఖితదోష

---

1 సె. ఇ. శా., సం. 3, పు. 1072., నెం. 92.

మనియు, 'చాగివంక్కన కొడుకు కంట్ర్ఠవంక్యరాజు వీరి పుత్రుండు బల్లైరాజు వీరికొడుక్క నన్నిచోడ' అని శిల్పి చెక్కుట మూలవంశమనియు పెదచెరుకూరు శిలాశాసన వంశసాదృశ్యముతో గుర్తింపవచ్చును.

శిలాశాసనములలోకూడ శిల్పులు చెక్కిన చేతప్పులు కలవనుటకు నిదర్శనముగా, క్రీ. శ. 1763 తేది శ్రీ కూర్మ శిలాశాసన శిల్పి సాక్ష్యము కలదు.

'పరగనీరాతి పడమటి పలకయందు
పఙ్త్తి తడబడిచెరిపియు పంక్తినిగిడి
చెక్కినాడను నను నింద్దసేయవలదు
కలవు చేతప్పులని మది దెలియవలయు.'[1]

ఈ శిల్పి స్వయముగా కవి యగుటవలన శాసనము నందలి తన చేతప్పును తానేకనుగొని, చెరిపి చెక్కియున్నాడు. కాని, నన్నూరుపాటిశిల్పి విద్యాధికుడు కాకపోవుటచేత కాబోలు, తన చేతప్పును తానే కనుగొని, చెరిపి చెక్కలేక పోయినాడు. ఇంతేకాక, శాసనకర్తలును శాసనములలో దొర్లిన శిల్పి చేతప్పులను పరీక్షించి, మరల సవరింపజేసినట్లు కనబడలేదు. అనేకశాసనములలో శిల్పిలిఖితదోషములు నిరాక్షేపముగా కనబడుచున్నవి.

ఇట్లే కేయూరబాహుచరిత్ర కావ్యములోకూడ వెలనాటి చోడవంశము తల్లక్రిందులై యున్నది. ఇది మంచన కవి వ్రాసిన తప్పో? లేక లేఖకుల చేతప్పో? తెలియదు.

---

[1] శా. ప. మం., భా. 2, పు. 81, నెం. 40.

| శాసనము[1] | కావ్యము[2] | మూలము |
|---|---|---|
| గొంక | గొంక | గొంక |
| \| | \| | \| |
| కులోత్తుంగచోడ | రాజేంద్రచోడ | రాజేంద్రచోడ |
| \| | \| | \| |
| గొంక | చోడ ? | గొంక |
| \| | \| | \| |
| పృథ్వీశ్వర | పృథ్వీశ | పృథ్వీశ |

నన్నూరుపాడు శాసనములో తండ్రిపేరు తాతపేరుగా మారినట్లే, మంచనకవి కావ్యములోకూడ తండ్రిపేరు తాతపేరుగా మారియున్నది.

'ధీరుండా గోవిందన
కూరిమి నందనుఁడు వెలసెఁ గొమ్మనగొంక
క్ష్మారమణున కుదయించిన
వీరుఁడు రాజేంద్రచోడ విభుప్రెగ్గడయై.

..............................

'ఆకొమ్మన ప్రెగ్గడ సుతుఁ
డై కేతన చోడభూమిపాత్మజుఁడై ధై
ర్యాకరుఁ డగు పృథ్వీశ మ
హీకాంతుని మంత్రియయ్యె నెంతయుఁ బేర్మిన్'.

---

[1] భారతి., సం. 4, సం. 10, పు. 115-122.

[2] కే. బా. చ., ఆ. 1, ప. 28, 31.

O. L. No. D. 480.

మూడవ తాటియాకులో 'చోడన' అని పాఠాంతరము కలదు.

ఇట్లు మంచనకవి వెలనాటి చోడవంశమును వర్ణించుట శాసనవంశక్రమవిరుద్ధము. ఇంతకంటె 'గొంకభూమిపాత్మజుఁడు—పృథ్వీశ మహీకాంతుడు' అని కవి వర్ణించియుండుననుట సహేతుకమైనను, గణభంగములేకపోయినను, రెండవ గొంకరాజు కులోత్తుంగ రాజేంద్రచోడుని కొడుకని చెప్పినట్లు కావ్యావతారికలో మరేపద్యముల్లో నిదర్శనములేదు. చూచివ్రాతలో ఆపద్యమును వ్రాతకాఁడు పొరబాటుగా విడిచిపెట్టినాడేమో? తెలియదు. ఎట్లయినను, వెలనాటి చోడవంశములోకూడ నన్నూరుపాడు కరికాల చోడవంశములోవలెనే, చేతప్పులుకలవనుట నిస్సందేహము.

నెల్లూరుజిల్లా శిలాశాసనసంపుటములలో మరియొక చోడవంశము ఇట్టిదున్నట్లు నాకు కనబడలేదు. క్రీ. శ. 1097 తేది నన్నూరుపాడు శిల్పి చెక్కిన శాసనలిఖితదోషమును చారిత్రకులు గుర్తింపకపోవుటచేతనే; దానకాలములేని కాకతీయగణపతికాలమునాటి పెద్దచెరుకూరు శిలాశాసన దానకాలమును చక్కగా నిర్ణయింపలేకపోయినారు. లేనిచో, కవికాలనిర్ణయ మింతవివాదములకు మూలమయ్యెడిదికాదు.

'ఈ (పెద్దచెఱుకూరు) శాసనమునందలి వంశవృక్షము నకును పైనఁ గనుపఱచిన నన్నూరు శాసనమునందలి వంశవృక్షమునకును గొంత పోలికయున్నది. నన్నచోడ, సూరభూప, రాజరాజులందును నిందును నొక్కరీతిగనే యొక్క కాలమునందే యున్నారు. నన్నిచోడునకును, చోడబల్లికిని నడుమ నా శాసనమున కంట్రువంక్యరాజు గనఁబడుచున్నాఁడు.

ఆతనిని దొలగించినచో, నీరెండు శాసనములందలి వంశ వృత్తము లొకటియేయని చెప్పవచ్చును. వెంకన కొడుకు వంక్యరాజనియు నాతని కొడుకు బల్లెరాజనియు వ్రాయవలసి యుండగా శాసనలేఖకుడు పొరబడియెనేమోయని తోచు చున్నది. ఇంతకు నిది యూహయే కాని యాధారమున్నది కాదు............

ఇంతవఱకు లభించిన శాసనము లన్నిటిలోను బల్లిచోడ నన్నిచోడులను తండ్రి కొడుకులుగాఁ జెప్పఁబడినదీ (పెద్దచెఱుకూరి) శాసనమొక్కటియే. శాసనములనుబట్టి కవి కాలనిర్ణయముచేయఁ దలపెట్టినచో నందుల కుపయోగించునది యీ శాసనముదక్క మఱియొక్కటి యింతవఱకు లభ్యముకాలేదు కావున మనకవి కాలనిర్ణయముచేయుటకీ శాసనముదక్క గత్యంతరములేదు. దీనినివిడచి వేఱుమార్గమునఁ గవికాలనిర్ణయము చేసితిమేని యీ శాసనమునకు సమాధాన మొసంగుమని పండితు లడుగకపోరు. ఈ శాసన కర్త పాకనాఁ డిరువదియొక్కవేయిని బరిపాలించినవాఁడని చెప్పుకొనియున్నాఁడు. కవి నన్నచోడుఁడుకూడఁ దనతండ్రి పాకనాఁ డిరువదియొక్కవేయిని బరిపాలించినవాఁడని చెప్పియున్నాడు. కావున నీ శాసనమందలి నన్నిచోడుఁడే కవి నన్నిచోడుఁడని చెప్పదగియున్నది."[1] అని క్రీ. శ. 1946 లో శ్రీ శేషయ్యగారు నన్నూరుపాడు శాసనకవివంశమును సందేహించియు, ఆ నన్నూరుపాడు శిలాశాసనదానకాలా

---

[1] ఆం. క. త. భా. 1, పు. 188—190.

ధారముతోడనే దానకాలములేని పెద్దచెరుకూరు దానకాల మును, నేను క్రీ. శ. 1940 లో నిర్ణయించినట్లే, నిర్ణయించి యున్నారని స్పష్టమగుచున్నది.

కావ్యావతారికలో కవిరాజశిఖామణి తన తండ్రి చోడబల్లి 'పాకపాటి-కధీశుడు' అనియు, తన గురువు జంగమ మల్లికార్జునదేవుండు 'శ్రీ నగోత్తుంగమణి శ్రీ సంగతుడు-"[1] అనియు చెప్పుటయే గాక, తాను 'ఒరయూరి కధిపతిని'[2] అని చెప్పకొనుట వివాదాంశముగానున్నది. అందువల్ల 'ఇతఁడు కావేరీతీరమున నొరయూరను పట్టణము రాజధానిగా గోదా వరి సింహాళ మధ్యదేశము నేలెను."[3] అనుక్రమ నిది కలి గించుచున్నది. తన తండ్రి పాకనాటి సంబంధమును, తన గురువు రేనాటి సంబంధమును విడనాడి, కవి తాను తమిళ నాటి సంబంధమును కల్పించుకొనుట దేశవిరుద్ధముగానున్నది. కవి మనుమని క్రీ. శ. 1097 తేది నన్నూరుపాడు దానము పాకనాటిలోని దేనని, మరియొక దానకాలములేని నన్నూరు పాడు శాసనచరిత్ర చెప్పుచున్నది.

> "నన్నూరి కీవలను.........
> సూర్యవంశులకుం బాకనాంటి
> బ్రతిష్ఠగాం నిల్పినది."[4]

---

[1] కు. సం., ఆ. 1, వ. 58.

[2] కు. సం., ఆ. 1, ప. 54.

[3] కు. సం., భా. 1, పీఠిక, పు. 1.

[4] సె. ఇ. శా., భా. 8, పు. 1071-1072., సెం. 91.

దానకాలములేని పెద్దచెరుకూరు దానము కమ్మనాటిలోనిదైనను, దానిలో కవి ముమ్మిడి మనుమనికి "కందుకూరి పురవరేశ్వరు"డను 'పాకనాటి' రాజ్యము స్పష్టముగా చెప్పబడియున్నది. పై కారణములనుబట్టి నన్నిచోడకవి 'ఒరయూరి - తమిళనాటి - కధిపతి' కాడనియు, తన తండ్రి, తన మనుమలవలెనే కందుకూరు పాకనాటికధిపతియనియు మనమూహించి నిశ్చయించుట కల్పితముకాదు. పాకనాటికి పడమటి సరిహద్దున రేనాటి శ్రీశైలశైవక్షేత్రముకలదు. ఇది తమిళనాటికి సమీపప్రదేశముకాదు. కాని, కందుకూరు పాకనాటికి కొంత సమీపప్రదేశమే యగును.

చోడకవి కథలో 'ఉదయాద్రి ప్రభుశృంగంబు'[1] అను పర్వత శిఖరమును వర్ణించునపుడు శబ్దశక్తి ధ్వనిగా 'ఉదయగిరి ప్రభువుయొక్క ప్రభుత్వము' అను తన పాకనాటి ప్రభుత్వ రాజధానినిగూడ సూచ్యార్థసూచన చేసినాడన్నచో, టెంకణాదిత్యకవి 'పాకనాటి కధీశు'లగు తన తండ్రి, తన మనుమలవలెనే 'అభ్యుదయగిరి పాకనాటి కధిపతి' యగునే గాని, 'ఒరయూరి - తమిళనాటి కధిపతి' కాడన వీలున్నది. కావ్యమందలి ఉదయగిరి పాకనాటికిని, పెదచెరుకూరు శాసనమందలి కందుకూరు పాకనాటికిని పూర్వకాలము నుండియు ఏకరాజ్యసంబంధము కలదు.

---

1 కు. సం., ఆ. 10, ప. 111.

(1) 'ఉదయగిరిరాజ్యానకుం జెల్లి (న) కందుకూరికిను.'[1]

(2) 'ఉదయగిరి రాజా (ర్యా)న పొంకనాండిలోను, పినాండ్లిలోను పినాకి (నీ) నది.'[2]

ఇది క్రీ. శ. 16 శతాబ్దమునాటి శాసనమైనను, తత్పూర్వముకూడ ఇట్టి రాజ్యసంబంధ మీదుర్గములు రెంటికి కలదని కవి వ్యంగ్యచరిత్రవల్ల విదితమగుచున్నది.

చోడకవి కావ్యావతారికలో తాను 'ఒరయూరి కధిపతిని' అని వ్రాయలేదనియు, 'ఉదయాద్రి కధిపతిని' అని వ్రాసినాడనియు తలచుట కల్పిత పాఠమన్నను, మరల నా కావ్యావతారికలో టెంకణాదిత్యకవి 'భారవియు వస్తుకవితను...బరగిరుదయ పర్వత శిఖరాగ్రారోహణ...వర్ణనల జనారాధితులై.'[3] అనుట రవిపక్షములోకాని, భారవికవి పక్షములోకాని సమన్వయమగుటలేదు. పోతే, అభినవ భారవి యనదగిన నవటెంకణాదిత్యకవి పక్షములో సోదాహరణముగా వస్తుకవిత సమన్వయ మగుచున్నదేమో! పరిశీలింపవలసియున్నది. తెనుగు భారవి 'వస్తుకవిత' కుదాహరణగా 'ఉదయాద్రి ప్రభుశృంగంబు – ఉదయగిరి ప్రభువు యొక్క ప్రభుత్వము' కథలో కనబడుచున్నది.

ఇంతకు కవికాలమునాటినుండియు తెనుగు చోడరాజు లేదేశము నేలుచున్నను, తాము 'ఒరయూరి కధిపతులము' అని చెప్పుకొను దురాచారమొక టున్నదనుట నిశ్చ

---

1 సౌ. ఇ. శా., సం. 2., పు. 543., సెం. 30.

2 సౌ. ఇ. శా., భా, 1., పు. 9-11, సెం. 2 (తిరుపీడు)

3 కు. సం., ఆ. 1, ప. 20.

యము. మేము కావేరీతీరమందలి యొరయూరి చోడవంశీకులమనుటకు బదులుగా ఈజాతి సూచకబిరుద మేర్పడినది. ద్రావిడ చోడులలో నన్నిచోడ నామధారులు లేనేలేరు.

క్రీ. శ. 1097 తేది నన్నూరుపాడు శిలాశాసనదాత రాజమహేంద్రునికి 'పోతపిచోడ' అను బిరుదము చెప్పబడియున్నది. ఇది 'పొత్తపియ చెన్నగుపీడుగ వాలి పాకనాండిరువదియొక్క వేయింజననేలు'[1] అనుపాకనాటి చోడవంశమునే తెలుపుచున్నది. ఇంతేకాక, రేనాటి శ్రీశైలమునకు తూర్పున గుండ్లకమ్మకు దక్షిణపశ్చిమతీరమందున్న పాకనాటిలో నన్నూరుపాడు కలదు. వెలిగొండలకు పడమట పొత్తపిమేల్పాకనాడును, తూర్పున ఉదయగిరి కీల్పాకనాడును కలవు. 'గుండ్లకమ్మ నదికీ, పెన్నానదికీ మధ్య సముద్రతీరాన ఉన్న దేశము పాకనాడు.'[2] అని శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు కీల్పాకనాటి హద్దులను వివరించియున్నారు. ఉదయగిరి పాకనాటికిని, కందుకూరు పాకనాటికిని, నన్నూరుపాటి పాకనాడు దూరప్రదేశముకాదు. ఇది కందుకూరు పాకనాటిలో మునిసనదియొద్దుననున్న నెన్నూరుపాడు కాదు; అద్దంకిసీమలో గుండ్లకమ్మ నదియొద్దుననున్న పాకనాటి మోదేపల్లి నన్నూరుపాడు. ఇప్పుడిది గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా పాకనాటిలో చేరియున్నను, పూర్వ మిది నెల్లూరుజిల్లాలోనిదై యున్నది.

---

1 శా. ప. మం., భా. 1., పు. 75, నెం. 58.

2 అం. దే. చ. సం., పు. 55.

| సబ్బారుపాడు - పెదచెరుకూరు శాసన ద్వయవంశము | గణిత - శాసన కాలములు క్రీ. శ. | శాసన ద్వయ |
|---|---|---|
| సూర్యాన్వయము | — | సూర్య |
| * | | * |
| కరికాలచోడుడు | 6 శతాబ్ది | పొత్తపి |
| * | | * |
| చాగివంకఙ్కన | — | వంకఙ్కన |
| కంట్య వంకయ్యరాజు | — | వంకయ్య |
| చోడబల్లి | 1019 | బల్లె |
| నన్నిచోడ | 1048 - 57 | నన్ని |
| సూరభూపతి | — | సూర |
| రాజమహేంద్ర పొత్తపిచోడు | 1088 - 97 | రాజ |
| ఘటంకార | — | — |
| కాకతీయ గణపతి ధర్మార్థము | 1218 - 27 | — |
| మల్లిదేవచోడ | 1218 - 27 | — |

—: తరముల భిన్నాభిప్రాయములు :—

| సమ వంశము | శ్రీ జయంతి 25. సం. త. క్రీ. శ. | శ్రీ వేటూరి 25. సం. త. క్రీ. శ. | శ్రీ నడకుదుటి 40. సం. త. క్రీ. శ. | దేవరపల్లి 30. సం. త. క్రీ. శ. |
|---|---|---|---|---|
| సూర్య | — | — | — | — |
| * | | | | |
| కరికాల | — | — | — | — |
| * | | | | |
| — | — | — | — | 938 - 68 |
| — | — | — | — | 968 - 98 |
| బల్లి | 1093 - 1118 | 1098 - 1123 | 938 - 978 | 998 - 1028 |
| నన్ని | 1118 - 43 | 1123 - 48 | 978 - 1018 | 1028 - 58 |
| సూరి | — | 1148 - 73 | 1018 - 1058 | 1058 - 88 |
| రాజ | — | — | 1058 - 98 | 1088 - 97 |
| ఘటం | 1143 - 68 | 1173 - 98 | 1098 - 1138 | 1097 - 1127 |
| — | — | — | — | — |
| తద్వంశీకుడు | 1218 | 1248 - 58 | 1218 - * | 1187 - 1227 |

కందుకూరు చోడవంశమందలి రాజమహీపతి తమ్ముడగు ఘటంకారుని వంశము తత్పూర్వమందలి పాకనాటి నన్నూరుపాడు శాసనవంశములో లేదు. నన్నూరుపాడు శాసనమందలి 'చాగివంక్కన కొడుకు కంట్రువంక్యరాజు' అను మూలపురుషు లిద్దరిపేరులు కందుకూరి పాకనాటి వంశములో చేరలేదు. పాకనాటికవి వంశములోకూడ పై మూలపురుషు లిద్దరిపేరులు లేవు. అందువల్ల కవి వంశమందలి శిల్పి చేతప్పును సప్రమాణముగా గుర్తించ వీలున్నది.

ఇదివరలో నన్నూరుపాడు దానకాలము శా. శ. ౧౦౧౦/క్రీ. శ. 1088 నాటిదిగా లెక్కింపబడుచుండినది. కాని, అది తప్పు. ఇప్పు డీదానకాలము శా. శ. ౧౦౧౯/క్రీ. శ. 1097 నాటిదిగా లెక్కింపబడవలెనని ప్రభుత్వ శాసనాధికారి[1] సవరణచెప్పుచున్నది. దానకాలము మారినను, చోడరాజుల పురుషాంతరకాలము లంతగా మారలేదు.

వెలిగొండలకు తూర్పుభాగమందలి అయ్యుదయగిరి-కందుకూరు పాకనాటిలో ప్రభుత్వము లెన్ని మారినను, కాలానుసారముగా చోడకవియు, కవివంశీకులును సామంతులుగానో, స్వతంత్రులుగానో పాకనాటి కధిపతులై, ఒరయూరి కధిపతులై, టెంకణాదిత్యులై తెనుగునాటిని పరిపాలించి రనుటకు సందేహము లేదు.

---

1 D. O. No. 119-810/885. D. 17th April 1950.
,, No. 119-1225/1337. D. 25th May 1950.

# కృతిపతులు

'గ్రంథస్థ నిదర్శనములవలన కొంతవరకు గ్రంథ కర్తతో సమకాలికులగు మహనీయులనుగూర్చియు, వారి జయాతిశయములనుగూర్చియు గొంత దెలిసికొనుట కవకాశ ముండును. గాని యిట్టిసూచన లిందులేకుండుటచే నిదర్శనాంతరముల సమకూర్చుకొని విమర్శింపవలసియున్నది.'[1] అని క్రీ. శ. 1911 లో శ్రీ బుఱ్ఱా శేషగిరిరావుగారును; 'కాలాముఖ మతాచార్యులెల్లరు బ్రహ్మచారులు. ఈమతము ప్రారంభమున నెచ్చట నుండెనో కాని క్రీ. శ. 1050 లో నుండి వనవాసిదేశమున (బళ్ళిగావె-బలగామి) బలిగ్రామ మను పురమున నెలకొన్నది.'[2] అని శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారును; 'నన్నెచోడుని గురువైన మల్లికార్జునునిబట్టి కాలనిర్ణయముచేయుట సాధ్యమైనపనికాదు. మల్లికార్జునులు పెక్కురున్నారు. నన్నెచోడుని కాలనిర్ణయముఁ జేయఁ బ్రయత్నించిన పండితులకుఁ దలయొక మల్లికార్జునుఁడును లభించి వారివారి యూహల కాధారపడుచువచ్చినాఁడు. నేను నిర్ణయించిన (క్రీ. శ. 1028–1078) కాలమున మల్లికార్జున యోగియుండవలదా? యని కొందఱడుగవచ్చును. ప్రపంచములోని మల్లికార్జునులందరును శాసనవాఙ్మయ ప్రపంచములఁ జేర్పఁబడిరని సిద్ధాంతమగువఱకు నాప్రశ్న కవకాశమే లేదు. ఆకాలమున మల్లికార్జునయోగి లేడని యెవరు చెప్పగలరు?[3]' అని శ్రీ చాగంటి శేషయ్యగారును తీర్మానించియున్నారు. క్రింది పట్టికను పరిశీలింపుడు.

---

[1] ఆం. ప. సం. సంచిక., పు. 175. [2] కు. సం., భా. 2., పీఠిక, పు. 8

[3] ఆం. క. త., భా. 1, పు. 196.

## 1. కొడుంబాలూరు శాసనము

| | |
|---|---|
| చోడ విక్రమకేసరి<br>(క్రీ. శ. 10 శతాబ్ది) | కాలాముఖ<br>తపోరాశి<br>శిష్యుడు,<br>మల్లికార్జునముని |

## 2. కావ్య రూపకము

| | |
|---|---|
| మల్లప్రభువు<br>(క్రీ. శ. 11 శతాబ్ది) | శ్రీ నగోత్తుంగమణి<br>శ్రీసంగత జంగమ<br>మల్లికార్జున యోగి,<br>శ్రీ రామేశగ (శ) వి |

## 3. కొప్పరవు శాసనము

| | |
|---|---|
| కామచోడ<br>\|<br>కన్నరచోడ    చోడబల్లిదేవుడు<br>శా. శ. 1037<br>(క్రీ. శ. 1115) | పాలూగ్వూరి<br>కాలాముఖ<br>వ్రతుడు,<br>మల్లికార్జునుడు |

## 4. ఖాజీపేట శాసనము

| | |
|---|---|
| బేతరసన<br>\|<br>దారిద్ర్యవిద్రావణ,<br>త్రిభువనమల్ల - దుగ్గనృపతి<br>శా. శ. ౧౦౧౨<br>(క్రీ. శ. 1090) | శ్రీ పర్వత ప్రసిద్ధ<br>మల్లికార్జున శిలా<br>మఠాచార్యుడు,<br>కాలాముఖ తపోధనుడు,<br>రామేశ్వర పండితుడు |

తెనుగు చోడకవి గురువు కాలాముఖయోగియో? శివయోగియో? నిర్వివాదముగా సిద్ధాంతము కాలేదు. కాకపోయినను, అవతారికలో క్రింది అభేదరూపకచరిత్రను కవి వ్యంజకము చేసినాడని విమర్శకులు గమనించలేదు.

> 'గురువున కిష్టదైవమున
> కుం బతికిం గృతిఁజెప్పి పుణ్యమున్
> వరమును దేజమున్ బడయ
> వచ్చు జగంబుల నిశ్చయంబుమ
> ద్గురువును నిష్టదైవమును
> గూర్చునిజేశుఁడుఁ దాన నాకుఁగా
> కొరునకు నిట్లు సేకుఱునె
> యొక్కటలాభము లెన్నియన్నియున్.'[1]

ఇందులో కట్టకడపట కవి 'నాకుఁగా కొరునకు నిట్లు సేకుఱునె యొక్కటలాభము లెన్నియన్నియుః' అని పేర్కొనుటవల్ల నన్నిచోడకవికాలములో కొందరు సమకాలికులగు మల్లయ్యలు కలరనియు, వారితో కవికి దగ్గరసంబంధము కలదనియు చెప్పవచ్చును. ఇంతేకాక, కావ్యావతారికలో కవి 'శ్రీ నగోత్తుంగమణిశ్రీసంగతమల్లికార్జున దేవతాకంబై జగంబులం బ్రత్యక్షుఁడై ప్రవర్తిల్లుట జంగమమల్లికార్జున దేవుండై ... నెగడు సద్గురుండు'[2] అను అభేదరూపకము చెప్పి, ఇరువురు మల్లయల పేర్లనుకూడ సూచించియున్నాడు. కాని, ప్రభువగు మూడవ మల్లయపేరును

---

[1] కు. సం., ఆ. 1, ప. 50.

[2] కు. సం., ఆ. 1, వ. 58.

సూచింపలేదు. అయినప్పటికిని, దీని పై పద్యములో 'సప్త సంతానములొప్ప నిల్పుదు ముదంబునఁదత్ (-మల్ల) ప్రభు నాజ్ఞ పెంపునన్'[1] అను కవి సూచనమాత్ర మున్నది. కాగా, ఈ మల్ల ప్రభు వెవరో? పరిశీలింపవలసియున్నది.

ఇట్లీకృతిపతి అభేదరూపకమును విభజించినచో, కవి కాలములో గురువు శ్రీగిరి జంగమమల్లికార్జున యోగియు, ఇష్టదైవము శ్రీగిరిమల్లికార్జునస్వామియు, ప్రభువు శ్రీగిరిప్రాంత జగము నేలు త్రైలోక్యమల్లరాజును కలరనిగుర్తింప వచ్చును.

మరియు, కథలోకవి తనగురువును కథానాయకునిగా ప్రవేశపెట్టి వర్ణించినపుడు, 'సోమ మనుష్యరూపధూర్జటి మునిముఖ్యలోకగురు జంగమలింగము మల్లికార్జునున్'[2] అని కూడ వర్ణించి యున్నాడు. కాబట్టి, కవి గురువు క్రీ. శ. 1044-68 మధ్య కళ్యాణిచాళుక్యరాజ్యము నేలిన మొదటి సోమేశ్వరుడను త్రైలోక్యమల్లుని కాలమునాటివాడని చెప్ప వచ్చును. మరియొక ఘట్టములో తనగురువును, తన ప్రభువును వ్యంగ్యకవి 'త్రైలోక్యపూజ్యున్'[3] అనివర్ణన కావించి, త్రైలోక్యమల్లబిరుదమును, వ్యక్తిత్వమును సూచించి యున్నాడని చెప్పవచ్చును.

పై సూచ్యార్థ సూచనల నన్నిటిని బట్టి, క్రీ. శ. 1028-58 మధ్యకాలములో ప్రబంధకవి నన్నిచోడుడును,

---

[1] కు. సం., ఆ. 1, ప. 46.

[2] కు. సం., ఆ. 6., ప. 47.

[3] కు. సం., ఆ. 8, ప. 63.

ప్రబంధకృతిపతులగు శ్రీశైలమల్లికార్జునస్వామియు, శ్రీగిరి జంగమమల్లికార్జునయోగియు, శ్రీగిరిప్రాంత చక్రవర్తియగు త్రైలోక్యమల్లచాళుక్యరాజును, తత్సామంతుడగు కాకతీయ త్రిభువనమల్లప్రోలరాజును సమకాలికులుగా నుండియుందు రని చెప్పకతప్పదు. ఈ నలుగురిలో అతిపురాతనదైవమగు శ్రీ శైలస్వామిని వదలి పెట్టినను; మిగిలిన ముగ్గురు మల్లయ్యలు కవికి సమకాలికులని చెప్పినచో, అప్పుడు 'ఒక్కటి లాభము లెన్నియన్నియున్' అను 'మల్ల' శబ్దఫలితము లన్నియు సమకూడును. పైపెచ్చు లాభము దైవబలము కూడ గిట్టుబాటగును.

శకదానకాలములేని గంగాపురశిలాశాసనములో 'శ్రీమత్ప్రతాప చక్రవర్తి జగదేకమల్ల వర్షద వ... త్రిభువన మల్ల (బే) తినాయకును'[1] అను వారిద్దరు సమకాలికులని చెప్పబడియున్నది. కాబట్టి, ఇందలి 'త్రిభువనమల్ల బేతి నాయకు(డు)' కాకతీయ వంశములోని మొదటి త్రిభువన మల్లబేతరాజగునని, అందుచేత తద్వంశీకులందరికి 'త్రిభువనమల్ల' బిరుదనామమేర్పడినదని నిశ్చయింపవచ్చును.

పశ్చిమచాళుక్యవంశములో క్రీ. శ. 1138-50 మధ్య రెండవ జగదేకమల్లరాజు కలడుకాని, కాకతీయవంశములో ఇతనికి సమకాలికు డగు బేతరాజొక్కడుకూడ లేడు. మొదటి జగదేకమల్లు క్రీ. శ. 1014 లో సింహాసన మెక్కినాడు. దీనికితర్వాత 8 సంవత్సరములకు దానమివ్వ

[1] తె. శా., పు. 105-106.

బడినది. కాన, రెంటిని కలిపి, క్రీ. శ. 1022 విజయరాజ్యములో గంగాపుర శాసనదానమివ్వబడినదని నిర్ణయింపక తప్పదు.

దశకస్తుతిలో చోడకవి 'లోకత్రయాధారున్ నిన్ మదిఁ గొల్వ కున్కియుఅవే దారిద్ర్యవిద్రావణా!'[1] అని పేర్కొన్న కృతిపతులలో 'త్రైలోక్యమల్లదారిద్ర్యవిద్రావణా!' అను మొదటి పశ్చిమచాళుక్యరాజును, 'త్రిభువనమల్లదారిద్ర్యవిద్రావణా!' అను మొదటి కాకతీయప్రోలరాజును, 'త్రైలోక్యమల్లదారిద్ర్యవిద్రావణా!' అను శ్రీగిరి జంగమమల్లికార్జునయోగియు సమకాలికులుగా చేరియున్నారన్నచో, ఇందలి 'లోకత్రయ' శబ్దౌచిత్యము బోధపడును. 'త్రైలోక్య-త్రిభువన' పర్యాయమే 'లోకత్రయ' పద ప్రయోగము.

ఇది శివస్తుతిగాను, గురుస్తుతిగాను, ప్రభుస్తుతిగాను రచింపబడిన దశకము కాబట్టి, దీనిలో చోడకవి స్పష్టబిరుదులను వాడలేదు. ఖాజీపేట శిలాశాసనమందు మొదటి కాకతీయ ప్రోలరాజు ప్రశస్తిలో 'భద్రంగవిద్రావణా!'[2] అను బిరుదమున్నను, దశకమకుటములో ఇముడుచున్నను, కవి దీనిని వాడక; 'దారిద్ర్యవిద్రావణా!' అని మార్చి, సర్వసామాన్య బిరుదముగా కృతిపతులు ముగ్గురిని స్తుతించియున్నాడు. అయినను, కాకతీయవంశీకు లీకవిసంబోధన

---

[1] కు. సం., ఆ. 10, ప. 90.

[2] భారతి., సం. 8, సం. 8., పు. 190.
'ప్రోలక్షమాపాలకో...భద్రంగవిద్రావణః'

సామాన్యబిరుదమునే, తమ వంశప్రశస్తిలో చేర్చుకొన్నట్లు కొన్ని శాసననిదర్శనములు కలవు.

కృతిపతియగు జంగమమల్లికార్జునుడు జంగమజాతి వాడుకాడు. కావ్యావతారికలోను, కథలోను కవి తన వస్తుకవితాగురువును బ్రహ్మచారియనియు, బ్రాహ్మణుడనియు వాచ్యముగా నిరూపించియున్నాడు.

'నింగిముట్టియున్న - జంగమ మల్లయ
వరమునందుఁగనిన - వస్తుకవితఁ
దగిలివారియంద - సెగడింతు రవికి దీ
పమున నర్చలిచ్చు - పగిదిపోలె.'

.....................

'వాసనగా శివాగమము
వర్ణనకెక్కఁ బ్రయోగసదర్థముల్
దేసిగ నాత్మశిష్యులకుఁ
దెల్పుచు సద్విధినున్న నిష్కళా
భ్యాసమునందు లీనమగు
భావమునిల్పి వెలుంగుచున్న స
ద్భూసురముఖ్య విప్రముని
పుంగవు జంగమమల్లికార్జునుఁ.'[1]

పై ప్రమాణములనుబట్టి, నన్నెచోడుని వస్తుకవితాగురువు విప్రజాతి యోగియనియు, శిష్యునికి సమకాలికుడనియు స్పష్టమగుచున్నను; 'కుమారసంభవకృతిపతి యా

---

[1] కు. సం., ఆ. 6., ప. 79.

'వైరాగ్యనిరతుండు'. కు. సం., ఆ. 1, వ. 58.

మల్లికార్జున యోగులలో నెవ్వఁడయినను నాతఁడు తప్పక నన్నెచోడుని సమకాలికుఁడేయని తలంపనవసరము లేదని నా యభిప్రాయము. అట్లే నిర్ణయింపవలెననుటకుఁ దగినన్ని యవకాశములు గ్రంథమునఁ గానరావు.'[1] అని 1939 లో శ్రీ బండారు తమ్మయ్యగారు తీర్మానించుట సత్యదూరము. కృతిపతి అభేదరూపక చరిత్రనుబట్టి, గురుశిష్యు లిద్దరు సమ కాలికులని స్పష్టమగుచున్నది.

క్రీ. శ. 1050 లో వనవాసి దేశమున కాలాముఖ మఠమున్నట్లు శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు పీఠికలో వ్రాసియున్నారు. ఇది జంగమమల్లికార్జునునిచే నిర్మింప జేయబడిన కాలాముఖమఠమన్నచో, కుమారసంభవకావ్య కర్తయు, ముగ్గురు కృతిపతులును క్రీ. శ. 11 శతాబ్ది మధ్యకాలమువారగుచున్నారని భావించవచ్చును. పైన వివరించిన రూపక చరిత్ర కాలమున కీకాలాముఖమఠనిర్మాణ కాలము సమకాలికమై తార్కాణ మిచ్చుచున్నది.

క్రీ. శ. 1035 తేది బలగామి శాసనములలో నొక దానియందు 'లకుళ' మతప్రశంస కలదు. అది 'జగదేకమల్ల' బిరుదుగల 'ఇమ్మడి జయసింహుని కాలమునాటిది.' అందు 'అద్వైతవాదిభూజకుఠారం ... శ్రీమల్లకులీశ్వరపండితగ్గె'[2] అను శైవుని ప్రస్తావనకలదు. ఇతడు 'లకులీశ్వర' నామాంకితుడో? లేక 'శ్రీమల్ల(ల) కులీశ్వరపండితు'డో?

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 38.

[2] మై. శా., పు. 146.

తెలియదు. 'లకుల, కాలాముఖ' మతనామాంతరములు భిన్నశైవమతములు కావని కాకతీయుల దానశాసనములు చెప్పుచున్నవి. 'కాళాముఖ తపోధనదుం...రామేశ్వరపండితగ్గే[1]' అను దుర్గరాజు ఖాజీపేటశాసనమును, 'రామేశ్వర పండితోయం వేత్తాలకులేశ్వరాగమ'[2] అను రెండవ ప్రోలరాజు మాదిరెడ్డికుంటశాసనమును కలిసి రామేశ్వర పండితుని శైవమతమును తెల్పుచున్నవి. కాలాముఖమతములో అద్వైతమతము నిరాకరింపబడినను, శివాద్వైత మతమునకు తావున్నదనుపక్షములో కుమారసంభవకృతి పతిమతము కాలాముఖమతమనవీలున్నది. లేనిచో, ఇది సందేహాగ్రస్తమే యగుచున్నది.

'కాలాముఖులు-వీరి సిద్ధాంత మేదో స్పష్టముగాఁ దెలియరాదు.'[3] అని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారుకూడ సందేహించియున్నారు.

బలగామిశాసనమందలి 'వరకాలాముఖచక్రవర్తి... కవిగమకివాదివాగ్మిప్రముఖవిద్వజ్జనానందకారణ జంగమకల్పభూజదుం వేదాంతసిద్ధాంతాగమ...అర్థనిర్ణయనిరుక్తమం... శ్రీ గౌతమోమునిః'[4] అను కాలాముఖ శైవముని ప్రశస్తికిని, కావ్యమందలి 'కవిగమకివాగ్మి, జంగమలింగముమల్లికార్జున'[5]

---

1 భారతి, సం. 8, సం. 8., పు. 191.

2 కా. సం., పు. 88.

3 బ. పు., పీఠిక., పు. 72.

4 కు. సం., భా. 2, పీఠిక., పు. 6.

5 కు. సం., ఆ. 3, ప. 112-111.

యోగికినిమధ్య 'జంగమ' శబ్దాది సాదృశ్యమున్నను, ఇది కాలాముఖమతసూచకచిహ్నము కాదు. అవతారికలో 'జంగబులం బ్రత్యక్షుంబై ప్రవర్తిల్లుట జంగమ - దేవుండై - నెగడు' నని కవివివరణ చరిత్ర చెప్పుచున్నది. ఇట్లే శాసనములో 'జగంబులదాతయై ప్రవర్తిల్లుట జంగమకల్ప వృక్షమ్' అని అభేదరూపకము కల్పింపబడినది. ఎట్లయినను, కాలాముఖయోగుల కీ 'జంగమ' బిరుదముండి తీరవలెననెడి శాసనసాక్ష్యము లేదు.

'శూలం శిరసి లింగంచ
ధారిణో జంగమ స్తథా.'[1]

ఇట్టి జంగమచిహ్నములు జంగమమల్లికార్జున యోగి వేషములో కాని, పార్వతితపోవేషములో కాని కనబడలేదు.

ఇతరమతావలంబకులు శివమతదోషముల నుద్ఘాటించగా, తదాక్షేపదోషములు అన్నిమతములలో కలవని శైవకవి సమాధానము చెప్పియున్నాడు. చర్చ చాలవరకు యుక్తివాదముగా నడచినది.

'రుద్రచిహ్నలివె వీనింబుచ్చి రా నేర్చిరే!'
'వస్తువందుఁదెది కాళికు లీసుర పేర్మివింతయే!'[2]

క్రమముగా ఇవి కాపాలికమతమును, శాక్తేయమతమును సూచించుచున్నవి. కాని, 'శైవాగమవిధి దీక్షగొని-

---

[1] శం. వి., పు. 354.

[2] కు. సం., ఆ. 2, ప. 28.,
కు. సం., ఆ. 9., ప. 180.

మంత్రధ్యానవ్రతాచారంబు లుపదేశంబు గొని (ఉమాదేవి) తత్ (విప్రముని జంగమమల్లికార్జును) నియోగంబున:

1. మెయినిండ భస్మమలంది,
2. ధాతువస్త్రములు గట్టి,
3. రుద్రాక్షమాలికలు వెట్టి,
4. నెఱిజడలు పూని,
తపోవేషంబు దాల్చిపొల్చె.[1]

అను శైవమతము కాపాలికాది 'విరుద్ధాచార'[2] శైవ మతముకాదు.

'హరికంకాలము చేతిముద్ర దివిజేం
ద్రాస్థుల్ సుభూషావళుల్
గరళంబభ్యవహారమంతకతను
క్షారంబు మైపూఁత పం
కరుహాసీనశిరఃకపాలమురుభి
క్షాపాత్ర గా విశ్వ సం
హారువర్తించు మహావ్రతోపహతి సే
యంబూన నీ ప్రాప్తియే ?'[3]

ఇందలి 'మహావ్రతము' శాసనసాక్ష్యమునుబట్టి, 'కాలాముఖవ్రతమ్' గా కనబడుచున్నను; శైవకవి వాడిన 'కంకాల, కపాల' శబ్దములనుబట్టి, 'కాపాలిక మహావ్రత'

[1] కు. సం., ఆ. 6, ప. 82.

[2] కు. సం., ఆ. 2, ప. 21.

[3] కు. సం., ఆ. 4, ప. 77.

మనుటకును వీలిచ్చుచున్నది. 'శ్రీ రామానుజాచార్యులు... కాలాముఖులఁ గాపాలికులలో భేదముగాఁ జెప్పెను.' అని శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి పీఠిక చెప్పుచున్నది.

'అంతనంద కొందఱు ('మాంసోపదంశకంబు లాస్వాదించుచు) మధుపాన గోష్ఠికింజొచ్చి మండలార్చనదీర్చి'[1] అని కవి వ్రాసినప్పు డీకాళిక (శాక్తేయ) మతములోచేరని మరి కొందరుకూడ నందు కలరని స్పష్టమగుచున్నది.

'—తథా కాలాముఖాపికపాలపాత్రభోజనశవభస్మస్నాన తత్ప్రాశనలగుడధారణసురాకుంభస్థాపన తదాధార దేవపూజాదిక మైహికాముష్మికసకలఫలసాధనమభిదధతి.'[2]

—శ్రీ రామానుజాచార్యులు.

ఇట్టి 'కాళిక' మతమును కొంద రాచరించినట్లు కవి వ్రాసినాడుకాని, గురువర్ణనలో 'లగుడధారణ' మసలే చెప్పలేదు.

'జంగమమల్లికార్జునుఁ.'
'వృక్షమూల నివాసు నాతత
వేదవేది ననూనరు
ద్రాక్షధారి నఘారి నత్యమ
లాంగునున్నత మోక్షసా
పేక్షితుఁ నిరపేక్షితుఁ బుధ
వృద్ధవంద్యు ననింద్యును

1 కు. సం., ఆ. 9., ప. 127-132.

2 కు. సం., భా. 2, పీఠిక., పు. 5.

గ్రాక్షపాద సరోరుహార్చకు
నాత్మవి త్తము స త్తముఁ.'[1]

అభేదరూపకములో కవినిరూపించిన కృతిపతి జంగమ మల్లికార్జునయోగి క్రీ. శ. 1044-68 ప్రాంతశివాద్వైత యోగిగా కనబడుచున్నాడు. కాబట్టి, కుమారసంభవ కృతి పతియగు జంగమమల్లికార్జునుడు తప్పక నన్నిచోడునికి సమ కాలికుడేయని చెప్పకతప్పదు.

'తన్నుశివునికంటె - నన్యంబుగాకుండు
టెఱిఁగి తలరకుండు - డిదియెయుక్తి.
గాన మోక్షమొందు - గర్మమార్గంబునఁ
బడయఁగడఁగుటెల్ల - భ్రాంతి గాదె.'

........................

'తలఁపఁబడు వానితోడన
తలఁపులమును సెఱిచిమఱచి - తాఁబరమాత్మున్
దలఁచుట మఱవక నిజమని
నిలిచిన పురుషుండుదాన నిర్వాణియగున్.' [2]

ఇట్టి 'నిర్వాణి' యగుటవల్లనే, ఆశ్వాసాంతములో కవి తనగురువును వాచ్యముగా 'తురాషాడ్భోగి నిర్వాణ యోగిన్'[3] అని పేర్కొన్నాడు. శైవులలో '(యోగధారణాః శైవాః) యోగధారణులు'[4] కూడకలరనుటనిరాక్షేపము.

---

[1] కు. సం., ఆ. 6, ప. 80, 79.

[2] కు. సం., ఆ. 6., ప. 72-76.

[3] కు. సం., ఆ. 1, ప. 134

[4] బ. పు., పీఠిక., పు. 68.

అన్ని శైవమతములను చోడకవి సమదృష్టితో అద్వైతిగా చూచినందువల్లనే,

'ఇన్నిరూపులందు - నేరూపునిజముగా
నెఱుఁగవచ్చువీని - నెల్లనొక్క
రూపుసేయ నెవ్వ - రో పురుషు?......'[1]

అని కృతకశివునిచేత ప్రశ్నింపజేసినాడు. ఇది 'శివయోగి'[2] శివాద్వైతమతము.

క్రీ. శ. 1940 భారతి[3] లో నేను మొదట ప్రకటించిన నన్నూరుపాడుశాసనకాలమునే శ్రీ చాగంటి శేషయ్యగారు స్వల్పసందేహముతో, మార్పులతో అంగీకరించియు, గ్రంథాంతరంగిక కవిగద్యకాలము నాక్షేపించుట సహేతుకము కాదు. క్రీ. శ. 11 శతాబ్దిలో ముగ్గురు మల్లయ్యలతో కవిసమకాలికుడై యున్నట్లు అభేదరూపకధ్వని చరిత్ర చెప్పుచున్నదని విమర్శకులు మరచిపోగూడదు.

క్రీ. శ. 1097 తేది ఖాజీపేట శిలాశాసనమందలి 'కాళాముఖతపోధనరుం శ్రీపర్వతప్రసిద్ధమల్లికార్జునశిళామఠాచార్యరుం' అను కాలాముఖశిలామఠమునాటికి మల్లికార్జునుడు సజీవుడైయున్నాడో? లేడో? స్పష్టముగా తెలియదు. 'మల్లిషణ తపోధనరా అన్నదానక్కుమ్'

---

1 కు. సం., ఆ. 7., ప. 24.

2 కు. సం., ఆ. 2, ప. 109.

'శివయోగతత్పరుఁడు'

3 భారతి, ఏప్రెల్, 1940.

అనునది 'మల్లిపవర్ణ (త) తపోధను'లనుటకుబదులు తప్పుగా చెక్కినరూపము కాబోలు ?

క్రీ. శ. 1114 తేది కొప్పరపుశాసనమందలి 'పాలూర్పుర సముత్పన్నం ధృత కాలాముఖవ్రతమ్ మల్లికార్జునమ్'[1] అను కాలాముఖవ్రతుడు కవికాలమునకు 60 ఏండ్లు తర్వాత, కమ్మనాటిసేలుచున్న 'కన్నరదేవునితమ్ముడగు చోడబల్లి'కి గురువగుచున్నాడే కాని, అంతకుముందే కనబడుచున్న క్రీ. శ. 1054 తేది కావ్యకర్త నన్నిచోడునికి వస్తుకవితాగురువు కానేకాడు.

ఎట్లయినను, క్రీ. శ. 1044-68 మధ్య పశ్చిమ చాళుక్య త్రైలోక్యమల్లరాజను మొదటిసోమేశ్వరుని కాలములో శ్రీశైలజంగమమల్లికార్జునయోగియున్నట్లు అభేద రూపకసమకాలచరిత్ర చెప్పుచున్నదనుట గ్రంథాంతరంగిక సాక్ష్యము.

---

## దేశకాలములు

'ఈతని రాజ్యవ్యాప్తినిగూర్చిగాని, రాజ్యాంగవిషయములగూర్చిగాని గ్రంథమం దొక్కమాటయైనను లేదు గదా. సంపాదకులు వ్రాసిన యంశము లెచ్చటనుండి సంపాదింపబడినవి ? ఆ ముచ్చట నించుకైన సంపాదకీయశీర్షికయం దెత్తుకొనకుండుట ధర్మమేనా?'[2] అని క్రీ. శ. 1911 లో

---

[1] ఆం. సా. ప. ప., సం. 14, సం. 1, పు. 19.

[2] ఆం. ప. సం. సంచిక., (1911), పు. 176.

శ్రీ బుర్రా శేషగిరిరావుగారును; 'కవికాలమును నిశ్చయించుటకై ప్రధానసాధనము కవిగ్రంథము నారంభించిన సంవత్సరమునో పూర్తిచేసిన సంవత్సరమునో పుస్తకమున వ్రాసికొనుట. ఈ (చోడ)కవి యదియుఁ జేసియుండలేదు.'[1] అని శ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారును; యుద్ధఘట్టములో మనకవి 'తారకాసురునామాక్షరంబులు సకల దిక్తట శిలాపట్టంబుల శక్తిధరముఖవిజయప్రశస్తి శాసన లిఖితాక్షరంబులయ్యె' నని చెప్పియుండెను. గాన నాతఁడును తన విజయమును, వృత్తమును శాసనమునఁ జెక్కించియే యుండును. అదియో, అట్టిదియో లభించినపుడుగాని మన కవి ఈనాఁటివాఁడని నిర్ణయింప నవకాశములేదు.'[2] అని శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారును తీర్మానించినారు. కాని, వీరన్నట్లు కవిగ్రంథములో కవికాలములు 'విజయప్రశస్తి శాసనలిఖితాక్షరంబులు' కాకపోలేదు.

కావ్యావతారికలో నన్నిచోడుడను టెంకణాదిత్యకవి మార్గకవుల నిట్లు వర్ణించియున్నాడు.

'భారవియు వస్తుకవితను
భారవియును బరగిరుదయ-పర్వతశిఖరా
గ్రారోహణేంద్రకీలన
గారోహణవర్ణనలజ - నారాధితులై.'

1 ఆం. క. చ., భా. 1, పు. 190.

2 కు. సం. విమర్శ., పు. 207.

'క్రమమున నుద్భటుఁడు గవి
త్వము మెఱయఁగుమారసంభ-వమ్ము నలంకా
రము గూఢవస్తుమయకా
వ్యముగా హారులీలఁ జెప్పి - హారు మెచ్చించెన్.'

...................

'అన్యతారకవితతుల నాదరించి
వెలయు సత్కవిబుధ గురుబలము వడసి
యొనర దైవజ్ఞునట్ల శుభోదయమున
దివ్యసుకృతిఁ బ్రతిష్ఠింతుఁ దిరముగాఁగ.'[1]

'పయిపద్యములలో అన్యతారకవితతులనఁగా శుభేతర నక్షత్రగణములనియే సహజార్థము. ఇతరులను వంచించు కుకవి సమూహములను వ్యంగ్యార్థముగూడ గ్రహింపవచ్చును.'[2] అని శ్రీ బండారు తమ్మయ్యగారు సిద్ధాంతము చేసియున్నారు. కాని, 'ఇతరులను వంచించు - తారకవి' కుకవి కాడని; యుక్తికవియని తదలంకారము నిరూపించుచున్నది.

'పని చేతను పరవంచన
మొనరించి మర్మమును గావ - యుక్తియనఁబడున్.'[3]

ఇట్లయినయెడ లీ 'అన్యతారకవి - తుల్యయుక్తికవి' కాకపోదు. 'అన్యశబ్దమునకు తుల్యార్థము[4]' కూడ కలదు. తారకవితను 'ఎత్తుజిత్తనఁగ నింపెసఁగుయుక్తి' కవితయన

1 కు. సం., ఆ. 1., ప. 20, 21, 34.

2 ఆం. సా. ప. ప., సం. 28., సం. 1, పు. 43.

3 అ. సా. సం., పు. 67.

4 "అన్యోభిన్నతుల్యయోః" (నానార్థరత్నమాల.)

వీలున్నది. తెనుగులో లేకపోయినను, ఇట్టి నిఘంటు ప్రమాణము హిందీభాషలో కలదు. 'సబై తారకో తార్— ఉపాయ్, యుక్తి.'[1] 'వేదతంత్రాదులన్నిటిలో యుక్తిశాలి యొక్క యుక్తి' కలదు కాని, భక్తిలేదని హిందీకవిఆక్షేపము.

'తారకవి రచితకృతియును
దారకవి రచిత సుకృతియుఁ - దానడఁగు.'[2]

ఎట్లయినను, మనమీ 'తుల్యతారకవి' జిత్తులకు లోపడకూడదు.

'యుక్తికవిరచించిన వంచనకృతియును, యుక్తి కవిరచించిన మర్మసత్యసుకృతియును తనలో తానడగు' ననుటయుక్తిమర్మము కాకపోదు.

'తారకంబుఁ జూచు దారివేఱేకద్దు,
సమముగాను జూడఁ జక్కఁబడును;
వెఱ్ఱిగానుజూడ వెలుఁగెల్లఁ బాఉరా!'[3]

అను వేమనయోగి అద్వైతవ్యాఖ్యానమే మన కిప్పుడు శరణ్యము.

మొదటి కందపద్యమున టేంకణాదిత్యకవి వర్ణించిన భారవులిద్దరిలో మార్గకవి సంస్కృత వస్తుకవితాపక్షము

---

1 'యంత్రమంత్ర ఔ వేదతంత్రమేఁ సబై తారకో తార్.'
(హిందీ శబ్దసంగ్రహ్.)

2 కు. సం., ఆ. 10, ప. 153.

3 వే. ప., ప. 889.

సమన్వయమైనట్లు; తుల్యమార్గకవిభారవి వస్తుకవితాపక్షాంతరము ఉదాహరణపూర్వకముగా సమన్వయమగుటలేదు.

'కాంతిగలసూర్యుడు వస్తుప్రదర్శనమందు ఉదయాచలశిఖరము కొనకెక్కుటచేతను, భారవివస్తుకవితయందు ఇంద్రకీలపర్వతశిఖరమునెక్కు వర్ణనలచేతను జనారాధితులై భారవులనబరగిరి.' ఇది కవిభావమైనచో 'వస్తుకవిత-వస్తుప్రదర్శన' శ్లేషార్థములో వాడబడినదన వీలున్నది.

మార్గకవితయందు ఇంద్రకీలపర్వతమునెక్కు వర్ణనలను వర్ణించి భారవిజనారాధితుడై పరగినాడనుట కుదాహరణము: కిరాతార్జునీయ సంస్కృతకావ్యము కలదు. కాని, వస్తుకవితయందు ఉదయపర్వతమునెక్కు వర్ణనలు కావించి తుల్యభారవి జనారాధితుడై పరగినాడనుట కుదాహరణములేదు. సూర్యుడు రచించిన వస్తుకవిత కుదాహరణము చిక్కలేదు. కాని, సమానార్థములో 'రవి-కవి' శ్లేష చెప్పుటకలదు. 'రవికాననిచో కవిగాంచునే కద!' అని చాటువు.

'ఉంకణాదిత్యుడు వస్తుకవితయందు ఉదయగిరిశిఖరము కొనకెక్కు వర్ణనలచేతను, భారవి వస్తుకవితయందు ఇంద్రకీలపర్వతమునెక్కు వర్ణనలచేతను సర్వజనులచే పూజితులై భారవులై వెలసిరి.' అను వ్యంగ్యసంకేతము నిందు కవి సూచించినాడన వీలున్నది.

రెండవ కందపద్యములో ఉంకణాదిత్యకవి వర్ణించిన 'క్రమమున నుద్భటుఁడు...అలంకారము గూఢవస్తుమయ

కావ్యముగా. . . చెప్పి" నందు కుదాహరణము: కావ్యాలంకార సారసంగ్రహమను సంస్కృతకావ్యముకలదు. సారసంగ్రహమం దలంకారముల కుదాహరణముగా చెప్పిన పద్యములలో పార్వతీపరమేశ్వరుల స్వయంవరకథ వ్రాయబడియున్నది. తల్లక్షణపద్యములందు అలంకారశాస్త్రము ముగిసినను, తల్లక్ష్యపద్యములలో పార్వతీపరమేశ్వరుల పరిణయకథ ముగియలేదు. స్వయంవరముతో అలంకారసారమును, కథాసారమును పరిసమాప్తమైనవి. పరిణయముకాని దంపతులకు కుమారసంభవమగుట సనాతనాచారముకాదు. కానప్పుడు, ఉద్భటకవి కావ్యాలంకార సారసంగ్రహము కుమారసంభవము కానేరదు.

'క్రమమున టేంకణాదిత్యుడు తెనుగః కుమారసంభవమ్ము నలంకారము గూఢవస్తుమయకావ్యముగా హరులీల చెప్పి హరుమెచ్చించెః.' అనువ్యంగ్యసంకేతమే ఇక్కడ కూడ కనబడుచున్నది. 'రవి, ఉద్భట, ఆదిత్య' నామములు శబ్దశక్తి ధ్వనిగా కవినిగాని, టేంకణాదిత్యచోడునికాని సూచింపక పోవుకద! మార్గకవులవస్తుకవితలు ఎట్టివైనను, దేశికవిజాను తెనుగు కుమారసంభవమందలి వస్తుకవిత ఎట్టిదో? కనుగొనవలసియున్నది.

'నన్నెచోడుని గ్రంథములో ననవసరశ్లేషలకు, గూఢభావములకుఁ దావులేదు. 'సరళముగాఁగ భావములు. . .' అని గ్రంథావతారికలో ఘంటాపథముగ నాతఁడు చెప్పికొనిన పద్యమిందుకు నిదర్శనము. మనయూహ

లను బలపఱచుటకు, సిద్ధాంతముల నిల్వరించుటకు గూఢత్వము నారోపించి యాతని పదప్రయోగములకు విపరీతార్థములు చెప్పబూనుట యాతని కపచార మొనర్చుటయే యని నా యభిప్రాయము'.[1] అని శ్రీ బండారు తమ్మయ్యగారు మనల నెచ్చరించుచున్నారు. కాని, తుల్యతారకవి యుక్తి వంచనకు లోబడక, తన్మర్మసత్య మెట్టిదో? ముందు కనుగొందము.

'గుఱుతెఱిఁగి వస్తుచయమున
కొఱఁగాడు నా దీపవర్తి - యనుబోలె నిజ
మ్మెఱిఁగి కృతివస్తుసమితికి
వఱలఁగ మదినెఱుఁగు విబుధ - వర్గముఁ దలఁతున్.'[2]

దీనిలో 'చీకటి' పదము లేకపోయినను, 'దీప' శబ్దమున్నది. ఇట్లే 'వంచన' పదము లేకపోయినను, 'నిజ' శబ్దము లేకపోలేదు. కాగా, ఇది యుక్తివంచన మర్మకవిత యగునో? గూఢవంచన గూఢోక్తి యగునో? దేహళీ దీపబంధమను వ్యంగ్యవస్తుకవిత యగునో? విమర్శకులే నిశ్చయించుట శ్రేష్ఠము.

కుమారస్వామికి దేవతలు సేనాధిపాభిషేకంబుచేసి, యువరాజపట్టంబు గట్టునప్పటి కథలో క్రింది పద్యోత్తరార్ధంబు కలదు.

'ప్రభతోఁ బూర్వాబ్ధిలో వె-
ల్వడి రవిమణిరుక్ - భాసమానోదయాద్రి

1 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 42-43.
2 కు. సం., ఆ. 1, ప. 26.

ప్రభు శృంగం బెక్కినట్ల -
ప్రతిహతవిభవా - పారతేజోమయుండై.'[1]

దీనిలో 'రవి ఉదయాద్రిప్రభుశృంగం బెక్కినట్లు' పోల్చి, కథలో దేశికవి 'బాలసూర్యు డుదయాచలోన్నత శిఖరము నెక్కినట్లు కుమారస్వామి ఉరుసింహాసనాసీను డయ్యె' అని వర్ణించియున్నాడు. కాని, ఇది టెంకణాదిత్యుని దేశివస్తుకవిత కుదాహరణముకూడ నగునన్నచో, 'భారవియు నవమణులకాంతులతో ప్రకాశించుచున్న ఉదయగిరి ప్రభువుయొక్క ప్రభుత్వము నెక్కె' ననుట కాధారమగు చున్నది. కాగా, ఇప్పుడు 'అభినవభారవియు వస్తుకవితను భారవియును బరగిరి'. అను టెంకణాదిత్యుని బిరుదు కొంతకు కొంత గోచరించును.

యుద్ధవిజయానంతరము 'త్రినయన, షణ్ముఖు' ల 'దివ్యాలింగనము' ను దేశికవి వర్ణించునప్పు డీ 'వస్తుకవిత' కింకొక యుదాహరణ మిచ్చియున్నాడు.

'ద్వాదశార్ధార్ధనయనునా - ద్వాదశార్ధ
వదనుఁ డొగిఁ జుట్టె నిజభుజ - ద్వాదశమున
నుదయదశశతకిరణుఁ డ - య్యుదయనగముఁ
గిట్టి దశశతకరములఁ - జుట్టినట్లు.'[2]

దీనిలో కథ తప్ప, మరే వ్యంగ్య వస్తుకవిత లేదన వీలున్నది. ఆ విమర్శకూడ కలదు.

---

1 కు. సం., ఆ. 10., ప. 111.

2 కు. సం., ఆ. 12, ప. 214.

'ఇక రెడ్డిగారి చిత్రప్రదర్శన మించుక పరామర్శింతము. . . మూఁడుకన్నులవానిని (శివుని) ఆఱుమోములవాఁడు (కుమారస్వామి) తనపదిరెండుచేతులతోడను, వేయి కిరణములుగల యుదయభానుఁ డుదయాద్రిని దనవేయికరముల (కిరణముల)తోఁ బొదివినట్లు కౌఁగిలించెనని దీని యర్థము. అనుప్రాస మను శబ్దాలంకారము, నుపమయను నర్థాలంకారము తప్ప దీనిలో మఱేయలంకారములుగాని, శ్లేషార్థములుగాని లేవు. మొదటి రెండుపాదములలోని సంఖ్యలను గలిపి (3 + 6 + 12 = 21) దానిని మూఁడు, నాలుగుపాదములలోఁ గానవచ్చు వేయి (దశశత) యను సంఖ్యతో గుణించిన ఇరువదియొక్క వేయియగును గాన నట్టిసంఖ్యగల గ్రామములను గలిగిన పాకనాటికిఁ దా నధిపతి ననియు నందలి యుదయనగము = ఉదయగిరి తనరాజధాని యనియు నన్నెచోడుఁడు గూఢముగాఁ జెప్పెనని రెడ్డిగారి ప్రదర్శనము. గ్రంథావతారికలోనే తనతండ్రి పాకనాటియం దిరువదియొక్క వేయిటి కధీశుఁడని తేటతెల్లముగఁ జెప్పిన నన్నెచోడునకు మరల నావిషయమునే చెప్పుట కీడొంక తిరుగుడు మార్గమేల? రాజధానినిఁగూడఁ బేర్కొనవలె ననెడి తలంపే యాతనికిఁ గల్గినచోఁ బయిదానితోపాటు దానిని మొదటనే చెప్పియుండఁడా?'[1] అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారు తమ్మయ్యగారు నన్ను ప్రశ్నించియున్నారు. కాని, ఇది 'యుక్తివంచనమర్మము' నెరింగించు విమర్శ కాదు.

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 45.

దీనిలో కథ లేదనకూడదు. కాని, కథేతరవ్యంగ్యము కూడ కలదనుట గణితనిదర్శనము. మొదట నే నీగీతపద్యమందలి సంఖ్యలను రూపకగణితముగా లెక్కించియుంటిని. కనుక, 'దీనిలో మఱే యలంకారములుగాని... లేవు.'' అని విమర్శకు లాక్షేపించినారు. ఇది రూపకాలంకారము కాదన్నను, దీనిలో గణితకవిదేశకాలములు లేవనవీలు లేదు. పూర్వార్ధసంఖ్యల మొత్తము తదుత్తరార్ధసంఖ్యల మొత్తములతో కలిపి, లెక్కింపబడుచున్నది.

| | |
|---|---|
| 1000 | 1000 |
| 21 | (21) |
| 21000 | 979 |

గీతిసంఖ్యలనిట్లు లెక్కించుట కవకాశములేదన్నను, మరల రూపకమే కనబడును.

ఇందు 'అపుష్టార్థ మర్ధార్థపదము'[1] లను దోషార్థ సంఖ్యలను కవి ప్రయోగించి, తద్దోషపరిహారముగా రూపక సంఖ్యాగణితచమత్కారమును సమకూర్చియున్నాడు. మొదట కొంత చెప్పినను, విమర్శకుల కీకీలకము బోధపడలేదు.

పూర్వార్ధమందు 'ద్వాదశార్ధార్ధ' సమభాగసంఖ్యలను, మరల 'ద్వాదశార్ధ + ద్వాదశ' సమభాగసంఖ్యలను; తదుత్తరార్ధమందు 'దశశత' సమభాగసంఖ్యలను, మరల 'దశశత' సమభాగసంఖ్యలను రూపకగణితవిభాగసంఖ్యలుగా

1 కా., చూ., ఉ. 6., ప. 77.

వ్యంగ్యవస్తుకవి వర్ణించియున్నాడు. శబ్దాలంకారసాదృశ్యము చాలవరకు రూపకవిభాగసంఖ్యలలో కనబడుచున్నది.

అర్ధార్ధ దోషసంఖ్యలు '(12-6-3 తీసివేత :) 12 + 6 + 3 = 21' కూడిక మొత్తమును, మరల '(12 — 6 + 12 తీసివేత, కూడిక :) 12 + 6 + 12 = 30' కూడిక మొత్తమును సమకూర్చుచున్నవి. పూర్వార్ధములో రూపకగణిత లబ్ధములు సమభాగములుగా ఉన్నవనవీలున్నది. పూర్వార్ధ దోషసంఖ్యలలో '21 + 30 = 51' కుల్లుమొత్త మున్నది. ఇది '21 — 21' రూపకపుమొత్తము కావలయునన్న, ఇందు 'త్రినయన—షడ్వదన' కథానాయకుల '3 + 6 = 9' కుల్లుమొత్తము (కథ) వ్యంగ్యగణితములో లోపించవలెను. కాగా, ఇప్పుడు కథేతరరూపకము మిగులుటకు కారణము బోధపడును. కథానాయకునిదగు 'నిజభుజద్వాదశము' వ్యంగ్యకవి 'నిజభుజము' కూడ కావచ్చును. కావున, ఆ 'పన్నెండు' కథేతరగణితమున లోపించదు. అప్పుడిది '21 — (9) — 21' మొత్తములుగా విభాగమై 'ఏకవింశతి—ఏకవింశతి' రూపకమును సూచించుటయేకాక, 'నవ' వ్యంగ్యవస్తుకవితనుకూడ సూచించి నిశ్శ్లేషమగుచున్నది. ఇట్లు పూర్వార్ధములో '21 — 21' నవరూపకగర్భితసంఖ్యలు నిదర్శనమిచ్చుచున్నను, లెక్కింపకుండ లేవనకూడదు.

కథయందలి '3 + 6 + 12 = 21' కుల్లుమొత్తము కూడ నిశ్శ్లేషరూపకగణితమునే నిదర్శనమిచ్చుచున్నది. కాన, దీనిలో కథతప్ప, మరేయలంకారములు లేవనవీలులేదు,

నిర్దోషసంఖ్యలు '10 × 100 = 1000' పెంపకపు మొత్తమును, మరల '10 × 100 = 1000' పెంపకపుమొత్తమునుకూడ నిచ్చుచున్నవి. ఉత్తరార్ధములోని లబ్ధములు రూపకసమభాగసంఖ్యలుగా ఉన్నవి. ఉపమాలంకారమునందలి శబ్దాలంకారసంఖ్యలు 'దశశత—దశశత' మొత్తములుగా విభాగమై, ఉత్తరార్ధరూపకమును నిశ్శేషముగా నిరూపించుచున్నవి. కాన, గీతిసంఖ్యలలో రూపకాలంకారము లేదనకూడదు.

గీతమందలి తీసివేతలెక్కను తీసివేతసంఖ్యలు, పెంపకపులెక్కను పెంపకపుసంఖ్యలు సూచ్యార్థసూచన చేయుచున్నవి. కాబట్టి, గీతిసంఖ్యలలో పెంపకము, తీసివేతలెక్కలు రెండును కలవనక తప్పదు.

ఇక నీ గీతిరూపకసంఖ్యల గణితనిదర్శనఫలితములను కనుగొనవలసియున్నది.

| | |
|---|---|
| 1000 | 1000 |
| 21 | 21 |
| 21000 | 979 |

అయ్యుదయగిరి గీతిరూపకసంఖ్యలు గణితభేదముతో నిరర్థకసంఖ్యలుకాక, కావ్యావతారికలో చోడకవి వాచ్యముగా పేర్కొన్న 'పాకనాడిరువదియొక్కవేయి'[1]

[1] కు. సం., ఆ. 1, ప. 53.

అను '21000' దేశఫలితమును, 'శుభోదయము'[1] అను 'శా. శ. 979' దేశకాలఫలితమును నిదర్శనమిచ్చుచున్నవి. కవిగీతిగణితమందలి శా. శ. 979 వర్షములకు వి. శ. 1114 వర్షంబులును, క్రీ. శ. 1057 సంవత్సరములును, దుర్ముఖసంవత్సరమును సమకాలము లగుచున్నవి.

పక్షాంతరకథగా లోపించిన '9' శేషము '$4\frac{1}{2}/4\frac{1}{2}$' నవరూపకకాలముగా విభాగమై, రూపక కాలములో తగ్గిపోయి, శా. శ. ($979-4\frac{1}{2}=$) $974\frac{1}{2}$ దక్షిణాయనయుద్ధకాలము నెరిగించుచుచున్నది. శా. శ. 974–75 కాలమునకు వి. శ. $1109\frac{1}{2}$ దక్షిణాయనకాలమును, క్రీ. శ. 1052 జూన్–డిసెంబరు నెలల దక్షిణాయనకాలమును, నందనసంవత్సరదక్షిణాయనకాలమును సమకాలికము లగుచున్నవి. కవిరాజశిఖామణి టెంకణాదిత్యబిరుద మీ దక్షిణదేశదండయాత్రతో సార్థకమగుచున్నది. ఈ క్రీ. శ. 1053 కాలమును నే నింకొకమార్గముగా నిరూపించినప్పుడు 'నన్నచోడమహాకవి తనకాలమును చెప్పదలచుకొన్నచో నిన్నిపద్యములలో నింత డొంకతిరుగుడుగాఁ జెప్పియుండఁడు.'[2] అని క్రీ. శ. 1946 లో శ్రీ చాగంటి శేషయ్యగా రాక్షేపించి యున్నారు. ఇప్పు డీగీతిగణితరూపకకాలము 'విస్ఫురత్ + (వి) జయచైత్రసంపద'[3] లేకపోయినను, క్రీ. శ. 1052–53

---

1 కు. సం., ఆ. 1, ప. 34.

2 ఆం. క. త., భా. 1, పు. 20.

3 కు. సం., ఆ. 12, ప. 181.

ప్రాంతకాలమును చమత్కారముగా నిదర్శనమిచ్చుచున్నది. కావున, 'ఒక్కపద్యములో' కవి తనకాలము చెప్పలేదనుట కిక తావులేదు. ఇది 'డొంకతిరుగుడు' కాలమగునో? అభినవభారవియనబరగు అయ్యలదయగిరి వేంకటాదిత్యుని నవవస్తుకవితా 'శుభోదయ' కాలమగునో? నిశ్చయింపుడు.

క్రీ. శ. 1939 లో ప్రకటింపబడ్డ నా మొదటివ్యాసమందలి 'జయచైత్రసంపద కనుగుణమైన ౯౭౯...శాలివాహన శకసంవత్సర'[1] కాల మెక్కడిదో? శ్రీ తమ్మయ్యగారి కప్పుడు బోధపడకపోయినను, ఇప్పుడైనను బోధపడకపోదుగద! మొదట నే నిందలి 21000 వేల అయ్యలదయగిరి రూపక దేశచరిత్రను మాత్రమే చెప్పి, శా. శ. 979 రూపక కాలచరిత్రనుచెప్పక విడిచిపెట్టితిని. విమర్శకు లీయుక్తిని గమనించినారో? లేదో? కాని, 'విక్రమధనుండు...కాలనేమి'[2] ఘట్టమందలి 'శతముఖ దశశత-వర్ష'[3] విక్రమశక కాలము నాక్షేపించునప్పుడు 'తెనుఁగునాట శాలివాహన శకము పరంపరాగతముగ వ్యవహరింపఁబడుచుండ విక్రమ శకమునేల యెరువుతెచ్చుకొనవలెను?'[4] అని ప్రశ్నించి, సందేహించుట సరికాదు. నిజాని కీవిమర్శ ఉన్న శాలిశక కాలమును లేదనుటకంటె, వేరుకాదు.

---

1 ఆం. భూ., ఫిబ్రవరి, 1939., సం., పు. 301-304.

2 కు. సం., ఆ. 12, ప. 99.

3 కు. సం., ఆ. 12, వ. 91.

4 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47.

స్థూలముగా మొదట నేనుచెప్పిన శా. శ. 3 సంవత్సరముల వ్యత్యాసకాలము, సూక్ష్మముగా ఇప్పుడు $4\frac{1}{2}$ సంవత్సరముగా కనబడుచున్నది. అయినను, ఇది రూపకములో లీనమైపోవుచున్నది. ఇది 'క్రమమున — (తెనుగు) కుమారసంభవమ్ము నలంకారము (రూపకగణితము) గూఢవస్తుమయకావ్యముగా (కాలలీల) చెప్పి (కాలకాలు) మెచ్చించె.'[1] అను తెనుగు వేంకణాదిత్యుని గూఢోక్తియగునో? కాదో? నిశ్చయింపుడు.

గీతమందలి వ్యంగ్యసంఖ్యలు మరల రూపకసంఖ్యలు కావన్నను, ఇందు '21/1000—30/1000' అర్థార్థగణిత సంఖ్యలైనను లేవన వీలులేదు.

| | |
|---|---|
| 1000 | 1000 |
| 21 | 30 |
| 21000 | 970 |

లెక్కలలో ఒకసారి వాడిన సంఖ్యలను మరలవాడలేదు. ఇట్టిది శా. శ. 970/ క్రీ. శ. 1048 సర్వజిత్ సంవత్సరయుద్ధకాలము నిచ్చుచున్నది.

రూపక-రూపకేతర గణితములు రెంటిలో అయ్యుదయగిరి 21000 పాకనాటి గణితము మారలేదు. కాని, తద్విజయకాలగణితము మాత్రమే తొమ్మిది సంవత్సరముల భేదముగా మారియున్నది. గీతిగణితము రూపకేతరమైన

క్రీ. శ. 1048 తేది పాకనాటి సర్వజిత్ సంవత్సరయుద్ధమును, రూపకమైనచో క్రీ. శ. 1052-53 తేది పాకనాటి విజయ సంవత్సరయుద్ధమును తెలుపుచున్నది. గీతివంగ్యసంఖ్యా గణితమందు స్థూలముగా క్రీ. శ. 1048-57 మధ్య కొన్ని పాకనాటి యుద్ధములు జరిగినట్లు కనబడుచున్నవి.

అయ్యుదయగిరి పాకనాటిరాజ్యము క్రీ. శ. 1048-57 మధ్యకాలములో తూర్పు వేంగిచాళుక్యుల సామ్రాజ్యములో చేరిన దేశాని, పడమటి కళ్యాణిచాళుక్యుల సామ్రాజ్యము లోనిది కాదని చారిత్రకు లూహించుచున్నారు. కావున, అయ్యుదయగిరి పాకనాటి యుద్ధము వేంగిచాళుక్యులకును, కళ్యాణిచాళుక్యులకును మధ్యజరిగిన యుద్ధముగా భావించ వీలున్నది.

'మొదటి ప్రోలరాజు సేనాని యొకడు కాంచీన గరముపై దాడి వెడలి చోళరాజునకు పరాభవమొనర్చి యానగరకవాటమును హరించి తన యేలికయగు కాకతి వల్లభునకు విజయలక్ష్మీవివాహము నొనర్చెనని పిల్లలమర్రి, పాలంపేట శాసనములనుండి తెలియవచ్చుచున్నది. ఈ విషయము కాకతీయచరిత్రమునకు చాలముఖ్యమైనది. కాకతీయులకాలమును నిర్ణయించునెడ నీ మొదటి ప్రోల రాజే పైకాకతివల్లభుడని చెప్పియుంటిమి.'[1]

—(శ్రీ) మారేమండ రామారావుగారు.

[1] కా. సంచిక., పు. 15.

'కర్ణాటదండనాథుడు మహాసామంతాధిపతి పొలకేశి త్రైలోక్యమల్లుని యాదేశానుసారము కాంచీపురమును బట్టుకొని నిరాకులుడై తగులబెట్టెను.* కాంచీపురము చోళభూపతులకు రెండవరాజధాని. పొలకేశిమహాప్రచండదండనాయకుడు. బనవాసి ౧౨౦౦౦ రాజ్యమునకు పాలకుడు. అతడు చోళదండనాథులను నిర్జించి దిగ్విజయముచేసి రాజాధిరాజు బనవాసిరాజ్యమునకు చేసినదానికి ప్రతీకారముచేసి వచ్చెను. పొలకేశి, చోడదేశదండయాత్ర శ. ౯౭౦ కు సరియైన (క్రీ. శ. 1048) సర్వధారి సంవత్సరమున నడచినట్లు దోచును.'[1]

—శ్రీ భావరాజు వెంకటకృష్ణరావుగారు

ఇది గీతికవి క్రీ. శ. 1048 గణితకాలముతో సరిపోవుచున్నది. వేంగిచాళుక్యులు తమబంధువులగు కంచిచోడులకు యుద్ధసహాయము చేయకుండుటకై, కళ్యాణిచాళుక్యులీపాకనాటియుద్ధమును ప్రోత్సహించినారనుట రాజనీతి.

'బెల్గామి శిలాశాసనము (శ. సం. 976) నందు సోమేశ్వరుడను పాశ్చాత్యచాళుక్యునకును నొక చోడవిభునకును యుద్ధముజరిగినట్లును, నందు చోడవిభుడు నిహతుడైనట్లును, జెప్పబడియున్నది.'[2]

—శ్రీ బుర్రా శేషగిరిరావుగారు.

* (ఎ. క., సం. ౭., సొరాబు., నెం. ౩౨౫)

[1] రా. రా. న., పు. 122.

[2] ఆం. ప. సం. సంచిక., (1911), పు. 176.

ఇది కవిగీతమందలి క్రీ. శ. 1052-53 తేది పాకనాటి యుద్ధరూపకసమకాలముతో సరిపోవుచున్నది.

క్రీ. శ. 1054 తేది బెల్గాంమి శాసనమందలి 'నిహతుడైన చోడవిభుడు' క్రీ. శ. 1048-57 ప్రాంతగీతికవి 'తొల్లి మడియఁడే - టెంకణాదిత్యుఁడనిʼ' అను 'నన్నిచోడుడు' కాకూడదా? అన్న, కాదనియే గీతికాలసమాధానము కనబడుచున్నది. ఇది కంచిప్రభువగు రాజాధిరాజచోడుని మరణవృత్తాంతమైయున్నది.

'వాఙ్మయమునకుఁ జేరిన నన్నెచోడుఁడు (పశ్చిమ చళుక్యయుద్ధములో నిహతుఁడైన విషయము శ్రుతపూర్వమగుటచేతను, రాజరాజనరేంద్రుఁడు మృతుడైనతోడనే విజయాదిత్యుఁడు రాజ్యము నాక్రమించుకొన్నకాలములో నాఁటి పశ్చిమచాళుక్యవిక్రమాదిత్యుఁడు వేంగిపై దండెత్తి వచ్చుటయు నాతనితో యుద్ధముచేసి కులోత్తుంగుఁ డాతని జయించుటచేతను, ఆకాలముననే యనఁగా) రాజరాజనరేంద్రుని మృతికిని విక్రమచోడుని ప్రాతినిధ్యమునకును మధ్య 1063 పైన 1070 లోఁగా మరణించియుండవలయునని తేలుచున్నది.'[1] అని క్రీ. శ. 1936 లో శ్రీ కే. నారాయణరావుగారును; 'మంచన కేయూరబాహుచరిత్రమందలి పద్యమునుబట్టి వెలనాటి చోడమనుజేంద్రుని యాజ్ఞచే అమాత్య కొమ్మన ఏకవింశతిసహస్రగ్రామసంకలితమగు పాకనాటి నేలుచున్నట్లు తెలియుచున్నది. ఈ కొమ్మన క్రీ. శ. 1144

---

[1] ఆం. వా. చ. సం., పు. 48, 49.

ప్రాంతమువాఁడగు రెండవగొంకనిసంధివిగ్రహి కావున నింతకుపూర్వమే వెలనాటిచోళులు పాకనాటిని జయించి యుండిరని తోఁచుచున్నది. క్రీ. శ. 1120-27 ప్రాంతమున నాంధ్రదేశము పశ్చిమచాళుక్యరాజుల వశమైయున్నది. ఆ కాలమున చోడబల్లి పాకనాటి కధీశ్వరుఁడైన పశ్చిమ చాళుక్యరాజుతోఁ బోరియుండవచ్చును......పాకనాటి కధీశుఁడైయున్న మననన్నిచోడుడుగూడ వీరితోడియుద్ధములు సలిపినను సలిపియుండవచ్చును. పశ్చిమచాళుక్యులతోఁ బోరాడి రణనిహతుఁడయ్యెనను కథలోని సత్యాసత్యములనుగూర్చి నిశ్చయింప శక్యముకాకున్నను, పశ్చిమ చాళుక్యుల కీదేశముతోఁ గలిగిన సన్నిహితసంబంధమునుబట్టి యాప్రాంతపుకన్నడకవులతో మననన్నిచోడునికి ప్రత్యేకపరిచయము కలుగుట తటస్థించి యుండునని చెప్ప వచ్చును.'[1] అని క్రీ. శ. 1948లో ద్వితీయసంపాదకులు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారును నిర్ణయించియున్నారు. కాని, నన్నూరుపాడు శాసనపట్టికను కనుగొన్నచో వీరు చెప్పినకాలము కవిమనుమలకాలమగుచున్న దేకాని, కవి నన్నిచోడునికాలముకాదని స్పష్టమగుచున్నది.

ఇంతేకాక, వేంకణాదిత్యుండయ్యుదయగిరిని ముట్టడించి జయించినకాలము క్రీ. శ. 1048-57 మధ్యకాలమని కవిగీతిగణితము స్థూలసూక్ష్మముగా నిరూపించుచున్నది. కాబట్టి, ఇది క్రీ. శ. 1119-20 ప్రాంతయుద్ధమనుట కాల

---

[1] కు. సం., పీఠిక., పు. 13-14.

క్రమవిరుద్ధము. ఇది 'దారిద్ర్యవైరియనుపేర నెగడు కాకతి రాజుల.జేకొని డాయం గతాంధ్రరాజ్యము నిలిపి(రి)'[1] అను క్రీ. శ. 1119-20 తేది రెండవ ప్రోలరాజుకాలమునాటి కవి మనుమల యుద్ధమగుచున్నదేకాని, మొదటి ప్రోలరాజు కాలమునాటి కవియుద్ధము కాదనక తప్పదు. అనగా ఇది కవి కాలమునాటి మొదటి దారిద్ర్యవిద్రావణుని యుద్ధము కాద నియు, కవిమనుమలనాటి మూడవ దారిద్ర్యవైరియుద్ధ మనియు స్పష్టమగుచున్నది.

ఇట్లు పశ్చిమచాళుక్యచక్రవర్తులకును, కాకతీయ ప్రభువులకును, తెనుగు పాకనాటిచోడులకును మధ్య సామంత రాజ్యసంబంధ ముండుటవల్ల కవితండ్రి చోడబల్లియు, కవి నన్నిచోడుడును పాశ్చాత్యచాళుక్యచక్రవర్తులతో యుద్ధ ములు కావించి మరణించిరని తలచుటకంటె, కాకతీయ సామంతులతోపాటు, తెనుగుచోడులు పశ్చిమచాళుక్యుల పక్షమున వేంగిచాళుక్యులతో పోరాడి మరణించి యుందు రనుట కవకాశ మెక్కువగా కలదు.

క్రీ. శ. 1044-68 మధ్యకాలములో కళ్యాణి చాళుక్య రాజ్యము నేలు మొదటి త్రైలోక్యమల్లుడను సోమేశ్వర చాళుక్యరాజును, క్రీ. శ. 1022-79 మధ్యకాలములో కాకతీయరాజ్యము నేలు సామంతుడగు మొదటి ప్రోల రాజును, క్రీ. శ. 1028-58 మధ్యకాలములో పాకనాటి రాజ్యము నేలు ఉపసామంతరాజగు నన్నిచోడకవిచేత

---

[1] తె. శా., పు. 95., సం. 54.

కుమారసంభవప్రబంధమును రచింపజేసినట్లు గీతిగణితసమకాలికచరిత్ర చెప్పుచున్నది. త్రైలోక్యమల్లచాళుక్యుని అభేదరూపకకృతిపతిత్వ మీగీతికాలగణితమును బలపరచుచున్నది.

అవతారికలో చోడకవి 'దేశికవితఁ బుట్టించి నిలిపిరి— చాళుక్యరాజు మొదలుగఁ బలువుర్' అన్నప్పుడు క్రమముగా వీరందరు దేశికవులుకాక, అక్రమముగా దేశికవితాపోషకులే యగుదురు; ఆ మొదటి చాళుక్యరాజు త్రైలోక్యమల్లచాళుక్యరాజేల కాకూడదో? తెలియదు. పలువురిలో కాకతిరాజును, కవిగురువును కలరు కదా! నిజానికిది దేశికవిస్తుతియగునే కాని, దేశికవితాపోషకులస్తుతి కాదు.

అభ్యుదయగిరిగీతిలో వ్యంగ్యకవి శాలిశకకాలమే యున్నదనుపక్షమున, ఆశకకాలము తీసివేత లెక్కగా యేల లెక్కింపవలెను? కూడిక లెక్కగా ఏల లెక్కింపకూడదు? అని విమర్శకులు ప్రశ్నించుట కవకాశమున్నది. రెంటిలో క్రిందికాల వ్యత్యాసము కలదు.

| | |
|---|---|
| 1000 | 1000 |
| 30 | 30 |
| 970 | 1030 |

తీసివేత శాలిశకకాలమునుబట్టి పాకనాటియుద్ధము క్రీ. శ. 1048 తేదినాటిదికాగా; కూడిక శాలిశకకాలమునుబట్టి క్రీ. శ. 1108 తేదినాటిదిగా మారుచున్నది. రెంటిలో 60 సంవత్సరముల కాలవ్యవధికలదు. కాబట్టి,

ఇది శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు నిశ్చయించిన క్రీ. శ. 1120 ప్రాంతమందలి వెల్నాటిచోడుల పాకపాటి యుద్ధ కాలమే యగుచున్నదని వాదించుట కవకాశ మీగీతిగణిత కాలమం దున్నది. కాని, ఈ గీతములోని కవియుద్ధకాల మెట్లు లెక్కింపవలెనో? సూచించు 'అన్యతారకవిత(తి)' దీనిలో లేకపోలేదు.

అయ్యుదయగిరిశిలాపట్టమందలి 'దశశత, దశశత' శబ్దాలంకారసంఖ్యలను మాత్రమే లెక్కించిన యెడల, ఇది '10 + 100 + 1000 = 1110' విక్రమశక కాలముగా మారి గీతిగణితకాలనిదర్శన మిచ్చుచున్నది. ఇది క్రీ. శ. 1053 సంవత్సరమునకు సమకాల మగుచున్నది. గీతమందలి శా. శ. 974½ రూపకకాల మీ వి. శ. 1109½ సమ కాలముతో ఉత్తరాయణకాలభేదముగా సరిపోవుచున్నది. అనగా అయ్యుదయగిరిగీతియుద్ధము క్రీ. శ. 1052-53 మధ్యకాలమున జరిగినదనుట కాలభేదముకాదు.

ఇక గీతి వి. శ. 1110 కాలములో విడిచిపెట్టిన సంఖ్య లన్నియు* కలిసి శా. శ. 941 కాలమై కవితండ్రి పాకనాటి యుద్ధకాలమును నిరూపించుచున్నవి. ఇది క్రీ. శ. 1019 తేదీకి సమకాలమగుచున్నది. తనతండ్రి పాకనాటిలోని కొంత

---

* పూర్వార్ధములోనిది '21 + 30 = 51' మొత్తమును, ఉత్తరార్ధము లోనిది ('దశశతము'లో 'దశోత్తరశతము') 1000 – 110 = 890 మొత్తమును కలిపినయెడ లీ శా. శ. 941/ క్రీ. శ. 1019 కాలమేర్పడు చున్నది.

రాజ్యము శత్రురాజులస్వాధీనముకాగా, పిమ్మట కవి దానిని మరల జయించినట్లు కనబడుచున్నది. కనుక, గీతి యుద్ధకాలమును తీసి వేతలెక్కతో నిర్ణయింపవలెనే కాని, కూడికలెక్కతో నిశ్చయింప వీలులేదు. ఇట్లెన్నివిధముల జూచినను గీతి కవికాలము శా.శ. 970-79/ క్రీ. శ. 1048-57 మధ్యకాలమగుచున్నదని స్థూలసూక్ష్మముగా నిర్ణయింప వీలున్నది.

ఇట్లయినయెడ లీగీతిలోని సంఖ్య లన్నియు తండ్రి కొడుకుల యుద్ధకాలములకే సరిపోవుచున్నవి. కాని, కవి దేశగణితమునకు మిగులవు. మిగులక పోయినప్పటికిని, ఇందలి శబ్దశక్తిధ్వని గీతికవి దేశచరిత్రనుకూడ స్థాపించుచున్నది. కథలో కథానాయకులు తండ్రికుమారులుగా ఉన్నట్లు స్పష్టమగుచున్నది. కాన, గీతిధ్వనిచరిత్రలోకూడ ఇది తండ్రి కుమారుల దివ్యాలింగనమువంటి దగుచున్నది.

'తండ్రి నాతని కుమారుడు సమీపించి తనచేతులతో కౌగిలించినట్లే; ఆయుదయగిరిని టెంకణాదిత్యుడు సమీపించి తనచేతులతో ముట్టడించె'. అను గీతికవిచరిత్రను తద్గణిత దేశకాలములు సప్రమాణముగా నిరూపించుచున్నవి. ఇప్పు డీ ' నవభారవి నవమణిరుగ్భాసమానోదయాద్రిప్రభుప్రభుత్వంబు '[1] లెక్కను గుర్తింప వీలున్నది.

'భారవియు వస్తుకవితను—బర(గె) నుదయపర్వత శిఖరాగ్రారోహణ—వర్ణనల జనారాధితు(డై)'[2] అను నిది

---

[1] కు. సం., ఆ. 10, ప. 111.

[2] కు. సం., ఆ. 1, ప. 20.

తెనుగుభారవివస్తుకవితయగునో? కాదో? నిర్ణయింపుఁడు. శ్రీ తమ్మయ్యగారును, శ్రీ శేషయ్యగారును పేర్కొన్నట్లు ఇది 'డొంకతిరుగుడు'[1] కవితయగునో? లేక అభినవభారవి పేర్కొన్న తెనుగువ్యంగ్య 'వస్తుకవిత' యగునో? పండితులే నిర్ణయింప సమర్థులు.

'వాచ్యార్థము శబ్దశాస్త్రజ్ఞానముచేఁ దెలియును. వ్యంగ్యార్థము వక్తృ, బోద్ధవ్య, ప్రకరణ, దేశ, కాలాదులనుబట్టి తెలియును...మరియు వాచ్యార్థము పదార్థజ్ఞానమును మాత్రమే కలిగించును. వ్యంగ్యార్థము రమణీయముగానుండి ఆనందమును కలిగించును.'[2] కావున, 'వ్యంగ్య వస్తుకవితను డొంకతిరుగుడు కవిత' యనుట శోచనీయము. గణితనిదర్శనములతో ఉన్నవ్యంగ్యకవివస్తుకవితాచరిత్రనే విశ్వసింపనిచో, ఇక తెనుగుకవితలో వ్యంగ్యమునకే తావు లేదు. సంబంధార్థముకంటె భిన్నమైనదే వ్యంగ్యము.

సంబంధములేనివానికి 'సంబంధమును ముడిపెట్టి శ్రీ రెడ్డిగా రాకాశహర్మ్యము నిర్మింపఁబూనుట యాశ్చర్యము. ఇట్లే పూనుకొన్నచో నిచ్చవచ్చినట్లు లే గ్రంథమునుగూర్చియైనను నెట్టిసిద్ధాంతములనైనఁ జేయవచ్చును. ఇట్టి వినోద పద్ధతులు చరిత్రకారుల సూటిదారు లెన్నటికినిఁ గానేరవు. ఆముష్మికదృష్ట్యేకపరులగు పూర్వకవులకుఁ జారిత్రకదృష్టి

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 45.
,, ఆం. క. త., భా. 1, పు. 200.
[2] కా. అ. సం., రీతి., పు. 159.

చాలఁ దక్కువ. నన్నెచోడునకు గ్రంథరచనా కాలమును, దనరాజధానిని బేర్కొనవలెననెడి తలంపే గల్గినచో వాని నాతఁడు సహజసరళసక్రమమార్గములనే చెప్పియుండును. గూఢత్వమునెడనే యాతఁడు దృష్టిఁబఱపినచోఁ దలిదండ్రుల నామములను స్వనామమునుగూడ నిగూఢములే చేసియుండును. గురునిఁగూర్చి యన్నివిశేషవర్ణనము లొనర్పకయే యుండును.'[1] అని శ్రీ బండారు తమ్మయ్యగారు నావాదమందలి వినోదపద్ధతుల నాక్షేపించి యున్నారేకాని, కవిగ్రంథ మందలి 'దేశకాలబల'మను క్రిందిరాజనీతినైనను గమనించినట్లులేదు.

'మునుకొని దేశకాలబల
మందగు దైవబలంబు గల్గఁగా
మొనసి విశేషమూలబల
మున్నిజబాహుబలంబు నచ్చిపెఁ
జని రిపులన్ జయింతురు
............నీతివిత్తముల్.'[2]

ఈ చంపకమాలను నన్నయభట్టుతో సమకాలికుడు కాబోలన్న క్షేమేంద్రకవి నాలుగైదుపదములమార్పుతో తనముద్రామాత్యమున చేర్చుకొన్నాడనుటయేకాక; సమకాలికకవియగు నన్నయభట్టుకూడ ప్రాసమార్పుతో, నైతికబల మేళనముతో తనభారతమున చేర్చికొనియున్నాడు. 'అభ్యుదయగిరిగీతిశిలాపట్టమందు నవ వేంకణాదిత్యకవి విజయసంవత్సర దేశకాలబలములు వి. శ. 1110/ క్రీ. శ.

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 48.

[2] కు. సం., ఆ. 10, ప. 189.

1053 తేది 'విజయప్రశస్తి శాసనలిఖితాక్షరంబులయ్యె'[1] నను గ్రంథాంతరంగికవ్యంగ్యశాసనకాల మీయనుకరణ కవుల సమకాలికత్వమును నిశ్చయించుచున్నది.

'చతురుపాయబాహు - శక్తిక్షమావళిఁ
బారవిడిచి చిత్ర - భానుసాక్షిఁ
బాటె సర్వసిద్ధిప (థ) - మే (లి) ధరణీవ
రాహమునకు నోడి, - రాచకదుపు.'[2]

దీనిలో ఇతరేతరవర్గజవళి కుదాహరణమీయబడినది. యుద్ధమందు కృతిపతియగు విశ్వేశ్వరచాళుక్యరాజు జయించిన సర్వసిద్ధిరాజ్యచరిత్ర వర్ణించబడినది. కనుక, 'ఇం దెట్టిగూఢతకును నవకాశములేదు.' అని తీర్మానించ వీలున్నదా? లేదు.

'చిత్రభాను సంవత్సరమునకు సాక్షిగా శా. శ. ౧౩౨౪ వర్షంబుల వ్యంగ్యయుద్ధకాలము'కూడ దీనియందిమిడియున్నది. క్రీ. శ. 1402 చిత్రభానుసంవత్సర మీ విన్నకోట పెద్దన యుక్తికాలముతో సరిపోవుచున్నది. అందువల్ల దీనిని 'డొంకతిరుగుడు మార్గ'మన వీలులేదు. దీని కాలమును సిద్ధాంతముచేయు అన్యశిలాశాసనప్రమాణముకూడ కలదు.

'ఈపద్యము కావ్యాలంకారచూడామణిలో కలదనియే మనకు దెలియునుగాని ఇంతవర కిందలి విశేషమేమో మనకు తట్టలేదు. (జర్మను విశ్వవిద్యాలయ పండితుడు)

---

[1] కు. సం., ఆ. 12, వ. 190.

[2] కా. చూ., ఉ. 7, ప. 41.

నోబెల్ దొరగారు పై శాసనశ్లోకములోనుండి విశ్వేశ్వర భూపతి సర్వసిద్ధిపథ (తెనుగు పద్యములోకూడ ఇది 'పథ' అనియే యుండు ననుకొందును.) ప్రాంతమున ఆంధ్రసైన్య మును గతి (౫) బాహు (౨) శక్తి (3) భూమి (౧) వీటి గణనమున నేర్పడిన శకసంవత్సరములో అనగా ౧3౨౫ (౧3౨౮)-వ శకవర్షమున చిత్రభాను సంవత్సరమున నోడించెనని చిత్రముగ తేల్చియున్నారు. ఇది ఎంతయు చక్కగనున్నది. కవి యలంకారము నెపమున విశ్వేశ్వర భూపతి విజయసంవత్సరము నిట తెలిపియున్నాడు.'[1]

—శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు.

ఇట్టి యుక్తివంచనమర్మకాలము లన్నికావ్యములలో చిక్కకపోయినను, కొన్నికావ్యములలోనైనను కలవనుట నిస్సందేహము. 'దేహళీబంధంబు' నందు శా. శ. ౧౧౦౦/ క్రీ. శ. 1178 ప్రాంతము తనకాలమని బసవపురాణములో పాల్కురిసోమనాథకవి యుక్తిగా వ్రాసియున్నాడు. కాబట్టి, 'పూర్వకవులకుఁ జారిత్రకదృష్టి చాలఁదక్కువ' అను సరళ సిద్ధాంత మందరుకవులకు వర్తించదు.

చక్రబంధములో సింగనయుక్తిగా కృతిపతిపేరును, తనపేరును వ్రాసియు, దాని కాబంధముపేరు పెట్టక 'శార్దూల' మని పేరుపెట్టుటవల్లనే, బిల్హణీయగ్రంథకర్తృత్వము నప హరించిన కుకవిగుట్టు బయటపడినదని విమర్శకులు మరచి పోకూడదు.

---

[1] భారతి. (1928), సం. 5, సం. 9, పు. 489.

| | | | |
|---|---|---|---|
| గ | | | రా |
| | న్న | భూ | |
| సిం * | చం | ప | ర్య |
| | తి | కృ | |
| వి | | | క |

ఈ చక్రబంధరహస్యము పండితపెద్ది కృష్ణస్వామికి తెలిసియున్నచో, ఈ 'కవితావిచిత్రము' నాశ్వాసాంతపద్యములలోనుండి తొలిగించి; తనగుట్టును కాపాడుకొనియుండెడువాడనుటలో సందేహము లేదు.

'ఇట్టి వినోదపద్ధతులు చరిత్రకారుల సూటిదారులెన్నటికిని గానేరవు.'[1] అన్నచో, ఇందలి వంచనకవిచరిత్ర మాత్రమే బోధపడును; కవినిజచరిత్ర గోచరించదు. కనుక, ఇట్టి యుక్తివంచనమర్మములను చరిత్రకాదనుట తప్పు.

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 48.

* శా.— 'ధన్యాసింహాభఝంద్రకీర్తివరవి
ద్యాష్టండితార్యక్రమా
గణ్యాగర్విధనంజయాశివదము
క్తాకృత్సిగంకప్రభా

UNIVERSITY OF HYDERABAD LIBRARY HYDERABAD

అవతారికలో కవివాచ్యముగా తన[..]నాటి రా[జ]ధాని పేరునుగూడ చెప్పియున్నచో, అయ్యుదయ[గిరి] పాకనాటి గీతిలో ఇంత గణితచమత్కారము నిమిడ్చి, [...] తన దేశకాలముల నింతకాలము పరిశోధకులకంటబడకుండ దాచియుంచుటకు వీలుచిక్కెడిది కాదు. అందువల్ల, మొదట వ్యంగ్యమున కక్కరకువచ్చు సంగ్రహాచరిత్రనుమాత్రమే కవిచెప్పినాడు. అయినను, సందేహగ్రస్తుల తృప్తికొరకా ప్రణాళికనుకూడ యుక్తికవి అవతారికలో ఏర్పరచియున్నా డన వీలున్నది.

'కలుపొన్నవిరులఁ బెరుగం
గలఁకోడిరవంబు దిశలఁ - గలయఁగఁ జెలఁగన్
బొలుచు నొరయూరి కధిపతి
నలఘుపరాక్రముఁడఁ డెంక - ణాదిత్యుండన్.'[1]

29450
18-9-87

'ఈపద్యము మొదటినుండియు నద్భుతకల్పనముగాఁ గనఁబడుచున్నది. ఆయూరిలో రాతిపొన్నచెట్లు పువ్వులతోఁ బెరుగుచున్నవఁట! రాతికోళ్లు దిశలు మాఱుమ్రోయు

---

జనాన్యరాజితభూరిశాత్రవకుభృ
జ్జాతిప్రభావిక్రమా
మానాన్యారాధనత్యాగభోగజయధా
మానవ్యభాగ్యోత్తమా.'

బిల్హ ఆ. 1, ప. 151.

1. 'సింగరార్యకవి.'

2. 'చన్నభూపకృతి.' అను పేర్లీ చక్రబంధమందున్నవి.

[1] కు. సం., ఆ. 1, ప. 54.

నట్లుగా కూయుచుండునఁట! ఆహా! ఏమి యాయూరి మాహాత్మ్యము!...రాజ్యపరిమితినిగూర్చి పుస్తకములో నింతవఱ కాధారములున్నవి. అంతకంటె నెక్కువగాఁ జెప్పినచో దానికి బలవత్ప్రమాణములున్నఁగాని విశ్వాసార్హము గాదు. ఈకవి గోదావరీసింహళమధ్య దేశము నేలెనను వారు తమవాక్యమున కాధారములైన ప్రమాణములను జూపి ఋజువుచేయవలెను. మనకిప్పటికిఁ దెలిసినంతవఱకా కథనము నిరాధారమయి యవిశ్వసనీయమైనదిగాఁ గనుపట్టుచున్నది. ఈతని దిగ్విజయములును గోదావరీసింహళమధ్య దేశ పాలనమువంటివే.'[1] అని శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు సెలవిచ్చియున్నారు. కాని, ఇది చమత్కారముగా కవివాస్తవచరిత్రనుగూడ సూచింప వీలిచ్చుచున్నది. కథలో కథేతరముగా వ్యంగ్యకవి 'ఉదయాద్రిప్రభు శృంగంబు'నుతనప్రభుత్వరాజధానియని సూచించియున్నాడు. కాబట్టి, ఆ వ్యంగ్యపాఠమీపద్యమున నిముడునో? లేదో? పరిశీలించిన సత్యము కొంతకుకొంత బోధపడును.

'కలుపొన్నవిరులఁ బెరుగం
గలుకోడిరవంబు దిశల - గలయఁగఁ జెలఁగన్
బొలుచు నుదయాద్రికధిపతి
నలఘు పరాక్రముఁడఁ డెంక - ణాదిత్యుండర్.'

ఇప్పుడీపాఠాంతరము సార్థకమై 'ఒరయూరికధిపతి,' లేక 'ఉదయగిరికధిపతి' అను పాకనాటిచోడకవి సత్యచరిత్ర

[1] ఆం. క. చ., భా. 1, పు. 185.

నెరిగించుచున్నది. పైనవివరించిన గణితచరిత్ర కిది విరోధించదు. 'ఆదిత్య ఉదయాద్రి' నిత్యసంబంధ మీ 'తేంకణాదిత్య-అభ్యుదయగిరి' రాజ్యసంబంధమును బలపరచుచున్నది.

కవివస్తుకవితయందలి 'ఉదయాద్రిప్రభుశృంగంబు' కొండశిఖరము కాక, 'ఉదయగిరిప్రభువుయొక్క ప్రభుత్వము'గా మారుచున్నది. చోళశాసనములలో పురాతన-నూతనబిరుదములు రెండుకలిపి చెప్పుకొను నిదర్శనములు కొన్ని కనబడుచున్నవి.

'ఒరయూరి పురవరాధీశ్వర సూర్యవంశోద్భవ కాశ్యపగోత్ర తేంక్గణాదిత్య...కమ్మనాంటి-కొట్టియదొన-నిజరాజధా(నీశ్వర).'[1] అనుట.

ఇది క్రీ. శ. 1224-25 తేదినాటి నూతనచరిత్రమైనను, తత్పూర్వ మీసాంప్రదాయమున్నట్లు కవిగణిత చరిత్రాదులు సాక్ష్యమిచ్చుచున్నవి.

ఇక కవిరాజధానీమహిమ లెట్లు సమన్వయమగునో? కనుగొనవలసియున్నది.

'కలుపొన్నలు, కలుకోళ్లు' నిజాని కిక్కడ రాతిప్రతిమలై పూర్వమహిమలను తెల్పినను, తెలుపకపోయినను, కొండజాతివృక్షములను, కొండజాతిపక్షులను తెల్పుచున్నవి. ఇట్లే కొండజాతి 'కలునందులు' కూడకలవు. 'కలునంది' రంకె వేయకపోదు. 'కలుగచ్చ, కలుజువ్వి, కలుకానుగ,

---

[1] భా. ప. మం., భా. 1, పు. 77, నం. 59.

కలుపొన్న 'వృక్షములు పూలు పూయకపోవు. 'కారుకోడి, కలుకోడి' పక్షులు కూయకపోవు. 'కారుకోడి'ని 'కలుకోడి' యనుట కవకాశమున్నదో? లేదో? తెలియదు. ఎట్లయినను, ఇది కూతకూయు కోడి కాకపోదు. పూర్వరాజధానీనిర్జీవ మహిమలిట్లు నూతనరాజధానీసజీవమహిమలైనవి. ఇది కవినూతనరాజధానీసజీవచమత్కారము.

పై గ్రంథాంతరంగికసాక్ష్యమునుబట్టి, 'పాకనాండిరువదియొక్క వేయిటి కధీశుండు నాజను చోడబల్లికిన్ తనూజుం'డగు సత్కవినన్నిచోడుడు టెంకణాదిత్యుండై, ఒరయూరికధిపతియై, అయ్యుదయగిరి పాకనాటిప్రభువై, జనారాధితుడుకాగా; తత్పౌత్రుడగు రాజమహేంద్రపాతపి చోడుడు గుండ్లకమ్మ పాకనాటి నన్నూరుపాడుదాతయైనట్లే, తత్ప్రపౌత్రుడు పాకనాటి కందుకూరి పురవరేశ్వరుడుకాగా, శాసనకవివంశము కవికావ్యవంశము కాదని భాషాచారిత్రకు లనుట సహేతుకము కాదు.

ఇంతేకాక, మొదటి 'భద్రంగవిద్రావణు' డై, 'దారిద్ర్యవిద్రావణు'డై నెగడు కాకతిరాజులలో మొదటి ప్రోలరాజుకు చోడకవి సామంతుడైనట్లే, కాకతీయగణపతికి కవి ముమ్మడిమనుమడు సామంతుడుకాగా, కవివంశీయులు కాకతీయసామంతులు కారనవీలులేదు. మధ్యకాలములో ఎన్నివిపర్యాసములు జరిగినను, సామంతులుగానో? స్వతంత్రులుగానో? కవివంశీయు లయ్యుదయగిరి—కందుకూరు పాకనాటిని విడిచిపెట్టలేదనుట నిక్కము.

మొదటి జగదేకమల్ల జయసింహుని కాలములో మొదటి (కాకతీయ) 'త్రిభువనమల్ల బేతినాయకు' డున్నట్లు గంగాపురము శాసనసాక్ష్యము చెప్పుచున్నది. ఇట్లే మొదటి త్రైలోక్యమల్ల సోమేశ్వరుని కాలములో మొదటి ప్రోలరాజు 'శాసనబద్ధ' రాజ్యమును పొందినట్లు ఖాజీపేట శాసనచరిత్ర చెప్పుచున్నది. మరియు రెండవ త్రిభువనమల్ల (VI) విక్రమాదిత్యుని కాలములో రెండవ బేతరాజు సామంతుడుగా ఉండినట్లు మరియొక ఖాజీపేట శాసనమువల్ల స్పష్టమగుచున్నది. ఇంతటితో వీరి సామంతరాజ్యసంబంధము చెడినట్లు తోచుచున్నది.

కాకతీయులలో మొదటి ప్రతాపరుద్రుడు యుద్ధమందు తమప్రభువంశీకుడగు రెండవ త్రైలోక్యమల్ల తైలపదేవుని బంధించి, పూర్వగౌరవమును స్మరించి విడిచిపెట్టినట్లు అనుమకొండ శాసనయుద్ధచరిత్ర చెప్పుచున్నది. కావున, కాకతీయులతోపాటు, తెనుగుచోడకవివంశీకులును కొంతకాలము పశ్చిమచాళుక్య రాజ్యమునకు సామంతులుగా ఉండియుందురు.

| పశ్చిమచాళుక్యవంశము | శాసనకాలములు క్రీ. శ. | కాకతీయవంశము |
| --- | --- | --- |
| జగదేకమల్ల, జయసింహ I | 1014-44 | త్రిభువనమల్ల, బే(తి)నాయక I |
| త్రైలోక్యమల్ల, ఆహవమల్ల, సోమేశ్వర I | 1044-68 | ఖద్రంగవిద్రావణ, (దారిద్ర్య విద్రావణ), ప్రోల I |
| భువనైకమల్ల, సోమేశ్వర II | 1068-76 | |
| త్రిభువనమల్ల, విక్రమాదిత్య VI | 1076-1126 | చలమర్తిగండ, విక్రమచక్రి, త్రిభువనమల్ల బేత II |
| | | చలమర్తిగండ, దారిద్ర్యవిద్రావణ, త్రిభువనమల్ల దుర్గ |
| భూలోకమల్ల, సోమేశ్వర III | 1126-38 | చలమర్తిగండ, దారిద్ర్యవైరి, ప్రోల II |
| జగదేకమల్ల II | 1138-50 | |
| త్రైలోక్యమల్ల, తైలపదేవ II | 1150-65 | దానైకదీక్షాగురు, రుద్రదేవ |
| సోమేశ్వర IV | 1182-? | మహాదేవ |
| * | | చలమర్తిగండ, గణపతి |

| శాసనకాలములు క్రీ. శ. | తెనుగు చోడవంశము | దేశాదులు | కాలములు క్రీ. శ. |
|---|---|---|---|
| *-1022 | చోడ బిల్లి | పాకనాటి కధిపతి | 998-1028 |
| 1022-79 | నన్ని చోడ (కవి) I | ఒరయూరి కధిపతి, (అయ్యుదయగిరి కధిపతి), తెంకణాదిత్య | 1028-58 |
| | సూరప రాజు | — | 1058-88 |
| 1079-90 | పొత్తపి చోడ (రాజ) రాజ మహేంద్ర | పాకనాడు | 1088-97 |
| 1090-97 | ఘటంకార | — | 1097-1127 |
| 1097-1158 | మల్లిదేవ I | — | 1127-57 |
| 1158-95 | నన్నిచోడ II | — | 1157-87 |
| 1195-99 | | | |
| 1199-1261 | మల్లిదేవ II | కందుకూరి పురవరేశ్వర | 1187-1227 |

పై రాజవంశముల పట్టికయందలి సమకాలము లీగీతికవి వ్యంగ్యగణితచరిత్రను సప్రమాణముగా నిరూపించుచున్నవి. 'అన్యతారకవితతుల నాదరించి[1](తి)' అన్నయుక్తి కవి నన్నిచోడుని గీతిగణితములో 'అన్యనవతారా బలము' లాదరించినకాలమును, అనాదరించినకాలమును కలవు.

శిలాశాసనచరిత్రను నమ్మినను, నమ్మకపోయినను; భాషాచరిత్రను నమ్మినను, నమ్మకపోయినను; కవిప్రతిజ్ఞా సూచకముగా 'దైవజ్ఞునట్లు' ప్రతిష్ఠించిన గీతిగణితకాలములను విశ్వసింపవీలులేదన్నచో, 'నిజమ్మెఱిఁగి కృతివస్తుసమితి'[2]ని కనుగొనుడన్న కవిహెచ్చరిక వ్యర్థమగును.

---

## దారిద్ర్యవిద్రావణులు

దశకస్తుతిలో కవి పేర్కొన్న 'రామేశకవి యనునతఁడు నన్నెచోడునికాలమునకుఁ బ్రఖ్యాతుఁడై యుండఁడని ధ్వనితము.'[3] అని క్రీ. శ. 1914 లో శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారును; 'ఈ రామేశకవీశ్వరుఁడు కవికాలమునాఁటికిఁ బ్రసిద్ధుఁడయియుండిన శివభక్తుఁడైన యాంధ్రకవియయియుండును.'[4] అని క్రీ. శ. 1917 లో శ్రీ కందుకూరి వీరేశ

---

[1] కు. సం., ఆ. 1, ప. 34.

[2] కు. సం., ఆ. 1, ప. 26.

[3] కు. సం., భా. 2, లఘుటీక., పు. 116.

[4] ఆం. క. చ., భా. 1, పు. 187.

లింగము పంతులుగారును; 'ప్రకృత (ఖాజీపేటదర్గా) శాసనమునఁ గొంత కన్నడభాగము గలదని తెలిపియుంటిమి. అందు బడమటివైపున శాసనకాలము ౧౦౧౦ ప్రమోద సంవత్సరము కార్తీక బహుళ ౧౫ ఆదివారము సూర్యగ్రహణకాలమని కలదు. అచటనే కాలాముఖ తపోధనాచార్యుఁడును, శ్రీశైల మల్లికార్జునశిలామఠాచార్యుఁడును నగు రామేశ్వరభట్టారకుని ప్రశంసయుఁ గలదు. బేతభూపతి మల్లికార్జునునకు రామేశ్వరభట్టారకునకునుఁ బాదప్రక్షాళనముగావించి యొనర్చిన ధర్మము చెప్పఁబడినది. ఇంతియగాక దుగ్గనృపతియే త్రిభువనమల్లుఁడనియుఁ బేర్కొనబడినది...రెండవ బేతరాజుచే నర్చితుఁడగు రామేశ్వరుని చరిత్రము కొంత గ్రహించితిమి.'[1] అని క్రీ. శ. 1935 లో శ్రీ దూపాటి వేంకటరమణాచార్యులుగారును; 'ఖాజీపేట దరగాలో నుపయోగింపబడునప్పు డీశిల పైభాగము తెగగొట్టబడుటచే శ్రీ రమణాచార్యులవారు పరిశీలించినప్పుడాయనకు శాసన మసమగ్రముగా లభించుట సంభవించెను. కాని, మెకంజీగుమాస్తాలచే పరిశోధింపబడినప్పుడు శాసనశిల సమగ్రముగానుండుటంబట్టి వారినకలు సంపూర్ణముగా నేయున్నది...శాసనమునందు తెలుపబడిన విషయమేమన, చాళుక్యత్రిభువనమల్లరాజ్యకాలమునందు శా. శ. ౧౦౧౨ ప్రమోదూత సం. కార్తీకబహుళ ౧౫ ఆదిత్యవార సూర్యగ్రహణమునాడు మొదటిబేతరాజు పౌత్రు

---

1 కా. సంచిక, పు. 256-259.

డును, ప్రోలరాజుపుత్రుడునునగు రెండవబేతరాజు శ్రీపర్వత కాళాముఖమల్లికార్జున శిలామఠాచార్యులగు రామేశ్వరదీక్షితులకు తనచే నూతనముగా నిర్మింపబడిన శివపురమను గ్రామమును అదేగ్రామమునందు తానుప్రతిష్ఠించిన బేతేశ్వరాలయమునందు పూజాపునస్కారములు సలుపుటకును, దేవాలయఖండస్ఫుటిత నవసుధాకర్మనిర్మాణములకును, తపోధనుల కన్నదానసత్రమునడుపుటకుగాను ధారాపూర్వకముగ నిచ్చిన దానము నుద్ధరించు నుద్దేశముతో రెండవ బేతరాజుకుమారుడగు చలమర్తిగండదారిద్ర్యవిద్రావణ బిరుదాంకితుడగు త్రిభువనమల్లదుర్గరాజు ఏతద్దానమును శాసనలిఖితముగావించి శాసనస్తంభమును తనయొక్కయు, తన తండ్రియొక్కయు శ్రేయస్సుకొఱకు ఆచంద్రార్కస్థాయిగా నెలకొల్పెను. శాసనస్తంభస్థాపనసందర్భమున అనుమకొండ పురవాస్తవ్యులగు నగరముఖ్యజనులు బేతేశ్వరాలయమునందు చిరస్థాయిగా దీపములు వెలిగించుటకుగాను నిత్యము మానెడువెన్న సమర్పించిరి ... చాళుక్యవిక్రమ ౨3 సం. అనగా శా. శ. ౧౦౧౯ (క్రీ. శ. 1097-8) వఱకును బేతరాజు పరిపాలించుచుండెనని గ్రహింతుమేని, త్రిభువనమల్లదుర్గరాజపుత్రుడగు రెండవప్రోలరాజు చాళుక్య విక్రమ ४౨-వ సం. అనగా శా. శ. ౧౦3౯ (క్రీ. శ. 1117) న అనుమకొండ పద్మాక్షి గుడిశాసనమునందు నిరూపింపబడినట్లు రాజ్యము నధిష్ఠించి యుండుటంబట్టి ఈ రెండు తారీఖులమధ్య అనగా శా. శ. ౧౦౧౯ (క్రీ. శ. 1097) శా. శ, ౧౦3౯ (క్రీ. శ, 1117) లోపుగా, త్రిభు

వనమల్లదుర్గరాజు సింహాసనము నెక్కి యుండవచ్చునని యొకవిధముగా స్థూలదృష్టితో తీర్మానింపవచ్చును.... కాకతీయులచే కులగురువుగ సన్మానింపబడిన రామేశ్వర దీక్షితుడు రెండవ బేతరాజుకాలమునుండి శైవమతప్రచారము చేయుచుండెను. ఈతడు గొప్పపండితుడుగను, లకులేశ్వరాగమసిద్ధాంతవేత్తగను, ఆకాలమునందు శైవమతప్రచారకులలో నగ్రగణ్యుడుగను, కాళాముఖశైవపరంపరకు సంబంధించిన శ్రీశైలమల్లికార్జున మఠాచార్యుడుగ నుండెనని శాసనప్రామాణ్యమువలన దెలియుచున్నది. జైనమతవిసర్జన మొనరించి శైవమతదీక్షను వహించిన కాకతీయరాజులచే పెక్కు శైవాలయములను స్థాపింపజేసి యందు స్థానాచార్య పదమును స్వీకరించుచుండెను....ఈ 'దారిద్ర్యవిద్రావణ' స్తుతి దారిద్ర్యవిద్రావణుడను బిరుదము వహించిన యొక కృతికర్తచేత వ్రాయబడియో లేక యీ బిరుదుకలిగిన యొక కృతిపతికంకితముగనో ఉండియుండవచ్చునని తోచుచున్నది. అటులైనయెడల రామేశకవీశ్వరుని ప్రశంసకలిగియుండుటవలన నీస్తుతి కాకతీయరాజగు దారిద్ర్యవిద్రావణ బిరుదాంకితుడగు త్రిభువనమల్లదుర్గరాజునకు కృతికర్తృత్వవిధముగనో, లేక కృతిపతిత్వవిధముగనో సంబంధించియుండవలయునని తోచుచున్నది. ఈ దారిద్ర్యవిద్రావణ స్తుతి జంగమమల్లికార్జునున కంకితముగా నివ్వబడిన నన్నిచోడుని కుమారసంభవమందుండుటంబట్టి రామేశ్వరకవిగురువగు శ్రీశైలకాళాముఖమల్లికార్జునుడే ఈ జంగమమల్లికార్జును డగునేమో యను నూహకలుగుచున్నది.. కాని పై

విషయములన్నియు నొకటితో నొకటి సంబంధించుటకు తగుబలమైన నిదర్శనములు లేకున్నవి.'[1] అని క్రీ. శ. 1941 లో శ్రీముట్నూరి వెంకట్రామయ్యగారును; 'ఈ కొప్పరపు శాసనములోని (కాలాముఖవ్రతుడు) మల్లికార్జునుడు శ్రీశైల (కాలాముఖ) మఠాధిపతియగు మల్లికార్జునయోగి యగునో కాదో నిశ్చయముగాఁ జెప్పుట కవకాశము లేకున్నను, ఆ కాలమున ననఁగా క్రీ. శ. 1100 ప్రాంతమున కాలాముఖ శైవపరంపరకు సంబంధించిన శ్రీశైలమల్లికార్జునమఠాచార్యుఁడుగ రామేశ్వరపండితు డొకఁ డుండినట్లును, ఈతఁడు దారిద్ర్యవిద్రావణ బిరుదాంచితుఁడగు త్రిభువనమల్ల దుర్గరాజునకు నాతనితండ్రి రెండవ బేతరాజుకును గురువై యారాజువలన నగ్రహారాదికము బడసినట్లును బేతరాజు శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది. ఈప్రాంతముననే శ్రీశైల మందలి మల్లికార్జునయోగి, ఆతనియొద్ద పండితుడుగానున్న రామేశకవి, 'దారిద్ర్యవిద్రావణ' బిరుదముగల ప్రభువు-నొకచోఁ గూడియుండుటచేత, తన కు. సం. మున నన్నిచోడుఁడు వీనిగూర్చి చేసిన సూచనలు అతఁ డీకాలపువాఁడే యైయుండుననుటను ధృవపఱచుచున్నవి, వలెనే యున్నవి. ఇంచుమించు సమకాలములో నీముగ్గురను సమకూర్చు శాసననిదర్శన మిది.'[2] అని క్రీ. శ. 1948 లో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారును భిన్నాభిప్రాయముల నిచ్చియున్నారు. ఇందేదిసత్యమో! తెలియదు.

---

1 భారతి. (1941), సం. 18, సం. 8, పు. 191-194.

2 కు. సం., పీఠిక., పు. 12-13.

మాదిరెడ్డికుంట శిలాశాసనములో పేర్కొన్న 'త్రిభువనమల్లావనీశ జనకు(డు)'[1] ను, 'చలమర్తిగండ ప్రోలావనీశు(డు)' ను క్రమముగా తండ్రికొడుకు లగుచున్నారు. కాని ఇందలి 'త్రిభువనమల్ల' బిరుదనామము రెండవ కాకతీయ బేతరాజును సూచించునో? ఇతని కొడుకు దుర్గరాజును సూచించునో? స్పష్టముగా తెలియదు.

| ఖాజీపేట శిల | ఒరంగల్లు శిల | మోటుపల్లి శిల |
| --- | --- | --- |
| కాకతి బేత | | |
| ప్రోల | కాకతిప్రోల* | ప్రోల |
| | ? | |
| బేత | భీ(బే)త | త్రిభువన మల్లదేవ |
| దుర్గనృపతి | ప్రోల | ప్రోల |
| — | మహాదేవ | రుద్రదేవ, మహాదేవ |

పై కాకతీయుల వంశవృక్షములనుబట్టి మాదిరెడ్డికుంట శిలాశాసనములో పేర్కొన్న రెండవ ప్రోలరాజు తండ్రి త్రిభువనమల్ల బేతనామాంకితుడని నిశ్చయింపకతప్పదు.

---

1 కా. సంచిక., (అను), పు. 88., నెం. 39.

* ఒరంగల్లు గుడి ముందటి శిథిలశాసనములు రెండు 'యః—సః' అను సంబంధవాచకములను కలిగియున్నవి కావున, ఇవిరెండు నొకే శాసనఖండములై యుండు ననిపించుచున్నవి.

తె. శా., పు. 93, నెం. 51-52.

కావున, బేతరాజు త్రిభువనమల్లునకు క్రమముగ చలమర్తి గండ, త్రిభువనమల్ల, దారిద్ర్యవిద్రావణ దుర్గరాజను పెద్ద కొడుకును, చలమర్తిగండ, దారిద్ర్యవైరి ప్రోలరాజను చిన్నకొడుకును కలరనియు, తన తండ్రిదానమును అతని పుత్రు లిద్దరు రెండు ప్రదేశములలో పునరుద్ధారణలు కావించి శాసనములు చెక్కించినట్లు తద్వంశక్రమము సాక్ష్య మిచ్చుచున్నది. అన్నదమ్ముల దానములను తండ్రికొడుకుల దానము లనుటచేతనే దానకాలాదవ్యత్యాసములు కనబడు చున్నవి. లేనిచో అనుమకుంట—మాదిరెడ్డికుంట శిలా శాసనములు రెండును కొంచెమెచ్చుతక్కువగా అన్నదమ్ముల సమకాలిక (క్రీ. శ. 1097) దానములే యగుచున్నవి.

క్రీ. శ. 1097 తేది కాకతిదుర్గనృపతి శిలాశాసన కాలమే కట్టకడపటి శాసనమగుటచేత, ఇతనితమ్ముని రాజ్యారంభ మీ 'చాళుక్యవిక్రమకాలద ౨౧ బహుధాన్య సంవత్సర దీ శ్రాహియుత్తరాయణ సంక్రాంతియోళి' అను 2-3-1097 తేదికి పిమ్మట ప్రారంభమగుచున్నది.

'వంశముక్రమమువలెనే కాకతీయరాజుల కాలనిర్ణ యముకూడ బహుసమస్యాన్వితమై యొప్పుచున్నది. పూర్వ రాజన్యుల కాల మింతవరకు సునిర్ణీతమైయుండలేదు.'[1] అని క్రీ. శ. 1935 లో శ్రీ మారేమండ రామారావుగారప్పుడు తీర్మానించినను, ఇటీవలచిక్కిన నూతనశాసనము లీచిక్కును కొంతవరకు తొలగించుచున్నవి.

1 కా. సంచిక., పు. 11.

క్రీ. శ. 1021-22 ప్రాంతమందలి గంగాపురం శిలా శాసనములో 'త్రిభువనమల్ల (బే)తినాయకు'[1] ని బిరుద నామము కనపడుచున్నది. కావున, ఇది కాకతీయవంశ ములోని మొదటి బేతరాజు కాలము నెరిగించుచున్నది.

క్రీ. శ. 1079-80 ప్రాంతమందలి అనుమకొండ శిలాశాసనములో 'శ్రీమన్మహామణ్డలేశ్వర బేతమయ్యలు'[2] అను ప్రోలరాజుకొడుకు బేతరాజు 'పోలేశ్వర దేవునకు నేయి' దానముచేసినట్లు చెప్పబడియున్నది. కాబట్టి, ఇది కాకతీయ వంశములోని రెండవ బేతరాజు కాలము నెరిగించుచున్నది. 'ఇట్లు (క్రీ. శ.) 11-వ శతాబ్ద్యంత్యభాగమున శ్రీశైల కాలాముఖమల్లికార్జున శిలామఠాచార్యుఁడగు రామీశ్వర పండితుడు నాతనికి దానమిచ్చిన దారిద్ర్యవిద్రావణబిరుదు గల (కాకతిదుర్గ) ప్రభువు కనబడుచుండుటచే, వీరికి సమ కాలికుఁడో, కొంచెము తరువాతివాఁడో యని చెప్పఁదగిన నన్నిచోడుఁడు తన (దశక) రచన సాగించినపుడు వీరిని మనమున నిడికొనియే స్తుతిచేసెననుట యసంభావ్యము కాదు. ఇట్లు నిష్కృష్టమైన శాసననిదర్శనము లేకున్నను భిన్నముఖములైన ఆంతరంగిక సాక్ష్యమునుబట్టి నన్నిచోడ మహాకవి 11-వ శతాబ్ది ఉత్తరభాగమునను 12-వ శతాబ్ది పూర్వార్ధదశకముల (క్రీ. శ. 1118) లోను నుండెనని

1 తె. శా., పు. 106., నెం. 2.

2 కా. సంచిక. అను., పు 31, నెం. 4.

యిప్పటికి .నిశ్చయింపవచ్చును'.[1] అని క్రీ. శ. 1948 లో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు వ్రాసియున్నారు. దీనికి తోడు దారిద్ర్యవిద్రావణశతకములో 'శ్రీరామేశగ(క)వి' వ్యంగ్యనామము కన్పడుచున్నది.

'శ్రీరామేశ గవీశ్వరాదు లెద నీ
శ్రీపాదముల్ భక్తితో
నారాధించి సమస్తలోకసముదా
యాధీశులై రన్న సం
సారుల్ దుఃఖనివారణార్థ మభవున్
సర్వేశులోకత్రయా
ధారున్ నిన్ మదిఁగొల్వకున్కి యుఱవే
దారిద్ర్యవిద్రావణా.

.................................

భువి నీరాజ్యవిభూతులున్నతులు స
ద్భోగోపభోగావళుల్
శివలోకాదివిశేషలోకసుఖముల్
సేవ్యంబుగాఁ బార్వతీ
ధవ కారుణ్యము సేయు భక్తిపరులై
దారిద్ర్యవిద్రావణ
స్తవ మర్థిం బఠియించు మానవులకున్
దారిద్ర్యవిద్రావణా.'[2]

ఇట్లివి క్రీ. శ. 1090 తేది శిలాశాసనమందలి 'కాలాముఖ-మఠ' చరిత్రను, 'కాకతీయ-దారిద్ర్యవిద్రావణ'

---

[1] కు. సం., పీఠిక., పు. 15. [2] కు. సం., అ. 10, పు. 90-99.

బిరుదనామమును బలపరచుచున్నవి. కాని, ఇది క్రీ. శ. 1048–57 తేది కవిగీతియందలి గణితనిదర్శనకాలాదులకు ప్రత్యక్షవిరోధముగా కనబడుచున్నది.

ఇంతేకాక, క్రీ. శ. 1097 తేది ఖాజీపేట శిలా శాసనమందలి 'కాకతి—త్రిభువనమల్ల—దారిద్ర్యవిద్రావణ—దుర్గనృపతి—బేతరసన సుపుత్ర' అను కాకతీయ దుర్గరాజు క్రీ. శ. 1097 తేది పాకనాటినన్నూరుపాడు దాతయైన కవిమనుమనికి సమకాలమువాడగుచున్నాడు కావున, కవికిని, కవిమనుమనికిని మధ్యనున్న రెండుతరముల (30 + 10 = 40 సంవత్సరముల) కాలదోషముకూడ దీనిలో కనబడుచున్నది.

తాతయగు కవికాలములో మొదటి 'భద్రంగవిద్రావణ - దారిద్ర్యవిద్రావణ కాకతిప్రోలరాజు' కలడన్నట్లే, మనుమని కాలములోకూడ కడపటి 'దారిద్ర్యవిద్రావణ - దారిద్ర్యవైరియను పేరనెగడు కాకతిరాజులు'ను కలరు. అన్నదమ్ములగు దారిద్ర్యవిద్రావణ దుర్గరాజును, దారిద్ర్యవైరి ప్రోలరాజునుకలరు. అందుచేతనే, మాటూరు శిలా శాసనములో 'దారిద్ర్యవైరియను పేరనెగడు కాకతి రాజులు' అను కాకతీయవంశప్రశస్తి వ్రాయబడినది.

ఇంతకు కవి కృతిపతులు నలుగురిని అభేదరూపకముగా 'దారిద్ర్యవిద్రావణా,' అని సంబోధించియున్నాడు కాన, కవి కాలమునాటి కిదియొక వంశబిరుదము కాదు. పిమ్మట ఇది కాకతీయవంశబిరుదముగా స్థిరపడినదనియు, 'శ్రీ రామేశగ

(క)పీశ్వరాదు' లన్నకవికాలమునాటి రామేశకవి కాలాముఖ శైవుడగునో? కాదో? స్పష్టముగా తెలియదనియు, 'శ్రీ పర్వతప్రసిద్ధమల్లికార్జున శిలామఠము' శ్రీశైలమల్లికార్జున స్వామిపేరటి కాలాముఖమఠమే కాని; శ్రీశైలమల్లికార్జున యోగిపేరటి కాలాముఖమఠము కాదనియు చెప్పుటకవకాశ మున్నది.

---

## నవనాథులు

'పూర్వోక్తమయిన నాయభిప్రాయమునకు సాధకముగా నిదివఱకు విమర్శకులు తడవియుండని కొన్ని నూతనాంశముల నిప్పుడు ప్రకటించుచున్నాను...............

మఱియు, నవనాథ చరిత్రమున వర్ణితుఁడయిన వ్యాళిసిద్ధుండను మఱియొక సిద్ధునికథలో నాతఁడు తన సిద్ధవిద్యాప్రకటనసందర్భమునఁ గళ్యాణిపట్టణమేలు బల్లహుఁడనురా జొనర్చిన ద్రోహము కతనఁ బ్రాణములు గోల్పోయి ప్రాణావసానసమయమున నాబల్లహుఁడు నాతని సంతతియు నిర్వంశముగ నశింతురుగాకయని శపించినట్లు చెప్పఁబడినది. కళ్యాణపట్టణము నేలిన యాబల్లహుఁడు బసవేశ్వరునియేలిక యగు బిజ్జలుఁడే (క్రీ. శ. 1145-1168) యని వేఱచెప్ప నక్కఱలేదు...సోమనాథునకు సమకాలీనుఁడో ఇంచుక తరువాతివాఁడో యగు శ్రీగిరికవికూడఁ దననవనాథచరిత్ర మున బిజ్జలుని వంశనాశనమునకు మఱొకసిద్ధశాపముగూడ

సిద్ధపఱచెనని తెల్లమగుచున్నది. కావున నవనాథచరిత్ర మునుబట్టి యా సిద్ధులలోఁ గొందఱయిన క్రీ. శ. పదిరెండవ శతాబ్ది యుత్తరార్ధమున బసవేశ్వరునికాలమున వెలసినట్లు కానవచ్చుచున్నది...దీనినిబట్టికూడ మీననాథ గోరక్షు నాథులు క్రీ. శ. 1150–1170 ప్రాంతమువా రగుదురు. నవనాథచరిత్రమున వర్ణితులయినవారుగాక శైవసిద్ధులగు నవనాథులు మఱెవరును గానవచ్చుటలేదు...శైవసిద్ధులే మొదటివారని ప్రమాణబుద్ధిగలవారు నిర్ణయించుచున్నారు. ఈవిషయములనెల్ల నాలోచింప శ్రీగిరి నవనాథచరిత్రమును జూచియే నన్నెచోడుఁడు పయిపద్యమున నవనాథసిద్ధులను పేర్కొనియుండుననియు దీనినిబట్టికూడ నాతఁడు పాలకురికి సోమనాథునకు శ్రీగిరికిఁదరువాతనే వెలసియుండుననియుఁ దోపకమానదు. విజ్ఞులీవిషయమును లెస్సగాఁబరిశోధించి సత్యనిర్ణయ మొనర్తురుగాక!'[1] అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారుతమ్మయ్యగా రీనూతనవిషయమును కనుగొని చోడకవికాలమును నిర్ణయింప బూనుకున్నారు. కాని, ఇది కవికాలనిర్ణయముకాజాలదు.

'ఇట్టి (చళుక్యభీమకవి) యపూర్వవ్యంగ్యత యీ (ఈక్షోణిఁ) పద్యమునందు నేటికి శ్రీ రెడ్డిగారికి వినూత్నముగా స్ఫురించినది. గాని ఇంతవఱకెవనికిని స్ఫురించినది కాదు.'[2] అని హేళనకావించిన విమర్శకుల కీపద్యము

1 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 59-63.

2 ఆం. సా. ప. ప., సం. 29, సం. 2-3, పు. 120.

నందలి 'అనాదిసిద్ధుల' కాలనిర్ణయములో 'ఇదివఱకు విమర్శకులు తడవియుండని కొన్ని నూతనాంశములు' కొంగ్రొత్తగా స్ఫురించుట నైజమే. హేళనకాదుకద!

ఇందలి వ్యాళిసిద్ధుని కాలమేదో? కనుగొనవలెనన్నచో ఇతరాధారములు లేకపోలేదు. 'విక్రమాదిత్యునికాలమున 'వ్యాడి' ఉజ్జయినిలో నుండెనని, ఈయన రసాయనశాస్త్ర విదుడని 'అల్బరూని' వ్రాసెను. ఈవ్యాడి నాగార్జునిశిష్యుడని, విక్రమాదిత్యుడని పేర్గాంచిన 'రెండవచంద్రగుప్తుడు' క్రీ. శ. 375–413 మధ్యకాలమున రాజ్యపాలనచేయుటచేత, ఆయనగురువు నాగార్జునుడు 3–వ శతాబ్దిలో నుండెనని కొందరి యభిప్రాయము. తారానాథుడు నాగార్జునుని శిష్యుని పేరు 'వ్యాలి' యనెను. విక్రమాదిత్యుడెవ్వరో తెలియలేదు. 'వ్యాడి' అటనున్న ఇతరప్రమాణములు కాన్పించవు. కాన, ఈ కాలనిర్ణయము సరిలేకున్నది'[1]అని శ్రీ కొడాలి లక్ష్మీనారాయణగారూహించియున్నారు. ఇదిబౌద్ధమతనాగార్జునికాలము కాదన్నను, శైవమతనాగార్జునికాలము కాదనవీలులేదు.

'వేతసమనుపట్టణములో కరంభకుడను బ్రాహ్మణుని కుమారుడు 'వ్యాళి' తల్లిదండ్రులు మరణించినపిమ్మట కుమారస్వామి నారాధించగా, ఆ శైవస్వామి ప్రత్యక్షమై నందరాజు రాజధానియగు పాటలీపురమందున్న వర్షునివలన నీకు సకలవిద్యలు లభ్యమగునని వరమిచ్చెను. అట్లే శుశ్రూషకావించి వ్యాళి ద్విసంతగ్రాహిగా సకలవిద్యలను

---

[1] నా. చ., పు. 82.

నేర్చెను. అప్పుడు నందరాజు కాలధర్మము నొందగా యోగనందుడు రాజ్యమేలుచుండెను. శకటాలుడనుమంత్రి యోగనందుని పదభ్రష్టునిగావించి పూర్వనందుని కుమారుడగు చంద్రగుప్తునికి పట్టముగట్టదలచియుండెను. ఈ కుట్రను వ్యాళి యోగనందుని (తనయన్న వరరుచి) కెరిగించి, విరాగియై తపస్సనకేగెను. ఎట్టకేలకు శకటాలుడు చాణక్యుడను బ్రాహ్మణుని సాయముతో యోగనందుని కడతేర్చి, పూర్వనందునికుమారుడైన చంద్రగుప్తుని రాజుకావించి, చాణక్యునాతనికి మంత్రినిగా నియమించి తపస్సనకేగెను.'[1] అని బృహత్కథ చెప్పుచున్నది. కావున, విక్రమాదిత్యుడును (రెండవ చంద్రగుప్తుడును), వ్యాళియు సమకాలికులని అల్బరూని వ్రాయుట తప్పైనను; క్రీ. పూ. శ. 595 ప్రాంతమున నందవంశమందలి చంద్రగుప్తునితో 'వ్యాళి' సమకాలికుడనవీలున్నది.

బృహత్కథలో చెప్పిన 'వ్యాళి, చంద్రగుప్త, చాణక్య (విష్ణుగుప్త)'* వ్యక్తులు ముగ్గురు సమకాలికులుగా నున్నారు.

---

[1] క. స. సా., పు. 10-54.

* కౌటిల్యార్థశాస్త్రమును రచించిన చాణక్యునికి విష్ణుగుప్తుడను నామాంతరముండిన ట్లాగ్రంథకర్త చెప్పకొనియున్నాడు. 'విష్ణుగుప్తేన చాణక్యాపర నామ్నైవముక్తమ్.'

సం. వా. చ., పు. 165.

ముద్రారాక్షసనాటకమందలి చంద్రగుప్తచరిత్రకును, బృహత్కథయందలి చంద్రగుప్త చరిత్రకును మధ్య కొన్ని చారిత్రక వ్యత్యాసములున్నను, సమకాలికవ్యక్తు లొక్కరీతిగానే కనబడుచున్నారు.

కాబట్టి, శైవసిద్ధుడగు వ్యాళి క్రీ. పూ. శ. 595 శతాబ్ద ప్రాంతకాలములో, అనగా చంద్రగుప్త చాణక్యులకాలములో జీవించియున్నట్లు స్పష్టమగుచుండ, శ్రీ బంగారు తమ్మయ్యగా రీపురాతనశైవసిద్ధవ్యాళిని క్రీ. శ. 12 శతాబ్దపునూతన శైవసిద్ధుడనుట చరిత్రసమ్మతముకాదు.

బృహత్కథలో సమకాలికులుగా పేర్కొన్న 'వ్యాళి, చంద్రగుప్త, విష్ణుగుప్త (చాణక్య)' వ్యక్తులు ముగ్గురు కాలక్రమేణ నవనాథసిద్ధులలో చేరి ప్రసిద్ధులైనట్లు క్రీ. శ. 1244-45 తేది అయ్యవారిపల్లి [1] శిలాశాసనసిద్ధపట్టిక సాక్ష్యమిచ్చుచున్నది. ఉదయగిరి పాకనాటి శిలాశాసన మందలి నవనాథసిద్ధులపట్టికకును, గౌరనద్విపదకు మూల మగు శ్రీగిరికవిపద్య నవనాథచరిత్రపట్టికకును, ద్విపదనవచోడ పట్టికకును మధ్యవ్యత్యాసము క్రిందివిధముగా కలదు.

| శాసనపట్టిక | కావ్యపట్టిక | ద్విపదపట్టిక |
|---|---|---|
| 1. సిద్ధవ్యాళి | వ్యాళిసిద్ధ | కరికాల |
| 2. నాగార్జుని | నాగార్జునసిద్ధ | విక్రమ |
| 3. నగబుద్ధ | మీననాథ | ఉత్తుంగ |
| 4. కోరంటిక | చౌరంగి | అహివర |
| 5. గదన * | గోరక్షు | ధర్మవర |
| 6. రత్నఘోష | మేఘనాథ | మనుజేంద్ర |
| 7. విష్ణుగుప్త | విరూపాక్షునాథ | వీర |
| 8. చంద్రగుప్త | ఖణిక | ఉత్తమ |
| 9. బాణ | గోరక్ష | సత్యేంద్ర |

[1] సౌ. ఇ. శా.; భా. 3, పు. 1330-1333. * 'కదంబక'

క్రీ. శ. 13 శతాబ్ది శిలాశాసనపట్టికలోని నిఖిల సిద్ధులు శైవనవనాథసిద్ధులుకారనుట కీ 'బాణాఖ్యాదిసిద్ధజన' నవసంఖ్య ప్రతికూలముగానున్నది.

'బాణాక్ష్యాది నిఖిలసిద్ధజన మనోభిలషితప్రదాయక భక్తజన ముక్తిప్రదాయక శ్రీపర్వతప్రియనివాస.'[1] అను శైవక్షేత్రచరిత్రకూడ దీనిలోకలదు. కుమారసంభవములో చోడకవి బాణకవి నిట్లు స్తుతించియున్నాడు.

'కరములు దునుముడుఁ బరముని
వరదుని గాఁ గొలిచి కవిత-వలన నె మగుడఁ
గరములువడసి జగంబునఁ
బరఁగె మహాకవియనంగ-బాణుఁడు పెర్మిన్.'[2]

ఇది శైవమహాకవి బాణసిద్ధచరిత్రయనుటకు సందేహములేదు. శివతత్వసార, బసవపురాణములలోకూడ బాణునిసిద్ధమహిమ చెప్పబడియున్నది. బాణకవి క్రీ. శ. 650 ప్రాంతపువాడని శ్రీ తమ్మయ్యగారుకూడ అంగీకరించి యున్నారు. పై శిలాశాసనపట్టికలోకూడ 'బాణాఖ్యాది' అను నవనాథసిద్ధుల ప్రశంసకలదు. కాబట్టి, 'అయ్యాద యాద్రికధిపతి'యగు పాకనాటిచోడకవి తన తెనుగునాటిలో వ్యవహారప్రసిద్ధముగానున్న పూర్వనవనాథసిద్ధులనే తన కావ్యములో 'ఆనవనాథాదియనాదిసిద్ధు'లని పేర్కొనె ననుట దేశాచారము. పై శిలాశాసనములో 'రసవాద'*

1 నె. జి. శా., భా. 3, పు. 1333, * 'రాసవాద'.

2 కు. సం., ఆ. 1, ప. 22.

పట్టికకూడ వివరింపబడియున్నది. కథలో నన్నిచోడకవి కూడ 'బృహత్కథాది'[1] గ్రంథములను పేర్కొని యున్నాడు. కనుక, బృహత్కథలోని 'వ్యాళి, చంద్రగుప్త, విష్ణుగుప్త' సమకాలికులచరిత్రను కవి చదివి వ్రాసియున్నాడనవచ్చును.

ద్విపదనవనాథచరిత్రలో గౌరన పేర్కొన్న శైవ సిద్ధులు చారిత్రకముగా ఇద్దరుతప్ప; తక్కిన ఏడుగురు సిద్ధులు నూతనశైవసిద్ధులగుదురేకాని, పూరాతనశైవ సిద్ధులుకాజాలరు. నవచోడపట్టికకును, నవసిద్ధపట్టికకును సాదృశ్యము బొత్తిగా లేదు.

ఇక గౌరన ద్విపదకు మూలమైన శ్రీగిరికవి నవనాథ పద్యచరిత్రకాలమేదో? కనుగొనవలసియున్నది. అనవేమారెడ్డిచేత క్రీ. శ. 1362 ప్రాంతములో మోరుగల్లుశాసన దానముకు గ్రహించిన 'ప్రమథకవిశ్రీగిరి'ని[2] 'శైవకవిశ్రీగిరి' యనుట 'శివప్రమథగణ'చిహ్నము. క్రీ. శ. 13 శతాబ్ది పూర్వభాగమందలి శాసనపట్టికలోలేని నూతననవనాథ సిద్ధులచరిత్రను పద్యకావ్యముగా వర్ణించిన ప్రమథకవిశ్రీగిరి క్రీ. శ. 14 శతాబ్ది మధ్యకాలమువా డనవచ్చును. 'ఈ విషయములనెల్ల నాలోచింప శ్రీగిరినవనాథచరిత్రమును జూచియే నన్నెచోడుఁడు—'ఆనవనాథాది యనాదిసిద్ధులకు నానందించి—పయిపద్యమున నవనాథసిద్ధులను బేర్కొని

---

1 కు. సం., ఆ. 12, వ. 215.

2 A. R., No. 753, 754 of 1920.

యుండు.'[1] ననుట శుద్ధకల్పితమని, పుక్కిటిపురాణమని చెప్ప వీలున్నది.

పక్షాంతరముగా నవనాథపద్యచరిత్రనువ్రాసిన శ్రీగిరికవి నూతనప్రమథకవికాడన్న, అతడు క్రీ. శ. 1028 ప్రాంతమందలి గంగాపురము శిలాశాసనములో పేర్కొన్న 'జగదేకమల్లచక్రవర్తి' కాలమునాటి 'శీగిరిపండితగ్గణ' అను పురాతనకవియైన కాకపోడు.

అప్పుడీపురాతన 'శ్రీగిరికవిపండితు'నికి సమకాలికు డగు నన్నిచోడు డాకవిపద్యనవనాథచరిత్రను తన తెనుగు కావ్యములో 'ఆనవనాథాది యనాదిసిద్ధులకు నానందించి' అని వ్రాసినాడన్నను, కాలక్రమదోషములేదు. కాని, 'దీనిని బట్టికూడ నాతఁడు (నన్నిచోడుడు) పాలకురికి సోమనాథునకు దరువాతనే వెలసియుండు' ననుట కవకాశమేలేదు.

కుమారసంభవములో చోడకవి 'విక్రమధనుండు' కాలనేమి 'శతముఖదశశతకరపరిఘశోభితుండై యనేక విధాయుధవర్షంబులు గురియుచుం దెరలనెత్తివచ్చి'[2] నట్లు యుద్ధవర్ణనకావించుటయేకాక, ఆ విక్రమకాలచక్రమందలి 'వి. శ. (100 + 1000 = ) 1100 వర్షంబులు' తనకాలమని స్థూలముగా వ్యంజకముచేసియున్నాడు. ఇది వి. శ. 11 శతాబ్ద్యంత్యకాలముగా చెప్పబడినది. సంస్కృతపురాణములో

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 63.

[2] కు. సం., ఆ. 12, ప. 90-99.

కూడ 'తారకామయరణమ్ము'[1] నందలి కాలనేమి 'శత భుజుఁడు, శతశిరస్కుఁడు' అనుసంఖ్యలతో నున్నను; చోడకవి పురాణసంఖ్యను 'శతముఖదశశతకర' అనిమార్చి, తనకాలమును ప్రతిష్ఠించినాడన్న, యుక్తివంచనమర్మము బోధపడును. ఇట్లిది క్రీ. శ. 1043 సంవత్సరమునకు సరియైన వి. శ. 1100 విక్రమచక్రకాలమగుచున్నది.

'అనుప్రాసకొఱకే యాతఁడు శతముఖ, దశశత శబ్దములఁ బ్రయోగించెనుగాని వేఱొకభావమునఁగాదు.'[2] అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారుతమ్మయ్యగా రాక్షేపించి యున్నారే కాని, పురాతనహరివంశమందలి కాలనేమి సంఖ్యాచరిత్రనైనను పరిశీలింపలేదు.

'దేహాళీ బంధంబునందు
రమణీయశతసహ - స్రదళాబ్జపంక్తు
లమరు పూజాప్రబం - ధానేకరచన
గావించి చెలఁది ద్రి - కాలంబుభక్తి
భావనమై శివుఁ - బాయక కొలువ.'[3]

ఇది శివాలయద్వారబంధమందలి సాలెగూడు వర్ణన మనుటలో సందేహములేదు. కాని, ఈ దేహాళీబంధమందు పాల్కురి సోమనాథకవి తన 'పూజాప్రబంధానేకరచన - కాలంబు'నుకూడ వ్యంగ్యముగా సమకూర్చగలిగియున్నాడు.

---

[1] హ. వం., ఆ. 4., ప. 72, 136.

[2] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47.

[3] బ. పు., ఆ. 3., పు. 82.

ఇందలి 'శతసహస్ర' కాలసంఖ్యలు కథేతరములో '100 + 1000 = 1100 వర్షంబు' లగుచున్నవి. కాని, ఇవి నన్నెచోడకవి పేర్కొన్న విక్రమకాలనేమి వి. శ. '100 + 1000 = 1100 వర్షంబులు' కావు. అప్పటికింకను వీరశైవ మతస్థాపకుడగు బసవేశ్వరుడైనను, మల్లికార్జున పండితారాధ్యులైనను పుట్టలేదు. వీరిద్దరిచరిత్రలను ద్విపదకావ్యములుగా వ్రాసిన పాలుకురికి సోమనాథకవియు పుట్టలేదు. కాబట్టి, 'తెనుఁగునాటిలో శాలివాహన శకము పరంపరాగతముగ వ్యవహరింపఁబడుచుండ విక్రమశకము నేల యెరవు తెచ్చికొనవలెను?'[1] అను విమర్శకాభిప్రాయ ప్రకారము సోమనాథకవి దేహళీబంధమందలి కాలము శా. శ. 1100 వర్షంబులగునన్నచో, అప్పుడిది క్రీ. శ. 1178 సంవత్సర పూజా ప్రబంధానేకరచనాకాలము కాకతప్పదు.

'బసవేశ్వరుని నామోచ్చారణమయినఁ జేసియుండ (ని)...ఈ (అనుభవసార) గ్రంథమందలి శైలియు లాలిత్యముగూడ దీని ప్రాథమికత్వమునకు నిదర్శనములు కాఁగలవు. సోమనాథుఁ డీకృతి రమారమి యిరువదియైదేండ్లప్రాయమున క్రీ. శ. 1180-1185 ప్రాంతమున రచించియుండును... అనుభవసారము రమారమి రెండువందలయేఁబదిపద్యములు గల యొక లఘుకృతి...నన్నయకుఁ దిక్కనకు నడిమికాలమున నాంధ్రకవిత్వశైలీనిర్మాణమున జరిగిన క్రమపరిణామ

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47.

మును గుర్తించువారికీకృతి మిపులనుపకరింపఁగలదు.'[1] అని క్రీ. శ. 1948 లో విమర్శకాగ్రేసరులగు శ్రీ బండారు తమ్మయ్యగారు ఇతరాధారములతో సిద్ధాంతముచేసినారే కాని, బసవపురాణమందలి క్రీ. శ. 1178 తేది సోమనాథకవి దేహళీబంధ పూజాప్రబంధానేకరచనాకాలమునుగుర్తించి, తమవాదసత్యమును బలపరచుకొనియుండలేదు. 'పూర్వకవులకుఁ జారిత్రకదృష్టి చాలఁదక్కువ'[2] అను సరళసిద్ధాంతము చెల్లునో? దేహళీబంధ వ్యంగ్యసిద్ధాంతము చెల్లునో? విమర్శకు లిప్పుడు పునరాలోచనచేయుట శ్రేష్ఠము.

తెలంగాణమందలి పానగల్లు శిలాశాసనములో 'కాకతిపురవరాధీశ్వర రుద్రదేవమహారాజును, తంత్రపాలు మల్లినాయకుడును, అభినవసోమనాథదేవరయు, శ్రీపతియు'[3] సమకాలికులై ఉన్నట్లు దానచరిత్ర చెప్పుచున్నది. దీనిలో దానకాలము లేకపోయినను, ఇందలి 'కాకతీయరుద్రదేవ మహారాజు' క్రీ. శ. 1158-95 మధ్య రాజ్యమునేలిన మొదటి ప్రతాపరుద్రుడగుచున్నాడేకాని, రెండవ ప్రతాప రుద్రుడుకాడు. పాల్కురికి సోమనాథస్తవమును రచించి నందువల్ల, పాల్కురికి సోమనాథకవికి 'అభినవసోమనాథ దేవర' అను బిరుదనామ మేర్పడినది. ఇట్లయినచో క్రీ. శ. 1178 తేది అనుభవసారప్రబంధపఠనమునకు పిదప క్రీ. శ.

---

1 పా. సో. క., పు. 155-156.

2 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 48.

3 తే. శా., పు. 72, పెం 83.

1195 వరకు కాకతీయరాజ్యము నేలిన మొదటి ప్రతాప రుద్రుని రాజ్యకాలములో బసవపురాణపఠన జరిగినట్లు చెప్పెడి జనశ్రుతి సత్యమగును. ఇందలి 'శ్రీపతి' శ్రీపతిపండితుడగునో? కాడో? తెలియదు.

వి. శ. 1100 తేది నన్నిచోడుని విక్రమకాలచక్ర మునుచూచి, దానినే తనకాలముగా చమత్కరించి, శా.శ. 1100 తేది దేహళీబంధకాలమును వ్రాసిన పాలుకురికి సోమ నాథకవి అనుకరణాధునిక కవియగుచున్నాడేకాని, స్వతంత్ర పూర్వకవి కాజాలడు. విక్రమశక కాలమునకును, శాలి శక కాలమునకును మధ్యనున్న 135 సంవత్సరముల కాల వ్యత్యాస మీ శైవకవులిరువురిమధ్య కలదుకాబట్టి, 'నన్నె చోడ సోమనాథులిరువురిలో నెవరు ప్రాచీనులనునది సందిగ్ధ విషయ '[1] మెన్నటికిని కాదు. సోమనాథుని అనుకరణకాలమే నన్నిచోడుని ప్రాచీనత్వమును స్థాపించుచున్నది. నన్నిచోడ కవికిని, తిక్కనకవికిని మధ్య పాలుకురికి సోమనాథకవి పూజా ప్రబంధానేకరచనలు కలవనుట సత్యము.

ఇంతకు క్రీ. శ. 1048_57 తేది కరికాలగీతికవి పేర్కొన్న 'ఆనవనాథాది యనాదిసిద్ధులకు నానందించి,' 'అనాదిసిద్ధుల' కాలనిర్ణయమునకు పూనుకొనుట వ్యర్థ ప్రయత్నము. పురాతన-నూతనసిద్ధుల పట్టికలు రెండు కలవనుటకు శాసన-కావ్య సాక్ష్యములేకపోలేదు.

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 55.

రెండవ భాగము

# భాషీయము

# నన్నిచోడకవి చరిత్ర

## దేశికవులు

'సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపులు' ఆంధ్రవిషయమున తెనుగు దేశికవిత నిలిపిరని కవి వ్రాయుచున్నాఁడు. పైనుదహరించిన శాసననిదర్శనముల ప్రకార మిందు జెప్పబడిన సత్యాశ్రయుండు భారతము రచించుటకు నన్నయను బ్రోత్సాహపరిచిన రాజరాజని యూహింపదగు. భారతమందు 'సత్యాశ్రయకులతిలక' యని రాజరాజువిషయమున వాడబడియున్నది.'[1] అని క్రీ. శ. 1911 లో మొదట శ్రీ బుర్రా శేషగిరిరావుగారును; 'క్రీ. శ. ౯౭౫-౮౦ సంవత్సరప్రాంతముననున్న యీ సత్యాశ్రయుని నన్నిచోడ మహాకవి తన కుమారసంభవకావ్యమున నీక్రిందిపద్యములోఁ బేర్కొనియున్నాఁడు.

'—సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్.'

దీనింబట్టి నన్నయభట్టారకునకు నూఱేండ్లకుఁబూర్వమే యాంధ్రకవితాసతి వర్ధిల్లుచున్నదని స్పష్టమగుచున్నది. ఈ పై పద్యమునందుఁ జెప్పబడిన సత్యాశ్రయమునకుఁ దరువాత నే నన్నెచోడుఁడున్నవాఁడని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును.'[2]

---

1 ఆం. ప. సం. సంచిక., (1911), పు. 179.

2 ఆం. క. చ., భా. 1, పు. 188-189.

అని 1912 లో శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారును; 'దేశిసత్కవులను స్తుతింపనిది స్తుతించితినని కవి యబద్ధము వ్రాసియుండడు. అందుచేత, 'మునుమార్గకవిత' యను పద్యమునకును 'సురవరులం' అను పద్యమునకును నడుమను తెలుఁగుకవులను స్తుతించిన పద్యమొకటి యుండియుండ వలెను. మాతృకను జూచి పుత్రికను వ్రాసిన లేఖకుని ప్రమాదమువలననో, మాతృకను లిఖించిన వానిలోపము వలననో యాపద్యము విడిచిపెట్టఁబడియుండును. ఆ పద్యమే యుండియుండినయెడలఁ గవికాలము గొంతవఱకుఁ దెలిసి యుండును...సత్యాశ్రయకులతిలకుఁడను మొదటిపాఠమును బట్టి రాజరాజనరేంద్రుఁడు సత్యాశ్రయుఁడు కాకపోవచ్చును గాని యీ పాఠమునుబట్టి చాళుక్యరాజు నిర్బాధకముగా రాజరాజనరేంద్రుఁడు కావచ్చును. అట్లయినచో నన్నె చోడుఁడు నన్నయభట్టునకుఁ దరువాతివాఁడయి యుండ వలెను."[1] అని క్రీ. శ. 1917 లో శ్రీ కందుకూరి వీరేశ లింగము పంతులుగారును; '—చాళుక్యరాజు మొదలగు బలువుర్'...తంజావూరు పుస్తకపాఠముమాత్రమే మన కిప్పుడు గ్రాహ్యము; శ్రీ కవిగారి పాఠముగల మాతృక బయల్పడువఱకును. అట్టి ప్రత్యంతరము బయల్పడెనా యది పాఠాంతరముగాఁ గూర్చుకొందము. ఇఁకఁ 'జాళుక్యరాజు మొదలుగ' నన్నప్పుడు రాజరాజనరేంద్రుఁడే యేలకారాదు? చోడఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁడనుట కాధారములు

1 ఆం. క. చ., భా. 1, పు. 187-190.

తగినవిలేవు.'[1] అని క్రీ. శ. 1918లో శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారును; 'నన్నయకు ముందునాళ్ళలో తెనుఁగు కృతులు లేవనియు, చాళుక్యులయాశ్రయమున ఆంధ్రకవిత్వము (అనగా గొప్పగ్రంథముల రచన) సృష్టికి వచ్చెననియు చెప్పుటకు ఏ యనుమానమునకు పాత్రముకాని ప్రత్యక్షసాక్ష్యమే యున్నది. ఆ సాక్ష్యము అమోఘము. నన్నెచోడ కవిశిఖామణి నన్నయకు తరువాతివాఁడు. కాలమునుబట్టి చూచిన సమీపస్థుడు. తిక్కనకుఁ బూర్వుఁడు. బ్రాహ్మణే తరుడౌట తనస్తుతిని దరువాతికవులు జేయకున్నను, వాని కాలనిర్ణయమునకు ఇతరాధారములు కలవు.'[2] అని క్రీ. శ. 1922 లో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారును; 'పయి సంగతులనెల్ల బర్యాలోచింప దేశికవితాప్రాదుర్భావమునకయి చాళుక్యరాజు గావర్చిన కృషిని బ్రశంసించుటకే బయిపద్యము ద్దేశింపబడెననియు నటుతరువాత దేశికవులను వారినామములతో బేర్కొనకున్నను నన్నెచోడుఁడు సాము దాయకదృష్టితో 'దేశిసత్కవుల సంస్తుతిజేసి' అని వ్రాసి యుండుననియు దలంచుటయే సంగతముగా నుండును. ఇంతకు నీరెండుపద్యములనడుమ దేశికవులను గుఱించిన కొన్నిపద్యము లుండియుండుననియు అవి మనకు దొరకిన ప్రతిలో లోపించియుండుననియు నా యనుమానము. ఒండు రెండు ప్రతికలు వెలసినను నిక్కమాలోచింప మన కీ గ్రంథమునకు దొరకినది తంజావూరు సరస్వతీ మహాలునందలి

---

[1] ప్ర. ర., పీఠిక., పు. 13.

[2] రా. రా. న. ప. సంచిక., పు. 201-202.

యేకప్రతియేగద!'[1] అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారు తమ్మయ్యగారును భిన్నాభిప్రాయములను ప్రకటించియున్నారు. కాని, ఇందలి 'క్రమంబు'ను విమర్శకులు గమనించినట్లు లేదు.

'పయిపద్యమున బేర్కొనఁబడిన చాళుక్యరాజాంధ్ర మహాభారతమును నన్నయభట్టుచే రచియింపించి కృతి నందిన రాజరాజనరేంద్రుఁడనియే పలువురు పండితు లభి ప్రాయపడుచున్నారు. ప్రత్యక్షప్రమాణముగా గానవచ్చు నన్నయ భారతమునుబట్టియు, దేశమున జిరకాలమునుండియు వచ్చుచున్న ప్రతీతినిబట్టియు నీ యభిప్రాయ మసంగతమను టకు వీలులేదు. కాని నన్నెచోడుని నన్నయకంటెఁ బ్రాచీ నుఁడో లేక తత్సమకాలీనుఁడోయని తలంపనెంచుకొండ ఱిందుకు విపరీతార్థమును దీయ బ్రయత్నించుచున్నారు. దీని తరువాతిపద్యములో నున్నవరుసను దేశికవిస్తుతి కడపట నున్నది కావున, 'మునుమార్గకవిత' యను పద్యము దేశికవి స్తుతిపరముగానే గ్రహింపవలయుననియు అందలి సత్యాశ్ర యాదులగు చాళుక్యరాజులు దేశికవితాపోషకులుగఁగాక దేశికవులుగనే గ్రహింపదగుననియు శ్రీ దేవరపల్లి వేంకట కృష్ణారెడ్డిగారు 'నన్నెచోడ నన్నయభట్టులు సమకాలము వారు '* అను వ్యాసమున వ్రాసియున్నారు.

'సత్యాశ్రయునిఁ దొట్టిచాళుక్యనృపులందఱును దేశి కవులేనా? నన్నెచోడుఁడు దేశికవులనే పేర్కొన్నచో

---

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 41.

* 'నన్నిచోడ—నన్నియభట్టుకవులిద్దరు సమకాలికులు.'—ఫిబ్రవరి 1939, ఆంధ్రభూమి.

నందఱను రాజకవులనే యుదాహరించెనా? 'పుట్టించి' అను ప్రేరణక్రియకు 'రచించి' యనియే యర్థము చెప్పవలెనా?'[1] అని 1939 లో శ్రీ బండారు తమ్మయ్యగారు నావాదమును సందేహించుటయేకాక, 'దీనిపై శ్రీ రెడ్డిగారు దగిన సమాధానముల నింతవఱకుఁ బ్రకటించినట్లు గానరాదు.'[2] అని క్రీ. శ. 1940 లో సవాల్ చేసియున్నారు.

ఇందలి 'పుట్టించి' అను ప్రేరణక్రియకు 'పలువురు స్వప్రతిభచేత తెనుగునందు దేశికవితను రచింపించి నిలిపిరి' అను ప్రేరణార్థమును చెప్పినచో, మొదట నేనుచెప్పినట్లు 'పుట్టించి—రచించి' అను స్వప్రేరణభావమే కట్టకడపటికి లభించును. క్రింది రామరాజభూషణుని ప్రయోగమును, తద్వ్యాఖ్యానమును పరిశీలింపుడు.

'భువిఁ గవితాకన్యఁ - బుట్టించె నెవ్వాఁడు!'[3]

'ఎవ్వాఁడు = ఎవఁడు, భువిన్ = భూమియందు, కవితా కన్యన్ = కవితయనెడు కన్యను, పుట్టించెన్ = జన్మింపఁ జేసెనో, అనఁగా బ్రథమమునఁ గవిత నవతరింపఁజేసినవాఁడనుట, వాల్మీకి యని దెలియునది.'

ఇట్టి పూర్వకవిప్రయోగములవల్ల, ప్రేరణార్థక్రియలకు ప్రకరణసందర్భమునుబట్టి 'పలువురు తెనుగున దేశికవితను రచించి నిలిపిరి.' అను అప్రేరణార్థమునుగూడ చెప్పుట

1 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 40-41.
2 ఆం. సా. ప. ప., సం. 29, సం. 2-3, పు. 119.
3 వ. చ., ఆ. 1, ప. 9.

తప్పుకాదు. తప్పయినచో 'ఆదికవివాల్మీకి' రామాయణ కావ్యకర్తకాక, అనామికుడెవడో? ఆదికావ్యకర్తయగును. ఇంతకంటె విపరీతార్థము మరియొకటి పుట్టదు. క్రింది కవి స్తుతులు పరికింపుడు.

'కవితామృతో దయాంబుధిఁ
గవిసజ్జన జనకువస్తు - కావ్యాబ్జరవిన్
గవితారంభంబుల స
త్కవు లభినందింతు నాది - కవివాల్మీకున్.'[1]

—నన్నిచోడుని స్తుతి

'——————దు
ర్భరతపోవిభవాధికున్ గురు
పద్యవిద్యకు నాద్యు నం
బురుహాగర్భనిభుం బ్రచేతసు
పుత్రు భక్తిఁ దలంచుచున్.'[2]

—నన్నయభట్టు స్తుతి

మొదటిచాళుక్యరాజును వాచ్యముగా రాజనిపేర్కొని, పిమ్మటి దేశిసత్కవులను రాజులనిచెప్పక, పలువురని స్థూలముగా కవిరాజు చెప్పినాడన్న, ఆ పలువురు దేశికవు లేజాతి వారైననుకావచ్చును. 'చాళుక్యరాజాదు' లన్నప్పు డెట్లన్వయమగునో? 'చాళుక్యరాజు మొదలుగ పలువుర్' అన్నప్పుడుకూడ నట్లే అన్వయమగును. 'సత్యాశ్రయుని దొట్టి చాళుక్యనృపుల్' అను పాఠాంతరమే మూలమన్నను,

1 కు. సం., ఆ. 1, ప., 17.

2 ఆం. మ. భా., ప. 1, ఆ. 1, ప. 21.

సత్యాశ్రయుడు మొదలుగా చాళుక్యనృపులందరు దేశికవులచే తెనుగు దేశికవితను పుట్టించి పోషించుచుండిరా? రచింపించినచో. ఆ తెనుగుకావ్యములన్నియు నేమైనవి? ఇతరుల నాక్షేపించినదోషము లీ విమర్శకులవాదములో కూడ లేకపోలేదు.

'పై నన్నిచోడని పూర్వకవిస్తోత్రవిధానము సూక్ష్మముగఁ బరికించువారికి, శైవుఁడైన యారాజకవి,

1. సత్కవులు వాల్మీకి నభినందింతురు.
2. వ్యాసుఁడు వేదముల నేర్పఱిచెనందురు.
3. కాళిదాసుఁడు కవులను దాసులుగా నేలెను.
4. పర్వతవర్ణనమున భారవి వినుతికెక్కెను.
5. ఉద్భటుఁడు కవిత్వముచే హరుని మెప్పించెను.
6. బాణుఁడు కవితసెప్పి కరములు వడసెను.

అని యమ్మహాకవుల కవిత్వ చారిత్రాదులనుమాత్రమే యభివర్ణించినట్లు గాననగునుగాని యందొక్కని కేని యాతఁడు నమస్కరించినట్లు గానరాదు. అట్లే 'చాళుక్య రాజాదులు పలువురు దేశికవితను బుట్టించి నిలిపిరి' అని యాంధ్రకవితా సతి జననచరిత్రమునుసయితము కవి చెప్పియున్నాఁడు... అంతియకాని యాంధ్రకవిస్తుతిపద్యము వేఱేదియు పోయి యుండదు.'[1] అని క్రీ. శ. 1925 లో శ్రీ నడకుదుటి వీర

[1] ఆం. సా. ప. ప., సం. 13, సం. 3-4, పు. 158-159.

రాజుగారు దేశికవుల పద్యము పోలేదని గ్రహించినారేకాని, పైన వివరించిన క్రమస్తుతిపద్యమును గమనించలేదు. 24 పద్యము క్రమంబున పై 2-23 పద్యములతో సమన్వయ మగుచున్నది. అందువల్ల, ఇవి స్తుతిపద్యములుకావన వీలులేదు.

'ఇష్టదేవతా నమస్కారమ్ము
చేసి;

మదీయ గురుచరణార
విందంబు లభినందించి;

వేదాంత భారతపురాణా
దులు సేయుఁడొక పేర్మి;

మనుమార్గకవిత లోకం
బున వెలయఁగ;

దేశికవితఁ బుట్టించి తెనుం
గున నిలిపిరంధ్ర విషయం
బునఁ జనఁ జాళుక్య
రాజు మొదలుగఁ బలువుర్.'[1]

(2-11) 'సురవరులం
గ్రమంబున వచోమణి
సంహతిఁ బూజచేసి;

(12-16) మద్గురుచరణార
విందములకుం దగ
సన్నుతిఁ జేసి;

(17-18) కొల్చి విస్తర
మతులం బురాణకవిసంఘము;

(18-23) ఉత్తమమార్గ
సత్కవీశ్వరులను;

(23-24) దేశిసత్కవుల
సన్నుతిఁ జేసి
మనోముదంబునన్.'[2]

'ఈ పద్యములో కవిచెప్పిన దేవతాస్తుతియు, గురువందనమును, పురాణకవిప్రశంసయు, సంస్కృత సత్కవీశ్వర స్తోత్రమును పుస్తకములోఁ గానఁబడుచున్నవి. కాని దేశి సత్కవుల స్తుతిమాత్రము కనఁబడకున్నది. దేశిసత్కవుల

1 కు. సం., ఆ. 1, ప. 23.
2 కు. సం., ఆ. 1, ప. 24.

స్తుతింపనిది స్తుతించితినని కవి యబద్ధము వ్రాసియుండఁడు. అందుచేత...నడుమను తెనుఁగుకవుల స్తుతించిన పద్యమొకటి యుండియుండవలెను.'[1] అని క్రీ. శ. 1917 లో శ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారు వ్రాసియు, మరల ఎందువల్లనో క్రమముగా ఉన్న స్తుతిని లేదన్నారు. తంజావూరి తాళపత్రగ్రంథములో శిథిలచిహ్నము లిచ్చుటలేవు. ఉన్నంతలో చాళుక్యరాజాదులు దేశిసత్కవులనుట, 23–24 పద్యముల క్రమాన్వయము.

'పుట్టించి యనఁగా నూతనముగ సృష్టికిదెచ్చి యని యర్థము. ఇక్కడ బేర్కొనబడిన చాళుక్యరాజు రాజరాజుగాని, ఇంకొకఁడనుట అసాధ్యమైనకార్యము. పూర్వము సంస్కృతము వ్యాప్తిలోనుండెననియు, రాజరాజుమొదలు, అగుచళుక్యులు దేశికవిత, అనగా తెలుఁగుకవిత్వమును, (కృతిరచనను) పుట్టించి నిలిపిరనియు, నన్నిచోడుని సాక్ష్యము.(...).కావున ఆంధ్రకవిత్వమును ప్రచారమునకుఁ దెచ్చినవారు చాళుక్యులని స్పష్టమగుచున్నది. నన్నయభట్టు మనకు ఆదికవియని పారంపర్యముగావచ్చుమాట సత్యము.'[2] అని క్రీ. శ. 1922 లో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు పద్యభావమును ప్రతిపాదించినారు. కాని, ఇది నన్నయ భారతసాక్ష్యమునకు విరోధించుచున్నది.

---

[1] ఆం. క, చ., భా. 1, పు. 187.

[2] రా. శా. న. ప. సంచిక., పు. 202.

'ఘనదురితానుబంధకలి *
కాలజదోషతుషారసంహతిం
దనయుదయప్రభావమున
దవ్వుగఁజోపి జగజ్జనానురం
జనముగ రాజ్యసంతతవ
సంతనితాంత విభూతిసెంతయుం
దనరఁ జళుక్యమన్మథుఁడు
ధర్మదయార్ద్రనిబద్ధబుద్ధియై.'[1]

ఇది కలికాలదోషములను దూరముగ తరిమి, ధర్మ సంస్థాపనకావించు చాళుక్యరాజుప్రశంస యనుటలో సందేహము లేదు. అయినను, ఇది కరికాలచోడవంశమందుపుట్టిన ప్రబంధకవి నన్నిచోడుని నిందనుకూడ వ్యంజకముచేయుచున్నది. 'బంధకలిజకాలజదోష-సంహతి' ఇక్కడ అభేదవర్ణ సాదృశ్యమునుబట్టి, 'ప్రబంధకరికాలజదోష-సంహతి' గా మారి, కుకవి నిందను వ్యంజకముచేయుచున్నది. కావున, నన్నయభారతములో కుకవి నింద లేదనుట కవకాశము లేదు. నన్నయ వాచ్యముగా, అభేదరూపకముగా పేర్కొన్న 'భారత ఘోరరణంబు' కావ్యపక్షములోకూడ అన్వయమగుచున్నది. దేశవిషయములో వేంగిచాళుక్యులకును, కళ్యాణి చాళుక్యులకును విరోధములున్నట్లే, సారస్వతస్పర్థలుకూడ కలవు.

* 'రలయోరభేదః' అను అభేదవర్ణసూత్రము కలదు.

[1] ఆం. మ. భా., ప. 1, ఆ. 1, ప. 5.

'ఇందువలన దేశికవిత బుట్టించి యంధ్రవిషయంబున దెనుగును చాళుక్యులు నిల్పిరనియు వారికిబూర్వము దెనుగున కవిత్వములేదనియు దెల్లమగుచున్నది. దేశికవిత్వమును బుట్టించి తెనుగునంధ్రవిషయమున నిలిపిన చాళుక్యరాజెవడో యత డావంశమున నే శాఖకు జెందినవాడో తెలియదు. కాని తెనుగుదేశముతో పూర్వచాళుక్యరాజులకే గాఢతమమైన సంబంధముండిన కారణమునను, తెనుగుపద్యరచన ప్రప్రథమమున పూర్వచాళుక్యవంశజుడగు గుణగవిజయాదిత్యుని శాసనములయందే పొడగట్టుచుండుటవలనను నన్నెచోడకవి చెప్పినవిధమున దేశికవిత్వమును బుట్టించి తెనుఁగు నంధ్రవిషయమున నిలిపిన చాళుక్యరాజు గుణగవిజయాదిత్యుని పూర్వులగు పూర్వచాళుక్యులలో నొక్కడుగ నుండునని తలచుట యుక్తము.

ఇట్లు ప్రారంభమైన తెనుగుకవిత్వమునకు కన్నడ కావ్యములు మేలుబంతులైనవి. తెనుగుకవులకు కన్నడకవులు మార్గదర్శకులైరి. ఆంధ్రకావ్యములలో నాదికావ్యమనదగు నన్నెచోడుని కుమారసంభవమును ప్రాచీనకర్ణాటక కావ్యములతో బోల్చిచూచిన నీవిషయము తెల్లము కాగలదు. నన్నయభట్టు భారతమునకుగూడ కర్ణాటకకావ్యముల సోకు తప్పదాయె.'[1] అని 1949 లో శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు చక్కగా పద్యచరిత్రను వివరించినారు.

---

[1] భారతి., సం. 25, సం. 12, పు. 595.

'ఇట్లు మార్గకవిత కవిరాజమార్గమై కన్నడదేశమున వెలసినపిదప, నా దేశమున దేశికవితామార్గము మాసిపోవుటచేతనే, చాళుక్యరాజాదులు పలువురీ యంధ్రవిషయమున తెలుఁగుభాషలో దేశికవితను పుట్టించి పెంపొందించి తెలుఁగురచనల నీ యంధ్రవిషయంబున నిలువబెట్టినారు. తెనుగుదేశమున నన్నయకుఁబూర్వము దేశీయఛందోరీతులలో రచింపఁబడిన పద్యములు—తరువోజ, అక్కరలు, సీసములు, గీతములు, శాసనములలోనైనను కనబడుటకును, కన్నడదేశశాసనములో నేడవశతాబ్దినుండియు స్రగ్ధరాది సంస్కృతవృత్తములేగాని దేశీయవృత్తములు గానరాకుండుటకు నిదియే ముఖ్యకారణము. ఈ దేశీయఛందోరీతులు కన్నడమునను వ్యవహారములోనే లేవనుటకు వీలులేదుగదా! ఏమనఁగా ఛందోంబుధిలో నాగవర్మ వీనికి లక్షణము చెప్పియేయున్నాడు.'[1] అని క్రీ. శ. 1949 లో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారుకూడ దేశికవితారంభ చరిత్రను తలపోసినారు.

'మున్ముందు ప్రపంచములో సంస్కృతకవిత్వముపుట్టి వర్ధిల్లగా; మొదట చాళుక్యరాజు దేశికవితను తెనుగుభాషయందు రచించి చనగా, పిమ్మట పలువు రా దేశికవితను రచించి యాంధ్రదేశమున నిలిపిరి.' అనుట మార్గదేశికవుల చరిత్ర యగునేకాని, మార్గదేశికవిపోషకుల చరిత్ర కానేకాదు.

---

1 ద. దే. భా. సా., దేశి, పు. 64.

పక్షాంతరముగా, ఇందు దేశికవితాపోషకులచరిత్ర కూడ కలదన్నను, పలువురికంటె మొదలుగాఉన్న మొదటి చాళుక్యరాజు తెనుగు భారతకవియగు నన్నయభట్టును పోషించిన రాజరాజ నరేంద్రచాళుక్యరాజు కాజాలడు.

'మొట్టమొదట భరతఖండములో సంస్కృతకవిత్వము పుట్టి స్థిరపడగా, మొదట చాళుక్యరాజు దేశికవితను తెనుగు భాషయందు రచించిచనగా, పిమ్మట పలువు రా దేశికవితను తెనుగుకవులచే రచింపించి ఆంధ్రదేశమున నిలిపిరి.' అనుట మార్గదేశికవుల చరిత్రగాను, దేశికవితాపోషకుల చరిత్ర గాను సమన్వయమగుచున్నది.

ఆంధ్రకవితాచరిత్రలో వేములవాడ భీముడే ఆదికవియనబడుచున్నాడు. కాని, మరెవ్వరి కా ప్రశస్తి లేదు.

క్రీ. శ. 11 శతాబ్ది మధ్యకాలమందలి నన్నికవిత్రయ ములో నన్నిచోడ, నన్నినాయణభట్టు, నన్నియభట్టుకవుల కంటె పూర్వమే కందుకూరు-సీసము ధర్మవరము-సీసము, అద్దంకి-తరువోజ, దీర్ఘాసి-అక్కరలు మొదలగు దేశికవి తలను తెనుగుభాషయందు దేశికవులచేత రచింపించి ఆంధ్ర దేశమున పలువురు చాళుక్యరాజులు నిలిపిరనుటకు క్రీ. శ. 9-10 శతాబ్ది శిలాశాసనపద్యసాక్ష్యమే కలదు. కాబట్టి, ఈ పలువురు చాళుక్యరాజులకంటె మొదలుగాఉన్న మొదటి చాళుక్యరాజు క్రీ. శ. 9 శతాబ్దారంభకాలములోనైనను

ఉండియుండవలనేకాని, క్రీ. శ. 11 శతాబ్ది మధ్యకాలములో ఉండుట కవకాశములేదు.

తెనుగుభారతము నాదికావ్యమని నన్నిచోడుడు పేర్కొన్నాడన్నచో, ఆకరికాలవంశజుని ప్రబంధదోషములను శబ్దనిబద్ధబుద్ధియైన నన్నయభట్టు నిందించుట కవకాశము లేదు.

కళ్యాణి-వేంగిచాళుక్యరాజాస్థాన కవులిద్దరు క్రీ. శ. 11 శతాబ్ది మధ్యకాలములో సమకాలికులై తెనుగుకావ్య రచన కారంభించిరన్నను, న్యాయముగా నన్నయ తెనుగు భారతకావ్య మాదికావ్యము కాదుకద!

'ఈక్షోణి న్నినుఁబోలు సత్కవులు లే
రీ నేఁటికాలంబునన్
దాక్షారామ చళుక్యభీమ వరగం
ధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయగంధసారఘుసృణ
ద్వైరాజ్యభారంబున
ధ్యక్షించున్ గవిసార్వభౌమ! భవదీ
యప్రౌఢసాహిత్యముల్.' [1]

ఈ వక్రోక్తిలో 'ఓ శ్రీనాథకవిసార్వభౌమా, నీ ప్రౌఢసాహిత్యములు దాక్షారామమందలి చళుక్యభీముని యొక్క, గంధర్వాప్సరలవంటి సుందరస్త్రీలయొక్క స్తన

1 కా. ఖం., అ. 1, ప. 14.

ద్వయములపై పూయబడిన చందన కుంకుమగంధమును,*
దేశి-మార్గకవితలయొక్క రెండు రాజ్యముల గౌరవము నేలును.
కావున, తెనుగునాటిలో ఇప్పుడు సివంటిసత్కవులు లేనే
లేరు.' అని రెడ్డిరాజు తనయాస్థానకవిని ప్రశంసించియున్నాడు.

ఇంతకుపూర్వ మితని నే 'తెనుగుభాషయందు దేశి
కవితను మొదటరచించిన చాళుక్యరాజు' అని తెనుగు దేశి
కవిస్తుతిలో నన్నిచోడకవిరాజశిఖామణి పేర్కొనియున్నా
డనుట 'క్రమ' బద్ధము.

క్రీ. శ. 11 శతాబ్ది మధ్యకాలమునాటికి ప్రథమాంధ్ర
కవిగా ప్రసిద్ధుడైన చాళుక్యభీమునికి 'చాళుక్యరాజకవి'
అను బిరుదనామ మేర్పడియుండుటవలననే, చోడకవి ఈ బిరుద
నామమును తనకావ్యములో వాడినాడనియు, అందుచేతనే
రెడ్డిరాజీ వక్రోక్తిలో 'చళుక్యభీమ దేశిమార్గకవితా
ద్వైరాజ్యభారంబు' అను పోలిక కవిచరిత్రను పేర్కొన్నా
డనియు చెప్పుట కల్పిత మెన్నటికిని కాదు.

క్రీ. శ. 806-46 మధ్యకాలములో వేంగినాటి కధి
పతియగు రెండవ విజయాదిత్య చాళుక్యునికి 'భీమసల్కి'[1]

---

* 'పయోధర స్ఫుటతటీ పర్యంత కాఠిన్యముక్
సరసత్వంబును సంభవించెననఁగా సత్కావ్యముల్.'
—శ్రీనాథకవి వక్రత.

భీ. ఖం., అ. 1., ప. 11.

[1] '(విజయాదిత్యో) భీమసల్కి నామా(నా)నం స్వానుజం నిర్జిత్య
గృహీత వేంగీమండలమ్.'
ఆం. సా. ప. ప., సం. 10, పు. 246.

అను తమ్ముడున్నట్లు క్రీ. శ. 848-92 మధ్యకాలమునాటి సాతలూరు తామ్రశాసనచరిత్ర చెప్పుచున్నది.

కోరివి శిలాశాసనములో 'విక్రమాదిత్య నృపాగ్ర తనయుణ్డయ్న చాళుక్యభీమునకు...భీమసలుకి' అను మారు పేరున్నట్లే, తత్పూర్వ మీ మొదటి తెనుగు దేశికవిరాజగు చాళుక్యభీమునికిని ఆ నామాంతర వ్యవహారము కలదనుట నిర్వివాదము.

ఇంతేకాక, క్రీ. శ. 814-43 మధ్యకాలములో రాష్ట్రకూటరాజ్యము నేలిన మొదటి అమోఘవర్షునికి 'మహాసామన్తాధిపతి సత్యాశ్రయ శ్రీమద్భీమరసః'[1] అను చాళుక్య రాజు సామంతుడుగాఉన్నట్లు దానకాలములేని ఖాజీపేట శాసనచరిత్ర చెప్పుచున్నది. రాష్ట్రకూటులకును, చాళుక్యులకునుమధ్య పెక్కుయుద్ధములు జరిగినవి. భీమసల్కి తన యన్న విజయాదిత్యునిపై తిరుగబడి, వేంగినాటిని జయించియు, మరల పోగొట్టుకొన్నకారణముచేత రాష్ట్రకూటులకు సామంతుడయ్యెను. భీమరసు చాళుక్యరాజనుటకు 'సత్యాశ్రయ' వంశబిరుదము చాలు. ఖాజీపేటశాసనమందలి 'సత్యాశ్రయ-భీమరసు' మొదటి దేశికవి కాబోలన్నయెడల, 'చాళుక్యరాజు మొదలుగ౹ బలువుర్' అను పాఠమూలమును, 'సత్యాశ్రయునిదొట్టి చాళుక్యనృపుల్' అను పాఠాంతర మూలమును ఈతనికి సమన్వయమగుచున్నవి.

---

1 ఆం. చ, భా. 5, పు. 45.

చారిత్రకులు వేంగి చాళుక్యరాజవంశమందు మొదటి భీమసల్కిని చేర్చకపోవుటయేకాక, తద్వంశక్రమవిరుద్ధముగా రెండవభీమసల్కిని మొదటి చాళుక్యభీముడని లెక్కించుట పరిపాటియైనది. పన్నెండుసంవత్సరములయుద్ధములో వేంగి దేశమును జయించి, కొంతకాలమైనను, పరిపాలించిన మొదటి భీమసల్కిని తద్వంశములో చేర్చక, వెలిపెట్టుట వింతగా ఉన్నది. ఈ విప్లవకారుడే మార్గకవితారాజ్యముపై కూడ దండెత్తి, దేశికవితారాజ్యమును తొలుత స్థాపించిన మొదటి చాళుక్యభీమకవిరాజనుట కవకాశమున్నదేకాని; ఇదివరలో నే నన్నట్లు (రెండవ)చాళుక్యభీముని మొదటి చాళుక్యభీమకవిరాజనుట కవకాశమిప్పుడులేదు. ఈ సత్యాశ్రయ చాళుక్యభీమకవిని 'వేములవాడభీమకవి'* అనుట కవకాశమున్నదో? లేదో? చర్చించుట కిక్కడ తావు లేదు.

'పాప మివియన్నియు శ్రీ రెడ్డిగారు తెచ్చిపెట్టినవేగాని శ్రీనాథునికీ గొడవలేమియు లేనేలేవు. అతనిదృష్టిలో నసలు చాళుక్య భీముఁడను నొకకవి లేనేలేఁడు. ఆతని పూర్వు లెవరు పేర్కొని స్మరింపని యొక యపూర్వకవి నాతఁడెట్లు భావింపనేర్చును? ఆతఁడు వాస్తవముగా విన్నది వేముల

* 'వేములవాడ భీమకవులు' అను రాబోవు పుస్తకములో ఈ విషయము చర్చింపబడును.

వాడ భీమకవినిగుఱించియే.'[1] అని క్రీ. శ. 1940 లో శ్రీ బండారు తమ్మయ్యగారు తీర్మానించియున్నారు.

పూర్వాంధ్రకవులెవ్వరు నన్నిచోడుని స్తుతింపకపోయినంతమాత్రముననే, అతడు కవికాకపోడుకద! అట్లే నన్నిచోడకవి స్తుతించిన దేశికవి చాళుక్యరాజును, చళుక్య భీమరాజని శ్రీనాథకవి వివరించుట కల్పితమెన్నటికిని కానేరదు.

---

## క్రౌంచగతులు.

'క్రౌంచపదము మాత్రాఛందమునఁబడి శీర్షకమగును. ...ఇట్లే తన్వీక్రౌంచపదములలోనుండి ధ్రువజాతిశీర్షకము పుట్టెనని నందిభరతమునఁ జెప్పఁబడియె. రెండవ పాదము 'మాంచములోలిగఁ గంచుకితంబయి పొడమఁగ నడరుచుఁ బులినములను' అనుసీసపాదమగును.'[2] అని శ్రీమానవల్లి రామకృష్ణకవిగారూహించినను; 'ఇది మాత్రాగణమునఁ బడి శీర్షకమగునఁట. ఏమిది? ఇది మొదట సీసమువంటి పద్యమా? నన్నయ్యనాఁటికి వృత్తమయినదా? ఇది మాత్రాగణమునఁబడి శీర్షకమగునా? దానికిని తెనుఁగు సీసమునకును సంబంధమా?...శీర్షకమనఁగా మన తెనుఁగు సీసమా? దానినే నందిభరతుఁడు చెప్పెనా? ఆ శీర్షకమున

---

[1] ఆం. సా. ప. ప., సం. 29, సం. 2–3., పు. 129.

[2] మ, సం., భా. 2, పీఠిక., పు. 10-11.

కర్థము వేఱు. ఈ సీసమునకు సంబంధమేమియులేదు...ఇది ప్రాచీనతకు గొప్ప కారణమో నవీనతకు గొప్ప కారణమో యూహింపుడు.'[1] అని శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు హెచ్చరించినారు. కావున, ఇది చర్చనీయాంశమగుచున్నది.

'చంచల నా స్వా
దించుచు లేఁదూం డ్ల కరువు ప్రియులకు నేఁదుచు నైరో
మాంచము లోలిం
గంచుకితంబై - పాడవఁగ నలరుచుఁ బలినములం గ్రీ
డించుచు సంభా
షించుచుఁ బ్రీతిం - బొలుచుచుఁ జెలఁగుచుఁ జాలయు సముద్యత్
క్రౌంచగతుల్ వీ
క్షించుచు భాస్వ - జ్జలనుఁడు శరవణసరసికి వచ్చెన్.'[2]

ఇట్లీ క్రౌంచగతిని మార్చి, కూర్చి చదివినచో ఇది దేశిజాతులలో జంటకంద పద్యమన వీలున్నది. కందపద్య గణములు, మాత్రలు కూడ దీనిలో సరిపోవుచున్నవి. 'భ, గగ, నల' గణములతో ఈ జంట కందము కూర్చబడినది. కురుచపాదము 8 మాత్రలతోను; పొడుగు పాదము 24 మాత్రలతోను, కల్లు 32 మాత్రలతో కందార్థము సరిపోవుచున్నది.

దీనిలో ఆదిప్రాస చెల్లినది. కాని, యతి చెల్లలేదు. చిత్రయతి చెల్లిన దన్నమధ్యయతి చెల్లిన దనవీలున్నది. ఇంత

1 కు. సం. వి., పు. 188-189.

2 కు. సం., అ. 10, ప. 30.

కంటె, కందక్రౌంచములో మరేమిన్ని మార్పులేదు. ఇది కందద్వయము కాదన్నచో; హరిగతిరగడగా మారుచున్నది.

'చంచుల నాస్వా - దించుచు లేదూం
డ్లకరువు ప్రియులకు - నలఁదుచు మైరో
మాంచములోలిం - గించుకితంబై
పొడమఁగ నలరుచుఁ - బులినములం గ్రీ
డించుచు సంభా - షించుచుఁ బ్రీతిం
బొలుచుచుఁ జెలఁగుచుఁ - బొలయు సముద్యత్
క్రౌంచగతుల్ వీ - క్షించుచు భాస్వ
జ్జలనుఁడు శరవణ - సరసికివచ్చెన్.'

దీనిలో 'నృపలఘుయతి నిభ, నల, గగ, భ; సల నగును హరిగతి.'[1] అను రగడలక్షణము కనబడుచున్నది. కాని, ఈ రగడలో ఆద్యంతప్రాసలు లేవు. బేసిపాదముల కాదిప్రాస చెల్లినను, సరిపాదముల కీప్రాస చెల్లలేదు. బేసి పాదములకు ప్రాసయతి చెల్లిన; సరిపాదములకు వడి చెల్లినది. హరిగతి రగడను రెట్టించినచో, మధురగతి రగడయై పద్యాది ప్రాస చెల్లిన ట్లుదాహరణమిచ్చును. కాని, కంద క్రౌంచమువలె యతులలో చిక్కులు కలవు.

ఇట్టిది మాత్రాఛందస్సుగా పైకి కనబడుచున్నను, లోలోపల నన్నిచోడ, నన్నయకవులనాటికి వృత్తమేయన వీలిచ్చుచున్నది.

---

1 ఛం. ద., ఆ. ౧, ప. ౬౦,

| పంక్తి ఛందంబు—10 | | | | శక్వరీ ఛందంబు—14 | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| భ | మ | స | గ | న | న | న | న | గగ |
| UII | UU-U | IIU | U | III | III | II-I | III | UU |
| రుక్మవ | తీస-ద్రూ | పకమ | గ్న్యోఁ.[1] | తనుఁగ | మలవి | లసి-త | ముకము | లాక్షా.[2] |
| క్రౌంచగ | తుల్ వీతిం | చుచుభా | స్వ | జలనుఁ | దుశర | వణస | రసికి | వచ్ఛేఁ. |

'భమసభననయ పరిమితమైనఁ గ్రౌంచపదాఖ్యం.'[3]

1 క. జ., పు. 36, ప. 36.

2 ఛం. ద., ఆ. 2, పు. 44, ప. 69.

3 క. జ., పు. 50, ప. 119.

క్రౌంచగతి పాదములో మొదటి 10 అక్షరములు 'రుక్మ(గ్మ)వతి' వృత్తభాగముగాను; కడపటి 14 అక్షరములు 'కమలవిలసిత' వృత్తభాగముగాను కలసియున్నవనియు, యతిస్థానములు కూడ తూచిన ట్లా వృత్తములకు వలెనే కనబడుచున్నవనియు చెప్పక తప్పదు.

ఇట్లీది మార్గదేశిమిశ్రమముగా చిత్రకవి నన్నిచోడునిచే కూర్చబడినది. సంస్కృతములోను, కన్నడములోను 25 అక్షరములుగానున్న క్రౌంచము, తెలుగులో 24 అక్షరముల క్రౌంచగతిగా మారుటకు కారణ మిప్పుడైనను విమర్శకులకు బోధపడకపోదు. జంటకందమును, హరిగతి రగడను కలిపి బంధముగా పేర్చుట కీ దేశిలో ఏకాక్షరలోపము అత్యావశ్యకమగుచున్నది గాన, మార్గనియమము పాటింపబడ లేదు. నన్నయనాటి కీ క్రౌంచగతియందలి రుక్మవతి - కమలవిలసితవృత్తములు రెండును లేవనుటకు వీలు లేదు. కావున, ఇది పూర్వవృత్తమే యగుచున్నది.

'ఇటీవల నక్కరలు వాడుకలోనుండి తొలఁగుటయు, క్రౌంచపదవృత్తము వాడుకలోనికి వచ్చుటయుఁ దటస్థించినది.'[1]

—శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు

నన్నయ తన భారతములో దీనిని వ్రాయక పోయినంత మాత్రమున, అప్పుడీ క్రౌంచగతి బంధము లేదన వీలు

[1] ఆం. క. చ., భా. 1, పు. 209

లేదు. ఇది వృత్తద్వయమనుట కాక్షేపము లేదు. విమర్శకు లీ చిత్రకవితను గమనింపలేదు.

'శ్రీ—
(శా)తజినేశ్వరాలయము
శ్రీముని సుక్రతతీర్థికాల మ
ద్ధాతి ప్రతిష్ఠసేసె ముని
గోటివదియ్య జినప్రతిష్ఠ వి
ఖ్యాతిగనిల్పె గొంకనృప
గట్టెను గైచను బోయ కట్టె జీ
బూతపురాట్టహాస వాము
బట్టి సమానయశోవిరాజిన్రైు.'[1]

ఈ మునిగోడు శాసనగద్యమందలి 'విష్ణువర్ధన మహారాజు' క్రీ. శ. 1108 ప్రాంతమందలి చాళుక్యరాజగు కులోత్తుంగచోడుడనియు, 'గొంకనృపుడు' మొదటి వెల నాటిగొంకరాజనియు సమన్వయము కుదురుచున్నది. ఇట్టీ వృత్తము క్రీ. శ. 12 శతాబ్దారంభమునాటిదని నిర్ణయింప వీలున్నను, ఛందోపరిణామమునుబట్టి ఇది పురాతనఛందస్సు కాబోలనిపించుచున్నది. అందువల్లనే కాబోలు క్రీ. శ. 9 శతాబ్దమందలి మొదటి చాళుక్యభీమునికాలమునాటి దీ విలక్షణవృత్తమని శ్రీ భోగరాజు నారాయణమూర్తిగారు నిర్ణయించియున్నారు. అయినను, శాసనలిపికాల మతిపురాతనముగా లేదు.

---

[1] ఆం. కవిత్వ. చ., ప్ర. 4, పు. 163

తండ్రి రాజరాజనరేంద్రుని కాలమునాటి నన్నయ భారతముకంటె, కుమారుడు కులోత్తుంగచోడుని కాలము నాటి వెలనాటిగొంకయ శాసనపద్యము పురాతనఛందస్సు కానేరదు. భాషాపరిణామచరిత్రలో ఇట్టి విపరీతములు మెండుగానున్నవి. కాబట్టి, కేవలము భాషాపరిణామసమ కాలములమీద ఆధారపడి ప్రాచీనకవులకాలములను నిర్ణయించుటకు తగిన గ్రంథాధారములు విరివిగా లభింపలేదన వలసియున్నది.

తెనుగులో ఇది యతి చెల్లని ఉత్పలమాలా వృత్తము కాకపోదు. కాని, అంత మాత్రము చేతనే ఇది ప్రాచీన కవిత కాజాలదు. ప్రాసకొరకు 'ధాత్రి—ధాతి'గా మారినదో! లేక ప్రాసలో గ్రావడి రూపము చెల్లెడిదో? తెలియదు. ఇందలి 'శతజినేశ్వరాలయము' లక్షణమునుబట్టి 'శాతజినేశ్వరాలయము' కానిచో గణభంగమగును. శాసనోత్పలమాల కన్నడ సాంప్రదాయముగా పద్యాది ప్రాసతో రచింపబడినది. అందువల్ల యతులు నిషిద్ధమైనవి. మూడవ పాదములో మాత్రమే యతి చెల్లినట్లు కనబడుచున్నది.

పద్యాన్వయముకూడ సుబోధకముగా లేదు. దీనిలో 'సువ్రత తీర్థకాలము, అర్ధరాత్రి, జీమూతపురాట్టహాసి, వామభట్టు' శబ్దములు తప్పుగా చెక్కబడినట్లు కనబడుచున్నవి.

# ఎత్తుగీతి.

చిత్రకవితలో గద్యజాతి దేశిపద్యములు కూడకలవు.

'కఁ శిర మాడ షణ్ముఖుఁడు
    గైఁపుఁ ప్రవేయుడు గఁంభమూర్తికో
త్కర మనిధారఁ బొల్పొసగఁ
    దారశుభంగము సూచి నఘ్వ సం
గర జయకాఁత కాంతగద
    కాంతియొ కాదని నాఁటుదీటి వి
స్ఫుగ దవదాతఖడ్గలత
    పూచెనో నా జయచైత్రసంపదన్.'[1]

'ఇందెట్టి గూఢతకును నవకాశము లేదు. ఇందలి జయచైత్ర శబ్దముల నూతఁగాఁ గొని...శ్రీ రెడ్డిగారా కాశహర్మ్యము (కవికాలము) నిర్మింపబూనుట యాశ్చర్యము.'[2] అని క్రీ. శ. 1939 లో శ్రీ బండారు తమ్మయ్య గారు నన్నాక్షేపించియున్నారు. కాని, ఇందలి 'జయచైత్ర సంపదన్' అను ఎత్తు పాదమును నేనప్పుడు దేశికవిత యని చెప్పక, చేయూతగా గొనుట తప్పు గాదు. ఎత్తు గీతి యందలి 'ఎత్తు జిత్త నఁగ నిం పెసఁగు యుక్తి' కిది చిహ్నము.

'మనిధారఁ బొల్పొసఁగ
జయకాంత కాంతరద
దవదాత ఖడ్గలత
జయచైత్ర సంపదన్.'

---

1 కు. సం., అ. 12, ప. 181

2 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47-48

చంపకమాల యందలి పై రేఖాంకితవిషమపాదముల నన్నిటిని కలిపి చదివియున్నచో 'ఇం దెట్టి గూఢతకును నవకాశము లేదు.' అని శ్రీ తమ్మయ్యగారు సిద్ధాంతము చేసి యుండరు.

కథయందలి 'శిరమూడ షణ్ముఖుఁడు' అను మొదటి సమస్థానపాదమిందులో చేరక, కథేతరమందలి 'జయచైత్ర సంపదర్ల' అను కడపటి విషమస్థానపాదము మాత్రమే చేరినది. ఎత్తుపాదమందు విషమగణముండుటవల్ల, ఇది విషమగీతులలోనిదగు ఎత్తుగీతి పద్యమన వీలిచ్చుచున్నది. కన్నడములో కుసుమషట్పది యను పద్యమొకటి ఇట్టిది కలదు. కాని, ఎత్తుపాదములో మార్పు కలదు.

'కుసుమషట్పదియ మొద
లెసవ పదయుగ్మక్కె
దశమాత్ర గళుమేల
ణొందొందలూ.'[1]

కన్నడషట్పదిలో కడపటి పాదము 7 మాత్రలతో మాత్రమే యున్నది. కాని, ఎత్తుపాదమువలె ఇది 10 మాత్రలతో లేదు. కాబట్టి,ఎత్తుగీతిని కుసుమషట్పదియన వీలులేదు.

ఎత్తుపాదమందలి 'దర్ల' అను విషమగణము తక్కిన సమపాదము లన్నిటిలో 'దను' అను సమగణముగా కనబడుచున్నది. కావున, ఈ ఎత్తుగీతి విషమగీతులలోని దే కాని, 'పదము'ల లోనిది కాదు.

---

[1] ద. దే. భా., దేశి., పు. 176

రేచనఛందస్సులో సంపాదకులు 'లక్షణమస్పష్టము'* అని వరాల్రాసిన 'ఎత్తుగీతి' లక్షణమెట్టిదో? కనుగొనుట కీ యెత్తుకవి ఎత్తుగీతి లక్ష్యము పనికివచ్చును.

'శ్రీదయి తాధిపాన
యోదయనలనవత్ర
యోదితమైన నెత్తు
గీతియయ్యెఁ గృతులఁ.'[1]

---

* 'గీతి - గీతికనుండి గీది - గీదియ అను తద్భవను లేర్పడినవి. ఇవి 4 పాదములుగ వ్రాయవలయునని కవిజనాశ్రయకారుడు నిరూపించినాడు.

'శ్రీదయి తాధిపాన
యోదయ నలినత్ర
యోదితమై యెత్తు
గీదియ యొప్పుఁగృతుల.'

అని 1950—సంవత్సరాది సంచికలో శ్రీనిడదవోలు వెంకట్రావు గారు మరియొక పాఠాంతరమును దీనికి జతచేర్చినారు. కాని, ఈ పాఠాంతరమునకు మాతృక ఎక్కడిదో? శ్రీవారు చెప్పలేదు. ఇంతే కాక, తల్లక్షణములో 'నత్ర యోదిత' మన్న 3 సూర్యగణములు గాని, (3 × 3 = 9) తొమ్మిది మాత్రల పరిమితిగాని కుదురుటలేదు. కాన, దీనిలో ఎత్తుగీతి లక్షణ మస్పష్టముగానే యున్నదని చెప్పక తప్పదు. ఎట్లయినను, 'ఎత్తుగదియ నెగడు' అను మారుపేరి 'ఎత్తుగద్య' గీతి లక్షణము నెరిగించుచున్నది. 'గద్య' తద్భవమే 'గదియ.' కాని, 'గీతిక' తద్భవము 'గదియ' కాదు.

[1] క. జ., పు. 68-69, ప. 20

పూర్వాపరకవులిద్దరి ఎత్తుగీతులలో పాదమునకు (4 + 3 + 3 = ) 10 మాత్రలపరిమితి సాదృశ్యము కన బడుచున్నది. కాని, అక్షరముల పరిమితిలో, కూర్పులో ఇరువురికి మతభేదములు కనబడుచున్నవి. 1, 3, 4-పాదము లలో రేచన 7 అక్షరములను, 2-పాదములో 8 అక్షరము లను పేర్చియున్నాడు. దీనికి భిన్నముగా 1, 2, 3-పాదము లలో 8 అక్షరములను 4-పాదములో 7 అక్షరములను చోడకవి పేర్చియున్నాడు. కట్టకడపటి విషమగణమగు 'దగ' అను గురువును 'ఉకారము' చేర్చి, 'దను' అను రెండు లఘువులుగా మార్చినచో నన్నెచోడుని పాదము లన్నియు సమానపాదములగుచున్నవి. విషమగణము సమ గణముగా మారినచో, అన్నిపాదములు 8 అక్షరములు కలవగును. రేచన విషమగణమును సమగణముగా మార్చి నను, అన్నిపాదములలో 8 అక్షరములు ఏర్పడవు.

మార్గకవితలోని 'అనుష్టుప్' శ్లోకమునకే ఎత్తుగీతి 8 అక్షరముల పాదపరిమితి సరిపోవుచున్నది. కాబట్టి, మార్గకవితనుండి దేశికవిత పుట్టినదనుట పూర్వకవి మతము.

> 'ఆరుహ్య క్రీడశైలస్య
> చన్ద్రికాన్తస్థలీమిమామ్
> నృత్యత్యేష చలచ్చారు
> చన్ద్రకాన్తః శిఖావలః'.[1]

---

[1] కావ్యా., ప. 3, శ్లో. 28

ఇది దండికావ్యాదర్శమందలి యమకప్రాసశ్లోక ('అనుష్టుప్') లక్ష్యము. దీనిలో 2–4 సమపాదములు 'చన్ద్రకాన్త - చన్ద్రకాన్త' అను యమకప్రాసతో కూడియున్నవి. ఇట్టి పాదాదియమకప్రాసలు ఛందస్సులలో చెల్లునని దండికవి లక్షణముకూడ చెప్పియున్నాడు.* కావున, ద్విప్రాస మార్గ కవితలోవలెనే, దేశికవితలో మొదట ప్రారంభమై పిమ్మట త్రిప్రాసగా, చతుష్ప్రాసగా విస్తరించినది కాబోలు. 'చంద్ర - చంద్ర' అనుష్టుప్ ప్రాసవలెనే, ఎత్తుగీతిలో కూడ చోడకవి 2–4 పాదములకు 'జయ - జయ' అను యమకప్రాసను; ($4 \times 8 =$) 32 అక్షరముల పరిమితిని చక్కగా కూర్చియున్నాడు. కాన, ఎత్తుగీతి 'అనుష్టుప్' ఛందమునుండి పుట్టినదని నన్నెచోడుని గర్భకవితోదాహరణము చెప్పుచున్నది. కాని, రేచన కాలమునాటికీ యక్షరనియమము మాసిపోయినట్లు తోచుచున్నది. చోడన - రేచనలగీతులలో చిత్రప్రాస సాదృశ్యము మిగిలియున్నది.

---

* (1) 'ప్రథమ ద్వితీయయోః
(2) ప్రథమ తృతీయయోః
(3) ప్రథమ చతుర్థయోః
(4) ద్వితీయ తృతీయయోః
(5) ద్వితీయ చతుర్థయోః
(6) తృతీయ చతుర్థయోః.'
'ఇతిద్విపాది యమక భేదాః షట్.'

కావ్యా., ప. 3., శ్లో. 2, పు. 205-206

| | | |
|---|---|---|
| 'మని<br>జయ<br>దవ<br>జయ.' | యమక<br>ప్రాస | 'శ్రీద<br>యోద<br>యోది<br>గీతి.' |

ఇవి దండికవి పేర్కొన్న 2-4, 2-3 పాదాదియమక ప్రాసలు కాకపోవు. కాని, పక్షాంతరముగా దేశిలో మొదటిది ద్విప్రాస కాగా, కడపటిది త్రిప్రాస కాకపోదు.

అరవములో కాని, కన్నడములో కాని ఎత్తుగీతులు లేవు. కావున, మార్గకవితనుండి దేశికవితపుట్టినదనుటకీ యెత్తుగీతి లక్ష్యలక్షణమే తార్కాణము.

విషమగీతులలో విషమగతిగా యమకద్విప్రాసచెల్లినను, తప్పులేదని పూర్వకవిప్రయోగములు చెప్పుచున్నవి. తెనుగు లక్షణగ్రంథములలో ఈ చిత్రప్రాసపద్యము రూపుమాసిపోయినను, ద్విప్రాసాదులు యమకాక్షరప్రాసలుగా మారి నిలిచియున్నవి.

పద్యాదిప్రాసగల కందపద్యములలో 2-4 సమపాదములకు యతిచెల్లిన తప్పులేదన్నప్పుడు, యతులులేవన్న ఎత్తుగీతిలో 2-4 సమపాదములకు ప్రాసచెల్లిన తప్పులేదనవలెను.

'అగుసమప్రాస సీస - మాఱడుగులందు.'[1] లక్షణగ్రంథములలో సీసపాదములు నాలుగుకాక, పై గీతిపాదములు రెండుమాత్రమే చేరుచున్నవికాని, తక్కినవి రెండుచేరలేదు.

---

[1] ఛం. ద, అ. 3, ప. 25

| | | |
|---|---|---|
| 'ప్రేము<br>పృథు<br>పాము<br>ప్రాస.' | ప్రాస<br>విషము<br>గీతి | 'మని<br>జయ<br>దవ<br>జయ.' |

సమగీతిలో 1–3 విషమపాదములకు ప్రాస వక్రగతిగా చెల్లినపుడు, విషమగీతిలో 2–4 సమపాదములకు ప్రాస వక్రగతిగా చెల్లిన తప్పులేదు. క్రౌంచపాదగతిరగడలో విషమగతి ప్రాసచిత్రము కనబడుచున్నది.

'ఎత్తు గదియనెగడు' అను 'ఎత్తుగద్య' రూపాంతర మీమిశ్రమగద్యగీతి లక్షణమును కొంతకుకొంత తెలుపుచున్నది. దండకము, ఎత్తుగీతి మొదలగు ఛందస్సులు గద్యజాతి పద్యములేయని చెప్పకతప్పదు. ఇటీవలి 'ఎత్తుగద్య' క్రమముగా 'ఎత్తుగీదియ'యై, పిమ్మట 'ఎత్తుగీతి'యై 'ఆదిప్రాసంబు–యతుల నెత్తుగదియనెగడు'[1] ననుకట్టడికిలోబడినది.

| | | |
|---|---|---|
| ఇం. | సూ. | గ. / లల. |
| జయచైత్ర | * సంప | దగ. / దను. |
| గీతియ | య్యోc *గృతు | లగ. / లను. |
| ఇం. | సూ. | సూ. |
| గీతియ | య్యోc *గృతు | లందు. |

1 ఛం. ద., పు. 68, ప. 16.

ఎత్తుగీతిలో గణపరిణామము కూడ జరిగినట్లు పై పట్టిక చెప్పుచున్నది. నాలుగు పాదములలోని కడపటి లఘు ద్వయము క్రమేణ లఘుత్రయముగా మారి, సూర్యగణమవ బడుచున్నది. ఒక ఇంద్రగణము, రెండు సూర్యగణములు చేరి, ఒక పాదమగుచున్నది. ఒక లఘువు తరుగుట, పెరుగుటవల్ల ఎత్తుగీతి పేరు మారదు. ఇది గణపరిణామమును ఎరిగించుచున్నది.

మూడు పాదములలో యతు లక్కర లేదనియు, ఎత్తు పాదములో మాత్రము యతిచెల్లవలె ననియు విషమగీతి లక్షణము చెప్పుచున్నది. రెంటిలో యతి స్థానములు మారినను, యతులు చెల్లినవి. ఎత్తుగద్యలో చతుప్ప్రాస చెల్లక పోయినను, ద్విప్రాస చెల్లినది.

క్రీ. శ. 12-శతాబ్దారంభమందలి ఎత్తుగీతి ఎత్తు పాదములో యతి చెల్లలేదు.

'శ్రీరమణీయుఁ*(ం) డు
దారుండు ధీరుండు
దారిద్రవైరియను
పేర(నె)గడు కాకతి.'[1]

ఇది క్రీ.శ. 1119-20 తేది మాటూరు శిలాశాసన మందలి గద్యపద్య గీతి. తక్కిన దంతయు గద్యమేకాని, పాట కాదు. 'పాడిరి ప్రతి పత్తులు' అను పాట సూచన దీనిలో కలదు. ఎత్తు పాదములో యతి చెల్లలేదు. 9 -

---

[1] తె. శా., పు. 95, నం. 54

మాత్రల మొదటి పాదము తప్ప, తక్కినవన్ని 10-మాత్రలతో ఉన్నవి. దీనిలో చౌపద ప్రాస చెల్లినది. కాని, గణములు కుదురవు.

ఇంతకీ గర్భకవి యెత్తుగీతి కుకవిత యగునో? సుకవిత యగునో? నిర్ణయింపుడు. ఇది 'తారకవి రచిత కృతి' అను ఎత్తుకవి రచించిన ఎత్తుగీతి కాకపోదు గద!

క్రీ.శ. 12 శతాబ్దమందలి రేచనఛందస్సులోని ఎత్తుగీతి కంటె, క్రీ.శ. 11 శతాబ్దమందలి గర్భకవి నన్నిచోడుని ఎత్తుగీతి పూర్వలక్షణము కలదై యున్నది.

---

# రగడలు

ఎత్తుగీతి కొలది మార్పులతో రగడ యగుచున్నది.

'అసిధారఁ బొల్పెసఁగ జ - యకాంత కాంతరద
దవదాతఖడ్గలతిజ - యచైత్రసంపదఁ.'

ఇందలి 'రద—పద' అను పదములను బట్టి చూచినచో, ఇది ద్విపదయో? ద్విరదగతియో? కావలసి యున్నది. దీనిలో ద్విపదలక్షణము లేదు. కనుక, ఇది 'ద్విరదగతి' యను రగడ కాబోలనిపించుచున్నది.

ఈ చోడకవి రగడలో పద్యాదిప్రాస కాని, పద్యాంత ప్రాసకాని లేదు. ఇతని హరిగతిరగడలో కూడ ప్రాసలు చెల్లలేదు. నన్నయ భారతముకంటె, మున్ముందు రచింప

బడిన కోరుమిల్లి శాసనములో వైకల్పికప్రాసలు చెల్లిన సంస్కృత ద్విరదగతి రగడలు కనబడుచున్నవి.

'విప్రాన్వయాబ్ధిశశి - బృత్ప్రతిచ్ఛందాయ
విద్వజ్జనాధికృత - విశృతానందాయ.'

ఈ రగడలో యతులు, అంత్యప్రాస చెల్లినను, ఆది ప్రాస చెల్లలేదు. 'పవలకు బవలకు యతి మైత్రి నన్నయ కవితలోఁ గానరాదు.' అని శ్రీ లక్ష్మీపతి శాస్త్రిగారు తీర్మానించినారు కాని, దీనిలో 'వి—బృ' లకు యతి చెల్లినదనుట నిర్వివాదము.

'పరమపురుషార్థసం - పాదనపటిష్ఠాయ
పరమేశ్వరస్మరణ - పాలనవరిష్ఠాయ.'

ఈ రగడలో యతులు, ఆద్యంత ప్రాసలు కూడ చెల్లినవి.

'ధారాకరేణాగ్ర - హారీకృతః కోరు
మిల్లి నామగ్రామ - మిందూపరాగేణ.'[2]

ఈ రగడలో ఆద్యంత ప్రాసలు చెల్లలేదు. కాని, 'ధారా – హారీ' అను మొదటి పాదములో ప్రాసయతియు, రెండవ పాదములో 'మిల్లీ–మిందూ' అను అఖండయతియు చెల్లినవి. నన్నయ భారతమునకు పూర్వమే, అఖండయతి కలదనుట కీ దేశిమార్గకవితాలక్ష్యము చాలు.

---

1 కు. సం. వి., పు. 176

2 ఆం. ప. సం. సంచిక., (1950), పు. 129, 130

ఇవన్ని ద్విరదగతి రగడలైనను, సంస్కృత భాషలో రచింపబడినవైనను, తెనుగు దేశి సాంప్రదాయముతో, వైకల్పికప్రాసలతో ఉన్నవనక తప్పదు.

'రగడలు చెప్పెడి చోటను
దగప్రాసము లొందును ద్విప - దగతి న్మఱి మె
చ్చుగవలె నంత్యప్రాసము
లగణితశౌర్యా పదద్వ - యాంతములందున్.'[1]

ఈ నూతననిర్బంధము పూర్వఛందస్సులలో లేనే లేదు. ఇందలి 'ద్విపదగతి - ద్విరదగతి'గా ఉండునేమో? తెలియదు. ఉన్నచో, పాదాదిప్రాసలు వైకల్పికములనియు, అంత్యప్రాసలు నిత్యములనియు చెప్పవీలున్నది.

తెనుగుచోడకవి రచించిన ద్విరదగతిరగడలో యతిస్థానము 11 - లఘువునందుకాక, 12 - లఘువునందు చెల్లినను; మాత్రాపరిమితి (20 + 20 =) 40 లో వ్యత్యాసము లేదు. ప్రతిపాదమునకు (5 × 4 =) 20 మాత్రలు, నాలుగు గణములు చక్కగా సరిపెట్టబడియున్నవి. ఇప్పటికి లభించిన ప్రయోగములనుబట్టి, ఇది మొట్టమొదటి తెనుగు జాతిరగడయని చెప్పకతప్పదు.

క్రౌంచగతిలో హరిగతిరగడలను కూర్చిన బంధకవి చంపకమాలలో ద్విరదగతిరగడలను పేర్చలేదనుటకల్ల. నన్నయ రగడలను తెలుగుభారతములో వ్రాయనంత

1 ఆ. సా. సం., ఆ. 2, ప. 180

మాత్రముచేత క్రీ. శ. 11 శతాబ్దములో రగడలులేవని చెప్పుటకు వీలులేదు. క్రీ. శ. 1022 తేది కోరుమిల్లి శాసన రగడ లీసిద్ధాంతమునకు ప్రబల విరోధములుగానున్నవి. ఇది రాజరాజనరేంద్రుని పట్టాభిషేక కాలమునాటి దానశాసనము. కాన, ఇందలి రగడలు భారతరచనకంటె పూర్వపురచన లనకతప్పదు. దేశికవితనుండి మార్గరగడలు పుట్టినవనుట కీశాసనపు రగడలు మార్గదర్శకము లగుచున్నవి.

ద్విరదగతిరగడలోలేని పాదాంత్యప్రాస, జంపెర గడలో సాధ్యమగుచున్నది. కాని, ఆదిప్రాససాధ్యము కాదు.

'అసి - రద
అవ - ఖద,'

ద్విరదగతిరగడలో కట్టకడపట ఒకమాత్రతగ్గినచో (40 — 1 = ) 39 మాత్రలజంపెమాత్రమే మిగులుచున్నది.

'జంపెరేకునకు ల - క్షణము ద్విరదగతి
యగుఁ గాన నొక లఘు - వందుమాన
.................................
యక్షగా నాదికృతులలో - నార్య లిడిన
రగడభేదంబు లివి యాను...'[1]

ఈ యక్షగానము ద్విరదగతిరూపాంతరమైన జంపెర గడయగుచున్నది. 'ద్విరదగతికి మఱి మెచ్చుగవలెనంత్య ప్రాస' మనునిత్యప్రాసకూడ ఈ జంపెరగడలో సమకూడి యున్నది.

---

[1] ల. పా. సం., అ. 2, ప. 141

ఎత్తుగీతిలోని 'మసిధార' జంపెరగడలో 'అసిధార'గా మారుచున్నది. 'మసి'లోపలి 'ము + అసి'* విగ్రహరూపాంతరమువల్ల యతిసాధ్యమగుచున్నది. ఇట్లే ఎత్తుగీతిలోని 'సంపదన్' అనుపదము, జంపెరగడలో 'సంపద'గామారి పాదాంతప్రాసను చేకూర్చుచున్నది. కాని, పాదాదిప్రాసను సాధించుమార్గమేదియు కనబడదు. ఎత్తుగీతి ఆద్యంతములందలి 'ము - న్' అను అక్షరములు గర్భకవిరగడలలో సమయానుకూలముగా లోపించుటవల్ల యతిప్రాసలు సాధ్యమగుచున్నవి. హిందీలోవలెనే, ఎత్తుగీతిపేరీ 'తారకవి - ఎత్తుకవి, యుక్తికవి' లక్షణము నెరిగించుచున్నది.

## బంధములు


'చక్రబంధాది పద్యములలోనే యెట్టి గోపనము చేయనివాఁడు కథాసందర్భ ప్రయుక్తములగు గ్రంథమధ్యస్థ సాధారణపద్యగద్యములలో నసంగతములగు నిట్టి గూఢభావముల నిమిడ్చియుంచెనని తలంచుట కెట్టి యవకాశమును లేదు.'[1] అని క్రీ.శ. 1939 లో శ్రీ తమ్మయ్యగారు తీర్మా

---

* 'మాక్తికోత్కర మసిధారఁ బొల్పెసఁగ' అనుసంధివాక్యములో 'మాక్తికోత్కరము + అసిధారఁ బొల్పెసఁగ' అనువిగ్రహరూపాంతరముకలదు.

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 48

నించినారు. కాని, గర్భచిత్రకవిజంపెరగడలో ఖడ్గబంధము కూడ విలక్షణముగా నిదర్శనమిచ్చుచున్నది.



కత్తిపిడిలో 'అసిధార' పేరు చుట్టబడియున్నది. కాన, ఇది 'ఖడ్గధార'బంధమని కవి చెప్పనక్కఱ లేదు. ఈ బంధములోని మొదటి 'జ' రెండు సార్లును, కడపటి 'ద' మూడుతడవలు పునరుక్తములై అక్షరలోపములను పూరించు చున్నవి. కుతికలోని 'య - య'లు పునరుక్తములై లోపించవు. లోపించిన పద్యము చదువుటలో చిక్కు లేర్ప డును. పాదము లన్నిటిలో సమాక్షరములు లేనందువల్ల కత్తివంపు తిరుగుచున్నది.

కుమారసంభవకథలో 'నాగబంధ, మురజబంధ[1] చక్రవిద్యాద్యనేక స్తుతి'[2] బంధంబులను కవివాచ్యముగా పేర్కొన్నప్పుడీ 'అసిధార' బంధము నేల పేర్కొనలేదు? అని ప్రశ్నించినచో, 'తారకవి' యుక్తివంచన మర్మమును కాచుటకే కాని, తదితరము కాదనవీలున్నది.

---

[1] కు. సం., ఆ. 10, వ. 86.

[2] కు. సం., ఆ. 12, వ. 20.

# ఉ దా హ ర ణ ము

'ధర నుదాహరణాది భేదములు పెక్కు తెలియుఁ దొండెడ—.'[1] అను విలక్షణోదాహరణ కీ క్రింది చోడ కవి గర్భకవిత లక్ష్యమగుచున్నది.

—: వృ త్త ము :—

'కరిశిరమాడ షణ్ముఖుఁడు
        గై పునర్వేయుడుఁ గుంభహస్తిశో
త్కర మసిధారఁ బొల్పెసఁగఁ
        దారకు భంగము సూఁచినవ్వ సం
గరజయకాంతకాంతరద
        కాంతియొ కాదని నాఁటుదీరి వి
స్ఫురదవదాతఖడ్గలత
        పూచెనొ నా జయచైత్రసంపదన్.'[2]

—: క ళి క :—

'అసిధారఁ బొల్పెసఁగ జ - యకాంతకాంతరద
దవదాతఖడ్గలత జ - యచైత్ర సంపదన్.'

—: ఉ త్క ళి క :—

'అసిధారఁబొల్పెసఁగ జ - యకాంత కాంతరద
దవదాత ఖడ్గలత జ - యచైత్ర సంపద.'

ఇది తుల్యాతారకవి నన్నిచోడుడు చెప్పిన గర్భకవిత్వోదాహరణము. చంపకమాలలో గర్భితమైయున్న ద్విరదగతికళికను, జంపె ఉత్కళికను ప్రత్యేకించి కూర్చినయెడ లిది

---

1 కా. చూ., ఆ. 4, ప. 24.

2 కు. సం., అ. 12, ప. 181.

విలక్షణోదాహరణ ప్రబంధమగుచున్నది. దీనిలో విభక్తులు లేకపోవుట విలక్షణము.

ఇది తెనుగుకవితలో ప్రథమోదాహరణ మగుచున్నది.

'జయ (౧౧) చంద్ర (౧) చంద్రు (౧) లలో ధ్వనించుచున్న తెల్లనికత్తియనెడు కృత్తిక జయసంవత్సర చైత్రమాససంపదయందును, ఖడ్గ (విక్రమ) గతియందును విలాసముగా అతిశయించె.' నను 'వి.శ. 1111/ క్రీ.శ. 1054 తేది' కలికకాల మిందున్నది.

ఈ తారకవి ఉదాహరణకవితనైనను గమనింపని విమర్శకు లీ క్రింది సందేహములను ప్రకటించిరి.

'ఇట్లు తంటాలుపడి విక్రమశకగతవర్షము 1110 అగు జయసంవత్సర చైత్రశుద్ధ తృతీయా మంగళవారమునకు సరియగు క్రీ. శ. 15-3-1054 తేదీని కుమారసంభవ రచనము పూర్తియయ్యెనని నన్నెచోడుఁడు వాచ్యముగాఁ జెప్పినట్లు తలంపవలెనఁట. పాఠకులు పయి (872-961) వచనముల మధ్యనున్న వ్యవధిని నెడమును గమనింపవలెను... విక్రమశకము నేలయెఱువు తెచ్చికొనవలెను!... తాముద్దేశించిన గూఢభావమే లేకున్నచో...(ఈ) పద్యమునకు షణ్ముఖుఁడు తారకాసురుని గజమును గుంభస్థలము వ్రక్కలగునట్లు బలంబుతోఁ దన ఖడ్గమున వ్రేయఁగా నందుండి యా ఖడ్గధారవెంబడి వెడలెడుముత్తెముల మొత్తమా రాక్షసుని భంగపాటును జూచి నవ్వెడి సంగ్రామజయలక్ష్మి మనోహర

దంతకాంతియో లేక షణ్ముఖుని విజయమనెడి వసంతసంపద కలిమిచే నాతని ధవళఖడ్గలతపూఁచిన పూఁతయోయన మిగుల నొప్పారెనని సహజార్థము. ఇం దెట్టిగూఢతకును నవకాశము లేదు. ఇందలి జయచైత్రశబ్దముల నూఁతగాఁగొని గ్రంథమున మఱెచ్చటనోయున్న శతముఖదశశత (విక్రమ - కాలనేమి) శబ్దములతో వానికి సంబంధమును ముడిపెట్టి శ్రీరెడ్డిగా రాకాశహర్మ్యము నిర్మింపఁబూనుట యాశ్చర్యము... ఇట్టి వినోదపద్ధతులు చరిత్రకారుల సూటిదారు లెన్నఁటికిని గానేరవు.'[1] అని క్రీ. శ. 1939 లో శ్రీ తమ్మయ్యగారు దూరాన్వయకాలము నాక్షేపించినారే కాని, ఉదాహరణమందలి చోడకవి యుక్తినైనను గమనించలేదు. ఉన్న ఎత్తుగీతి పద్యకాలమును, ఎత్తుగద్యకాలముగా మార్చి చెప్పినను, ఉన్న కాలమును లేదనుటతప్పు. ఎట్లయినను, కవికాలము మారదు.

'నన్నెచోడమహాకవి తనకాలమును చెప్పఁదలచుకొన్నచో నిన్నిపద్యములలో నింతడొంకతిరుగుడుగాఁ జెప్పియుండఁడనియు, గూఢముగనో, శ్లేషగనో, గ్రంథాంతముననో, గ్రంథాదినో, ఒక పద్యములోనో, ఒక మాటలోనో చెప్పియుండుననియు నా యభిప్రాయము.'[2] అని క్రీ. శ. 1946 లో శ్రీ శేషయ్యగారు దూరాన్వయకాలము నాక్షేపించియున్నారు. కాని, ఇప్పుడీ, 'ఒక పద్యములోనే'

[1] ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47, 48.

[2] ఆం. క. త., భా. 1, పు. 200.

'స్వల్పమనగా నొక్క సంవత్సర'[1] కాలదోషముకూడ లేని కాలమున్నదనుట 'డొంకతిరుగుడు' కాదు. ఉదాహరణ కావ్యకాలము.

'ఇక నన్నిచోడుని నన్నయకు సమకాలికునిగా నిశ్చయించిన వారిలో శ్రీ దేవరపల్లి (వెంకట) కృష్ణారెడ్డిగారు ముఖ్యులు. ఉద్భటునిగూఢవస్తుమయకావ్యము నందాదరము చూపిన నన్నిచోడునకుఁగూడ గూఢవస్తుమయరచన యందాదరము కలదనియు, కావుననే గ్రంథరచనాకాలమును 12-వ ఆశ్వాసమందు గూఢముగ '(విస్ఫురదవదాత) ఖడ్గలత పూచెనో జయచైత్ర సంపదకా' అను పద్యములో జయ సంవత్సర, జయమాస, జయతిథి, జయవారమైనట్లు సూచించినాఁడనియు, ఇది (1111-1110) విక్రమయుగ పద్ధతిని తిథి వారనక్షత్రముల (3-తిథి, 3-వార, 3-నక్షత్రతుల్య సంఖ్యల) కలయికచే క్రీ.శ. 1057 (?—1054) సం. సరిపోవుననియు కావున నాతడు నన్నయకు సమకాలికుఁడగు ననియు దెలిపిరి. వీరు చూపిన (వి.శ. 1100-1110) లెక్కలలోగూడ నొక సంవత్సరము తేడా కనఁబడుచునే యున్నది. కాని, ఆ మాత్రము తేడా గూఢవస్తుమయ కావ్యమున బాటింపఁదగినది కాదని వారు హెచ్చరింతురు. నన్నిచోడుని వాస్తవాభిప్రాయము నిది యెంతవరకు సమర్థింపగలదో తెలిసికొను నితరాధార మేమియు లేదు. ఇది యిట్లుండ నిదివఱకు లభించిన శాసనములలో, నీ కాలపు

---

1 ఆం. సా. ప. ప., సం. 28, సం. 1, పు. 47.

వాఁడగు నన్నిచోడుని సూచించిన శాసనమేమియు బయలు వడలేదు. ముందట నేమైన బయలువడినచో వీరి వాదమున కది యుపబలకము కావచ్చును. కావున నీ కవి నన్నయ తిక్కనల నడిమివాడను వారి వాదమే (క్రీ.శ. 1100-30 మధ్యకాలమే) యిప్పటి కాదరణీయముగా కనఁడుచున్నది.'[1] అని క్రీ.శ. 1948 లో శ్రీరామకృష్ణయ్యగారు నా యుక్తి కాలము నాక్షేపించినారే కాని, ఇందలి ఉదాహరణ యుక్తి కాలమునైనను గమనించలేదు. గర్భకవి కళిక కాలములో, 'ఒక సంవత్సరము తేడా' కూడలేదు. ఇట్లున్న ఉదాహరణ కావ్యకాలమునైనను, కొంత చెప్పినప్పటికిని, కనుగొనకనే, 'ఇతరాధార మేమియు లేదు.'[2] అనుట సరికాదు. క్రీ.శ. 1097 తేది నన్నూరుపాడు శిలాశాసనసాదృశ్యసాక్ష్య మున్నను, శిలాశాసనకవికాలము లేదనుట పొరపాటు. 'ఈ కవి తెనుగున నాదికవి యని అనుకొనుచున్న నన్న యతో సమకాలికుడు. అనఁగా 1054 సం. ప్రాంతము వాడు.'[3] అను గ్రంథాధారకాలవాదమును క్రీ.శ. 1949లో శ్రీ వెంకటేశ్వరులుగారు కారణము చెప్పకనే, తిరస్క రించుట ఉదాహరణకాల సమ్మతము కాదు.

---

1 కు. సం., పీఠిక., పు. 11.

2 కు. సం., పీఠిక., పు. 11.

3 కు. సం., పీఠిక., పు. 2.

# అక్కరలు

'నన్నయ్యకవితలో లేనివి తర్వాతివారి కవితలో నున్నవి యెన్నియో నన్నిచోడుని కవితలోనున్నవి.'[1] అను భాషాచరిత్రలో 'నన్నిచోడుఁడు నన్నయకుఁ బూర్వుఁడో తత్ప్రాంతము వాఁడో యయినచో నక్కర లుపయోగించి యుండుట సహజము.'[2] అని శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి గారు ఒక కారణము పేర్కొన్నారు. కాని, ఇది తరిచి చూచి చెప్పిన సిద్ధాంతము కాదు.

'మెఱిసెడి రూపులుఁ జెఱిసి
ప్రొగ్గెడి రూపులు ప్రొగ్గి జిత్తునం
దిరిగెడి రూపులుం దిరిగి
త్రెళ్ళెడిరూపులు ద్రెళ్లి నేలపైఁ
బొరలెడిరూపులుం బొరలి
పోయెడిరూపులు బోయి క్రమ్మఱఁ
మరలెడిరూపులుం మరలి
ప్రమ్గెడిరూపులు నయ్యైనయ్యనిఁ.'[3]

దీనిపై పద్యములో 'సుబంధములు నగుచు' అను 'బంధముల'ను వ్యంగ్యకవి సూచించియున్నాడు. కట్టకడపటి నాలుగు రగణములు అన్నిపాదములలో తగ్గిన యెడ లిది చంపకమాలావృత్తము కాదనియు; మధ్యాక్కరయనియు చెప్పవచ్చును.

---

[1] కు. సం. వి., పు. 177.

[2] కు. సం. వి., పు. 175.

[3] కు. సం., ఆ. 11, ప. 131, 130.

'మురిసెడి రూపులఁ మురిసి - మ్రొగ్గెడి రూపులు మ్రొగ్గి
తిరిగెడి రూపులం దిరిగి - ద్రెళ్లెడిరూపులు ద్రెళ్లి
పొరలెడిరూపులం బొరలి - పోయెడిరూపులు బోయి
మరలెడిరూపులం మరలి - మ్రగ్గెడిరూపులునయ్యె.'

మధ్యాక్కరలో మధ్యయతి 4-గణము మొదట చెల్లియున్నది. కాని, దీర్ఘాసి శిలాశాసనప్రాచీనమధ్యాక్కరలోను, సమకాలికుడైన నన్నయ మధ్యాక్కరలోను 5-గణము మొదట యతి చెల్లియున్నది. గర్భకవితలోని చిక్కువల్ల యతిస్థానము మారినదో? దేశాచారభేదమువల్ల మారినదో? తెలియదు. ఎట్లైనను, మధ్యాక్కరలో 4 గణము మొదట యతి చెల్లుననియే లాక్షణికు లందరంగీకరించియున్నారు. మధ్యాక్కరలో మధ్యయతి చెల్లుట సార్థకము.

మొదట యేడక్షరములను అన్ని పాదములలో విడిచిపెట్టినచో, మిగిలిన చంపకమాల అంతరాక్కరగా మారుచున్నది.

'మురిసి మ్రొగ్గెడిరూపులు - మ్రొగ్గి జిఱ్ఱనం
దిరిగి త్రెళ్లెడిరూపులఁ - ద్రెళ్లి నేలపైఁ
బొరలి పోయెడిరూపులు - బోయి క్రమ్మఱన్
మరలి మ్రగ్గెడిరూపులు - నయ్యెనయ్యనిన్.'

ఇందలిగణములను అంతరాక్కరవలె కాని, తేటగీతివలెకాని విభజించిన కట్టకడపట గురువొకటి హెచ్చుగా మిగులుచున్నది. ఈ హెచ్చు అక్షరము అంతరాక్కరగణములలో ఇముడవలయునన్న, చంద్రగణము స్థానభ్రంశము

పొందవలసియున్నది. గర్భకవి అంతరాక్కరలో నాలుగవ చంద్రగణము రెండవచంద్రగణముగా మారుచున్నది.

| సూ. | చం. | ఇం. | ఇం. |
| --- | --- | --- | --- |
| న | భగ | సల | ర |
| ే మరలి | ప్రమ్గడిరూ | పులు * నయ్యో | నయ్యానికే |
| ఏకోనాక్షరత్రిగణ మంతరక్కర — యతి.[1] | | | |

దీనిలో యతి మూడవ గణము కడపటియక్షరమునకు ముందున్న యక్షరమునకు చెల్లును. చంద్రగణము నాలుగవగణముగా నుండక, రెండవగణముగా మారినందు వల్ల కడపటి పెచ్చు గురువు కనబడదు.

| సూ. | ఇం. | ఇం. | చం. | గ. |
| --- | --- | --- | --- | --- |
| న | భ | భ | రల | ? |
| న్మరలి | ప్రమ్గడి | రూపులు | * నయ్యోనయ్యా | నికే. |
| అంతరాక్కరమట్టి సంఖ్య —[2] యతి. | | | | |

1 ఛం. ద., ఆ. 3., ప. 45.

2 కా. చూ., ఉ. 8, ప. 56.

దీనిలో యతి నాలుగవగణము మొదటి యక్షర మునకు చెల్లినది. చంద్రగణము రెండవదిగా ఉండక, నాలుగవగణముగా మారుటచేత కడపటి పెచ్చు గురువు మిగులుచున్నది.

తేటగీతికిని, అంతరాక్కరకును మధ్యభేదము కను గొనుటకీ కడపటి పెచ్చు గురువు తోడ్పడుచున్నది.

| సూ. | ఇం. | ఇం. | సూ. | సూ. | ? |
|---|---|---|---|---|---|
| స్మరలి | గ్రమ్మడి | రూపులు | * నయ్యె | నయ్యె | నిర్. |

అన్నిటిలోను యతి 'స్మ - న' అక్షరములకు చెల్లుచున్నది.

'నన్నయ పాటించిన (మధ్యాక్కర) యతిస్థలమునకు పూర్వము రెండు ఇంద్రగణములు, ఒక సూర్యగణము, మరి రెండు ఇంద్రగణములు వుండవలెనని గదా! అను కొనుచున్నాము. ఆసూర్యగణము 3 వ చోటనేగాక మరి యొకస్థలమునందైనను నుండవచ్చునని నన్నయ అభిప్రాయ మేమోచూడండి:

(1) తనదివ్యశక్తి నప్పాశముల్ గడిచి * తన్మునినాథు.

.......................................

(12) ఏమేము మున్నుపూజింతుము రుద్రు * నిందనివేడ్క.

ఇట్లు సమాధానము చెప్పి ఇటువంటి పాదములకు లక్షణము నిరూపించవచ్చునుగాని ఇతమిత్థమని చెప్పలేము. చాలాబ్రాతప్రతులు జాగ్రత్తగా పరిశీలించి విమర్శించవలసి ఉన్నది.'[1]

—శ్రీగిడుగు సీతాపతిగారు.

శ్రీవఝుల చినసీతారామ శాస్త్రిగా రూహించినట్లు నన్నయభారత మధ్యాక్కరలకుగాను నూతనగణములను సృష్టించనక్కర లేదు. అక్కరలలో గణములకూర్పు క్రమముగా ఇష్టము వచ్చినచోట కూర్చ వచ్చుననుటకీ గర్భకవి అంతరాక్కరయే పరమప్రమాణము.

కడపటి తొమ్మిది దక్షరములను అన్నిపాదములలో తొలగించిన యెడల, శేషించిన చంపకమాల అల్పాక్కర యగుచున్నది.

'మురిసెడి రూపులుఁ - మురిసిగ్రొమ్ముగ్గెఁ
దిరిగెడి రూపులుం - దిరిగి గ్రద్దెఁ
బొరలెడి రూపులుం - బొరలిపోయె
మరలెడి రూపులుం - మరలిగ్రమ్మగ్గె.'

ఈ అల్పాక్కరలో విలక్షణమేమియు లేదు.

పైవృత్తబంధము లందలి మధ్యాక్కర, అంతరాక్కర, అల్పాక్కరలను చిత్రకవి నన్నిచోడుడు ప్రయోగించియున్నాడు. కాబట్టి, నన్నయకు సమకాలికుడగు నన్ని

1 ఛం. ద., పీఠిక., పు. 59.

చోడుడు అక్కరలను ప్రయోగించ లేదనుట భాషానిదర్శన చరిత్ర కాదు.

'శ్రీ—
వెంకయాచోష్ట మహారాజు
తెంకణాదిత్యుణ్ణు కొమరుర భీముడు పుసి
ఇల్ల దాక్షణ్య నీధర్మమా
చంద్రార్క తారకంబును వర్ధిలుచునుండు (ను).'[1]

ఇది దొంగలసాని శిలాశాసనమందలి గద్యభాగము లోని 19–23 పంక్తులకూర్పువల్ల ఏర్పడిన మహాక్కర లక్ష్యము, నాలుగు పాదములు కుదురలేదు. ఇది పురాతన గద్యపద్య లక్షణముకాబోలును. మొదటి పాదములో ప్రాసయతి మాత్రమే కనబడుచున్నది.

## అనుకరణములు

అనుకరణములు కవికాలనిర్ణయమునకు పనికిరావు. కాలము తెలిసినప్పు డెవరి నెవరనుకరించిరో ? బోధపడును.

'మునుకొని దేశకాలబల
ముందగుదైవ బలంబుగల్గఁగా
మొనసి విశేషమూలబల
ముల్నిజబాహుబలంబునచ్చిపైఁ
జని రిపులన్ జయింతు రని
శత్రుల కిన్నియుఁ గల్గియున్నచోఁ

[1] త్రి. ర. సం., పు. 362-364.

జెనయక సామదానములఁ
చేసి జయింతురు నీతివిత్తముల్.'[1]

—నన్నిచోడుడు.

ఇది రాజనీతి. క్షేమేంద్రకవి తనముద్రామాత్యములో ఇదే పద్యమును మార్పులేక ప్రయోగించినట్లు 'మడికి సింగన'[2] సకలనీతిసమ్మతము నందలి యుదాహరణము చెప్పుచున్నది. 'దగు – దగ,' 'దీర్చి – నచ్చి,' 'విత్తముల్ – కోవిదుల్' అను పదముల మార్పుమాత్రమే రెంటిలో వ్యత్యాసముగా కనబడుచున్నది. ఇంతేకాక, ఇట్టి అను కరణమొకటి భారతకావ్యములోను కలదు.

'వదలకబుద్ధినంతరరి
వర్గమునోర్చిజితేంద్రియుండవై
మొదలన దేశకాలబల
ముఃమతిదైవబలంబుఁగల్గి భూ
విదితబలుండవై యహిత
వీరులనోర్వఁగనుత్సహింతే దు
ర్మదమలినాంధచిత్తులఁ బ్ర
మత్తులనింద్రియనిర్జితాత్ములన్.'[3]

—నన్నయ.

నన్నిచోడుని పద్యమందలి 'మునుకొని' అను మొదటి పాదము నన్నయపద్యములో 'మొదలన' అను రెండవ పాద

---

[1] కు. సం., ఆ. 10, ప. 189.

[2] ఆం. క. చ., భా. 1, పు. 152–153.

[3] ఆం. మ. భా., ప. 2, ఆ. 1, ప. 58.

ముగా ప్రాసమార్పుతో కనబడుచున్నది. రాజకవి రాజనీతికిని, వైదికకవి ధార్మికరాజనీతికిని మధ్య భేదమున్నను, రెంటిలో 'దేశకాలబలమున్ ... దైవబలంబుఁగల్గ' అను పాదము సమముగా కలదు.

'జీటికకల్లుఁద్రావి మద
సింధురగామిను లన్నికేటియల్
వాఱుచు గాఁడుగీతములు
వాడుచుఁ బొల్పుఁగ గ్రాలియాడుచున్
గోఱఁడ మాడుచున్ బతుల
కున్ వశవర్తులు గాక మేఁకున్
మీఱుచు వన్నెకాంతలు ర
మింతురు తద్విపినాంతరంబునన్.'[1]

—నన్నిచోడుడు.

ఇది ఆటవికస్త్రీల వర్ణనము.

'గురుకుచయుగ్మముల్ గదలఁ
గ్రొమ్ముడులందలి పువ్వుముల్ పయిం
దొరఁగ నిదాఘబిందువిత
తుల్ సెదరన్ మదిరామదంబునన్
బరవశలయ్యు నింపెసఁగఁ
బాడుచుఁదాళముగూడఁ దట్టుచుం
దరుణులు నొప్పనాడిరి ము
దంబుఁ గాంతులు దమ్ముఁజూడఁగన్.'[2]

—నన్నయభట్టు.

[1] కు. సం., అ. 6, ప. 45.

[2] ఆం. మ. భా., ప. 1, అ. 8, ప. 175.

ఇది నాగరిక స్త్రీల వర్ణనము. ఇవి రెండుకలసి కుల స్త్రీలు కల్లుత్రాగుట, ఆడుట, పాడుట అను సమానధర్మములను వర్ణించుచున్నవి. కాని, శృంగారవర్ణనలో లేత - ముదురు పాక భేదములు కనబడుచున్నవి. ఒకటి వన్నె కాంతల మొరటుతనమును, మరొకటి నాగరిక స్త్రీల సున్నితమును దెల్పుచున్నవి. ఒకటి వన్నెజాతి నిత్యధర్మమును, మరియొకటి రైవతకోత్సవవిశేషధర్మమును ప్రతిపాదించుచున్నవి.

'తురగదళంబు లొండవిసి
తూలరథంబులు పెల్లగిల్ల సిం
ధురఘటలోడఁ గాల్బలము
ద్రోచి చలింపక మార్బలంబుల
త్తురగదళంబు లొండవిసి
తూలరథంబులు పెల్లగిల్ల సిం
ధురఘటలోడి పాఱ ననిఁ
దోలుచుఁ గాల్వురుదాఁకిరత్తలన్.'[1]

—నన్నిచోడుడు.

ఇది యుద్ధవర్ణన.

'నారలు గట్టి కూరలశ
నంబుగ నుగ్రవనంబులోఁ దపో
భారమునం గృశుం డయిన
బ్రాహ్మణుఁ డీలలితాంగిఁ బెండ్లి యై

1 కు. సం., ఆ. 11, ప. 148.

నారలు గట్టి కూర లశ
    నంబుగ నుగ్రవనంబులోఁ దపో
భారము దాల్చి యుండు మని
    సంపక మిన్నక యుండ నేర్చునే.'[1]

—నన్నయ.

ఇది వైవాహికవర్ణన. రెంటిలో చిత్రకవిత కనబడుచున్నది. సమపాదములు రెండుమారులు పద్యములో దొర్లినవి.

క్రీ. శ. 1118–తేది చేబ్రోలుశిలాశాసనములోకూడ ఇట్టి పద్యమొకటి కలదు.

'గొడుగులు నంపలంబును న
    గు (వ్వఁ) గుచున్న మహావిభూతియుం
బ్బడసెను విశ్వకర్మఁమని
    బావ్వఁతివల్లభుచేత విద్యమెయి
గొడుగులు నంద్దలంబును నగువ్వఁ
    గుచున్నమహావిభూతియుం
బ్బడసెను నెజ్జమణ్డజన
    పాలకుచేతను నూరం డమ్మఁమైయి.'[2]

—శాసనకవి.

ఇది చరిత్రవర్ణన. పై శైవకవి నీశైవకవి అనుకరించినాడని చెప్పుట తప్పుకాదు.

---

[1] ఆం. మ. భా., ప. 3, ఆ. 2, ప. 329.

[2] శా. ప. మం., భా. 1, పు. 10., సం. 7.

'సరళము గాఁగ భావములు
జానుఁదెనుంగున నింపుపెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి
పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వ
రసంబునఁ గందళింప న
క్షరములు సూక్తు లార్యులకుఁ - గర్ణరసాయ
నలీలఁ గ్రాలఁగా.'[1]

—నన్నిచోడుడు.

ఇది దేశికవితాలక్షణము. క్రీ.శ. 1145-తేదినాటి శిలాశాసనములోని పద్య మిట్లున్నది.

'తలంపు సదర్థభావమునం
దగ్గతసూక్తులం గూడ వన్నెన (లు)
గొలుసుగొనంగ వ్రావఁ్లు
గోరినభంగిక వచ్చి ముట్టం గో
మలగతి దేసిమార్గములు
మట్టుపడం గ్గటనంబ్బు లొప్ప నా
ద్యులఁ క్రియఁం జెప్ప నేర్చె నృప
ధూర్జటి భీమయపండ్గం డిమ్మహిని.'[2]

— శాసనకవి.

ఇది దేశిమార్గలక్షణము. చోడకవి జాను తెనుగు దేశినే పండకవి దేశిమార్గములుగా మార్చినను, 'ఆద్యుల క్రియఁ జెప్ప నేర్చె' నను అనుకరణ నంగీకరించియున్నాడు.

[1] కు. సం., ఆ. 1, ప. 35,

[2] శా. ప. మం., భా. 1, పు. 28, నెం. 19.

అంతేకాక, 'దేశిమార్గంబుల దేశీయములు'[1] అను నన్ని చోడుని సూచనను కూడ గ్రహించియున్నాడు.

'హారహీరసాకాశ గంగా - త్యమలజలమరా
ళాబ్జనీహారధాత్రీ
ధర కర్పూరేందు కాశో - దరవరపతి ది
గ్దంతిపక్షీరనీరా
కరముక్తాహారకుందో - త్కర రజతశర
త్కౌముదీద్యోతకీర్తి
స్ఫురదు నాత్మారాము వాణీ - వరుఁ బరగురు స
ర్వజ్ఞు నజ్ఞానదూరున్.'[2]

—నన్నిచోడుడు.

ఇది శైవగురువర్ణన.

'హారహీరసాకాశ గంగాజలజలరుహానీ
హారనీహారధాత్రీ
ధరనీహారాంశుతారావనిధరశరదం
భోధరక్షీరనీరా
కరతారాభారతీ ద్విరదనిరదనపీ
యూషడిండీరముక్తా
కరకుందేంద్రేభహంసోజ్జ్వల విశదయశో
వల్లభం శాంతినాథం.'[3]

—శాసనకవి.

ఇది జైనగురు వర్ణన. ఇది ఇమ్మడి త్రైలోక్యమల్లను తైలపుని కాలమునాటి శాసనము కనుక, శ్రీమానవల్లిరామ

---

1 కు. సం., ఆ. 1, ప. 36.
2 కు. సం., ఆ. 4, ప. 119.
3 కు. సం., భా. 2, పీఠిక., పు. 7.

కృష్ణకవిగా రన్నట్లు 'జైనకవులు శబ్దచౌర్యమునకు వెను దీయ' రనుట కీప్రయోగ మొక్కటే చాలు. శైవకవి 'జల-నీహార' శబ్దములను, జైనకవి 'జలజల-నీహారనీహార' శబ్దాలంకారములుగా మార్చినాడు.

(I) ఒమ్మడి, త్రైలోక్యమల్లుకాలమునాటి తెనుగుకవిని;
(II) ఇమ్మడి, త్రైలోక్యమల్లుకాలమునాటి కన్నడకవి అనుకరించినాడనుట కాలక్రమము.

'చెనసి గుణ మైన దోషంబు - సేయ నేర్చు
కుకవి కృతులందు దోషంబు - గుణము సేయ
నేరఁ; డదియట్ల : దొంతులు - నేరి నాయి
దోర్ప నేర్చుఁగా కదియేమి - నేర్ప నేర్చు!'[1]

—నన్నిచోడుడు.

'భావరసానుకూల మృదు
పాకపదార్థ సమృద్ధి లోకసం
భావన నొప్పు కావ్యముల
మర్మము గానఁగ లేక దుర్మతుల్
కావనఁగాని యెట్టికడఁ
గట్టడిఁ జెప్పఁగ నేర, రల్లెడం
ద్రోవనకాక కుక్కలకు
దొంతులు పేర్వఁగ నేర్పు గల్గునే.'[2]

—గోపన.

---

1 కు. సం, ఆ. 1, ప. 29.

2 సిం. ద్వా., ఆ. 1, ప. 16.

'ఆదిమకవులవలె - అల్పుండు తా నెఱిఁగి
చెప్పలేఁడు గాని - తప్పుఁ బట్టు;
త్రోయనేర్చు కుక్క - దొంతులు పెట్టునా?'[1]

—వేమన.

ఇవి కుకవివర్ణనలు. అరవ 'నాయి' తెనుగు 'కుక్క' గామారినది. మూటిలో 'కుక్క' సరిపోవును గాని, చోడకవి కావ్యములో 'నాయి' అరవపదము చేరినది. నన్నయభారతములో 'తళిగ' అరవపదమును, 'గాడీలు' [2]హిందీపదమును కూడ కలవు. 'తార—యుక్తి' అను హిందీశబ్దార్థములను సంస్కృతసమాసములో చోడకవి వాడియున్నాడు.

'వెలయ మత్కృతి సదువుఁడు - వినుఁడు వ్రాయుఁ
డీశ్వరాంబికాగుహు లిత్తు - రీప్సితములు
వారి నెమ్మియిఁ గొనియాడు - వారికోర్కు
లానర జంగమమల్లికా - ర్జునుఁడు నొసఁగు.'[3]

—నన్నిచోడుడు.

'సాత్యవతేయ విష్ణుపద
సంభవమై విబుధేశ్వరాబ్ధిసం
గత్యుపశోభితంబయి జ
గద్విదితంబగు భారతీయభా

---

1 వేమన., పు. 187.

2 ఆం. మ. భా., ప. 1, అ. 8, ప. 221.

3 కు. సం., ఆ. 12, ప. 224.

రత్యమరాపగౌఘము ని
రంతరసంతత పుణ్యసంపదు
న్నత్యభివృద్ధి సేయు విని
నం గొనియాడిన నెల్లవారికిన్.'[1]

—నన్నయభట్టు.

ఇవి ఫలశ్రుతి వర్ణనలు. ఒకరిది వాచ్యస్వాభిమానము, మరియొకరిది వ్యంగ్యస్వాభిమానము.

'ధ్రువమై జంగమమల్లికార్జునమునీం
ద్రుం బేర్మిం బేర్కొన్న స
త్కవిరాజోక్త కుమారసంభవ మహా
కావ్యంబు భూభూధరా
ర్ణవ వేదానిలతారకాంబర సదా
నందాత్మదిక్కాలముల్
సవిలాసస్థితి నుండు నంత కిల నా
చంద్రార్కమై యుండెడు (డున్).'[2]

—నన్నిచోడుడు.

'ఇవశశిదిగ్గజతారక
వననిధికులశైలగగన వసుధాగ్నిసమీ
.........కలయంత్రకాలము
వినుతంబై దీప్తి మిగిలి వెలుంగుచు నుండును.' [3]

—శాసనకవి.

---

[1] ఆం. మ. భా., ప. 1, ఆ. 1, ప. 72.

[2] కు. సం., ఆ. 12, ప. 224.

[3] శా. ప. మం., భా. 2, పు. 25, సెం. 84.

ఇది క్రీ.శ. 1255 తేది ఆచంటశిలాశాసనపద్యము. ఒకటి కావ్యచిరంజీవత్వము నాశించగా, మరియొకటి దాన చిరస్థాయిని కోరుచున్నది. తంజావూరు రాజ్యపాలకుల సరస్వతీ మహల్ సేకరణ మూలమున చోడకవి కోరిక సఫలమైనది.

'పదబంధంబుల నగ్గలించి బుధశ
    బ్దభ్రాజియై సద్గుణా
స్పదమై దుష్కవివ్యాత్తగోజవనముల్
    భంజింపుచుఁ భూరిస
మ్మదలీలఁ విలసిల్లి సత్కృతి జగ
    న్మాన్యప్రభావంబునఁ
మదనాగంబును బోలెఁ గ్రాలవలదా
    మాటెందు లేకున్నతిఁ.' [1]

—నన్నిచోడకవి.

'పదములచొప్పను వడి యొ
ప్పిదము నలంకారలక్ష్మి - పేర్మియు ధారా
స్పదభావము గల్గి శుభ
ప్రదమై హాయ మమరె సత్ప్రబంధము రీతిఁ.' [2]

—ధర్మన్న.

ఇవి ప్రబంధవర్ణనలయినను, తల్లక్షణములో ఏనుగుకు, గుర్రముకు మధ్యగల విలువ తేడా కనబడుచున్నది.

---

[1] కు. సం., ఆ. 1, ప. 40.

[2] చి. భా., ఆ. 3, ప. 160.

భారతకావ్యారంభములో నన్నయభట్టు 'కలికాల' దోషములను వర్ణించినట్లు వాచ్యముగా చెప్పినను, అందు 'కరికాలజ' కవిదోషములను కూడ వర్ణించినట్లు వక్రోక్తి సాక్ష్య మిచ్చుచున్నది.

'బంధ కరికాలజ దోషతుషార సంహతిం
దనయుదయప్రభావమున - దవ్వగజోపి(తి).'

—నన్నయ కుకవినింద.

'బంధకవిత్వమందలి కరికాలచోడవంశజుని (కరికాల చోడు - వంశాధిపతి - సత్కవి విభునన్నిచోడుని) యొక్క దోషము లనెడిమంచు సమూహమును నా కావ్యోదయ మనెడి కాంతితో దూరముగ తరిమి(తి).' అన్నప్పటికి, నన్నయ భట్టు ఆసత్కవి విభునన్నిచోడుని ప్రబంధపద్యముల ననుక రింపక పోలేదు. ఇది ద్వేషముతో కూడిన కుకవినింద కాదు; మతభేదములకు సంబంధించిన విమర్శ కానోపు.

'విక్రమ—కాలనేమి'లో స్థూలముగా '(శత + దశ శత :) 1100 వర్షంబు'* లను వి. శ. 12/ క్రీ. శ. 11 శతాబ్ది కాలమును వ్యంజకము చేసిన కరికాలకవి పద్యభావములను సమకాలికులగు నన్నయభట్టాదులును, తదనంతర కాలికులగు

* 'అయ్యుదయగిరి' గీతిశిలాపట్టములో సూక్ష్మముగా '(దశ + శత + దశశత :) 1110' సమకాలము అంటే : వి. శ. 1110/ క్రీ. శ. 1053 సూక్ష్మకాలమును కూడ యుక్తికవి నిదర్శన మిచ్చియున్నాడని విమర్శకులు మరచిపోరాదు.

సోమనాథాదులును అనుకరించియున్నా రనుట కెన్నియో ఉదాహరణలు కలవు. కాని, విమర్శకు లీయుదాహరణ కాలములను తలక్రిందులుగా మార్చిచెప్పుట విక్రమకాల చక్రవిరుద్ధము.

---

# క్రియలు

భాషాతత్త్వవేత్తలు నన్నిచోడకవి కాలమును నిర్ణయించుటకు కుమారసంభవ మందలి ప్రయోగములను ప్రధానసాధనములుగా గైకొనవలెనని, తదుదాహరణములను పేర్కొని యున్నారు. వీరు శిలాశాసనములను అనుమాన ప్రమాణములుగా నైనను విశ్వసించుటలేదు. అయినను, వీరిభాషాచరిత్రకూడ ఇతర శిలాశాసనముల కాలముమీాదనే ఆధారపడియున్నది. 'కృష్ణాతటమున - క్రీ. శ. 902 లో (బీచుపల్లి) శాసనములోఁ బేర్కొనబడిన చోడబల్లి కుమారుఁడు (నన్నిచోడు(డు).'[1] అనుటయు, 'తిక్కన కనంతర మఱువదిడెబ్బది సంవత్సరములవఱకుఁ జోడరాజుల శాసనములు గన్పట్టుచున్నవి గానఁ దత్ప్రాంత కాలమున నన్నిచోడకవి వెలసియుండును.'[2] అనుటయు నిజానికి భాషాచరిత్ర కాదు. 'శాసనప్రమాణము దుర్బలముగా నున్నపుడు భాషానిదర్శనములనుబట్టి కాలనిర్ణ

---

[1] కు. సం., భా. 2, పీ., పు. 9.

[2] కు. సం. వి., పు. 207.

యము చేయుట విమర్శకు లందఱకు సమ్మతమే.'[1] కాని, కేవలము దీనిమీఁదనే ఆధారపడకూడదు.

పద్యానుకరణమునుబట్టి శ్రీ లక్ష్మీపతి శాస్త్రిగారును, శ్రీ తమ్మయ్యగారును తిక్కన, పాల్కురికిసోమనలకంటె నన్నిచోడుడు ఆధునికు డని నిరూపించ దలచినారు. కాని, అనుకరణకాలనిర్ణేతలు కుమారసంభవమందలి 'ఉండు' ధాతువు యొక్క పరిణామకాలములను గమనించియున్నచో, ఇట్లు పొరపాటుపడియుండరు.

నన్నిచోడుడు తెనుగుకుమారసంభవములోను, నన్నయభట్టు తెనుగుభారతములోను నిత్యముగా 'ఉన్న వాఁడు—ఉన్నవారు' అను వర్తమానరూపములను మాత్రమే గద్యపద్యములలో అంతట ప్రయోగించియున్నారు.

'శిర మొప్పించి నిత్యుఁడై యున్న వాఁడు.'[2]
'తద్దయుఁ బేర్మి వెలుఁగుచున్నవారు.'[3]

—నన్నిచోడుడు.

'ఓట మింతయు లేక యున్న వాఁడు.'[4]
'ప్రాణములను విడువ నున్నవారు.'[5]

—నన్నయభట్టు

1 కు. సం. వి., పు. 207.
2 కు. సం., ఆ. 2, ప. 29
3 కు. సం., ఆ. 5, ప. 103.
4 ఆం. మ. భా., ప. 8, ఆ. 3, ప. 68.
5 ఆం మ. భా., ప. 8, ఆ. 1, ప. 269.

ఈసమకాలికపూర్వకవు లిద్దరు తమకావ్యములం దెచ్చటను 'ఉన్నాఁడు—ఉన్నారు' అనువర్తమాననూతన రూపములను ప్రయోగించనే లేదు. కాని, తిక్కన, కేతన, సోమన మొదలగు ఆధునికపరిణామకవులు తమ గ్రంథములలో పురాతన - నూతనరూపములు రెండును వైకల్పికముగా ప్రయోగించినారు.

'అర్జునుఁడు గూర్చున్నవాఁడు.'[1]
'గద్దియలపై నున్నవారు.'[2]
'సంగరముత్సహించుచున్నాఁడు.'[3]
'ఉపప్లావ్యమునకు వచ్చియున్నారు.'[4]

—తిక్కన.

'ఇట్లున్నవాఁడు.'[5]
'లోనుగా కున్నవారు.'[6]
'మాగురుదేవుఁ డున్నాఁడు.'[7]
'కొందఱు వలుక కున్నారు.'[8]

—పా. సోమన.

---

1 ఆం. మ. భా., ప. 5, ఆ. 2, వ. 121.
2 ఆం. మ. భా., ప. 5, ఆ. 2, వ. 121.
3 ఆం. మ. భా., ప. 5, ఆ. 3, ప. 389.
4 ఆం. మ. భా., ప. 5, ఆ. 1, ప. 259.
5 బ. పు., ఆ. 2, పు. 52.
6 బ. పు., ఆ. 1, పు. 7.
7 బ. పు., ఆ. 1, పు. 24.
8 బ. పు., ఆ. 1, పు. 7.

ఈ ప్రయోగములనుబట్టి 'వాఁడు - ఆఁడు,* వాడు-ఆరు' అను వైకల్పికరూపములను రెండు విధములుగా ప్రయోగించినపరిణామ ఆధునికకవులకంటె, 'ఆఁడు - ఆరు' అను నిత్యరూపములను ప్రయోగించిన అపరిణామకవులు ప్రాచీన కవు లనుట భాషాపరిణామచరిత్ర.

'ఉండు ధాతుయొక్క రూపములలో మార్పులు చూడండి.........వీటిలో విశేష మేమిటంటే—నన్నయ కాలము మొదలుకొని మూడు నాలుగు వందలసంవత్సరముల వఱకు 'ఉండును - ఉండుము - ఉండువు - ఉండురు'† అనే రూపములు కవు లెవరూ వాడలేదు. 'ఉన్నాను, ఉన్నాము, ఉన్నావు, ఉన్నారు' మరి ఇన్నూరు సంవత్సరములకుగాని వాడుకలోనికి రాలేదు; 'ఉన్నవాఁడను, ఉన్న

* 'ఉన్న' వర్తమానముపై 'ఆఁడు' రూపముల నైనను పూర్వకవులువాడినారే కాని, 'ఆఁడు' రూపములను ప్రయోగించలేదు.

'ఉన్నాతఁడే'—నన్నిచోడుడు.

'ఉన్నయాత(ఁడు)'—నన్నయభట్టు.

† 'వ్రాత్యుల పూజ్యులుందురే' అను క్రియ వావిళ్లముద్రణములో తప్పుగా ముద్రింపబడియున్నది. 'వ్రాత్యులపూజ్యులందురే' అను క్రియగా విశ్వవిద్యాలయముద్రణములోను, శ్రీ రామకృష్ణకవిగారి ముద్రణములోను కూడ ముద్రింపబడియున్నది. తంజావూరు తాటియాకుల ప్రతిలో 'అందురే' అను క్రియ మూలముగా నున్నట్లు కనబడుచున్నది. నన్నయ భారతముద్రణములో కూడ 'ఉందురు' క్రియలు తప్పుగా కనబడుచున్నవి.

వారము, ఉన్నవాఁడవు, ఉన్నవారరు' అని నన్నయ కాలములోను, 'ఉన్నాఁడను, ఉన్నారము, ఉన్నాఁడవు; ఉన్నారరు (ఉన్నారు?)' తిక్కన మొదలుకొని అప్పకవి వరకున్ను వాడుకలోవుండేవి. అచ్చుపుస్తకములలో తప్పిదారి ఎక్కడనయినా కొత్తరూపము కనబడితే తాటాకు పుస్తకాలలో ఆపాఠము అట్లాఉండదనే మాకు నమ్మకము. మేము లెస్సగా పరిశీలించి మరీచెప్పతున్నాము.'[1]

—శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు.

సర్వసాధారణమైన 'ఉండు' ధాతుపరిణామములో వర్తమానక్రియలందు పూర్వకవులకును, తదుత్తరకవులకును ఇంతభేద మున్నపుడు కొంద రీసాధారణక్రియాపరిణామ రూపములనైనను గుర్తించక, నన్నయవలె పూర్వకవియగు నన్నిచోడుని తదుత్తరకవులగుతిక్కన, కేతన, పాల్కురికి సోమన మొదలగు కవులకంటె ఆధునికకవి యని చెప్పట మిక్కిలి పొరబాటు. పద్యానుకరణములలోకూడ వీ రీపొర బాటును గావించియున్నా రని మన మిక్కడ స్పష్టముగా గుర్తించవచ్చును.

'అంట, కొంట మొ. రూపములు నన్నయగ్రంథ మందు లేవు గాని, తిక్కనకాలమున వ్రాసినగ్రంథములలో ఉన్నవి; గనక కేతన వీటిని తన లక్షణాలో చేర్చియున్నాడు.

'తినుటకుఁ దింట యగు మఱి
కొనటకుఁ గొంట యగుఁగనుట - కుఁ గంట యగుణ

[1] భా. క. శ., పు. 74-75.

> వినుటకు వింట యగు దా
> ననుటకు నంట యగువలసి - నపు డాకృతులన్.'

తిక్కన మొదలుకొని నేటివరకూ మహాకవులగ్రంథములలో ఈ రూపములు తరుచుగా కనబడుచున్నవిగదా! అధర్వణుడు కేతనలక్షణము తప్పని ఎందుకు చెప్పినాడు? అంటే, అతడు తిక్కనకు పూర్వుడు అని కొందరు చెప్ప వచ్చినారు....పోనీ, తిక్కనకు పూర్వుడే అయినా అధర్వణుని అనుశాసనము తిక్కన తృణీకరించినా డని ఒప్పక తప్పదు. తిక్కన ఒక్కడే కాదు, తిక్కన తరువాత ఏకవి అయినా అధర్వణశాసనము మన్నించలేదు. తుట్టతుదకు చిన్నయసూరి అధర్వణశాసనము రద్దుచేసి అతను తప్పన్నది ఒప్పన్నాడు కదా!'[1]

—శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు

పూర్వకవి నన్నిచోడుని ప్రయోగము నపుడు శ్రీ పంతులుగారు గమనించినట్లు కనబడలేదు.

> '......ఎమ్మోయి నాఁచికొంటి నే
> నడరఁగఁ దారు నమ్మోయి ర
> యంబున గ్రమ్మఱఁగొంట యొప్పఁగా
> కడుగుట యొప్పనే! యడిగి
> నంతన యిచ్చుట నాకు నొప్పనే!'[2]

ఇది అధర్వణకవికంటె పూర్వకవియైన నన్నిచోడుని ప్రయోగము.

---

1 బా. క. శ., పు. 58, 59.

2 కు. సం., ఆ. 10, ప. 148.

'మగణమ్ముఁ గదియ రగణము
వగవక కృతి మొదట నిలుపు - వానికి మరణం
బగు నిక్క మంద్రు మడియఁడె
యగు నని యిడి తొల్లి తేంక - ణాదిత్యుఁ డనిన్.'[1]

కృత్యాదిని 'శ్రీవాణీం' 'రామరేం' 'దార్పిత'[2] అను స్రగ్ధరతో - 'మగణమ్ము, గదియు రగణము'తో ప్రారంభించిన కుమారసంభవకావ్యకర్తయగు తేంకణాదిత్యకవి ఛందోదోషమును అథర్వణకవి తనఛందస్సులో విమర్శించినట్లే; ఆకవిరాజు ప్రయోగించిన 'కొంట' అను వ్యాకరణదోషమును కూడ తప్పని తనవ్యాకరణములో విమర్శ కావించినా డనుట నైజము.

'కొనుట భూపతులకు - గుణము కాదె!'[3]

ఇది నన్నయభట్టు సీసపద్యమందలి మూడవ చిన్న పాదము. 'కొంట భూపతులకు - గుణము కాదె!' అని శబ్దశాసనకవి దీనిని మార్చి వ్రాసి యుండవచ్చును గాని, అట్లు వ్రాయ లేదు. అంతమాత్రమున 'కొంట' రూపము నన్నయకాలములో లేదనుటకు వీలు లేదు.

'నీకొన్న మరుల్ జగజ్జనులు కొందురే?'[4]
'తేఁటులు వాని మూవి కొం డనుచు'[5]

—నన్నిచోడుడు.

---

[1] కు. సం., భా. 1, పీఠిక., పు. 4.
[2] కు. సం., ఆ. 1, ప. 1.
[3] ఆం. మ. భా., ప. 2, ఆ. 2, ప. 188.
[4] కు. సం., ఆ. 2, ప. 34.
[5] కు. సం., ఆ. 9, ప. 88.

'వారలం గోరి కొండనుట'[1]

—నన్నయ.

'ఉండంగ దారకై కొండురే యిట్లు.'[2]

—పా. సోమన.

ఇట్టికవిప్రయోగములనుబట్టి 'ఉండు' ధాతువు వంటిది 'కొండు' ధాతువు కూడ కలదని స్పష్టమగుచున్నది. కావున, 'ఉంట' వలెనే 'కొంట' కూడ తప్పు కాదు. కాలక్రమేణ 'కొండు' ధాతువు రూపు మాసిపోయినను, తచ్చిహ్నములు మాత్రము మిగిలి యున్నవి.

'కొనుట—కొంట' భావార్థక పరిణామమును బట్టి చూచినచో, నన్నయ, నన్నిచోడులు పూర్వాపరకవులనియు; అధర్వణ, తిక్కన, కేతన, సోమన మొదలగు కవులు తదాధునికకవు లని చెప్పక తప్పదు. నన్నయ నొక్కని మినహాయించినచో, నన్నిచోడుని 'కొంట' ప్రయోగదోషమును ఉత్తరాంధ్రకవు లందరు ప్రయోగించినారని ఖండితముగా బాలకవిశరణ్యము నిరూపించుచున్నది.

'శ్వమాంసములు గొంట...ఎమ్ములు దింట'[3]

అను పాల్కురికి సోమనాథకవి ప్రయోగముకూడ కలదు.

ఉత్తరాంధ్రకవులందరు నన్నయను స్తుతించియు, ఆశబ్దశాసనుని ప్రయోగములను కొన్నిటిని పాటించియు,

---

1 ఆం. మ. భా., ప. 1, అ. 1, వ. 42.

2 బ. పు., అ. 4, పు. 119.

3 పం. చ., ప్ర. దీక్షా., పు. 95.

మరికొన్నిటిని చల్లగా జారవిడుచుటయే కాక, నన్నిచోడుని స్తుతింపకపోయినను, ఆకవిరాజశిఖామణి దోషప్రయోగములనే తాము కూడ ప్రయోగించుట చిత్రము.

'నన్నిచోడుని '(చేతురు)' ప్రయోగము ప్రాచీనత్వప్రతిబంధక మని యెంచి కాఁబోలును సంపాదకులు దానిని రూపుమాపినారు...ఇవి దిఙ్మాత్రముగాఁ జూపఁబడినవి. నన్నయకవితలో లేనివి తర్వాతికవితలో నున్నవి. ('కేన' మిత్యాదులు) యెన్నియో నన్నిచోడుని కవితలో నున్నవి.'[1] అని క్రీ. శ. 1937 లో శ్రీ పాదలక్ష్మీపతిశాస్త్రి గారు సిద్ధాంతము చేయుట సప్రమాణము కాదు.

'చేతురు'[2] క్రియాపదమున్న నన్నిచోడుని కుమారసంభవము 189 నెంబరు తాటియాకుప్రతిగాను, 'చేతురు'[3] క్రియాపదమున్న నన్నయభారతము 27 నెంబరు తాటియాకు ప్రతిగాను తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయములోనే కలవు. కాన, ఇట్టి భాషానిదర్శనకాలములు సక్రమమైనవి కావు.

నన్నయకు నూరేండ్లు పూర్వమందున్న పంపకవి ప్రయోగించిన 'కేణ' కన్నడపదము క్రీ. శ. 10-శతాబ్ది ప్రయోగమై యుండగా, 'కేనము' అను తెనుగుపదము క్రీ. శ. 12-శతాబ్ది నూతనకన్నడములోని దనుట భాషాని

---

1 కు. సం. వి., పు. 177-180.

2 కు. సం. వి., పు. 177.

3 భా. క. శ., పు. 88.

ద్వర్థ్యనకాలనిర్ణయమగుచో, భాషాప్రపంచమే తల్లక్రిందులై జగన్నాథము పట్టును. 'ఇది (కేనము - అసూయ) యాంధ్ర కర్ణాటకవితల యాదికాలము నుండియు రెండు భాషలలోను వ్యవహృత మగుచున్న పదమని తెలియ నగును.'[1]

—శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

ఇదే యర్థములో 'కీనా'[2] శబ్దము హిందీ యందును కలదు.

శివతత్వసారములో పండితమల్లికార్జునకవి 'ఉన్నాడు, ఉన్నారు' క్రియలను కాని, 'కొంట' భావార్థకమును కాని ప్రయోగించనంతమాత్రమున, అప్పు డీపరిణామరూపములు లేవనుట కాలక్రమవిరుద్ధము. తత్పూర్వకవులు వీటిని వాడియున్నారు.

---

## విభక్తులు

'షష్ఠీప్రత్యయమగు 'కు' వర్ణమునకుఁ బూర్వము నకారము వచ్చుట భారతకవిత్వమున సార్వత్రికము. అది లేనిరూపము లర్వాచీనప్రయోగములలోఁ గనుపట్టును. అట్టివి నన్నిచోడుని కవితలోఁ గలవు.'[3] అని విమర్శగ్రంథములో విమర్శకులు శ్రీలక్ష్మీపతిశాస్త్రిగారు నిర్ణయించినారు

1 తె. మె., పు. 112-113.

2 The students' practical dictionary.

3 కు. సం. వి., పు. 177.

UNIVERSITY OF HYDERABAD HYDERABAD

కాని, నన్నయభారతములోకూడ ఇట్టి ప్రయోగమున్నట్లు తాటియాకులప్రతిపాఠము సూచించుచున్నది.

> 'రాహువు దివా
> కరుఁ బట్టఁగ నభము కెగయు - గతి పోలు పెసఁగెఁ.'[1]

—నన్నిచోడుఁడు.

> 'క్రమమున నలువురఁ - గౌరవేంద్రుకొ
> క్కొక్క యొడ్డున - నొడ్డి తన్నును నొడ్డి
> యుక్కడంగిన నప్పు - డోటు వడిన.'

'సభాపర్వములో తిమ్మకవికి కనబడిన 'కౌరవేంద్రుకు' అనే ప్రయోగము ఇప్పుడు అచ్చుప్రతులలో కనబడదు.'

—శ్రీ గిడుగు రామమూర్తి పంతులు గారు

ఇది ముద్రితప్రతులలో 'కౌరవేంద్రుఁడు' అను కర్తగా మారి సాధురూపమైనది. కౌరవేంద్రనామము ధర్మరాజును, దుర్యోధనునికూడ సూచించుచున్నది.

క్రీ.శ. 1119-20 తేది మాటూరుశిలాశాసనములో 'నారాయణవీరకు' అను షష్ఠీప్రయోగమున్నది.

'నివేద్యమునకు మఱు ౧ పాతికలు * పొలము ఖ ౧ నారాయణవీరకు మఱు ౬ నిత్యపుష్పమునకు మఱు * వక వెలిపొలము.'[3]

—శాసనకవి

---

[1] కు. సం., ఆ. 11, ప. 168

[2] బా. క. శ., పు. 112.

[3] తె. శా., పు. 95, సం. 54.

క్రీ.శ. 1171–తేది కరీంనగర శిలాశాసనములో 'త్రిణయనకుర్' అను షష్ఠీరూపాంతరమున్నది.

'వరమంత్రకూట పురమున
వరదునకు జగజ్జనాను - వందితచరణాం
బుకహుని కా చంద్రార్క
స్థిరముగ గుడి ప్రత్తి నిల్పి - తింత్రిణయ్యనకును.'[1]

—శాసనకవి.

బహుగ్రంథప్రయోగములు పరిశీలింపనిదే పూర్వాపరరూపనిదర్శనకాలములను నిశ్చయించుట ప్రమాదము.

అత్యంతప్రాచీనలిపితో క్రిందినుండి పైకి చిత్రముగా చెక్కబడిన దానకాలములేని బుడమనరాయలపాడు శిలాశాసనములో 'సోముకు, చేనుకు' అను షష్ఠీప్రయోగములున్నవి.

'శ్రీ [విష్ణువ] ర్ధన
మహారా (జా*) [ల]......ద్వాదశ
వ[ర్షం]బున......[ఇ]ష్ట సోముకు ఇచ్చిరి......
(ఈ) సో[మి] చేనుకు......'[2]

ఇది చాళుక్యలిపికాలము (క్రీ. శ. 846–48) నాటి శాసనకవి ప్రయోగముకాబట్టి, నన్నయప్రయోగించనంతమాత్రముననే, తత్పూర్వము 'కొంట' వంటి భావార్థకములుగాని, 'సోముకు, చేనుకు' వంటి షష్ఠీవిభక్తులుగాని

1 తె. శా., పు. 16-17, నెం. 6.

2 సె. జి. శా., భా. 3, పు. 1151-1152, నెం. 1.

తెనుగుభాషాచరిత్రలో లేనేలేవనుట శిలాశాసనభాషా చరిత్రకును, సమకాలికకవి ప్రయోగములకును విరుద్ధము.

నూతనాధారములు చిక్కఁగొలది భాషానిదర్శనకాల చరిత్ర పరిణామము చెందుచుండును. కాబట్టి, భాషానిదర్శనములు దుర్బలముగా నున్నప్పుడు రెంటికి సమన్వయముండితీరవలెను. లేనిచో భాషాచరిత్ర అనుమానప్రమాణమైనను కాదు.

'ఇంక షష్ఠ్యంతములని వాడఁబడు రచనావిశేషము పరిశీలించిన నందును దిక్కన కేతన కావ్యముల సాదృశ్యము కుమారసంభవమునఁ గనఁబడును.'[1]

—శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు.

విమర్శకు లిట్లభిప్రాయపడినను, పురాతనశిలాశాసనమునందలి వచనములో కూడ షష్ఠ్యంతము కనబడుచున్నది.

'విక్రమాదిత్యనృపాగ్ర
తనయుణ్డున్న చాలుక్యభీమునకు,
శౌచకన్దర్పునకు, వేగీశ్వనకు.'[2]

—శాసన గద్యకవి.

ఇది క్రీ. శ. 9 శతాబ్దమునాటి కొరవి శిలాశాసనమునందలిగద్యము. కొరవి శాసనచరిత్ర షష్ఠ్యంతముతో ప్రారంభమైనను, అది క్రింది వాక్యముతో కలిసి అన్వ

1 కు. సం. వి., పు. 138.

2 తె. శా., పు. 163., నెం. 12.

యించుటలేదు. భారతములో షష్ఠ్యంతము లేకపోయినను, తత్పూర్వ మీ షష్ఠ్యంతపద్ధతి గద్యముగానో, పద్యముగానో లేదనుట కవకాశములేదు. కాన, షష్ఠ్యంతములను కుమారసంభవములో వాడిన నన్నిచోడకవి తిక్కన, కేతనలకంటె అర్వాచీనుడు కాడు. ఇట్టివి మరికొన్ని కలవు.

'వ్యాఘ్రేభచర్మధారికి
మూలస్థానంబు నాది - మూర్తికి శ్రీకా
పాలికి మృడునకు హరునకు
నీలగ్రీవునకు నీశు - నికి నుమపతికిని.'[1] —శాసనకవి.

ఇది క్రీ. శ. 1139 తేది నాదెండ్లశిలాశాసనమందలి షష్ఠ్యంతము.

భాషాతత్వపరిణామచరిత్రలో పూర్వాపరరూపకాలములను నిర్ణయించుట కాధారములు చాల తక్కువగా ఉన్నవి. కావున, కేవల మీపరిణామభాషాచరిత్రకాలము మీదనే ఆధారపడి కవికాలనిర్ణయము చేయరా దనుటకీయుదాహరణములు చాలు.

ఆశ్వాసాద్యంతపద్యములను కావ్యకర్తలు భిన్నవిభక్తులతోఁ గూర్చియున్నారు.

'అమలచరిత్రుండు మల్లికార్జునుఁ డెలమిన్.'[2]
'సుజనస్తుతు జంగమమల్లికార్జునున్.'[3]
—నన్నిచోడకవి.

---

[1] శా. ప. మం., భా. 1, పు. 20, నెం. 15.
[2] కు. సం., ఆ. 2, ప. 109.
[3] కు. సం., ఆ. 1, ప. 182.

ప్రబంధములో ప్రథమా, ద్వితీయావిభక్తులు మాత్రమే కనబడుచున్నవి. కాని, తృతీయాదులు కనబడ లేదు.

'విమలాదిత్యతనూజ విక్రమాదిత్యనిభా.'[1]

—నన్నయ భట్టు.

కావ్యములో సంబోధనావిభక్తి మాత్రమే కనబడు చున్నది. తక్కిన ప్రథమా ద్వితీయాదులు లేవు.

క్రీ. శ. 1171 తేది కరీంనగర శిలాశాసనములో తృతీయావిభక్త్యంతపద్యము లున్నవి.

'శరనిధిపరీత ధాత్రీ
పరిపాలిత దక్షిణాప - భాసి (త) భుజవి
క్రమచేత నన్మకుండా
పురనాథుండైన రుద్ర - భూపతిచేతను.'[2]

—శాసనకవి.

త్రిపురాంతకోదాహరణాదులలో అన్ని విభక్తులు వాడబడియున్నవి. కాని, పూర్వకవి నన్నిచోడుని గర్భ కవితోదాహరణములో విభక్తులన్నియు లేవు. కొన్ని విభక్తు లున్నవన్నయెడల, ప్రథమా, తృతీయా, సప్తమీ విభక్తులు మూడు మాత్రమే కలవు. అవైనను ఒకపద్ధతిగా లేవు.

---

1 ఆం. మ. భా., ప. 1, ఆ. 1, ప. 162.

2 తె. శా., పు. 14, నెం. 6.

# పద్యకాలములు

రాయబారకథలో యుక్తికవి,

> 'తారకవి రచితకృతియును
> దారకవిరచితసుకృతియుఁ - దా నడఁగు...'[1]

ననుటయే గాక, యుద్ధవిజయకథలో ఉదాహరణకావ్యముగా,

> 'మసిధారఁ బొల్పెసఁగ
> జయకాంతకాంతరద
> దవదాత ఖడ్గలత
> జయ చైత్రసంపదన.'[2]

అను వృత్తగీతిని;

> 'అసిధారఁ బొల్పెసఁగ జ - యకాంతకాంతరద
> దవదాతఖడ్గలతజ - యచైత్రసంపద.'[3]

అను జంపెరగడను గర్భకవితలో రచించి, అవతారికలో మరల వ్యంగముగా,

> 'అన్యతారకవితతుల - నాదరించి
> వెలయ సత్కవి బుధగురు - బలము వడసి
> యొనర దైవజ్ఞునట్లు శు - భోదయమున
> దివ్యసుకృతి బ్రతిష్ఠింతుఁ - దిరము గాఁగ.'[4]

నే ననుట యుక్తికవి స్వప్రతిజ్ఞాపాలనకాలమగునో? కాదో? పరిశీలింపుడు.

---

1 కు. సం., ఆ. 10, ప. 158.

2 కు. సం., ఆ. 12, ప. 181.

3 కు. సం., ఆ. 12, ప. 181.

4 కు. సం., ఆ. 1, ప. 84.

'ఇందుఁ గవికిని దైవజ్ఞునకును సమానధర్మములతో దివ్యసుకృతిప్రతిష్ఠాపనము చెప్పఁబడినది.'[1] అను శ్లేషను మాత్రమే గ్రహించి, వ్యంగ్యకవి యుక్తివంచనమర్మమును గ్రహింపనిచో, 'అన్యతారకవి' యుక్తి బోధపడదు.

'జయ చంద్ర చంద్రులను (౦౦౦౦ — ౧౧౧౧ రేఖలను) లిఖించుచున్న తెల్లనిరెల్లుకాడ జయసంవత్సర చైత్రమాసకాలసంపదతో సిరాపంక్తియందు విలాసముగా అతిశయించె.' ననుటకే యెత్తుగీతిరచనాకాలము తార్కాణముగా ఉన్నది. లెక్కప్రకార మిది వి.శ. ౧౧౧౧ సంవత్సరమునకు సరియగు క్రీ.శ. 1054 సంవత్సరము మార్చి-ఏప్రిల్ నెలల వసంతకాలసంపద యగుచున్నది.

రెల్లుకలము సిరాలో ముంచి తెల్లనిదానిపై చేవ్రాత వ్రాయుట క్రీ.శ. 11 శతాబ్దములో కలదని ఎత్తుగీతి వ్రాత పరికరములు చెప్పుచున్నవి.

ఎత్తుగీతిలో యతిప్రాసలు లేని గద్యకవిత్వమున్నదనియు, పక్షతిథివారనక్షత్రములు లేవనియు, దీని ననాదరించినను, అనాదరించ వీలున్నది.

'జయ చంద్ర చంద్రుల (౧౧౧౧ - వామగతి - ౧౧౧౧ రేఖల)లో ధ్వనించుచున్న శుద్ధపక్షమును, సన్నకత్తి యనెడు కృత్తికానక్షత్రమును, జయసంవత్సరమందలి చైత్రమాసవిస్తారమును, (జయ - జయధ్వని) 3-జయతిథియు,

[1] కు. సం. వి., పు. 27.

3-జయవారమును * విక్రమఖడ్గబంధమందు స్థిరముగా అతి శయించె.' ననుట కీజంపెరగడ కాలము ప్రబలతార్కాణ ముగా ఉన్నది. లెక్కప్రకార మిది వి. శ. ౧౧౧౧ వర్షం బునకు సరియగు క్రీ. శ. 1054 సంవత్సరము మార్చి నెల 15 తేది మంగళవారమగుచున్నది. దీనిలో స్వల్పకాల దోషము కూడలేదు. 15-3-1054 తేది అభిజిల్లగ్నముఃలో భరణివెళ్లగా కృత్తికాప్రవేశము కనబడుచున్నది. ఇది కుమారసంభవ రచనా పరిసమాప్తకాలమైనను, యుద్ధపరి స్థితులవల్ల కాబోలు క్రీ. శ. 1057 లో కాని కృతిసమర్పణ జరుగలేదు. గీతిగణితములో క్రీ. శ. 1048-57 మధ్య కాలము సూచించుట కీయూహయే కారణము కానోపును. దైవజ్ఞకవి ప్రతిజ్ఞాపాలనపద్యకాలమునుబట్టి గీతిగణిత కాలము కూడ తత్ప్రాంతకాలముగా నుండవలెనే కాని, అరవై సంవత్సరములవ్యవధిగల కూడిక కాలముగా నుండ రాదని స్పష్ట మగుచున్నది.

---

* 'జయ - భావ - ౧౧
కాంత - చంద్ర - ౧
కాంత - చంద్ర - ౧
అవదాత - శుద్ధ - శుద్ధపక్షము.
ఖడ్గలత - క్షురిక - కత్తియేకృత్తిక.
(జయ) - తిథి - తదియ.
(జయ) - వార - మంగళవారము.
అసిధార - ఖడ్గబంధ - విక్రమశకసంబంధము.'

విక్రమకాలచక్రమండలి (విక్రమకాలనేమి) వి. శ. 1100/క్రీ. శ. 1043 స్థూలగద్యకాల మీా పద్యకాలమును బలపరచుచున్నది.

జంపెరగడలో యతిప్రాసలు చెల్లిన కవిత్వమున్న దనియు, పక్షతిథివారనక్షత్ర వితతులన్నియు కలవనియు, దీని నాదరించినను, ఆదరించ వీలున్నది.

ఇట్లయినచో యుక్తికవి రచించినగద్యకృతియగు ఎత్తుగీతియు, యుక్తికవి రచించిన సుకృతి యగుజంపెరగడయు తనలో తానిమిడి యున్నదని తార్కాణించ వీలున్నది. ఇంతకిది, 'అన్యతారకవి – తుల్యతారకవి' గర్భకవిత్వ మగునో? కాదో? నిశ్చయింపుడు.

ఇట్లెన్నివిధముల కవికాలమును గ్రంథాధారములతో నిర్ణయించినను, 'నన్నెచోడుడు ఆంధ్రకర్ణాటకవు లెవరు నవలంబింపని విపరీత, విలక్షణవిధమున గ్రంథరచనాకాల మును గథామధ్యస్థపద్యములలో సూచించెనని – నమ్మం జాలకున్నా'[1] మను విమర్శకులు కొంద రుండకపోరు. ఇట్టి విమర్శ లేనిదే యుక్తి వంచనమర్మము శోభించదు.

నన్నిచోడునివలెనే, పాల్కురికి సోమనాథుడు తన పూజాప్రబంధానేకరచనాకాలమును బసవపురాణములోను, విన్నకోటపెద్దన తనకృతిపతి యుద్ధకాలమును కావ్యా లంకారచూడామణిలోను కథామధ్యస్థవ్యంగ్యస్థలములలోనే

[1] శ్రీ. బం. తమ్మయ్యగారి కార్డు. 4-1-49 తేది.

సూచించియున్నారని విమర్శకులు గ్రహింపకపోవుట శోచనీయము.

అంకగణితములో,

'ఘనుఁడు ప్రతాపరు - ద్రునిబట్టణంబున
పట్టుమలగ వీడు - పరగ విడిసె.'[1]

ననుసంకము లెక్కను సూత్రగణితమున పేర్కొన్న పావులూరిమల్లన క్రీ. శ. 1158–95 ప్రాంతమందలి మొదటి కాకతీయప్రతాపరుద్రుని కాలమునాటి గణకుడగుచుండగా-చాళుక్యరాజరాజనరేంద్రుని మనుమలకాలమునాటి వాడగుచుండగా, ఆయాధునికగణకుడు క్రీ. శ. 1048–57 రీతి గణితచమత్కారమును గుణించిన నన్నిచోడునికంటె పూర్వుడనుట కాలక్రమచరిత్ర కాదు.

ఒకపద్యములో కవి వ్రాయనప్పుడు గర్భకవిత్వమునకుగాని, బంధకవిత్వమునకుగాని, ఉదాహరణకావ్యమునకుగాని చోటుండదు. ఒకవేళ పద్యలక్షణము కుదిరినను, అర్థము కుదురదు. అర్థము సాధ్యమైనను, పద్యకాలము తుల్యతిథివారనక్షత్రములతో గణితనిదర్శన మీయలేదు. కాబట్టి, యుక్తికవి అన్యతారకముగా వ్రాసినప్రతిజ్ఞాపాలన పద్యకాలమును కల్పితకాల మనుట ఉదాహరణ సమ్మతము కాదు.

---

1 పా. గ., O. L. R., No. 596, P, 244

# మూడవ భాగము

# నాటకీయము

# నన్నిచోడకవి చరిత్ర

## ఉద్దేశము

'చతురోక్తుల నుతపదబహు
గతుల నలంకారభావ - కాంతిరసార్థో
న్నతిఁ గృతి నతిరసికులు వర
సతిగతి నెఱేఁగింప వలదె - సౌభాగ్యమునన్.

ముదమున సత్కవికావ్యము
నదరఁగ విలుకానిపట్టి - నమ్మనుఁ బరహృ
ద్భిదమై తలయూఁపింపని
యది కావ్యమె; మఱియుఁ బట్టి - నదియున్ శరమే.'

'ఓలిన కడచన నఱువది
నాలుగువిద్యలను నేర్చ - నైసర్గికమై
వాలినసుకవులకుం గా
కేల తరమె కృతులు సెప్ప - నెవ్వారికైనన్.

అది యెట్లనిన :

వన జల కేళీ రవి శశి
తనయోదయ మంత్ర గతి ర - త క్షితిపరణాం
బునిధి మధు ఋతు పురో ద్వా
హ నగ విరహ దూత్య వర్ణ - నాష్టదశముల్,'

కవికావ్యలక్షణ మీపద్యములలో స్పష్టమగుచున్నది. కావ్యమును స్త్రీతోను, వింటితోను పోల్చుట చమత్కారముగా నున్నది. కాని చతుష్షష్టికళలును, అష్టాదశవర్ణనలును ప్రబంధములోకాని, కావ్యములోకాని ఉండవలెననుట కథౌచిత్యమును పోషింపదు.

'జంగమమల్లికార్జును ని
  సర్గకవిస్తవనీయసూక్తి యు
క్తిం గొనియాడి తత్కరుణc
  గేనము లేకనురక్తమైన భా
షాంగనc దక్క నేలిన మ
  హత్త్వము లోకమునం బ్రసిద్ధిగా
భంగిగ విస్తరించెదc బ్ర
  బంధము సద్రసబంధురంబుగాc.'[1]

—నన్నిచోడకవి.

ఈ కవిబ్రహ్మకావ్యములో ప్రారంభమైన ప్రబంధలక్షణము శ్రీకృష్ణదేవరాయాదులకాలమునాటికి పూచి పుష్పించినది.

'అస్మదీయప్రతిభార్ణవోదీర్ణవస్తువిస్తారితోత్తమకావ్యరత్నవిభూషణంబు...అశేషజగజ్జేగీయమానంబు.'[2]

—నన్నిచోడకవి.

---

[1] కు. సం., ఆ. 1, ప. 48.

[2] కు. సం., ఆ. 1, వ. 56.

కవిరాజశిఖామణి తనప్రతిభను అగాధసముద్రముగా నిరూపించుటయే కాక, అందుద్భవించిన వస్తుకావ్యరత్నము జగజ్జనజేగీయమానమైనదని కూడ తీర్మానించియున్నాడు.

ప్రబంధములను సహేతుకముగా ఖండకావ్యముల సంపుటము లన్నయెడల, అందలివర్ణనలన్నియు ప్రత్యేక శీర్షికలుగా వేరుపడి, పరిమితవర్ణనలతో ముఖ్యకథ మాత్రమే మిగులును. ఇట్లు ప్రబంధములను సంగ్రహించినచో, ఖండకావ్యములు, కథాఘట్టములు రెండును రసవత్కావ్యములుగా మారుచున్నవి.

ఆంధ్రసారస్వతచరిత్రలో యక్షగానాదినాటకచిహ్నములున్నను, పురాతననాటక మొక్కటిన్ని చిక్కలేదు. పిల్లలమఱ్ఱి చినవీరభద్రకవి కాళిదాసు రచించిన అభిజ్ఞానశాకుంతలనాటకమును తెనుగునాటకముగానో? పద్యనాటకముగానో? వ్రాయక, దానిని పద్యకావ్యముగామార్చి వ్రాయుట తెనుగునాటి దురదృష్టము.

కవిత్వతత్త్వవిచారములో పింగళిసూరన్నరచించిన ప్రభావతీప్రద్యుమ్న మొక్కటిమాత్రమే తెనుగుపద్యనాటకముగా వ్యవహరింపబడుచున్నదని శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు నిరూపించియున్నారు. కాని, శ్రీరెడ్డిగారప్పుడు కుమారసంభవ పద్యనాటకమును చదివినారో? లేదో? తెలియదు.

చరిత్రతో విసిగియున్న పాఠకుల వినోదముకొఱకై కాఏకాంకనాటికలను, ప్రబంధనాటకమును రెండుకూర్పులుగా

ప్రదర్శింపదలచితిని. ఏవో కొన్నిపట్టులను మాత్రమే విమర్శించి చూపుటకంటె, కవిప్రతిభను సంపూర్ణముగా ప్రదర్శించుట కీదీర్ఘఘట్టముల నుల్లేఖింపక తప్పదయ్యె. అయినను, సాధ్యమైనంతవరకు సంగ్రహించడ మైనదని విన్నపము. ఇందేమేని లోపములున్న అవినావి కాని, కవిరాజశిఖామణివి కావని నావేడుకోలు.

---

# పద్యానాటికలు

## పరాకాష్ఠ

హరి పితామహ దివిజేశ్వ - రాది దిగధి
పతుల సురమునిద్విజుల రాఁ - బనిచి వరదు
నభవుఁ బరమేశు రావింప - నైతి నీవు
దఃఁచి పిలిచిన భక్తవ - త్సలుఁడు రాఁడె!

అనిశం బరమేశ్వరుం డనుపలుకు సహింపక దక్షుం డాక్షేపించి:

ఈలక్ష్మీశ్వరుఁ డీజగజ్జనకుఁ డీ
యింద్రాదిదిక్పాలు రిం
దీలేఖావళి యిమ్మునీశ్వరగణం
బీవిప్రసంఘంబు వే
దాలంకారులు వీరిలోనికి విరు
ద్ధాచారకంకాలకా
పాలోగ్రాహిజటాజినాస్థిధరుఁ డా
భస్మాంగి రా నర్హుఁడే!

అనిన విని నవఘనాఘనధ్వని వినిన కమలలక్ష్మియుంబోలె నుదరిపడి లగ్గనోసి దాక్షాయణి దక్షునకిట్లనియె :

త్రిజగన్నాథుఁ బవిత్రగాత్రుఁ గ్రతుమా
 త్రిం బాత్రుఁ సత్పూజ్యుఁడే
యజినాభీలకపాలశల్యధరుఁడీ
 యజ్ఞాదులందందు నీ
ద్విజదేవాదులకుం గపాలకవచా
 స్థివ్రాతముల్ మేనులన్
నిజమైయున్నవి రుద్రచిహ్నలివె నీ
 వింబుచ్చిరానేర్చిరే!

వీరికెల్లను దేవతా - విభవ మొసఁగు
చున్నపరమేశు రావింప - నొల్ల వనియె
వింక నీయజ్ఞఫలము నీ - కిచ్చునట్టి
పెద్దలెవ్వ రీవచ్చిన - పెళ్ళియందు?

ధరణీతలం బెల్ల - నరదంబు చంద్రార్క
బింబముల్ చక్రముల్ - పృథుజవాశ్వ
ములు వేదములు పగ్గ - ములు చతుస్స్వరములు
ప్రణవంబు గసగోల - బ్రహ్మసూతుఁ
డగపతి విల్లు ప - న్నగపతి గొనయంబు
హరి గోల గటిగరు - డనల మమ్ము
పవనుండు వేగంబు - దివిజగణంబులు
సెరవులై యీశుండు - పురము లేయఁ

దలఁచి నంతన భోరనఁ - దమకుఁ దార
వచ్చి కెలసంబు సేసిన - వారె కారె
వీరిఁ బట్టితిఁ బరమేశు - విశ్రుతు ననఁగ
వలదు నీ కీశుఁ డేలిన - వాఁడు గాఁడె!

నెఱయఁగ నిది కాదే నీ
యెఱుఁగమి యీ దేవగణము - నేలినవానిన్
గొఱగాఁ డని కైకొన కిం
దఱఁ దెచ్చితి వీర లీశు - దాసులు గారే.

అని పరమేశ్వరు సమస్తసురాధీశ్వరుల కధీశ్వరుండుగాఁ బలికిన
విని దక్షుండు సహింపక :

అన్నినయట్ల యిమ్మునిసు
రాధిపులం జెడ నాడుచున్ననీ
యున్నతికంటె నాకు మొగ
మోడి సహించిరి గాక వీరిలో
నెన్నిన నిన్ను రుద్రుని స
హింతురె దేవతలన్న నల్కతోఁ
గన్నుల నిప్పు లొల్కఁ హరు
కాదిలి దక్షునిఁ జూచి యిట్లనున్.

నీకంటె హరి బుద్ధి - లేకయే నిజనేత్ర
కమలంబు పూన్చి చ - క్రంబు వడసెఁ
బరమేష్ఠి నీకంటెఁ - బరువిడియే శిర
మొప్పించి నిత్యుఁడై - యున్నవాఁడు
మఘవుండు నీకంటె - మరులైయె క్రతుశతి

నర్చించి దేవేంద్రుఁ – డై వెలింగె
నిఖిలదేవాలియు – నీకంటెనవివేకు
లయియె సేవించిభో – గాత్ములైరి
వీర లందఱకంటెను – వెఱవుమిగుల
నెఱుక నీకిప్పు డెందుండి – దొఱకిపడియె
నగణితైశ్వర్య శివుఁ బర – మాత్ము నెఱఁగి
యెఱఁగి దూషింప నీకు నో – రెట్టులాడె?

వాదున నీహరివేధల
కాదే యురులింగమూర్తి – కడఁ గానక నేఁ
డాదిగ వెదకెద రట్టిమ
హాదేవుఁ డపూజ్యుఁ డనఁగఁ – నగునే నీకున్?

హరుఁ జెడనాడి వీరిఁ గొని
యాడెదు పెద్దయు నీవు చూడఁగా
గరళము మ్రింగి త్రైభువన
కంటకులైనగజాసురాదులన్
బరువడి నోర్చి విశ్వము శు
భస్థితి నిల్పినవాఁడు దొల్లినీ
హరియె పితామహుండె దివి
జాధిపుఁడే సురలే మునీంద్రులే.

హరునిర్మించినవేదమార్గములు గా
కాయాగముల్ సేయఁగా
వెర వొండెయ్యది సద్విధిం గ్రతుసమా
ప్తిం బొందినన్ మిట్టి నా

వరదుం డొక్కఁడు దక్కఁ దత్ఫలము లె
వ్వాం డీసమర్థుండు నీ
సురసంఘంబులలోన నంచు సతి ద
క్షుం దూఱపోఁ బల్కుచున్.

ఇట్లు పరమేశ్వరు వేదకర్తయు సకలధర్మఫలదాతయుఁ గాఁ బల్కిన దక్షుండు దుర్మదంబున సహింపక వెండియు నిట్లనియె :

ఎన్నఁడుఁ దొల్లి చర్మములు
నెమ్ములు భూతియుఁ దాల్చి తాపసుల్
జన్నములందుఁ జొత్తురె వి
చారము లేక సురేశ్వరాదులన్
బన్నము లాడి నీమగని
పక్షము వల్కెదుగాక బేల నీ
కొన్నమరుల్ జగజ్జనులు
గొందురె ప్రాత్యులఁ బూజ్యులందురే.

అనిన విని సతీదేవి కోపోద్దీపితచిత్తయై;

అఱిముఱి రుద్రు నెంత చెడ
నాడెదు సోమముఁ ద్రాగి యున్కిమై
యెఱుఁగక బీరెదో కలయ
నిమ్మఖధూమము గప్పికొన్నఁ దు
త్తుఱుగొని ప్రేలెదో ముదిసి
దుర్మతివై కడు విభ్రమించి మై
మఱచితొ కాలకాలు నజ
మస్తకసంహరు నిట్లు పల్కెదే.

అమృతాంభోధి మథింప మందర మనం
తాహీశుఁ దేఁ బంచె శై
లముఁ దాల్పన్ హరిఁ బంచె మీఁద నజు ని
ల్వం బంచె వాసుక్యుఁ గ
వ్వము ద్రాడై గిరిసుట్టఁ బంచె వడిఁ ద్ర
వ్వం బంచె దేవాసురా
ఘము సర్వేశుఁడు రాజుగాఁడె యెఱుఁగం
గా రాదె నీ కెమ్మెయిన్.

విశ్వంబు కావింప - విశ్వాత్ముఁడై యష్ట
తనువులు సేకొని - తనరువాని
నురులింగరూపమై - హరి వేధలకుఁ దన
కడ గానరాకున్న - పొడవు వాని
శరణార్థులకు దయా - వరము లీ నైశ్వర్య
మూర్తి చేకొనియున్న - కీర్తివాని
వార కనేకావ - తారముల్ హరి కురు
కల్పంబు లజునకుఁ - గలుపువాని
దా నచింత్యుఁ డనంతుఁ డ - నూనదాన
నిరతుఁ డక్షయుఁ డనను్న - పరముఁ బరమ
యోగి నిశ్చలనిర్మల - యోగబుద్ధి
నెఱుఁగఁగా దీశుమహిమ నీ - కెఱుఁగ లావె!

అనిన విని దక్షప్రజాపతి పశుపతి వేదబాహ్యుం డని తనపట్టిన ప్రతినయ పట్టి ప్రేలుచు వెండియు ననేకప్రకారంబుల దూషించుచున్న విని సతీదేవి హరి పరమేష్ఠి పురందర బృందారక ముని బృందంబుల

వేదంబుల ననలంబులం జూచి పరమేశ్వరుండు మఖంబులం దపూజ్యుండే యనిన విని భయంబున నడునడ నడుంగుచు దక్షు నిరాకరించి సమస్త లోకాగమంబులకుం గర్తయుఁ గర్మఫలప్రదాతయు మఖప్రయోగా ద్యఖిలపూజాస్థానంబులయందు నీశ్వరుండు పూజ్యుండుగాఁ బ్రతిష్ఠించి బ్రహ్మవిష్ణువు లిట్లనిరి.

ఏ మాదిమూర్తిదక్షిణ
వామాంగములందు పుట్టి - వారక జననో
ద్దామపరిపాలనాదిమ
హామహిమలు వొందఁ గంటి - మాశివుకరుణన్.[1]

---

## ప్రతిజ్ఞ

త్రిదశులు విల్చి పంపుఁ డోక
తేజముగాఁ గొని దేవదేవు నె
ల్లిదముగఁ జేసి యింత గొని
లేవడ లేచెదు ప్రాణగొడ్డ మా
డెదు మది నోటకండ సెడి
డెప్పరికంబులు సేసె దిట్టిక్రో
వ్విదములు దక్కుమీపలుకు
విష్ణుఁడు లక్ష్మియు విన్న మెత్తురే.

హరుడు నెప మల్గి చూచుఁడు - నక్షణంబ
యఖిలజగములు సంహార - మగురయమున
నట్టియుగ్రుపై నటవోయె - దకట లగ్గ
మేలు మే లెంత మీ లెంత - మీలఁ బ్రాగు.

---

1 కు. సం., ఆ. 2., ప. 19-40.

కనుకిట్టిన నిట్టిక నమ
లినవిధమున దేవతావ - లికిఁ బూనితి నే
నని రుద్రు నుఱక పైఁ జని
చెనయుట శిఖిశిఖల మిడుత - సెనయుట గాదే!

అని పరమేశ్వరు నెఱింగించి తను భంగించుచున్న రతిం గనుంగొని,

ఏనలరమ్ములొడ్డఁ బర
  మేశ్వరుచిత్తము గౌరిచిత్తమున్
దాన కఱంగి కూడు మఱి
  దానికి సందియ మేల వెండియున్
బూనెద మూఁడులోకములఁ
  బుట్టని పూనికి వారిమేనులన్
మానుగఁ గూర్తు నొక్కటిగ
  మార్గణకౌశలభావ మేర్పడన్.

జగము లెల్లను నాయాజ్ఞ - మిగులకునికిఁ
గనియు వినియు నెఱుంగుదు - వనజనేత్రి
యింత భయమునఁ బొంద నీ - కేల మది భు
జంగభూషణు నొక పోటు - గొంగఁ జేసి.

అని మనసిజుండు మీఁదు లేక పలికిన విని రతి పరమేశ్వరు మాహాత్మ్యంబు దలంచి వెండియు నిట్లనియె.

అతనిశరాసనంబు గన
  కాచల మిక్షుశరాసనంబు నీ;
కతనికి నమ్ము పాశుపత
  మంటినఁ గందెడుపూవులమ్ము నీ;

కతఁడు పురాపహారి విర
హాతురపాంథజనాపహారి నీ;
వతనికి నీకు హస్తిమశ
కాంతర మెన్నొయి నెన్నిచూచినన్.

ఈశుఁ దలఁచుమహాత్ముల - హృదయములును
గాఁడ నోపని నీపుష్ప - కాండనికర
మతని భేదింప నోపునే - యంగజన్మ
తమ కసాధ్యుల సాధింపఁ - దలఁపఁ దగునె?

ఆఁటదాన నబల - నైన నేనించుక
యలిగి చూచుడును భ - యమునఁ దలరు
దుగ్రు నుగ్రలోచ - నోద్భూతవహ్నికి
నెదిరి నిలువ నీకు - నెంతకోలఁది?

కోని బాలురైనను - దిని పిప్పి యుమిసెడు
చెఱకు విల్లని నమ్మి - చేతఁ బట్టి
మెలఁతల తలవెండ్రు - కలఁ బొంది కందెడు
నలరుపుష్పము లమ్ము - లని తలంచి
తలిరాకు లైనఁ గ - దల్ప నోపని మంద
పవనుండు నొక పెను - ప్రాపుగాఁగ
నబలలు సోఁకిన - నాకాశమునఁ బాఱు
నలశుకములు మూఁల - బలము గాఁగ
నెంత వేసవి ముట్టిన - నెండఁ గమరు
నను వసంతుండు దగుసహా - యంబుగాఁగ

గాకి పిల్లలకోడు పి - కములుఁ బోటు
మగలుగా నుగ్రుపైఁ బోవఁ - దగునె మదన!

చిరముగ నొల్వ్వడ్డ నర
సింహునికంటెను బెద్దవే శిరం
బురలఁగ నాటువడ్డ జల
జోద్భవుకంటెను బెద్దవే పెనుం
గరిగొన గాల్పువడ్డ జము
కంటెను బెద్దవె నీవు విశ్వసం
హరు నుఱకెత్తి పోయి కల
హంబున నోర్వఁగ నీయలంతియే?

హరికంకాలము చేతిముద్ర దివిజేం
ద్రాస్థుల్ సుభూషావళుల్
గరళం బభ్యవహార మంతక తను
త్సారంబు మైపూఁత పం
కరుహాసీనశిరఃకపాల మురుభి
క్షాపాత్రగా విశ్వసం
హరు వర్తించు మహావ్రతోపహతి సే
యంబూన నీప్రాప్తియే?

అనిన విని బలపరాక్రమాతిధైర్యశౌర్యమంత్రతంత్రధ్యాన ధారణైశ్వర్యాద్యశేషదివ్యశక్తు లెంత విశేషంబు లయ్యును జంద్రకాంతోపలంబులు చంద్రకిరణస్పర్శనంబునం గరంగు నట్టు లతికోమలంబైన కామశక్తికి లోనై మృదుభావంబునం బొందు నిది జగంబునం దనుభవసిద్ధం బది యెట్లనిన :

అదిమి పట్టినఁ గరులైనఁ - జదియు నట్టి
కడిఁదిబలు లగు మగ లొత్తి - కౌఁగిలింపఁ
గుసుమకోమలు లగు సతుల్ - గొసరుచునికి
గనియు నెఱుఁగవె విపరీత - కామశక్తి.

దానికిం గారణం బేమి యండేని?

ఆరయఁగా స్త్రీపురుషా
కారములై చిత్తవృత్తి - గలిగినఁ జాలున్
వారెల్లఁ గామవశు లగు
వారని నియమించి నాకు - వరమజుఁ డిచ్చెన్.[1]

---

## ప రీ క్ష

ఎట్టెట్టా శివుఁ గల్చెనంటి నిక మా
యీతన్వి దర్గ గల్వఁగా
నట్టుల్ మెచ్చకయున్న వే తపము సే
యంజొచ్చె నున్నాతఁడే
ముట్టుం బోలినవానిఁ గా దలఁచి యే
మోహించె దేశంబులోఁ
బుట్టంబట్టులు మాలెనే నగజ యా
భూతేశ్వరుం గల్వఁగాన్!

వగవఁగ నద్రిరాజు హిమ
వంతుఁడు దండ్రి సురాంగనాలికిన్

---

1 కు. సం., ఆ. 4, ప. 65-81.

మిగిలినపేర్మిమైఁ దనరు
మేనక దల్లి సురూపసంపదన్
జగములలోన మే లనఁగ
జాలినపార్వతి నీవు భిక్షుకుం
దగిలి తపంబుసేసె దట
దైన్యము సేసెదు దీన నింతకున్.

నిన్నుఁ గోరి తపంబులు - నిష్ట నొరులు
సేయఁ గోరుచోఁ దప మీావు - సేసె దనుట
రత్నములఁ గోరి విని జనుల్ - రాక జనుల
రత్నములు గోరి పైఁ బడి - రాకఁ బోలు.

జనులు విరుద్ధవేషి యగు
శంకరు నేలకొ యిందుఁడొందెఁ బా
వనతరుఁ డంచుఁ జిత్తముల
వందఁగ దానిపయిం ద్రిలోకశో
భన వగు నీవు నాతపసి
పాల్పడి మిక్కిలి వంత చేసెదో
యని యనిశంబుఁ దద్దయు భ
యంపడుచున్నది లోక మంతయున్.

పుడమిపైె కదలక - పడియుండు నెల్లచో
నెటిలేక నీరయి - నెఱసియుండు
ననలుఁడై డాసినఁ - గొని కాలుచుండు వా
తూలుఁడై కనుకనిఁ - దూలుచుండు

నాకాశమై చూడ - లేకుండుఁ బ్రాలేయ
ధాముఁడై పెరుఁగుచుఁ - దఱుగుచుండు
భానుఁడై మిన్నుల - పైఁ బాఱుచుండు మ
హాత్ముఁడయ్యును బోడ - వడిఁగియుండు
నిన్నిరూపులందు - నేరూపు నిజముగా
నెఱుఁగవచ్చు వీని - కెల్ల నొక్క
రూపు సేయ నెవ్వ - రోపుదు రట్టి మా
యావి నీకుఁ దగుల - నగునె బేల?

సకలకళాధరుండు జల
జప్రభవుండు విరించి యుండఁ బా
యక సిరిఁ దక్కనేలిన ము
రాంతకుఁ డుండ సమస్తదేవతా
ప్రకరము గొల్వ నున్న సుర
పాలకుఁ డుండఁగ నిట్టి మూర్ఖభి
క్షుకు నపదార్థుఁ బేద గతిఁ
గల్చితి శంకరుఁ బంకజాననా!

అని యనేకప్రకారంబులం బరమేశ్వరు నిరాకరించుచు నితర సురవరుల విశేషించు చున్న కృతకవిప్రు నగజ కటాక్షించుచు:

బ్రహ్మాండనికరంబు - పరమేశు జలమూర్తి
నుదయించు నల్ప బు - ద్బుదము లనఁగ
భాసురస్థూల రూ - పమునందుఁ బరమాణు
సమితి నా రోమకూ - పముల నుండుఁ
గాలాగ్నితనుమహా - జ్వాలాభిహతిఁ దూలి

గలగొను విస్ఫులిం - గములు లనంగ
నట్టి బ్రహ్మాండంబు - లం దొక్క బ్రహ్మాండ
కుహరైకవాసులై - కుత్సితాత్మ
లనఁగ వర్తించు హరికమ - లాసనామ
రేశ్వరాదులఁ దెచ్చి స - ర్వేశుతోడ
నెన్నిసాళులు పెట్టఁగా - నెన్నె దీవు
జడుఁడ వై తెట్లు బ్రాహ్మణ - జాతిఁ బుట్టి?

గంధగజాసురారిఁ బుర
కాయజకాలబలప్రహారి ను
గ్రాంధకహారిఁ దీవ్రగర
ళాయతవహ్నివిహారి దేవతా
సింధుజలౌఘధారి సుర
సిద్ధమునీంద్రగణోపకారి ను
ద్బంధవిదారి మూర్ఖుఁ డన
బ్రాహ్మఁడ నీ వధికారివే మహిన్?

హరుఁ జెడనాడి ముందఱు కృ
తాంతకు కన్నది యేమి నీలకం
ధరు నుఱు కెగ్గులాడి మఱి
దక్షునికన్నది యేమి విశ్వసం
హరుపయి నెత్తిపోయి విష
మాయుధుకన్నది యేమి పూర్వభీ
కరగతి నూచి చూచి పుర
ఘస్మరుఁ బల్కుట నీకు బుద్ధియే?

ఆదియునుం గాక :

నిటలతటప్రచండతర
నేత్రసముత్థితతీవ్రపావకో
త్కటశిఖలం బురాంగభవ
కాలహరం బగు టేమి పెద్ద ధూ
ర్జటి నెప మల్గి చూచిన న
జప్రకరాండసహస్రకోటు లె
క్కటఁ గమరున్ మహానలము
గప్పినఁ దూలకణాళి పోలె నై.

నీ వెంతవాఁడ వఖిలభువనభవనాధీశ్వరుండైన పరమేశ్వరు దూషింప ననుచున్న గిరిజపలుకులు విని కృతకమునికుమారుం డపహసించుచు :

తగరము వాఁడిచేసి వెడ
తాపసి నాకడ బీరగాఁడు గాఁ
బొఁగడెదు నీవు మాకలుగఁ
బోయెదు లోకమువారు భిక్షుకున్
నగసుత గల్చిపోయె నని
నవ్వుదు రాతఁడు నీకుఁ గల్వ గాఁ
దగఁ డని బుద్ధి సెప్పు డిది
దప్పె వరానన నీకుఁ జూడఁగాన్.

నేరక కల్చి భిక్షుకుని
నీ వొక పెద్దగఁ జేసె దింత జం

భారియె భోగసంపదఁ గృ
　　　తాంతకుఁడే పటువిక్రమంబునన్
వారిధి వల్లభుండె విభ
　　　వంబున నాధనదుండె భూతివి
స్తారసమృద్ధి నీ చెనఁటి
　　　యూఁపర లేటికి నాడె దెన్నియున్.

మఱి యట్లుం గాక :

మగ లాడువారికి – మరగి ముచ్చిలి బంది
వట్టి కన్నంబులు – వెట్టి తెరువు
దెక్కొని చని పర – దేశంబు లుడుగక
ద్రిమ్మరి వ్రేళ్ళను – బొమ్మఁ బోయి
యాచకులై వేఁడి – నీచుల సేవించి
కల మెక్కి చని నలిఁ – గయ్య మాడి
యేనుంగునకుఁ బాడి – యి ట్లెన్ని యేనియుఁ
గష్టముల్ వడి రని – గలదు గాక
మగలఁ గోరి తొల్లి – మగువలు తపములు
సేసి నవసి రనిన – చెట్ట లెందుఁ
గలవె దీని కచ్చు – నిలిపిత నీవ నీ
వలన సతులపురులు – వాలిసెఁ గాక!

వసుధాధరేంద్రసుత నీ
వసదృశముగ శివునిఁ గూడి – యాడుట యాడుం
బసిపని 'సమానశీల
వ్యసనేషు సుసఖ్య' మనిన – వచనము వినవే!

ఎమ్ములుదోడు నను - నింతియె కా దందు
బెనుబాము లెడనెడఁ - బెనఁగి యుండు
వా దేమి మెయిపూఁత - బూది య న్నింతయ
కా దది యొలుకుల - బూది నెఱయ
నశనంబు భిక్షాన్న - మనుటయ కా దందుఁ
గూడఁ బోసిన పులి - కూడు మఱియు
నేకాకియై యుండు - నింతియె కాదు ప్రే
తావాసముల నుండు - ననుదినంబు
చూడ విరసమై నగ్నంబు - తోడ నుండు
నదియుఁ గా కిరుసంజల - నాడు మరులు
గొరగఁ గలుచు గా కాతనిఁ - గోరి తపము
సేసె దట గౌరి నీ వెంత - చెట్ల పురులో?

తోడవులు చివికిన యెమ్ములు
గుడిముట్టు గపాల మిల్లు - గుడి ముడి యె ద్దె
క్కుడు గట్టువలువు దో లగు .
బడరునకై నవయ నేమి - ప్రళయము వచ్చెన్!

మణిభూషణప్రభా - మంజరు లెలమించి
తనువల్లికకు వసం - తంబు సేయు
సమదాంచితాంగ వి - భ్రమములు వెలయించి
శృంగారలక్ష్మికిఁ జెన్ను సేయుఁ
గాముకజనుల వీ - క్షణమాత్ర నెఱిఁగించి
సౌభాగ్యవామ కు - త్సవము సేయుఁ
గోరికె రతికళా - కుశలత ప్రకటించి

దర్పకురాజ్యప - దస్థుఁ జేయు.
సారసంసార మెల్ల ని - స్సార మేల
చేయ నెత్తెదు; వలదు? నా - చెప్పు సేయు
తరుణి నినువేఁడికొని కాంతుఁ దపముసేయు
నర్థి సేయకు మొుం డేమి యైనఁజేయు.

ఎలఁ బ్రాఁవోని మేను నవ
యించియు రాగరసంబు నిండుఁ గుం
డలో యను పీఁగుఁ జన్నుల బె
డం గెడ లించియు మారుపువ్వుఁ దూ
పుల నగు లోలద్రుగ్గుచు ల
పోహము పుచ్చియు భోగవృద్ధి ని
ష్ఫలముగఁ జేసియుం దుదిఁ ద
పంబున నయ్యెడి దేమి సెప్పుమా!

అని యనేకప్రకారంబుల భేదించుచున్న తన్నుఁ దృణీకరించి యుదత్తప్రతివచనయై యున్న గౌరి నాక్షేపించుచు:

పులిగూడు దిండి గొఱగం
గలిచియు నోచెల్ల యింత - గల్పించెదు శ్రీ
గలవానిఁ దగినపురుషుం
గలిచిన నీకన్ను బామ యొ-గయు డరు దనుమా.

అని వాయోడక నెఱనుముట్టం బలికి పెక్కుదెఱంగుల నీశు దూషించుచుఁ దన్ను వికారదృష్టిం గనుంగొని సాభిలాషోక్తులం బ్రకటించు చన్న కృతకవిప్రు నగజ కటాక్షించి;

ఏలిదముచేసి మెచ్చక
తూలముగాఁ బలికి కడవ - దూషించెదు నీ
ప్రేలరితన మంగజహరుఁ
భాలాంబకవహ్నిపాలు - పడ కుడుగ దెడన్.

అని కోపించి నెఱయం దలంచి తపోభంగభీతిం దన్నుఁ దాన సంతరించుకొనుచున్న నగజం గని సఖులు కపటవటుకృతానేకవిఘ్న పరంపరకు గౌరినిశ్చలతపోభారంబునకు విస్మితు లగుచు :

అలచి విపత్ప్రయోగత మ
 హాత్ముల ధైర్య మడంపఁ జూతు నీ
యలవియె ధాత్రి బేల విధి
 యాఱడి కాటియ దక్కు మ మ్మహా
ప్రళయము వచ్చినం దలరి
 పాడరి క్రాఁగఁగ, వారిధైర్య మిా
కులగిరు లే, పయోనిధు లె;
 కుంభినియే; నభమే; యజాండమే!

అనుచుం గృతకవిప్రు నందఱు నాక్షేపించి:

తఱుసంటి దన్ను నదిరిని
నెఱుఁగడు దనకోలఁది వేడ్క-లెఱుఁగడు మొండిఁ
డఱజాతి ప్రమక్కు మన్నం
గొఱఁ డెక్కడ నిట్టి ప్రేలు - గొండ్లుం గలరే!

అనుచు గిరినందన కెడసొచ్చి మునినందనుం గనుంగొని:

సురవిరోధుల నోర్చి - సురసేన నెల్లఁ జే
కొని కావ నోపెదు - కొడుకుఁ బడయు

సురరాజు మొదలుగా - సురలెల్లఁ గొలువఁ బే
రోలగంబునఁ గొలు - వుండఁ బేర్మి
శ్రీవాక్ఛచీసుర - సిద్ధవిద్యాధర
దనుజాంగనల వర్వఁ - బనులు గొనఁగఁ
పద్మసంభవుశిరః - పద్మంబు సత్కేళి
పద్మంబుగాఁ గేలఁ - బట్టి యాడఁ
బుండరీకాక్షు లోచన - పుండరీక
మంఘ్రిపీఠంబుగా మీఁద - నడుగు సాఁప
నభవు దేహార్ధ మురువడి - నాక్రమించి
కొనఁగ నని చువ్వె తప మెత్తి - కొనియె నగజ.

నీయజ్ఞానత నీశు విశ్వజనకున్
నిందించె దీ వి మ్మహా
మాయన్ జండిక నాదిమూర్తిఁ ద్రిజగ
న్మాతన్ మదాంధుండవై
డాయం జూచెదు పాపకర్మ నినుఁ జూ
డం గూడు నే కేవల
స్త్రీయే పార్వతి నన్యథామతిగఁ దాఁ
జింతింప నీప్రాప్తియే?

జ్ఞానస్వరూపమై - సర్వాత్ముఁ డున్నఁ దా
జ్ఞేయస్వరూపమై - నెఱసియుండుఁ
బురుషస్వరూపమై - పరమేశుఁ డున్నఁ దాఁ
బ్రకృతిస్వరూపమై - పరగుచుండు

సూక్ష్మస్వరూపమై - శుద్ధాత్ముఁడున్నఁ డా
స్థూలస్వరూపమై - తోఁచియుండు
నర్థస్వరూపమై - యమలాత్ముఁడున్న డా
శబ్దస్వరూపమై - జరుగుచుండు
హరుఁడు రుద్రరూప - మై యున్నఁ డా నుమా
మూర్తిఁ దాల్చి లోక - ములకు హితము
సేయుచుండు గాన - శివభక్తి భేదంబు
తెలుఁగు నీకు జదున - కెలుఁగ లావె!

అనుచున్న సఖులం గని గిరిజ మది నాక్షేపించుచు:

జలజభవాచ్యుతాదిసుర
సంఘము లెల్లను భక్తియుక్తులై
కొలుచు మహేశు నీచపల
కుత్సితవిప్రుఁడు వచ్చి నోరఁ గ్రొ
వ్వులు వలుకంగ మీఱును జె
వుల్ సొరవించు సహించి మాఱుమా
టలు నొడికట్టి పల్కెద రొ
డంబడి నట్టులు బ్రహ్మబంధుతోన్.

కనిం బలికి పరమేశ్వరుం బలికించి విను డేమిపని యని కోపా వేశంబునఁ బరాఙ్ముఖయై చనుచున్న కన్నెఁ గాంగి వరదుండు గౌరినిశ్చల భక్తియుక్తికి ననురక్తుండై యాక్షణంబ ప్రత్యక్షుండై నిజస్వరూపంబు చూపిన కన్నెఱింగి పరమేశ్వరునకుం జతురిక కృతాంజలియై (ఇట్లనియె).

గిరిసుతకన్యాగుణ మా
దరమున మును సుప్రతిష్ఠి - తము సేసి లస
త్పరిణయపూర్వకమున నీ
శ్వర సుదతిఁ బరిగ్రహింపు - సన్మార్గమునన్.[1]

---

రా య బా ర ము

ఏమేమీ మదినోటకండ సెడి దే
వేంద్రాదు లుద్వృత్తులై
నామీఁదం జనుదెంచి రే నికమెయి
న్నాకేశబృందారక
స్తోమం బెన్నఁడు దొల్లి మార్బలసి రె
చ్చోఁ దొల్లి పోటొగ్గి సం
గ్రామోద్యోగము సేసి రిప్పు డెదురం
గాఁ గారణం బేమియో?

దురమున నోడి దానవుల
తోడివిరోధము వీడి భక్తితో
సురపతి వచ్చి నాశరణు
సొచ్చి తగం జెఱలిచ్చియున్న నేఁ
గరుణము పుట్టి తమ్ముఁ బొడఁ
గట్టి శమించితి నట్టి నాకుఁ దా
నిరవుగఁ బూని మార్కొనియె
నేని సహింతునె వాని నెల్లెడన్!

---

[1] కు. సం., ఆ. 7, ప. 20-56.

అనిన విని దేవతాదూత తారకాసురుం గనుంగొని.

త్రిదశేంద్రాదులు స్రుక్క కాజికెదు రే
తే నెంత నీ కోడ రే
యది లే దంటిమె తొంటివేల్పు లని నీ
కాదర్పముల్ వల్కఁ బ
ట్టదు సు మ్మింకఁ బురారినందనుఁడు ష
డ్వక్త్రుండు దో శెంచి బ
ల్లిదుఁడై ని న్నని నోర్చి దేవతల నే
లించున్ ద్రిలోకంబులన్.

భక్తిఁ గీడ్వడి సేనాని - పనుపు సేసి
నడవు మొండేనిఁ గలనికి - నడవు మొండె
సెరవు సేయక దివిజుల - చెఱలు వేగ
విడువు మొండేని మన్నాస - విడువు మొండె.

అనిన విని తారకాసురుండు కోపించి,

చెఱలు విడు మనిన పలు కెద
గొఱవిం గొని చూడి నట్లు - గొనికాలఁగ బి
ట్టఱఁ గోపవహ్నిఁ జూచెం
జుఱచుఱ మదకరికి సిల్లు - సూపిన భంగిన్.

నన్నుఱ కేపునం జెఱల
నాకిపకాంతలఁ దేరఁ బంచెనే
పన్నగ యక్షసిద్ధసుర
పాలకు లాదిగ వేల్పు లెల్ల నే

నన్న భయంబుఁ బొంది కల
హంబునకెక్కరు నిన్నుఁ బుట్టి తా
నెన్నఁడుఁ బ్రాఁతియయ్యె మఱి
యెన్నఁడు నేర్చెను వెక్కిరింపగాన్.

చెనసి కలహాభీతి - చేతులతీఁట వోఁ
బొడువఁ జాలునేని - మృడుఁడ కాక
నిరత మిగురుగుట్టి - నెత్తురు ద్రాగిన
భంగి గాకనాకు - బాలుఁ డెదురె.

బహుముఖమటె తనరాజ్యము
బహుదోషాఢ్యుఁ డటె తాను - బాలుండటె వాఁ
డు హరుండైనను నీతివి
రహితం బిది యిట్టి పతికి - రణజయ మగునే.

విడు మని వేఁడ నావలన
వేల్పులు ముందఱ వీరిఁ దెచ్చియి
ల్లడ యిడి పోయిరే భుజబ
లంబున నెమ్మియి నాఁచికొంటి నే
నడరఁగ దారు నమ్మియి ర
యంబునఁ గ్రమ్మఱఁ గొంట యొప్పగా
కడుగుట యొప్పునే యడిగి
నంతన యిచ్చుట నాకు నొప్పునే.

బాలకుఁ బట్టియే సురలు
బల్విడి నాపయి నెత్తి రింత యే

నేలిదమైతినే తమకు
నెన్నఁడు మద్భుజవిక్రమక్రమా
భీలకరాళఖడ్గవర
భీషణవేషము చూచి నేలపైఁ
గాలిడి నిల్తురే యనికిఁ
గ్రమ్మఱ వత్తురె వృత్తి సొత్తురే.

అనిన సుమతి కుమతియగు తారకాసురు దురాలాపంబులువిని కోపించి.

వడిఁ ద్రిదశాలి నోర్చుడొక
వావిరి బీరముగాఁగ రజ్జ దె
ప్పుడు నది నీవు సేసిన త
పోవిభవంబున నబ్జగర్భుచేఁ
బడసినవిద్యగాక నిజ
బాహుబలంబని చూతె పుట్టిన
ప్పుడ భుజశక్తి మాగుహుఁడు
వోలె సురాధిపుఁ బోర నేర్చితే.

ఇనుఁ డుదయింపక ముందఱ
ఘనముగ వర్తించుతారక - ప్రభగాక
య్యినుఁ డుదయించిన పిమ్మటఁ
గనుఁగొన లోకమునఁ దారక - ప్రభగలదే.

తారకవిరచితకృతియుం
దారకవిరచిత సుకృతియుఁ - దానడఁగు సదా

చారకవిబుధాళికి సువి
చారకవిబుధాధినాథు – షణ్ముఖుఁగనినన్.

అని యనేకప్రకారంబులం గుమారకువిశేషించి తారకు నిరాకరించి పలుకుచున్న దేవదూతంగని కోపించి వీనివధింపుఁ డనుడు దనుజనాయకు లొండొరులం గడవ సంక్షోభించిన శుక్రుండు వక్రంబై యందఱకడ సొచ్చి (ఇట్లనియె).

వీండేమిసేయుఁ బంచిన
వాండుండఁగ నిక్కమునకు – వధ్యుఁడుగా నా
ఖండలుఁడు గాక యేసిన
వాం డుండఁగ నేమిసేయు – వరశర మనిలోన్.

గురులను మునులను సుకవుల
నరిదూతల బూతలగు వ – రాంగనల మహీ
సురులను మిత్రుల బాలుర
నిరతము సంపఁదగ దెంత – నేరక యున్నన్. †

## కుమారసంభవము

1

తల్లిదండ్రులఁ బూజించి – తగ వెలింగి
మన్న పొడవైననే యత్త – మామలనియుఁ
బ్రియమెఱుంగు నం దిచ్చిన – బిడ్డ మనకుఁ
బాసె ననియుండుఁ డింక నా – పలుకులేల?

† కు. సం., ఆ. 10, ప. 138–156.

అనిన వెండియు నవమానానలోద్దీపిత మనస్తాపంబు సహింపనోపక తదపకారంబునకుం బ్రత్యపకారంబు సేయ నుద్యుక్తుండై యిట్లనియె :

భువనంబులన్నియుఁ - బుట్టించు కర్త
పు డు వానిఁగై కొని - ప్రోచుచంద్రుండు
నవయవంబుల వాని - నడఁచు ధర్ముండు
నతిభక్తి నాకిచ్చి - రర్చన లర్థి
నివి వారిలోనఁ దా - నే పెద్దవాఁడె
యీశానుఁడే దన - యింటికిఁ జన్న
నవమాన్యుఁ జేసె నా - యల్లుఁరు నేను
నై తన్నుఁ జేయుదు - నాగమబాహ్యు. †

---

2

హరి మర్దింతుమొ బ్రహ్మఁబట్టుదుమొ యిం
ద్రాద్యష్టదిక్పాలురన్
బరిమారన్ వధియింతుమో త్రిదశులన్
భంజింతుమో లోకసం
హరణం బిప్పుడ చేయ నెత్తుదుమొ వి
శ్వాధీశ్వరుం డీశుఁ డె
వ్వరిపై నల్గెనొ చూడుఁ డంచుఁ బ్రమథ
వ్రాతంబు రౌద్రాకృతిన్.

సంక్షోభించి విరూపాక్షుండు దక్షు నాక్షేపించు టెఱింగి పొంగుచు నతిరభసంబునం బరమేశ్వరుముందఱకు వచ్చి మహాబ్రహ్మ

† కు. సం., ఆ. 2, ప. 4-6

ప్రళయ వ్యవసాయంబునకు నురుతరా భూత సంప్లవోపక్రమంబునకు ననేకబ్రహ్మాండ ఖండవిఖండన వ్యాపారంబునకు నేనేమ చాలుదు మనుచున్న గణంబులందు గణముఖ్యులు దలతలమని వెడలి విగుర్వించి;

జలజభవాండమంతయును
 జర్జరితంబగుచుండ వ్రచ్చి మున్
కులగిరు లుర్వి మీఁద వడిఁ
 గూలఁగఁ ద్రోచి జగంబు లబ్ధులన్
గలిపి మహాబ్ధులన్నియును
 గంజభవాండము మేర కక్కడన్
వెలువడఁ జల్లి రౌద్రగతి
 విశ్వము నిప్పుడ సంహరించెదన్.

పంకజనాభాజాదులఁ
బొంకం బఱఁబట్టి తెత్తు - భూరిబలమునన్
గింకజగంబుల మ్రింగుదు
శంకర యేఁగలుగ నీకుఁ - జనునే యలుగన్.

ఎలుకతోడి కోపమున ని - ల్లేర్చునట్లు
దక్షుపై నల్గి జగమెల్ల - నిక్షణంబ
సంహరింపంగఁ దలచుట - సన్న వానిఁ
బట్టి తెచ్చెద వడి నన్ను - బనుపు దేవ.

అని యనేకప్రకారంబులం బ్రత్యేకంబ పలుకుచున్న గణాధిపతుల వారించి గణాధీశ్వరుండు పరమేశ్వరున కభిముఖుండై ప్రళయకాల నీల ఘనాఘనంబునుంబోలె మహాధ్వనిగర్జిల్లుచు (అస్మదీయ జననీ

పరాభవం బింతయుం గావున నవశ్యంబుగ నిప్పని నాకు దయసేయ వలయు నని (వెండియు నిట్లనియె).

బలిమిఁ బిట్ట కలిగి పాశు
పతము దొడుగ నేటి క
గ్గలిక ములుకకాయ కెత్తు
గల్లు గొనఁగ నేల ము
న్నులుకవేఁట కుఱుమ తిండి
యేల నీకు నలుగఁగాఁ
దలము గలదె నన్ను బన్పు
దక్కుఁ బట్టి తెచ్చెదన్.†

3

హరి కమలాసనాదు లభ
యం బభయంబు భయాతురార్తిసం
హరకరుణాత్మ విశ్వభువ
నాధిప మాకని చక్కఁ జాగ ని
ర్జరపతి మ్రొక్కియున్నఁ గని
శంకరుఁ డంతన తద్దయారసా
భరితవిశాలనేత్రశత
పత్రదళంబులఁ గప్పె నందఱన్.

ఇట్లు పరమేశ్వరదయావలోకనామృతరసప్రవాహాపగతభయ సంతాపహృదయు లైన సురవరులం దఖిలసురశ్రేష్ఠుం డైన సుర

† కు. సం., ఆ. 2, ప. 54-59, (61), 60.

జ్యేష్ఠుండు కరకమల ముకుళవిన్యస్త మస్తకుండై సమస్తవేదస్తుతులం బ్రస్తుతించి చతుర్ముఖుండు పంచముఖున కభిముఖుండై.

తనరఁ గ్రియాశీదక్షుఁ
డగుదక్షుఁడు తత్క్రతువల్లభుండు
సన్మునితతి ఋత్విజుల్ సురస
మూహిసదస్యులు తత్ఫలంబు లిం
దనిశము నిచ్చు నీ వడఁచి
తట్టి మఖంబిది కర్త భక్తిమైఁ
దనరనియజ్ఞమైనఁ దుదిఁ
దానభిచారము గాకపోవునే.

అదియునుం గాక సకలభువనస్వామియైన నిన్ను గులస్వామి యని తలంపక సంబంధబంధుకృత్యంబున నితరజనసామాన్యం డని యెల్లిదించి.

బంధుఁ డని నిన్నుఁ దలచి స
బంధుండయి పడుట దనకుఁ - బాడియె; మఱి ని
ర్బంధుఁ డగునిన్నుఁ గనియు స
బంధుండై దక్షుఁ డునికి - పాడియె దేవా!

అనిన చతురానన చతురోక్తులకుం బరమేశ్వరుండు ప్రహృష్టమనస్కుండై దక్షు నీక్షించి దాక్షాయణిపైఁ బ్రణయభావాకలిత హృదయుండై యున్నగంగాధరు నింగితం బెఱింగి పద్మయోని వెండియు నిట్లనియె.

ఆ నెపమున ద్రోహమునకు
వానిన కాదరసి యతని - వంశంబెల్లన్
గానువునఁ బెట్టి యార్చిన
నేనియుఁ జాల; దిది పెద్ద - యే దక్షునకున్.

ఎంతద్రోహుఁ డయ్యె - నితఁడు వధార్హుఁడే
యభవ వీని నీవ - యవధరింపు
మవని 'బ్రాహ్మణో న - హంతవ్య' యను పలు
కీవు నిలుప కున్న - నేల నిల్చు. †

4

మీకింత వంది కంద భ
యాకులతం బొంది నిర్గ - తైశ్వర్యులరై
రాకకుఁ గారణమేమి త్రి
లోకాహిత దనుజతతికి - లోబడరుగదే.

అని తమవచ్చినకార్యస్వరూపంబున కనురూపంబుగా నానతి యిచ్చిన వాక్పతికి బృహస్పతి నిటలతట ఘటితకరకమలముకుళపుట విలసితుండై తారకాసురు బారింబడి తమబ్రదికివచ్చినవృత్తాంతంబెల్ల నెఱింగించి వానిదోషవిశేషంబులు విజ్ఞాపింపం దలంచి యిట్లనియె.

వేళ్ళతోడుతఁ గల్ప - వృక్షముల్ పెఱికించి
కొనిపోయి తన కుప - వనము సేసెఁ
గనకాద్రి గొనిపోయి - తనకేళి యాడ ని
జారామభూమిఁ గ్రీ - డాద్రిఁ జేసె
నమరారి దనపేరి - యచ్చులు వెట్టించి

† కు. సం., అ. 2, ప. 90-97.

సురధేనుసమితిఁ గీ - లరము సేసె
గరుడోరగామర - తరుణుల నందఱఁ
జేకొని తనవిలా - సినులఁ జేసె
వేదవిహితవృత్తి - విప్రుల నణఁచెఁ ద
త్సతులఁ బురుషభక్తి - సలుపు డుడిచెఁ
బుణ్యకర్మ మణఁచె - భువి నిట్లు నిఖిలాప
కారకుండు బలిమిఁ - దారకుండు.

తన తేజంబ హిమాంశులై తనమహా
త్త్వం బావసుస్తోమమై
తనకోపోన్నతి రుద్రులై తనమహో
త్సాహంబు సిద్ధాదులై
తనచెన్నశ్వినులై వెలుంగఁ దనదో
ర్దర్పంబు దిక్పాలురై
చన గీర్వాణనియోగముల్ గొని నిజే
చ్ఛన్ దాన పాలించెడున్.

అనిమిషపురముల నెల్లం
దనబలునాయకుల నిల్పఁ - దలఁచినవాఁడై
దనుజేంద్రుఁడు గోల్కొన నీ
కనిశముఁ బోఁ ద్రోలుచుండు - నమరగణంబున్.

ఇలఁ జిత్రము తారకకర
తలసంగత మైనఘోర - తరవారి సారన్
నిలుపగుఁ దనుఁ జొర కడరినఁ
దలమునుకయుగున్ విరోధి - తతి కజ్జభవా.

పలుమఱుఁ దారకుండు సుర
    పాలపురంబులుగాల్చు ధూమపం
క్తులుపయిఁ గప్పుచున్న బెను
    ధూపటమై పొగసోఁకి కందెఁ దా
నలవఱ వానితోడి వగ
    నజ్జుఁడు గందఁగ నీయలంతివి
ఱలె మొగవెట్ట నాసురవి
    రోధికి నోడిరి వారు వోరులన్.

పోరఁ దన కోడి పాఱు నీహారరోచిఁ
బట్టుకొని పోయి దానవప్రభుఁడు పిఱికి
వారి కెల్లను నోగుల వానిఁ గాఁగ
నురముపై జీడి నిర్జి యచ్చొత్తి విడిచె.

ఆలమున నసురచిచ్చును
గాలియుఁ గాని కవియు ననుట-గల దెదిరి రిపుల్
గాలుదురు వీనిఁ గనుకని
దూలుదు రెందేని నర్క - తూలము వోలెన్.

సురగరుడోరగ విద్యా
ధరపురవరసతులతోడ - దనుజేశ్వరుకిం
కరులు రమింతురు దోషా
చరులకు వెలిలోపు గలదె - చతురాననుఁడా.

ఇప్పుడు నీకేమిన్నియుఁ
జెప్పిన నందేమి దనుజుఁ - జేకొని దయతో

నెప్పుడు వర మిచ్చితి నీ
వప్పుడ మది నీడ విడిచి - తమరుల నెల్లన్.

కాలవశంబున దనుజుఁడు
గాలుని గీడ్పరచె బలిమిఁ - గాలుని నోర్చెన్
గాలుని తేజ మడంచెన్
గాలుఁడ తా నయ్యె నెల్ల - కడలును బేర్మిన్.

గోపాలక విను మిప్పుడు
గోపాలకు లాదిగాఁగఁ - గుత్సితమతులై
గోపాలకులెల్లను జెడి
గోపాలకులైరి దార - కున కతిభీతిన్.

విషధరుఁడు హరియుఁ దక్కఁగ
విషధరసురగరుడయక్ష - విద్యాధర త
ద్విషధరపదచరు లాదిగ
విషధరులై రిప్పు డసుర - వీరునగళ్లన్.

మృడు నెద్దుఁ గొని గాడ్పు-మృగము బండఁగుఁ జేసి
యొలయించి నెలలోని - యిఱ్ఱి నేయు
గౌరివాహనము ది - గ్గజముల కుసికొల్పి
విడిచి సింహముఁ బట్టి - వేఁటలాడు
హరిఁ ద్రోచికొనిపోయి - గరుడండు డేగగా
విడుచు భేరుండాది - విహగములకు
జముపోతు దెచ్చి భా - స్కరు తేరిమావుల
నెగిచి నుగ్గాడ ద్రవే - యించి చూచు

చుండు రేయుఁ బగలు - నొండు వినోదముల్
విడిచి సురలమీఁది - వేఁట దగిలి
తారకుండు రిపువి - దారకుం డనివార్య
విక్రముండు దనుజ - చక్రవర్తి.

ఇనశశితేజంబుల జగ
మనిశము విధి నడపు టెంత-యని వాని మహిన్
జననీక తారకప్రభఁ
జన నడపెడిమిమ్ము మిగిలి - సామర్థ్యమునన్.

కోపించి సురల వెలువడఁ
ద్రోపించె సుర రిబలిమి - ధూర్జటి సీళ్లున్
మోపించె విష్ణుఁ బసులన్
గాపించెను మీఁకు నొరయు - గడ దాపించెన్.

హరుఁ డాదైత్యుని కోడిచన్న సడి వా
యంగాక మోక్షార్థమే
విరసంబైనతపంబు సేయఁ దొడఁగెన్
విష్ణుండు తద్బాహుభీ
కరదండాహతి దీర్ఘనిద్ర సనియెన్
గా కింత కాలంబు సా
గరమధ్యంబున నిద్రసేయునె జగ
త్కల్యాణ కంజాసనా.

మందారారాత్కాలయములు
మందారారాత్కావనిజ - మయ మయ్యె సదా

నందనవనజావాసము
నందనవనజాకరాభి - నందిత మయ్యెన్.

అనిమిషపతిపుర - మనిమిషాస్పద మయ్యె
ననలుప్రో లెల్లను - ననలమయము
ప్రేతాధిపతి వీడు - ప్రేతసంగతము ప
లాశను నెలవు ప - లాశయుతము
వనధీశునగరంబు - వనచరాకీర్ణంబు
మారుతాలయము భీ - మారుతంబు
కనకాధిపతివీడు - కనకోద్గతంబు శి
వావాస మెల్ల - శివాన్వితంబు
సేసెఁ గాన దార - కాసురుదెస విప
రీతవృత్తి లేక - రిత్తదూరు
లేటి కనిన నాసు - రేశ్వరామాత్యువ
క్రోక్తి విని సరోజ - యోని నగుచు.

నిజవరప్రభావంబునఁ దారకుండు ప్రబలం బగుటకు సంతో షించియు నిఖిలజగదపకారుండగుటకుఁ గోపించి తద్వధోపాయంబు విచారించి కని (ఇట్లనియె).

వెలయ నుమామహేశ్వరుల
వీర్యమునం దుదయించునట్టి దో
ర్బలకలితుండు గాని సుర
పాలకవిద్విషుఁ దారకాసురున్

గెలువఁడు పోరిలో మకర
కేతనుఁ బంపుఁడు వారికిం దప
శ్చలనము సేసి మైవడిఁ బ్ర
సంగము సేయు జగద్ధితంబుగాన్. †

5

అబలఁ గడునెడ యెఱుఁగని - యాఁట దాన
మొలుఁత నతిభీత నన్ను న - మ్మించి తెచ్చి
కాననంబులోఁ గన్నులు - కట్టి కాడు
పఱచి నీకిట్లు పోఁ జన్నె - భావజన్మ.

గిరిజ నోడఁగూర్చి వరదుచే - వరము వడయ
నోపుఁ బొ మ్మని నమ్మి యే - నున్నచోట
నెట్టి విడుమర వచ్చె నీ - కెట్టిచావు
సంభవించెనె మనసిజ - చక్రవర్తి.

తప్పనఁ దారు లేసి పెఱ
తాపసులన్ వెఱపించునట్లు నీ
వప్పరమేశు నేయు డన
యంబు భరంబని చెప్పఁ జెప్పనా
చెప్పట యింతి కర్జమని
చేకొన కొయ్యన వచ్చి తీశుపెం
పిప్పు డెఱింగితే కడవ
నేచిన నీ కిది యింత పెద్దయే.

---

† కు. సం., ఆ. 4, ప. 9-30.

ఇందిరాప్రియపుత్ర సద్విను
        తేక్షుకార్ముకహస్త గో
విందనందన రూపసద్గుణ
        విశ్రుతావలరాజ నీ
సుందరాకృతి నాకు నిప్పుడు
        సూప నొల్లక డాఁగి నీ
వెందుఁ బోయితి చెప్పవే రతి
        కేది దిక్కు మనోభవా.

తగిలి నాజీవమునకు నా - ధారమైన
నీవు ననుఁబెట్టి పోఁ జన్న - భావజన్మ
కట్ట యవియుడు నీరులు కల్వవాసి
బయలువడ డించి పోయిన-భంగివోలె.

పోరి చూచి సత్తకన్ను - బొత్తకన్ను నింగితా
కారముల్ నెఱుఁగు దీవు - గావలుండవై యహం
కారవృత్తి నీశు నల్క - కన్నెఱింగి తప్పఁ బో
నేరవైతి కాలమైన - నేర్పు సెప్పు సేయునే.

అక్కట వేల్పులార కుసు
        మాయుధునాఁడి చావు చూచి మీ
రెక్కడ మాయమైతి రస
        మేక్షణ మన్మథు నీరు సేసి నీ

వెక్కడపోయితయ్య పొడ
వెవ్వరుఁ జూపర కానలోన నే
నెక్కడ పొత్తు నాకు దెస
యెయ్యది యోవలరాజ చెప్పవే.

ప్రాణవల్లభుండు - భస్మపుంజముగ నా
యెదురఁ జూడఁజూడ - నెరిసి పోక
గనియు నొడలఁ బాసి - చనదయ్యె నగ్గడి
జీవ మింక నేమి - సేయుదాన.

అంత వొచ్చెంబు లేనినె - య్యమునఁ గూడి
యున్నపతిఁ బాసి తెగువలే - కున్న దాన
నేను మొదలుగ, నింక నొం - డేల, యాఁడు
వారు సిక్కనిడెందంబు - వారు జగతి. †

---

6

వలవదు తల్లి, నీకు దగు
వాని వయోగుణరూపవంతు నీ
వలచినవానిఁ జేసెద న
వశ్యము నీవు దపంబు సేయఁ బోఁ
దలఁపకుమమ్మ, చిత్తపరి
తాపము సేయకుమమ్మ మాకుఁ గో
మలి, వనదుర్గవాసము ప్ర
మాదమగున్, దగ దాఁడువారికిన్.

---

† కు. సం., ఆ. 5, ప. 63, 65, 73, 75, 76, 78-80, 92, 93.

అదియునుం గాక :

దారి యెఱిఁగి కోరవలదే
మరుహరునకు నీకు హస్తి - మశకాంతర మా
పఠిమునకు నీకుఁ బర్వత
పరమాణ్వంతరము దలఁపఁ - బతి యెట్టులగున్.

చెలుత వెదరి నిన్ను - నెఱుఁగవు గాన నీ
యర్థి గారణముగ - ననియె దబల!
వాసవాదు లతని - దాసులుఁగాఁ గాన
రేను మామఁగాఁగ - నేలకూడు !

అనియె; మఱియు మేనక బాష్పాకులితలోచన యగుచు :

పూవో పూవో యని చే
డేవినఁ గందునని యోహ - టిల్లుదు నామై
జీవంబు నిలుచునే నినుఁ
బో విడిచి మహోగ్రదుర్గ - ముల పాల్పడఁగాన్.

తలిరాకుకంటెను - మెలు పారు నడుగులు
ధరమీఁద మోపుడుఁ - దెరలి పోవుఁ
గ్రొవ్విరితావకంటెఁ - గోమలం బగుమోము
రేయెండ ముట్టిన - నోయుఁ దద్ద
దవనంపుఁ బొఱకంటె - నవకంపుమెయిదీఁగ
వడగాలి సోఁకుడు - వాడు లగ్గ
నాదిగర్భేశ్వరి - వంటినఁ గందెదు
నెలకన్నెఱుంగవు - నేని ముంద

రున్నయునికిని వెలువడ - నుత్సహింపఁ
దలఁచి తేనియు నిది దుది - దాఁక నెట్లు
నెయిద నేరదు గాన నీ - వింద యుండి
కోర్కె సేకుఱ సర్వేశుఁ - గొలువు మబల.

అని మేనక కూఁతు ననునయంబునం బట్టుకొలపుచుండె నంత నంతిపురంబునం గలవృద్ధకంచుకి ప్రౌఢాంగనలుఁ దమబలిమియుం గలిమియు మెఱయ నగజ భంగించుచు నగ్గించుచు:

ఆలవు బాలవు గడుఁ గోమ
లాలవు గోమలివి ముద్ద - రాలవు దగ మం
చాలవు బేలవు గా కిది
కాలమె తపమున కపార - కాంతారములన్.

ఇడ్డబొట్టువోలె - నింటిలో నుండక
యూఁడుదాన వింత - యడరి బాస
నడవిలోనఁ దపము - వడఁ బోదు నను నంత
జఱభితనము లెందుఁ - గఱచి తీవు.

హరిఁ దెత్తుమే నీకు - నమ్ముదువడియుండఁ
బరమేష్ఠిఁ దెత్తుమే - బంటుఁ జేసి
దేవేంద్రుఁ దెత్తుమే - నీవేల గొనియుండ
నురగేంద్రుఁ దెత్తుమే - యురులుగొలిపి
శశిఁ దెత్తుమే నీకు - సంబవు లిడియుండ
ధననాథుఁ దెత్తుమే - దాసుఁ జేసి
రవిఁ దెత్తుమే నీకు - రమణుండుగా నల

కూబరు దెత్తుమే - కోలుకొలిపి
మదనసంహారుఁ డొక్కఁడు - మాకు నెలసి
వచ్చు రాఁడవుఁ గా కెట్టి - వారినైన
నొరుల నొకవ్రేలిమిడి దిరల్ - మరులు గొలిపి
దివియుమే దేవి నీయట్టి - దీముగలుగ.

అని యనేకప్రకారంబులఁ దన్నుసిబ్బద్ధి వడం బలుకుచున్నవారి నందఱం గటాక్షించి చూచి కోపరసాభరితాకుంచిత భ్రూలతారక్తనయనాస్ఫురితాధర యగుచు గిరినందన పరిచ్ఛేదించి:

చెవుడు పడంగ నల్గడలఁ
జీరుచు నన్నొక వెద్దిచేసి మీ
రివియవి యంచు బుజ్జవము
లిన్నియు నెన్నఁగ నేల నాకు నీ
భవమున నీశ్వరుండ పతి
ప్రాణము దేహముఁ జిత్తవృత్తులున్
శివపదపంకజార్పణము
సేసితిఁ బాసితి మీకు నింతతోన్.

అని తెగం బలికిన మాఱుపలుక నోడి గిరినందన తపోవనంబునకుం బోవుట కందఱు సమ్మతించి:

బాలవు నీకు ని - ప్పటఁ గోలె నీ త
పం బిది గైకొని - పార మేదింపఁ
బోలదు వల దని - బుద్ధులు చెప్పఁ
బోయిన మామాటఁ - బోవక మమ్ము

నేవిధముగఁ జేసి - యెన్నినోమొ
దేని నక్కడ నీవ - యెఱుఁగుదు నిన్ను
వాలాయముగ నాఁగ - వచ్చునె యింత
వలవంతతన మాఁడు - వారికిఁ దగునె.

అనుచుండి రంత హిమవంతుండు నారదాదేశమ్ముఁ దలంచి (ఇట్లనియె).

హరిణాక్షితపోబలమునఁ
బరమేశ్వరుఁ గూడఁ బడయుఁ - బరమార్థం బ
త్యురుతరతపమునకు నవి
స్తరశివయోగంబ కాదె - తగుఫలమెందున్.†

---

7

త్రినయన, నీవెవ్వనిమన
మునఁ దగవర్తించి తతఁడు - ముక్తుండగు నీ
మనమున వర్తించితి మఱి
ధనదసఖా యేమె కాదె - ధన్యులమెందున్.

మమ్ము రావించినకార్యం బానతి యిమ్మనిన నమ్మునీశ్వరుల నీశ్వరుండు గరుణావలోకన సముచితాలాప సుధాప్రవాహంబునం దేల్చుచు (ఇట్లనియె).

గిరిజతపఃప్రభాతికి న
కృత్రిమభక్తికి మెచ్చి దానికిన్

---

† కు. సం., అ. 6, ప. 7-23.

వర మనుర_క్తి నిచ్చితి వి
వాహమునం దదభీష్టసిద్ధి చె
చ్చెర నొనరింపఁగావలయు
శీతగిరీశ్వరుపాలి కేఁగి మ
త్పరిణయకార్య మోజగొనఁ
బల్కి రయంబున రండు క్రమ్మఱన్.†

8

క్రొవ్విరి తమ్మితావి గొని
క్రోలి మదంబునఁ దేలి తేఁటి కొం
డెవ్విరిపువ్వుకంపు సొగ
యింపనిభంగి మహేశుఁ డయ్యుమా
యవ్వనవారిపూర్ణ సురతాబ్ధి
వివర్ధితుడై మదించి మైఁ
దివ్వఁడ లోకవ_ర్తనకు
దేవత లెంత విహీనభాగ్యులో.

అని నిర్వేదించి విన్నవించు సురవరులకు విరించి గరుణించి తదుపాయంబు విచారించి యనలాంబకు పాలికి ననలుం బంచినంతన భవదీయ కార్యసిద్ధి యగుం బనుపుం డని హితోపదేశంబు సేసినం గైకొని చనుదెంచి సురపతి పరమాత్మమాహాత్మ్యంబు దలంచి చంచలించుచు.

రతియొనర్పఁ బోయి – రతిపతివడ్డ పా
టెఱిఁగి యెఱిఁగి వారి – కింక విరతి

† కు. సం., అ. 7, ప. 82-84.

సేయఁ బూని విలయ - శిఖనేత్రు కడ కగ్ని
యేలపోవుఁ బంపు - డేమితగవు ?

అనిన సురపతిని బృహస్పతి గనుంగొని (ఇట్లనియె).

హేమాబ్జినీకేళి - కెలసి మరాళంబు
మానససరసి నా - మ్నాయమునందు
మఱచి క్రౌంచాద్రి బి - ట్టఱ గని చుడుమఱ
దెలిసి వచ్చినతావు - (దలఁచు) పగిది
శార్వతీరతికేళి - పరవశుఁడై జగ
ద్వ్యాపారమంతయు - వదలియున్న
ధూర్జటి నిజమూర్తి - ధూమధ్వజుం గని
తనకాచు లోకవ - ర్తనయ తలఁచు
గాన వహ్ని కలుగఁ - గానేరఁ డనలాక్షుఁ
డలిగెనేని ననలుఁ - డనలుఁ గలసి
వెలసి వెలుగుఁ గాని - మలుగఁ డీశ్వరు పాలి
కనలుఁ బంచు డుచిత - మగు సురేంద్ర.†

9

తానత్రికొంటి రక్కల
నేనియుఁ దలమాసు వోని - నెత్తురుకుదుమున్
సేనానిఁ జేసి రజ్జన
దానవపతిమీఁద నడవఁ - దగునే మీకున్.

---

† కు. సం., ఆ. 9, ప. 157-161.

పాలపాపవోటు - బంటుగా సేనానిఁ
జేసి యతని మీఁదు - సేతఁబట్టి
యసురనాథుఁ జెనయు - ఢాముసుగోల (బట్టు)
గాఁగ గజముఁ జెనయు - కరణి గాదె.

అని యనేకప్రకారంబుల సురల నురలం బలికి దనుజమాత త్రినయనతనయుం గనుంగొని,

ఈయింద్రుఁ డీకృశానుం
డీయముఁ డీదనుజనాథుఁ - డీవరుణేశుం
డీయనిలుఁ డీకుబేరుం
డీయీశానుండు నీవు - నెదిరెడివారే.

దనుజేంద్రుఁ జెఱలు విడు మని
పెనఁగెదు పులిగొన్నమృగము - పెట్టునఁ బడునే
చనుఁ (ద్రావుబాలుఁడవు నీ
వని కలవడి చ) క్కఁద్రోవ - నలవియె నీకున్.

అని యనేకప్రకారంబులం దన్నుఁ దృణీకరించి నిజాధీశ్వరుండును దనుజేశ్వరుండును నగుతారకుఁ వర్ణించుచున్నవినికోపించి (ఇట్లనియె).

అనలసుతుఁ డనలకణములు
పెనఁగొన నమరారిదూత - (ప్రిది) లిపడంగాఁ
గనుఁగొని పొగడెద వాడై
త్యుని మమ్ము నెఱుంగనగు మహోగ్రాజిమొనన్ .

---

7 కు. సం., అ. 10, ప. 166-169, 172, 175, 176.

# అనుబంధము

---

## శాసనమూలములు

### మోదేపల్లి - నన్నూరుపాడు

అద్దంకి సీమ - ఒంగోలు తాలూకా, గుంటూరుజిల్లా.

24-2-1097 తేది శ్రీరామనవమి.

'స్వస్తి శ్రీ సూర్య్యవంశంబు
నందు చాగికంక్కన కొడుకు
బల్లిరాజు వీరిపుత్రుండు కం
ట్రువంక్యరాజు వీరికొడుక్క
నన్నిచోడు వీరిపుత్రుండు
సూరపరాజు వీరిపుత్రుం
డు రాజమహేంద్రపాత
పిచోడు నన్నూరి హోం
కారదేవికి సర్వకరపరి
హారముగా నిచ్చిరి వీరి
యిచ్చిన కాల సంఖ్యలు
సకవర్షంబులు ౧౦౧౯
యగు నేంటి మేషమాసము
న ప్రతమదివసము నాం
డు యిచ్చిరి * * శ్రీ

లింగ్గానకు అ * తపలుం

— — — — —

— — — — —

పుట్లు— — —పొలము

౪— — — —'*[1]

---

## అనుమకొండ - ఖాజీపేట దర్గాశిలాశాసనము

వరంగల్ జిల్లా, తెలంగాణము.

'(* సూర్యుడు చంద్రుడు

గోవు వత్స అంజలి బంధంనిలువు ప్రతిమె లింగం.

శ్రీయాసవ (శ్రియస్సవో) వితరతు

శ్రీకన్య (స్య) శ్రీపతిప్రియః యత్ప్రసాద

ప్రభూతశ్రీ స్సన్న హేంద్రో జగత్రయీ (యే) *)

తూర్పు

౧. సావు స్తవిష్టవంశః శ్రీమా న్కాకతిపు

౨. రాధినాథా బేతః చోళక్ష్మాపా

౩. శచమూ వార్ధి ప్రమథన సమార్జి

౪. తోర్జితలక్ష్మీః॥ పుత్ర స్తస్య జగత్ప

౫. విత్రచరితః ప్రోలక్ష్మాపాల

---

[1] నె. జి. శా., సం. 3, పు. 1072, No. 92.

* నేను తీసినమూలప్రతిబింబమును శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు చదివిచెప్పిన పాఠమిది. మూలప్రతిబింబము బండమీద అశాస్త్రీయముగా తీసినదగుట ప్రకటనార్హము కాలేదు.

'శకవర్షంబులు ౧౦౧౦ యగు నేంటి' కాలభేదము నెల్లూరు జిల్లాశాసనములో ఉన్నది.

౬. కో నిర్వ్యాజీకృతచక్రకూటవిష
౭. యో భద్రంగవిద్రావణః జిత్వా
౮. కొంకణ మణ్డలో నిజయశశ్శం
౯. పాలితాశః పరాఙ్ముత్సాయ్యాజ్యయ్యాణ
౧౦. జనస్తుతస్వవిసరత్కీర్తిజాం సమా(వ)ర్తజ
౧౧. యత్ ॥సఏవ॥ జిత్వా పాన్తర మన్య
౧౨. యాన్ పృథునవం కొడ్వత్తి గు
౧౩. గ్గాత్మజం హత్వా జౌగుణసాగరస్య
౧౪. పురకూటీశంచ గొన్నాహ్వయం తత్ర
౧౫. ద్భ్రాయుత మన్మకొండవిషయం
౧౬. త్రైలోక్యమల్లక్షమాధీశాచ్ఛాస
౧౭. నబద్ధ ముద్ధత జయోగంలబ్ధ్వా
౧౮. న్నాశ్వతం॥ సూను రస్య పరభూపద
౧౯. వాగ్నిశ్చోళమాళవమదేభమృ
౨౦. (గా)రిః విక్ర మేణ భువి విక్ర
౨౧. మచక్రిజేతభూపతి రితి ప్ర
౨౨. థితో భూత్॥ అన్మకొణ్డపు రేవా
౨౩. టీం తీర్థం శివపురాహ్వయం కృత్వా
౨౪. తత్రస్వనామ్నా సౌ దేవాలయమ

౧౫. చీకరత్॥ * * * తాంపల్లిం చ శివో దే†
(* శాద్రాహ్వ (రాహు) గ్రస్తే దివాకరే,
రామేశ్వరమునీశాయ పాదౌ ప్రక్షాళ్య
దత్తవాన్, తనుజో స్య సింహశౌర్యజిత

---

† 'One line lost here'

దుర్గో రిపువర్గం సింహ ఇతి విఖ్యాతః—
త్రిభువనమల్లశ్రీమార్ స్వభుజార్జిత
విభవ మన్మథ*)

## ఉత్తరం

౧. వర్ప్రభురాజి స్తే॥ ఆచంద్రార్కతార
౨. మపేతపాప మహిపైర ప్యాత్మవం
౩. శైవ్యైః పద్మైః పాల్యం సర్వైర్నమస్యమే
౪. తదితి పిత్రో స్వస్యచ శ్రేయసే స్తంభం
౫. స్థాపితవా న్స్వకీయకులకీర్తి స్తం
౬. భవచ్ఛాసనం స శ్రీమా న్చలమ
౭. త్రిర్గణ్డనృపతి ద్దారిద్ర్యవిద్రావణః
౮. ఒడి కొణ్డప్రభో ర్ద్దేవణభట్టస్య
౯. మహాకవేః కావ్య మిదం॥
౧౦. స్వస్తి సమస్తభువనాశ్రయ
౧౧. శ్రీపృథ్వీవల్లభ మహారాజా
౧౨. ధిరాజరాజపరమేశ్వరపరమ
౧౩. భట్టారక (సత్యాశ్రయకులతిలక) చాళుక్యాభరణశ్రీమ
౧౪. త్రిభువనమల్లదేవరవిజ
౧౫. యరాజ్యాభ్యుదయ మాచం
౧౬. ద్రార్కతారం సలుత్తమిరె తత్పాద
౧౭. పద్మోపజీవి సమధిగతపంచ
౧౮. మహాశబ్దమహామణ్డలేశ్వర
౧౯. నన్మకొణ్డపురవరేశ్వరం పరమ
౨౦. మాహేశ్వరం పతిహితచరి
౨౧. తం వినయవిభూషణం శ్రీ

౨౨. మన్మహామణ్డలేశ్వర కాకతీ
౨౩. య బేతరస నన్మకొండపుర
౨౪. * * * * * *

(* దక్షైరుతిదిగ్భాగదొళు శివపురమ
నేవాళియుంమాడి తన్న పెసరదేవాలయం
గళనెత్తిసియాబటేతే (బేతే)శ్వర
దేవరంగభోగక్కం దేవాలయదఖండ
స్ఫుటితనవసుధాకర్మ్మనిర్మ్మాణక్కం
మల్లిపట్తపోధనగే అన్నదాన
క్కె మదిలిసన్ *)

పడమర

౧. (మానక్కం శకవర్షం) ౧౦౧౨ నేయ ప్ర
౨. మోదసంవత్సర కార్త్తిక బహు
౩. ల ౧౫ ఆదిత్యవారదందు
౪. సూర్య్యగ్రహణనిమిత్తమా
౫. పల్లియం కాళాముఖతపోధన
౬. రుం శ్రీపర్వ్వతప్రసిద్ధమల్లికా
౭. జ్ఞానశిళామతాచార్య్యరుమ
౮. ప్పపర్వ్వత వళియరామేశ్వ
౯. రపండితర్గ్గె తచ్ఛిష్యపరంపరా
(చాయర్కముం తదుప్పన్న నిధిని)
౧౦. దానశులక్కదణ్డదనోపభోగ్యముం
(త్రిభోగాభ్యంతర సిద్ధియు మప్పస్తు)
౧౧. సర్వ్వనమస్యమాగి తత్పాదప్ర

౧౨. ఘాళనహస్తోదకదానపూర్వ్వకం
౧౩. మిత్తుగలిసిదా నిజగుణధర్మ్మ
౧౪. వం సముద్ధరి॰ సఆ భితా (బేత) రసన
౧౫. సుపుత్ర॥ కుళతిళకం సకళజ
౧౬. త్తిళకం సౌజన్యసార్వ్వభౌమని
౧౭. నిప్పగ్గళికెగ్గిస॰ న్త మహామణ్డ
౧౮. ళేశ్వరం దుగ్గనృపతి త్రిభువనమల్లం॥
౧౯. పరభూపాళకరుర్గ్గడంగిపణఖఱతఱమ్మ
౨౦. యోర్కిళ్ సుగ్గఱమగ్గరెయలుగణ్డిన
౨౧. తోణ్డినంకదధటల్ పొంగ్గఱత్తినంబూశె
౨౨. దిగ్భరితాత్మోజ్వళకీర్త్తిఱపవ్ర్తికలో
౨౩. కాలోకవుం శాశ్వతం వరభూచక్ర మ
౨౪. నళ్పతోద్భలదగణ్డం దుగ్గఱభూపాళకం
౨౫. తన్నప్రదానరంబన్నవగ్గఱమంపాదమా

(* మ్యాలదేగ్గజిరం నాడభ
ముద్ధరెనళంకరము మంతధర్మ్మ
వజిరత్నకరప్పస్తుపాదిఱసిప
డెదుసమస్తాగ్రహారప్రభుమహాజ
నదపురగృహపతిమఠపతిగళ
సాక్షియొళుశ్రీమచ్చాళుక్యవిక్ర
మకాలద ౨౩ నేయ *)

---

(* *) ఈచిహ్నములకుమధ్య చేర్చినభాగము L. R. Vol. 45, PP. 17-21 మెకంజీ రికార్డులోని మూలము. తక్కిన దంతయు శ్రీ దూపాటి వేంకట రమణాచార్యులుగారు శిలాశాసనమూలమును చదివి వ్రాసిపంపినది. శాసనసంపుట మూలముతో సవరింపబడినది.

## దక్షిణం

౧. బహుధాన్యసంవత్సరం శ్రాహి
౨. యుత్తరాయణసంక్రాన్తియోళ్ నిజ
౩. కులకీర్తిస్తంభస్వరూపమాగని
౪. లిసిద శాసనగంభ మిదాచంద్రా
౫. ర్కతారంనిల్కెు॥ మంగళమహా శ్రీ.'[1]

---

## మాదిరెడ్డికుంట శాసనము

1. 'యోరామేశ్వరపండితో యమితి దిగ్వ్యాపి
2. ప్తో యశశ్చంద్రికాజాతై ర్యో
3. గుణరత్నరోహణగిరి ర్మాహేశ్వ
4. రగ్రామణీః। ఏతేషాం సురసద్మనా
5. చక్రతవాక్ పుంజం ఘృణాతత్పరో
6. దాతాన్నం వికలార్తదీనమునివిప్రే
7. భ్యస్తపోవిశ్రుతః॥ (1) కృత్వావై
8. జనపల్యః శివపుర నామ త్రిపుర
9. మతీర్థం। స్వదత్తం యస్య భక్త్యై
10. త్రిభువనమల్లావనీశ జనకేన॥ (2)
11. వేత్తాయా(యో)లకులేశ్వరాగమము
12. హాసిద్ధాంతసారామృతం యే
13. నాస్యం (స్వాం)ప్రకటీకృతో వసుమతౌ
14. ధర్మస్య(శ్చ) యస్యోత్తమః
15. శిష్యోసౌ చలమర్తిగండనృప

---

[1] భారతి., సం. 18, సం. 8, పు. 190-191.

16. తిః ప్రోలావనీవల్లభః స్తంభం
17. స్థాపితవాన్ స్వకీర్తిర్విమలస్తం
18. భాయితః శాశ్వతం॥ '[1]

## పెద్ద చెఱుకూరు శాసనము

గుంటూరు జిల్లా పెద్దచెఱుకూరు గ్రామములో
నొక వీథిలో నున్న రాతి ౧౫ దిశాసనము.

'స్వస్తిశ్రీ— — — — — —
తత్ర సూర్యాన్వయస్తస్మా దిక్ష్వాకు స్త
త్కులే నృపః। ఆదేవీ త్కరికాలాఖ్య
చోడస్తస్యాన్వయే జని చోడబల్లి
నృప స్తస్మా నన్నిచోడ స్తదాత్మజః।
సూరభూప స్సుత స్తస్య రాజరాజమహీ
పతిః। తస్యానుజో ఘటంకార నృపో
హాంకారశంకరః। తస్య చోడమహాదేవీ
ప్రియా తత్తనయోనయా। మల్లికేవ
నృపో యత్ర క్షాత్రధర్మ న్యలీయ్యతా।
తస్య కాంతా మహాదేవీ నన్నిచోడ స్తయో స్సుతః।
న్యగ్రహీ దుగ్రవీరారీ న్యగ్రహీ ద్విజయశ్రియం।
గంగాదేవీ ప్రియా తస్య యా దేశ మతిచక్రమే।
తాభ్యాం భూచక్రశక్రో భూ న్మల్లిదేవమహీ
శ్వరః। ధర్మ సంస్థాపనార్థాయ గా(ం)గేయః
కలియుగే పునః॥ స్వస్తి చరణసరోరుహావిహిత
విలోచనత్రిలోచనప్రముఖాఖిల పృథివీ
శ్వర కారిత కావేరీతీర కరికాలకులరత్న
ప్రదీపాహితకుమార గజాంకుశ కంద్దుకూరి

1 కా. సం., అను., పు. 88.

పురవరేశ్వర కాశ్యపగోత్ర పాకనాంటివిషయ
ఏకవింశతిసహస్రగ్రామావనీవల్లభ భయలోభ
దుర్లభ సత్యరత్నాకర నామాది సమస్త
ప్రశస్తిసహితం శ్రీమన్మహామండలేశ్వర
మల్లిదేవచోడమహారాజ్ఞా— — —
అష్టాదశవిద్యాస్థానసప్తశతోత్తర— —
ఏవమాదిగుణగణశోభితేషు గ్రామా
గ్రహార శ్రీవర్ధమానాయ శ్రీ భీమేశ్వర
దేవాయ అంగభోగార్థం దగ్గాంబికా
నందనేన మారాయనేన పూర్వదత్త
పరిదపూండినామగ్రామో ష్ట దిక్సీమా
సహిత స్సర్వకరపరిహార మాచంద్రార్కం
దత్తః తత్కాలీనరాష్ట్రకూటప్రముఖాన్
కుటుంబిన స్సమాహూయేత్థ మాజ్ఞాపయతి
విదిత మస్తు వః శ్రీమద్గణపతిక్ష్మేశః
పరిదపూండి మిమం పునః భీమేశ్వరాయ

దేవాయ ప్రాదా దాచంద్రతారకం ।—
— తదా ఫలం ఇతి సంచింత్యమల్లిదేవ
చోడమహారాజ్ఞా సమధిగతపంచమహా
శబ్దమహామండలేశ్వరవీరరాజేంద్ర
కాకతియ్యగణపతిమహాక్షోణీశ
స్వధర్మార్థం క్రీతం। స్వదత్తా—
— — — — — — —.[1]

---

1 ఆం. సా. ప. ప., సం. 13, సం. 3-4, పు. 149-152, A.R. 243 of 1897.

## ఖాజీపేట శాసనము

'... ... ... స్వస్త్యమోఘవర్ష
శ్రీపృథువీవల్లభమహారాజాధి
రాజపరమేశ్వర పరమభట్టారక
పాదపద్మోపసేవిత లబ్ధ
సమధిగత పఞ్చమ
మహాశబ్ద మహాసామన్తాధిపతి
సత్యాశ్రయ శ్రీమద్భీమరస స్పర్వగుణ
జనసంస్తూయమానధర్మసారతి చతుస్సము
ద్రాశ్రయసకలభువనవిఖ్యాతకీర్తిశ్రీదమ్మక
కొణ్డగే శ్రావణ'[1] †

---

# ఉదాహృత గ్రంథములు

| | |
|---|---|
| అలంకార సారసంగ్రహము | = అం. సా. సం. |
| ఆంధ్ర దేశ చరిత్ర | = ఆం. దే. చ. |
| ఆంధ్రకవితరంగిణి | = ఆం. క. త. |
| ఆంధ్ర కవుల చరిత్ర | = ఆం. క. చ. |
| ఆంధ్ర భూమి | = ఆం. భూ. |

---

[1] ఆం. చ., సం. 5, పు. 45.

† 'అనుమకొండను అమ్మకొణ్డ యని వ్రాయుట శిల్పలేఖనము యొక్క తప్పుగాని మరియొకటి కాదు.'

—శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు.

| | |
|---|---|
| ఆంధ్ర కవిత్వ చరిత్ర | = ఆం. కవిత్వ. చ. |
| ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక | = ఆం. ప. సం. సం. |
| ఆంధ్ర మహాభారతము | = ఆం. మ. భా. |
| ఆంధ్రుల చరిత్ర | = ఆం. చ. |
| ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక | = ఆం. సా. ప. ప. |
| ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సంగ్రహము | = ఆం. వా. చ. సం. |
| కవి జనాశ్రయము | = క. జ. |
| కుమార సంభవము | = కు. సం. |
| కుమార సంభవ విమర్శము | = కు. సం. వి. |
| కాకతీయ సంచిక | = కా. సం. |
| కేయూర బాహు చరిత్ర | = కే. బా. చ. |
| కావ్యాలంకార చూడామణి | = కా. చూ. |
| కావ్యాలంకార సంగ్రహము | = కావ్యా. సం. |
| కథా సరిత్సాగరము | = క. స. |
| కాశీ ఖండము | = కా. ఖం. |
| కావ్యాదర్శము | = కావ్యా. |
| చిత్ర భారతము | = చి. భా. |
| ఛందో దర్పణము | = ఛం. ద. |
| తెలుగు మెఱుగులు | = తె. మె. |
| త్రిలింగ రజతోత్సవ సంచిక | = త్రి. ర. సం. |
| తెలంగాణా శాసనములు | = తె. శా. |
| దక్షిణ దేశ భాషా సారస్వతములు-దేశి | = ద. దే. భా. సా.-దేశి. |
| నానార్థ రత్నమాల | = నా. ర. |
| నెల్లూరు జిల్లా శాసనములు | = నె. జి. శా. |

| | | |
|---|---|---|
| నాగార్జున చరిత్ర | = | నా. చ. |
| పావులూరి గణితము | = | పా. గ. |
| పాల్కురికి సోమనాథ కవి | = | పా. సో. క. |
| పండితారాధ్య చరిత్ర | = | పం. చ. |
| ప్రబంధరత్నావళి | = | ప్ర. ర. |
| బాల కవి శరణ్యము | = | బా. క. శ. |
| బిల్హణీయము | = | బిల్హ. |
| బసవ పురాణము | = | బ. పు. |
| భారతి | = | భారతి. |
| భీమ ఖండము | = | భీ. ఖం. |
| మైసూరు శాసనములు | = | మై. శా. |
| రాజ రాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక | = | రా. రా. న. ప. సం. |
| రాజ రాజ నరేంద్రుడు | = | రా. రా. న. |
| లక్షణ సారసంగ్రహము | = | ల. సా. సం. |
| వేమన పద్యములు | = | వే. ప. |
| వేమన | = | వేమన, |
| వసు చరిత్ర | = | వ. చ. |
| శంకర విజయము | = | శం. వి. |
| శాసన పద్య మంజరి | = | శా. ప. మం. |
| సంస్కృత వాఙ్మయ చరిత్ర | = | సం. వా. చ. |
| సింహాసన ద్వాత్రింశతి | = | సిం. ద్వా. |
| హరి వంశము | = | హ. వం. |
| Archaeological Report | = | A. R. |
| Local Record | = | L. R. |

# నా వ్యాసములు

I. 'నన్నిచోడ—నన్నియభట్టుకవులిద్దరు సమకాలికులు'

'ఆంధ్రభూమి'

పు. 301-304
ఫిబ్రవరి—1939.

II. 'నన్నెచోడకవికాలము',

(పెద్దచెరుకూరుశాసనాధారము)

'ఆంధ్రభూమి'

పు. 25-26.
ఆగస్టు—1939.

III. 'కుమారసంభవమే గూఢవస్తుమయకావ్యము'

'భారతి'

పు. 307-308.
సెప్టెంబరు—1939.

IV. 'చళుక్యభీముడే: చాళుక్యరాజ దేశిసత్కవి'

'ఆంధ్రి'

పు. 7-12.
నవంబరు—1939.

V. 'నన్నిచోడకుమారసంభవకాలము'

'భారతి'

పు. 590-594
మే—1940.

VI. 'నన్నెచోడదైవజ్ఞకాలము'

'ఆంధ్రభూమి'

ఆగస్టు—1940.

VII. 'నన్నెచోడునిగర్భకవిత్వకాలము'

'ప్రజామిత్ర'

వృషసంక్రాంతిసంచిక.

పు. 52

జనవరి—1942.

VIII. 'అక్కరలుతిక్కనకుముందువా, తర్వాతివా?'

'ఆంధ్రదినపత్రిక'

16-5-1943.

IX. 'నన్నికవిత్రయము'

'ఆంధ్రదినపత్రిక'

11-7-1943.

X. 'పేరులేనిఎత్తుగీతి'

'ఆంధ్రదినపత్రిక'

25-4-1944.

XI. 'కుంకణాదిత్యుని దేశకాలములు'

'ఆంధ్రవారపత్రిక'

25-5-1949.

XII. 'నవనాథసిద్ధులు'

'త్రిలింగ'

2-1-1950.

XIII. 'నన్నిచోడకవి—గీతికాలము'

చిన్నపుస్తకము.

1950.

# అభిప్రాయములు

I. 'శ్రీ దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు రచించిన పరిశోధకవ్యాసము (నన్నిచోడ—నన్నియ భట్టుకవులిద్దరుసమకాలికులు—విభూతి) పత్రికకు అమూల్యాలంకారము.'

హైద్రాబాద్ (సం.)
30-4-1939.
(విభూతి)

II. 'పలువురు ఇతర పండితప్రకాండులదృష్టికూడా దాని (సమకాలికులు) మీద పడింది.'

ఆంధ్రభూమి సంపాదకుడు.
మద్రాసు.
ఆగష్టు—1939
(ఆంధ్రభూమి)

III. 'అపూర్వములైన యాంధ్రకవిచరిత్రాద్యంశములతో నలరారుచున్నయీ (చళుక్యశ్రీముహే: చాళుక్యరాజదేశికత్కవి) వ్యాస మభిజ్ఞులు పరిశీలింపదగినది గానే యున్నది.'

ఆం. సం.
నవంబర్—1939.
(ఆంధ్రి)

IV. 'శ్రీ వేంకటకృష్ణారెడ్డిగారు మిక్కిలి పరిశ్రమతో (నన్నిచోడకుమారసంభవకాలము) నీ వ్యాసమును ప్రకటించినారు. ఈయద్భుతములను విద్వాంసులు నిష్పక్షపాతముగ విమర్శించి సత్యమును నిర్ణయించుట పరమావశ్యకము.'

సంపాదకుడు—విభూతి.
మే—1940.
(విభూతి)

V. 'తమకుమారసంభవకాలనిర్ణయవ్యాసము సాదరముగఁజదివితిని. కాలనిర్ణయచర్చ అపూర్వము, అద్భుతముగ నున్నది.'

—(డా.) వేంకటరమణాచార్యులు
కరీంనగరము.
1-7-1940.
(కవర)

VI. 'మీ రిట్టివ్యాసములను కేవలచారిత్రకదృష్టితో రచించుచున్నందులకు లోకము కృతజ్ఞమైయుండ గలదు.'

—చి. మ. వీరభద్రశర్మ
సంపాదకుడు—విభూతి.
బెజవాడ,
12-8-1940.
(కార్డు)

VII. 'నన్నిచోడకైవజ్ఞకాలమును గురించి దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారివ్యాసము అమూల్యమైనది.'

జుత్తిగ నాగస్వామి,
మార్కాపురము,
16-8-1940.
(ఆంధ్రభూమి)

VIII. 'ప్రశస్తసాహిత్యులకు కాని అర్థముకాని గభీరవిషయ మీ (నన్నెచోడుని గర్భకవిత్వకాలము) వ్యాసప్రస్తావితవృత్తాంతము.'

సంపాదకుడు—ప్రజామిత్ర.
సంక్రాంతిసంచిక
14-1-1942.

IX. 'నన్నెచోడుఁడు ఆంధ్రకర్ణాటకకవు లెవరు నవలంబింపని విపరీత, విలక్షణవిధమున గ్రంథరచనాకాలమును కథామధ్యస్థపద్యములలో సూచించెనని నేను నమ్మజాలకున్నాను.'

—బండారు తమ్మయ్య

కిర్లంపూడి.

4-1-1949.

(కార్డు)

X. 'నన్నయ నన్నెచోడుల యేకకాలీనత్వము మీ వ్రాతలవల్ల సిద్ధాంతమౌతున్న దని వేరే చెప్పనక్కరలేదు. 'గూఢవస్తుమయకావ్య' లక్షణమును కుమారసంభవమున కన్వయించి మీరు సాధించినవిషయ మప్రతిమానము, అపూర్వము. ఈ విషయమున మీరు కనబరచినప్రతిభ అసమానమైనది.'

-చిలుకూరి నారాయణరావు

అనంతపురము.

7-10-1949.

(కార్డు)

XI. 'తమ 'నన్నిచోడకవి—గీతికాలము' చదివి ఆనందించితిని.'

—సత్యవోలు రాధామాధవకవి.

పిఠాపురము.

25-10-1949.

(కార్డు)

'తాము గావించిన (నన్నిచోడకవి-గీతికాలము) పరిశోధనకు ఆంధ్రవాఙ్మయశ్రద్ధాళువు లెల్లరు కృతజ్ఞులై యుండఁగలరు. ఇట్టి లోతైన విమర్శలే తత్త్వనిర్ణయమున కపేక్షితములు.'

—జటావల్లభుల పురుషోత్తము.

విజయవాడ. 24-12-1949.

(కార్డు)

# తప్పులు - ఒప్పులు

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 15 — | 2 — | సిద్దాంత | సిద్ధాంత |
| 26 — | 5 — | పాకపాటి | పాకనాటి |
| 26 — | 12 — | రేనాటి | ములికినాటి |
| 27 — | 8 — | ,, | ,, |
| 29 — | 8 — | ,, | ,, |
| 37 — | 12 — | వర్షదవ | వర్షద ర |
| 42 — | 3 — | జంగబులం | జగంబులం |
| 47 — | 1 — | మల్లిపవర్(త) | మల్లిప(వ)ర్(త) |
| 94 — | 8 — | విక్రయాదిత్య | విక్రమాదిత్య |
| 100 — | 7 — | అనుప్రాన | అనుప్రాస |
| 100 — | 19 — | పాల్కురి | పాల్కురికి |
| 105 — | 14 — | సత్యాశ్రయము | సత్యాశ్రయు |
| 114 — | 20 — | స్పర్థలు | స్పర్ధలు |
| 116 — | 18 — | వర్థిల్లగా | వర్ధిల్లగా |
| 138 — | 11 — | వరిష్టాయ | వరిష్ఠాయ |
| 192 — | 16 — | దేవత లన్న నల్కు తోఁ...యిట్లనుఁ. | దేవత (లన్న నల్కు తోఁ...యిట్లనున్). |
| 194 — | 3 — | లోన నంచు బల్కుచుఁ. | లోన (నంచు బల్కుచున్). |
| 207 — | 17 — | ద్రుగ్రుచు | దృగ్రుచు |
| 208 — | 8 — | హరుఁ | హరు |
| 209 — | 9 — | దేహార్థ | దేహార్ధ |
| 212 — | 14 — | చెఱలు...భంగిఁ. | (చెఱలు...భంగిఁ). |
| 285 — | 18 — | అనల...గనుగొని | (అనల...గనుగొని) |

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. 92 Acc. No. 29450
V55N

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29450

Call No. 92 USSN

Author

Title

# UNIVERSITY OF HYDERABAD
## LIBRARY
## HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**